సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4   వెల: ₹ 6.50

సంపుటి: 18
సంచిక: 295

గురువారం   15-1-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

'సంక్షేమ పథకాల అమలే
సర్కారు పని తీరుకు కొలమానం'

స్వరాల సంబురం

సత్యవతి చౌహాన్ అంటే తెలియని వారు ఉంటారేమో గానీ మంగ్లీ అంటే తెలియని సంగీతాభిమానులుండరు. ఇప్పుడు తెలుగువారికి పండుగ రోజుల్లో పిండివంటలతో పాటు పాటలు కూడా వస్తున్నాయంటే ఆ ట్రెండ్‌కి సృష్టికర్త ఆమే.. తెలుగు లోగిళ్లలో నిత్యం కనివినిపించే చిరపరిచిత స్వరంగా మారిన మంగ్లీని పలకరించినప్పుడు సంక్రాంతి గురించి పంచుకున్న విశేషాలు ఆమె మాటల్లోనే..

- ఫ్యామిలీలో



iPhone 17
Magichromatic.



Go to IndiaiStore.com to find Apple Authorised Reseller stores near you.

Buy Now with 24 Month No Cost EMI at ₹3454/month*
available on Consumer Loans with select leading Banks and NBFCs.

OR

Up to ₹4000 instant cashback on credit cards of
AXIS BANK | ICICI Bank

*Limited period offer. Terms and conditions apply.
Please scan the QR Code for terms and conditions.

INDIA iSTORE
INGRAM | Redington

'గ్రామం ప్రగతిపథంలో ఉంటే ఎవ్వరూ ముఠా కక్షల జోలికి వెళ్లరు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 6.50

సంపుటి: 18
సంచిక: 295

గురువారం 15-1-2026

పాఠకులు, ఏజెంట్లు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు సాక్షి సంక్రాంతి శుభాకాంక్షలు

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

దాడులకు అమెరికా రెడీ!

ఖతార్‌లోని అమెరికా సైనిక స్థావరం నుంచి పెద్ద ఎత్తున బలగాలు ఇరాన్ దిశగా కదులుతున్నట్లు సమాచారం.

వివరాలు 6లో ▸

రైలుపై పడిన భారీ క్రేన్

థాయిలాండ్‌లో హైస్పీడ్ రైలుపై క్రేన్ పడటంతో బోగీలు పట్టాలు తప్పి, మంటలు చెలరేగడంతో 31 మంది ప్రాణాలు కోల్పోయారు.

వివరాలు 6లో ▸



చరిత్ర సృష్టించిన 'కౌండిన్య'

ఇంజిన్, ఇనుము లేకుండా కేవలం చెక్క, కొబ్బరి తాళ్లతో తయారు చేసిన 'ఐఎన్‌ఎస్‌వీ కౌండిన్య' విజయవంతంగా ఒమన్‌కు చేరింది.

వివరాలు 6లో ▸

రెండో వన్డేలో కివీస్‌దే పైచేయి..

రాజ్‌కోట్ వేదికగా జరిగిన రెండో వన్డేలో భారత్‌పై న్యూజిలాండ్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

వివరాలు 9లో ▸

న్యూస్‌రీల్

ప్రభుత్వ తీరుపై ఉపాధ్యాయుల కన్నెర్ర

చంద్రబాబు ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు నిరసనకు దిగారు. ఇటీవల విద్యా శాఖ విడుదల చేసిన రోల్ ఆఫ్ పీఎస్ హెచ్‌ఎం ఆదేశాలను సవరించాలంటూ ఆ ప్రతులను భోగి మంటల్లో దహనం చేశారు.

వివరాలు 12లో ▸

రోడ్డు పనులను అడ్డుకుని రైతు ఆందోళన

తిరుపతి జిల్లా పుదూరు పరిధిలో జరుగుతున్న సాగరమాల రోడ్డు నిర్మాణ పనులను రైతు తీగల భాస్కర్ అడ్డుకున్నాడు. తనకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించకుండానే.. పొలంలోని పంటను నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు న్యాయం చేయాలని కోరాడు.

వివరాలు 2లో ▸

29 మంది మావోయిస్టుల లొంగుబాటు

దుమ్ముగూడెం: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలో బుధవారం 29 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరంతా దర్బా, కేరళపాల్ ఏరియా కమిటీల్లో సభ్యులని, దండకారణ్యంలో జరిగిన పలు విధ్వంసకర ఘటనల్లో పాల్గొన్నారని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ వెల్లడించారు. గోగుండలో ఏర్పాటు చేసిన నూతన శిబిరంలో వీరు లొంగిపోయారని తెలిపారు.

మళ్లీ రిజిస్ట్రేషన్ల బాదుడు!

వచ్చే నెల నుంచి పెంపునకు సన్నాహాలు

11 నెలల్లోనే రెండోసారి స్థిరాస్తుల మార్కెట్ విలువల సవరణపై కసరత్తు

గత ఫిబ్రవరిలోనే 50 శాతం పెంచిన చంద్రబాబు ప్రభుత్వం

- దీంతో ఆస్తుల క్రయవిక్రయాల సమయంలో ప్రజలు లబోదిబో
- అదేమీ పట్టకుండా మళ్లీ రూ.3 వేల కోట్లకుపైగా ఆదాయమే లక్ష్యంగా చర్యలు?
- అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో విలువల సవరణ.. ప్రతిపాదనలు పంపాలని జాయింట్ సబ్ రిజిస్ట్రార్లకు ఆదేశాలు
- భూముల క్లాసిఫికేషన్‌ను మార్చే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచనలు
- విలువల సవరణ అత్యవసరమని చెబుతూ సబ్ రిజిస్ట్రార్ల సెలవులు రద్దు

2లో

వాస్తవానికి చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో మందగించిన అభివృద్ధి

రియల్ ఎస్టేట్ పడిపోయి రిజిస్ట్రేషన్ల శాఖకు భారీగా తగ్గిన ఆదాయం

ప్రజలపై చార్జీల బాదుడుతో ఆ నష్టాన్ని భర్తీ చేసే ప్రయత్నం

వైఎస్ జగన్ సీఎంగా ఉండగా ఏటా రూ.10 వేల కోట్ల రిజిస్ట్రేషన్ల ఆదాయం

చంద్రబాబు సర్కారు వచ్చాక రూ.8 వేల కోట్లకు పడిపోయిన వైనం

గత ఏడాది చార్జీలను ఏకంగా 50 శాతం పెంచడంతోనే ఈ మాత్రం రాబడి

కొరుకుడు పడని రేటు..

సర్కారు ఖజానాకు వేటు

ఐఏఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణ పనుల్లో అడుగడుగునా అవినీతి

- రాయపూడి వద్ద 30.47 ఎకరాల్లో జీ+1 పద్ధతిలో 115 బంగ్లాల నిర్మాణం
- 2018 ఫిబ్రవరి 19న రూ.246.09 కోట్లకు కేఎమ్వీ ప్రాజెక్ట్స్‌కు అప్పగించిన సీఆర్‌డీఏ
- 2019 నాటికే రూ.61.40 కోట్ల మేర పనులు పూర్తి.. రూ.184.69 కోట్ల మేర మిగిలిన పనులు
- 'పెద్దల' జోక్యంతో ఈ పనులు ఏకంగా రూ.429.23 కోట్లకు కేఎమ్వీ ప్రాజెక్ట్స్ సంస్థకే మళ్లీ అప్పగింత
- తద్వారా ప్రభుత్వ ఖజానాపై రూ.244.54 కోట్ల అదనపు భారం.. ఆ మేరకు కాంట్రాక్టు సంస్థకు భారీ లబ్ధి
- సీనరేజీ, జీఎస్టీ, వంటి పన్నుల రూపంలో కాంట్రాక్టర్‌కు రూ.86.79 కోట్లు రీయింబర్స్
- తాజాగా అదనపు హంగులు అంటూ మరో రూ.109.52 కోట్లతో టెండర్లు పిలవడానికి అనుమతి
- మొత్తంగా రూ.686.94 కోట్లకు చేరిన కాంట్రాక్టు అంచనా వ్యయం

2లో

- అంటే చదరపు అడుగుకు రూ.13,007.15 వ్యయం.. ఒక్కో బంగ్లా రూ.5.97 కోట్లు
- ఇదే రకమైన బంగ్లా హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై నగరాల్లో రూ.3 కోట్లకే వస్తుందంటున్న రియల్టర్లు
- కాంట్రాక్టర్‌కు 'ముఖ్య' నేత సన్నిహితుడు కావడం వల్లే ఈ దోపిడీ అంటున్న కాంట్రాక్టు వర్గాలు

రైతు ఇంట కానరాని సంక్రాంతి..

ఊరు.. ఉసూరు!

అన్నదాతలకు ప్రతి అడుగులో బాబు సర్కారు దగా

పుట్టెడు కష్టాల్లో రైతన్నలు.. ఏడాదిన్నరగా పడరాని పాట్లు

300 మందికి పైగా ఆత్మహత్యలు

విత్తనాలు, ఎరువుల నుంచి మద్దతు ధరల దాకా అగచాట్లే

వరుస వైపరీత్యాల బారిన పడి కుదేలు..

సీజన్‌లో పెట్టుబడి సాయంతో ఆదుకోని కూటమి సర్కారు

యూరియా కోసం పొలం పనులు వదిలేసి కార్యాలయాల ఎదుట బారులు

ఏ ఒక్క పంటకూ మద్దతు ధర దక్కక విలవిల..

ఎగిరిపోయిన ఉచిత పంటల.. ఈ-క్రాప్ అస్తవ్యస్థం

అందని పంటల బీమా పరిహారం.. సున్నా వడ్డీ రాయితీ

ఏ ఇంటా కానరాని సంతోషం.. పండుగ ఎలా చేసుకోవాలంటున్న రైతన్నలు

2లో

గ్లోబల్ ఫెస్టివల్ పొంగల్

6లో

కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు

గోపూజ చేసి, పొంగలి వండిన ప్రధానమంత్రి మోదీ

◀ ఢిల్లీలో కేంద్రమంత్రి ఎల్.మురుగన్ నివాసంలో జరిగిన వేడుకల్లో పొంగలి వండుతున్న ప్రధాని నరేంద్ర మోదీ

సీఎం ఇంటి ముందు వృద్ధ దివ్యాంగుడి ఆత్మహత్యాయత్నం

గతేడాది తన సమస్యను సీఎం చంద్రబాబుకు చెప్పకున్నా ఫలితం సున్నా

మరోసారి ముఖ్యమంత్రికి సమస్యను చెప్పకునేందుకు నారావారిపల్లికి రాక

అధికారులు అనుమతించక పోవడంతో పురుగుమందు తాగిన వృద్ధుడు

పరిస్థితి విషమం

5లో

తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం వద్ద మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జీవో ప్రతులను భోగి మంటల్లో దహనం చేస్తున్న పార్టీ నేతలు

బాబు పీపీపీపై భగ్గుమన్న భోగిమంట

రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నిరసన

వైద్యకళాశాలల ప్రైవేటీకరణ జీవో ప్రతులు దహనం

స్వచ్ఛందంగా కదం తొక్కిన ప్రజలు

చంద్రబాబు జనకంటక పాలనపై ధ్వజం

5లో

జర్నలిస్టులను వైద్య పరీక్షలకు ఆస్పత్రికి తీసుకువచ్చిన పోలీసులు

ఎన్‌టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ అరెస్టు

- రిపోర్టర్ సుధీర్‌ను సైతం అరెస్టు చేసిన సిట్
- మరో రిపోర్టర్‌తో సహా ఆరుగురి నుంచి వాంగ్మూలాలు

10లో

సెలవు

సంక్రాంతి సందర్భంగా నేడు సాక్షి కార్యాలయానికి సెలవు. శుక్రవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.

తాజా సమాచారం కోసం సాక్షి SAKSHI.COM సాక్షి SAKSHI TV

నేటి గుడ్డు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹75	ఫారం దగ్గర బ్రాయిలర్ లైవ్ బర్డ్	164 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో	277 కిలో
	లేయర్ లైవ్ బర్డ్	191 కిలో	స్కిన్ లెస్	315 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

ఇదంతేనా?

క్లుప్తంగా...

ప్రజలంతా సంతోషం, సమృద్ధితో వర్ధిల్లాలి

వైఎస్ జగన్ సంక్రాంతి శుభాకాంక్షలు

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రజలందరికీ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. 'చెడును దహనం చేస్తూ భోగి.. సంతోషానికి, సమృద్ధికి స్వాగతం పలుకుతూ సంక్రాంతి.. పశు సంపదను ప్రేమిస్తూ కనుమ.. మీకు, మీ కుటుంబ సభ్యులకు ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ శుభాకాంక్షలు' అని వైఎస్ జగన్ బుధవారం 'ఎక్స్'లో పోస్టు చేశారు.

ప్రముఖ కవయిత్రి ఇందిరాదేవి మృతికి వైఎస్ జగన్ సంతాపం

సాక్షి, అమరావతి: ప్రముఖ హిందీ, ఆంగ్ల కవయిత్రి, ప్రముఖ కవి దివంగత గుంటూరు శేషేంద్ర శర్మ సతీమణి రాజకుమారి ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్ (96) మృతి పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. 'రిటర్న్ ఎటర్నిటీ, పోయెమ్స్ ఆఫ్ మై నేషనల్ మెమొరీ, విండ్ బ్లోస్ ఫ్రమ్ స్కాఫోల్డ్ తదితర 12 పుస్తకాలు ఇందిరాదేవి రాశారు. తన కుటుంబ వారసత్వ చరిత్రను ''మెమోరీస్ ఆఫ్ ది దక్కన్'' పేరుతో కాఫీటేబుల్ బుక్‌గా ప్రచురించారు. వరల్డ్ పోయెట్రీ సొసైటీ ఇంటర్ కాంటినెంటల్ సంస్థ 1973లో ఇందిరాదేవిని నోబెల్ సాహిత్య పురస్కారానికి నామినేట్ చేసింది. ఇలాంటి అరుదైన గౌరవం పొందిన తొలి భారతీయ కవయిత్రి ఇందిరాదేవి కావడం విశేషం. ఆమె రాసిన కొన్ని ఆంగ్ల కవితలను ప్రముఖ కవి ముగ్దుమ్ ఉర్దూలోకి అనువదించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడెమీకి మొట్టమొదటి అధ్యక్షురాలిగా ఇందిరాదేవి బాధ్యతలు నిర్వర్తించారు. ఆమె చిత్రకారిణి కూడా. ముంబయిలో ఎం.ఎఫ్.హుస్సేన్ సారథ్యంలో ఇందిర గీసిన చిత్రాలతో 1970వ దశకంలో ప్రదర్శన నిర్వహించారు. గుంటూరు శేషేంద్ర శర్మ సతీమణిగా ఆయన సాహితీయాత్రలో ఇందిరాదేవి పాత్ర చిరస్మరణీయమైనది. ఇందిరాదేవి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి' అని తన సంతాప సందేశంలో వైఎస్ జగన్ పేర్కొన్నారు.

విశాఖ వెళ్లే విమానం హైదరాబాద్‌కు మళ్లింపు

హైదరాబాద్: అబుదాబి నుంచి విశాఖపట్నం వెళ్లాల్సిన 6ఈ 1443 విమానాన్ని బుధవారం హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు మళ్లించారు. ఈ విమానం ఉదయం విశాఖపట్నంలో దిగాల్సి ఉండగా, అక్కడ ప్రతికూల వాతావరణం వల్ల హైదరాబాద్‌కు మళ్లించారు. సాయంత్రం ఈ విమానం హైదరాబాద్ నుంచి విశాఖపట్నం బయలుదేరినట్లు సంబంధిత ఎయిర్‌లైన్స్ వర్గాలు వెల్లడించాయి. కాగా, గోవా నుంచి వచ్చిన 6ఈ–117 విమానాన్ని ల్యాండ్ అవుతున్న సమయంలో పక్షి ఢీకొంది. దీంతో అధికారులు రన్‌వేపై పరిస్థితిని పరిశీలించారు.

సాంకేతిక సమస్యతో ఆలస్యంగా..

బయలుదేరేందుకు సిద్ధమైన ఓ విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో మూడు గంటలు ఆలస్యంగా బయలుదేరిన ఘటన చోటు చేసుకుంది. హైదరాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీ బయలుదేరేందుకు సిద్ధమైన ఆకాశ ఎయిర్‌లైన్స్ విమానంలో బుధవారం సాయంత్రం ప్రయాణికులు ఎక్కికూర్చున్నారు. కాగా, విమానంలో సాంకేతిక సమస్యను గుర్తించిన పైలెట్ దానిని టేకాఫ్ చేయకుండా ట్యాక్సీవేకు తీసుకొచ్చాడు. మరమ్మతుల అనంతరం రాత్రి 8.30 గంటల తర్వాత విమానం ఇక్కడి నుంచి టేకాఫ్ తీసుకుని ఢిల్లీ బయలుదేరింది.

రోడ్డు పనులను అడ్డుకుని రైతు ఆందోళన

రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకున్న బాధిత రైతు తీగల భాస్కర్

నాయుడుపేట టౌన్: తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం పుదూరు గ్రామ రెవెన్యూ పరిధిలో జరుగుతున్న సాగరమాల రోడ్డు నిర్మాణ పనులను బుధవారం స్థానిక రైతు తీగల భాస్కర్ అడ్డుకుని తీవ్ర ఆందోళన చేశాడు. తనకు రావాల్సిన నష్ట పరిహారం పూర్తి స్థాయిలో చెల్లించే వరకు తన పొలంలో ఎలాంటి పనులు చేపట్టరాదని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నట్లు రైతు తెలిపారు. కేంద్రం మంజూరు చేసిన ఈ రోడ్డు నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయి. వీటిని ఏపీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ నిర్మిస్తోంది. భాస్కర్ పొలం మీదుగా రోడ్డు మ్యాపింగ్ రావడంతో రైతులకు నష్ట పరిహారం చెల్లించాకే నిర్మాణం చేపట్టాలని హైకోర్టు ఇటీవల తీర్పునిచ్చింది. ఈ క్రమంలో భాస్కర్‌కు చెందిన పంటను అనుమతుల్లేకుండా గుత్తేదారు ధ్వంసం చేసి, నిర్మాణం చేపట్టారు. రూ.లక్షలు విలువజేసే పంటను నాశనం చేసి కడుపు కొట్టారని బాధిత రైతు వాపోయాడు. అడ్డుకునేందుకు ప్రయత్నించగా తనను వాహనాలతో తొక్కించైనా నిర్మాణం చేపడతామని దౌర్జన్యం చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. అక్రమంగా మట్టి తరలింపులు చేపట్టారని, దీనిపై మళ్లీ న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు బాధిత రైతు తెలిపారు.

మళ్లీ రిజిస్ట్రేషన్ల బాదుడు!

వచ్చే నెల నుంచి పెంపు అమలు చేసేందుకు సన్నాహాలు

అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పిన చంద్రబాబు... ఇప్పటికే పలు విధాలుగా ప్రజలపై రూ.20,135 కోట్ల భారం మోపారు. వాహన కొనుగోళ్లపై జీఎస్టీ శ్లాబ్‌ను కేంద్ర ప్రభుత్వం 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించినా... రాష్ట్ర ప్రజలకు ఆ ఉపశమనం లేకుండా ఏకంగా పది శాతం రోడ్ సెస్ విధించారు. తద్వారా ప్రతి సంవత్సరం రూ.1,500 కోట్లను దండుకునేందుకు సిద్ధమయ్యారు. పండుగ పూట మందుబాబులకు ఝలక్ ఇస్తూ ప్రతి బాటిల్‌పై రూ.10 చొప్పున పెంచేశారు. ఇప్పుడు మరో బాదుడుకు తయారవుతున్నారు. ఏడాదిలోపే రెండోసారి రిజిస్ట్రేషన్ల చార్జీలు పెంచేందుకు వేగంగా కసరత్తులు సాగిస్తున్నారు.

సాక్షి, అమరావతి: సంపద సృష్టిస్తానని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఆ పని చేయలేక చేతులెత్తేశారు. ఓవైపు ఎడాపెడా అప్పులు చేస్తూ... మరోవైపు ప్రజలపై పన్నుల మీద పన్నులు బాదుతూ వారి నడ్డి విరుస్తున్నారు. చేస్తానన్న మేలును విస్మరించి... అడ్డగోలుగా ఆదాయాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా ఒకదాని వెంట ఒకటి భారం వేస్తున్నారు. ఈ క్రమంలో ఏడాది తిరగకుండానే రిజిస్ట్రేషన్ల చార్జీలను రెండోసారి సవరించేందుకు సబ్ రిజిస్ట్రార్లకు నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేశారు. చంద్రబాబు సర్కారు గత ఏడాది ఫిబ్రవరిలోనే స్థిరాస్తుల మార్కెట్ విలువలను పెంచింది. గ్రామీణ ప్రాంతాల్లో 40 శాతం, పట్టణాల్లో 50–60 శాతం మేర సవరించింది. ఇంత భారీగా చార్జీల పెంపుతో ఆస్తుల క్రయవిక్రయాల సమయంలో ప్రజలు లబోదిబో అంటున్నారు. కానీ, అడ్డగోలుగా ఆదాయాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా ఉన్న చంద్రబాబు సర్కారుకు ఇదేమీ పట్టడం లేదు. చార్జీలను ఇంకా పెంచేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. వచ్చే ఫిబ్రవరి నెల మొదటి వారం నుంచే దీనిని అమలు చేసేందుకు సన్నాహాలు సాగిస్తోంది.

సర్వే నంబర్ల వారీగా విలువల సవరణ

చార్జీల పెంపు ఉద్దేశంలో భాగంగా ఇటీవల అన్ని జాయింట్ సబ్ రిజిస్ట్రార్లకు రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులు అంతర్గతంగా పలు సూచనలు జారీ చేశారు. వారి పరిధిలోని స్థిరాస్తుల మార్కెట్ విలువ సవరణకు అవసరమైన పూర్తి డేటా సేకరించాలని పేర్కొన్నారు. అందులో ప్రధానంగా నాలా మార్పిడి చేసిన సర్వే నంబర్లు, జాతీయ రహదారి, రాష్ట్ర రహదారులు, జెడ్పీ, మండల పరిషత్ రోడ్లకు ఆనుకుని ఉన్న భూముల సర్వే నంబర్లను రెవెన్యూ అధికారుల నుంచి వెంటనే తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక సంస్థల నుంచి కొత్తగా చేర్చిన వాణిజ్య డోర్ నంబర్లు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు (సీఆర్‌డీఏ,

తుడా, ఉడా తదితర) లేదా స్థానిక సంస్థల ద్వారా ఏర్పడిన కొత్త రియల్ ఎస్టేట్ వెంచర్ల సర్వే నంబర్ల వివరాలను కూడా సేకరించాలని స్పష్టం చేశారు. రెండు రోజుల్లో ఇదంతా పూర్తిచేసి ఆ సర్వే నంబర్లలో మార్కెట్ విలువల పెంపునకు ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. ఇందుకోసం నాలుగు రకాల ఫార్మాట్లను స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ కార్యాలయం సబ్ రిజిస్ట్రార్లకు పంపింది. వాటి ప్రకారం సర్వే నంబర్ల వారీగా ఏ ప్రాంతాల్లో ఎంతమేర పెంచాలో ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశాలిచ్చారు. ఈ ప్రతిపాదనలను నాలుగు రోజుల్లోపు జాయింట్ కలెక్టర్ల నేతృత్వంలోని రివిజన్ కమిటీల ముందుంచి ఆమోదం తీసుకోవాలని, అనంతరం అన్ని జిల్లాల డీఐజీ కార్యాలయాలకు సమర్పించాలని పేర్కొన్నారు.

భూముల క్లాసిఫికేషన్ల మార్పు...

భూముల క్లాసిఫికేషన్‌ను మార్చేందుకు కూడా ప్రతిపాదనలు తయారు చేయాలని సబ్ రిజిస్ట్రార్లకు ప్రత్యేకంగా మరో అంతర్గత ఆదేశం ఇచ్చారు. క్లాసిఫికేషన్ మార్పు అంటే... ఒకే ప్రాంతంలో ఒక రేటు కాకుండా సర్వే నంబర్లవారీగా భూముల క్లాసిఫికేషన్ చేయాలని చెబుతున్నారు. దీంతో మార్కెట్ విలువలు అమాంతం పెరిగే ప్రమాదం ఉంటుంది. ఈ సవరణ ప్రక్రియను అత్యంత అత్యవసర, ప్రాధాన్య కార్యక్రమంగా పూర్తి చేయాలని ఆదేశాలిచ్చారు. అది పూర్తయ్యేదాక సబ్ రిజిస్ట్రార్లు, సిబ్బందికి సెలవులను కూడా రద్దు చేశారు.

వైఎస్ జగన్ పాలనలో ఏటా రూ.10 వేల కోట్ల రాబడి

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ఏడాదికి రూ.10 వేల కోట్లు ఉన్న రిజిస్ట్రేషన్ల ఆదాయం చంద్రబాబు సర్కారు వచ్చాక రూ.8 వేల కోట్లకు పడిపోయింది. అదికూడా గత ఏడాది రిజిస్ట్రేషన్ల చార్జీలను ఏకంగా 50 శాతం మేర పెంచడంతో ఆ మాత్రం ఆదాయమైనా వచ్చింది. లేదంటే పరిస్థితి ఇంకా దారుణంగా ఉండేదని స్పష్టంగా అర్థమవుతోంది. ఇప్పుడు మళ్లీ మార్కెట్ విలువలను సవరించి... ఆదాయం పెరిగినట్లు చూపించేందుకు చంద్రబాబు ఎత్తులు వేస్తున్నారు.

మందగించిన అభివృద్ధి.. పడిపోయిన ఆదాయం

ఫిబ్రవరి తొలి రోజుల్లోనే స్థిరాస్తుల మార్కెట్ విలువలు పెంచేందుకు రిజిస్ట్రేషన్ల శాఖ కసరత్తు చేస్తోంది. తక్కువలో తక్కువ రూ.3 వేల కోట్ల నుంచి రూ.4 వేల కోట్ల అదనపు ఆదాయమే లక్ష్యంగా సవరణ చేస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి రాష్ట్రంలో అభివృద్ధి మందగించింది. రియల్ ఎస్టేట్ లావాదేవీలు పడిపోయి రిజిస్ట్రేషన్ల శాఖకు ఆదాయం భారీగా తగ్గింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చార్జీల పెంపు ద్వారా ప్రజల ముక్కుపిండి వసూలు చేసి నష్టాన్ని భర్తీ చేసుకునేందుకు సిద్ధమైంది.

కొరుకుడు పడని రేటు.. సర్కారు ఖజానాకు వేటు!

ఐఏఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణ పనుల్లో అడుగడుగునా అవినీతి

సాక్షి, అమరావతి: రాజధానిలో భూమి ఉచితం.. ఇసుక ఉచితం.. అయినా ఒక్కో ఐఏఎస్ అధికారి బంగ్లా నిర్మాణ విలువ రూ.5.97 కోట్లుగా లెక్కగట్టడం ఇంజినీరింగ్ నిపుణులను, కాంట్రాక్టు వర్గాలను విస్మయ పరుస్తోంది. ధరల సర్దుబాటు, అదనపు పనుల పేరుతో నిర్మాణ వ్యయం మరింతగా పెరిగే అవకాశమూ లేకపోలేదు. ఈ స్థాయిలో నిర్మాణ విలువ ఉండటంపై ఇంజినీర్లు, రియల్టర్లు విస్తుపోతున్నారు. సీఆర్‌డీఏ పేర్కొన్న ప్రమాణాల మేరకు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి మహానగరాలతోపాటు విజయవాడలో అత్యంత ప్రధానమైన ప్రాంతంలోనూ భూమితోపాటు ఐఏఎస్ అధికారులకు నిర్మిస్తున్న బంగ్లాల వంటివి ఒక్కోటి రూ.3 నుంచి రూ.3.50 కోట్లకు దొరుకుతాయని రియల్టర్లు, ఇంజినీర్లు స్పష్టం చేస్తున్నారు. ఈ లెక్కన ఈ వ్యవహారంలో భారీ అవినీతి చోటుచేసుకుందని చెబుతున్నారు. కాంట్రాక్టు సంస్థ 'కేఎమ్వీ ప్రాజెక్ట్స్' ముఖ్య నేతకు అత్యంత సన్నిహితుడిది కావడంతో ప్రజాధనాన్ని భారీ ఎత్తున దోచిపెడుతున్నారనే చర్చ కాంట్రాక్టు వర్గాల్లో జోరుగా నడుస్తోంది. ఆ వివరాల్లోకి వెళితే.. రాజధానిలో రాయపూడి వద్ద ఐఏఎస్ అధికారులకు 30.47 ఎకరాల్లో జీ+1 పద్ధతిలో పైల్ ఫౌండేషన్‌తో ఆర్‌సీ కాలమ్స్, బీమ్స్‌తో అంతర్గత, బహిర్గత విద్యుదీకరణ, ఐటీ పనులు.. అంతర్గత, బహిర్గత ప్రాంతాల్లో ప్లంబింగ్ చేసి 5,28,125 చదరపు మీటర్ల నిర్మిత ప్రాంతంతో 115 బంగ్లాల నిర్మాణ పనులకు రూ.237.02 కోట్ల వ్యయంతో 2018 ఫిబ్రవరి 19న సీఆర్‌డీఏ టెండర్లు పిలిచింది. వాటిని కాంట్రాక్టు విలువ కంటే అదనంగా రూ.9.88 కోట్లకు.. అంటే రూ.246.09 కోట్లకు కేఎమ్వీ ప్రాజెక్ట్స్ సంస్థకు అప్పగించింది. 2019 నాటికే 28.5 శాతం పనులు అంటే రూ.61.40 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని.. రూ.41.80 కోట్ల బిల్లులు చెల్లించారని సీఎం చంద్రబాబు 2024లో విడుదల చేసిన శ్వేత పత్రంలో ప్రకటించారు. దీన్ని బట్టి.. ఐఏఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణ పనుల్లో రూ.184.69 కోట్ల విలువైన పనులు మిగిలాయి. వాటిని 2024లో చంద్రబాబు ప్రభుత్వం రద్దు చేసింది.

అంచనా వ్యయం ఏకంగా రూ.244.54 కోట్లు పెంపు

రద్దు చేసిన ఐఏఎస్ బంగ్లాల నిర్మాణ పనులకు 2018 ఫిబ్రవరి 19న జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొన్న వాటికి అదనంగా హోమ్ ఆటోమేషన్‌ను చేర్చి పనుల కాంట్రాక్టు విలువను రూ.184.69 కోట్ల నుంచి రూ.411.37 కోట్లకు పెంచేసింది. ఈ మేరకు 2025 ఫిబ్రవరి 17న సీఆర్‌డీఏ మళ్లీ టెండర్లు పిలిచింది. 2018–19తో పోల్చితే 2024–25లో సిమెంటు, స్టీలు, బంగ్లాల నిర్మాణంలో వినియోగించే సామగ్రి ధరల్లో పెద్దగా వ్యత్యాసం లేదు. అయినా సరే అంచనా వ్యయాన్ని అదనంగా రూ.226.68 కోట్లు పెంచేశారు. అంటే.. మిగిలిన పనుల విలువ కంటే అదనంగా వ్యయాన్ని పెంచేసినట్లు స్పష్టమవుతోంది. ఇక ఆ పనులను కాంట్రాక్టు విలువ కంటే అదనంగా రూ.17.86 కోట్లకు కోట్ చేసిన అంటే రూ.429.23 కోట్లకు అదే కేఎమ్వీ ప్రాజెక్ట్స్ సంస్థకు పనులు అప్పగించారు. అంటే.. నాడూ నేడు ఒకే కాంట్రాక్టు సంస్థే. కానీ, అప్పట్లో మిగిలిన పనుల విలువ రూ.184.69 కోట్లు కాగా, ఇప్పుడు వాటిని రూ.429.23 కోట్లకు అప్పగించారు. అంటే.. కాంట్రాక్టు విలువ రూ.244.54 కోట్లు ఎక్కువ ధరకు అప్పగించినట్లు స్పష్టమవుతోంది. ఆ మేరకు ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లడంతోపాటు కాంట్రాక్టర్‌కు ప్రయోజనం చేకూరుతుంది. పైగా సీనరేజీ, జీఎస్టీ, వంటి పన్నుల రూపంలో రూ.86.79 కోట్లు కాంట్రాక్టర్‌కు రీయింబర్స్ చేస్తామని హామీ ఇచ్చింది. తద్వారా అంచనా వ్యయం రూ.577.42 కోట్లకు చేరుకుంది.

అదనంగా రూ.109.52 కోట్ల పనులు

ఐఏఎస్ అధికారుల బంగ్లాలకు మరిన్ని హంగులు చేకూర్చే పనులు చేపట్టడానికి రూ.109.52 కోట్లతో సోమవారం ప్రభుత్వం పరిపాలన అనుమతి ఇచ్చింది. హోమ్ ఆటోమేషన్, అదనపు వార్డ్ రోబ్స్, అదనపు స్టోర్ రూమ్, జ్యూస్ సెంటర్, స్పైరల్ స్టెయిర్ కేస్, క్యానోపి బాల్కానీ, కార్ పార్కింగ్ షెడ్, గ్లేజ్డ్ రెయిలింగ్, టెన్సిల్ రూఫింగ్, హీట్ పంప్స్, అదనపు హెచ్‌వీఏసీ, ట్రాన్స్‌ఫార్మర్, బయట విద్యుదీకరణ పనులు చేపట్టాలని నిర్ణయించింది. ఈ పనులకు టెండర్లు పిలవాలని సీఆర్‌డీఏ కమిషనర్‌ను నిర్దేశించింది. నిజానికి ఈ పనులకు 2025 ఫిబ్రవరి 17న సీఆర్‌డీఏ పిలిచిన టెండర్లలోనూ హోమ్ ఆటోమేషన్, బయట విద్యుదీకరణ, ట్రాన్స్‌ఫార్మర్ వంటి పనులు ఉన్నాయి. అయినా సరే ఇప్పుడు అదనంగా ఆ పనుల పేరుతో రూ.109.52 కోట్లతో టెండర్లు పిలవాలని నిర్ణయించడం గమనార్హం. ఈ పనులు కూడా కేఎమ్వీ ప్రాజెక్ట్స్ సంస్థకే కట్టబెట్టడం తథ్యమని కాంట్రాక్టర్లు చెబుతున్నారు. ఈ రూ.109.52 కోట్లను కూడా కలుపుకుంటే.. 5,28,125 చదరపు అడుగుల నిర్మిత ప్రాంతంతో 115 ఐఏఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణ వ్యయం రూ.686.94 కోట్లకు చేరుతుంది. ఈ లెక్కన చదరపు అడుగు నిర్మాణ వ్యయం రూ.13,007.15. ఒక్కో బంగ్లా కాంట్రాక్టు విలువ రూ.5.97 కోట్లు.

[illegible]	[illegible]	19/02/2018	115 Survey, GEO technical Investigation, Design and Construction of Bungalows for AIS Principal Secretaries & AIS Secretaries consisting of total 115 Bungalows of G+1 Floors with BUA of 528125 Sq.ft with pile foundation, super structure with RC Column frame structure, Architectural Finishes, Internal Electrical, Internal Plumbing, HVAC works and IT works including 3 Years defect liability period under EPC system at Amaravati Government Complex, Andhra Pradesh.	Works	AP CAPITAL REGION DEVELOPMENT AUTHORITY	CHIEF ENGINEER-APCRDA	2,37,02,00,000	K M V PROJECTS LTD	2,46,09,78,000	Awarded

రాజధానిలో ఐఏఎస్ అధికారుల కోసం 115 బంగ్లాల నిర్మాణానికి 2018 ఫిబ్రవరి 19న రూ.237.02 కోట్ల కాంట్రాక్టు విలువతో టెండర్లు పిలిచి.. రూ.246.09 కోట్లకు కేఎమ్వీ పాజెక్ట్స్‌కు అప్పగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు

1148 [illegible]	[illegible]	17/02/2025	APCRDA - Completion of Balance Works of Design and Construction of Bungalows for AIS Principal Secretaries and AIS Secretaries consisting of total 115 Bungalows of (G plus 1) floors with BUA of 528125 Sq.ft. with Pile Foundation, Super Structure with RC Column Beams Framed Structure, Architectural Finishes, Internal Electrical and Plumbing works, HVAC works and IT works including External Electrical, Plumbing, Infrastructure Facilities, External Roads and Home Automation for total 115 Bungalows of (G plus 1) Floors for AIS Principal Secretaries and AIS Secretaries at Rayapudi Village, Amaravati, Andhra Pradesh on Design Build Lump sum (Percentage Tender) Contract system including DLP of 2 Years	Works	AP CAPITAL REGION DEVELOPMENT AUTHORITY	CHIEF ENGINEER APCRDA	[illegible]	KMV PROJECTS LTD	[illegible]	Awarded

115 బంగ్లాల నిర్మాణ పనుల్లో అదనంగా హోమ్ ఆటోమేషన్‌ను చేర్చి 2025, ఫిబ్రవరి 17న రూ.411.37 కోట్ల కాంట్రాక్టు విలువతో టెండర్లు పిలిచి.. రూ.429.23 కోట్లకు మళ్లీ ఆ పనులను కేఎమ్వీ ప్రాజెక్ట్స్‌కు అప్పగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Municipal Administration & Urban Development (CRDA) Department – Andhra Pradesh Capital Region Development Authority – Administrative Sanction for an amount of Rs.109.52 Crore towards the Additional works including enhanced storage, structural add-ons, upgraded amenities, and expanded HVAC and electrical systems for the All India Services (Principal Secretary & Secretary level) Bungalows, at Amaravati Capital City, Rayapudi Village, Amaravti, Andhra Pradesh - Orders – Issued.

==

MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (CRDA) DEPARTMENT

G.O.Rt.No.29 **Dated:12.01.2026**

Read the following:-

హోమ్ ఆటోమేషన్ తదితర అదనపు పనుల టెండర్ ఖరారైనప్పటికీ మళ్లీ అవే పనులు చేపట్టేందుకు రూ.109.52 కోట్లతో సోమవారం పరిపాలన అనుమతి ఇస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు

రైతు ఇంట కానరాని సంక్రాంతి.. ఊరు.. ఉసూరు

అన్నదాతలకు ప్రతి అడుగులో బాబు సర్కారు దగా / పుట్టెడు కష్టాల్లో రైతన్నలు.. రెండేళ్లుగా పడరాని పాట్లు.. 300 మందికిపైగా ఆత్మహత్యలు

సాక్షి, అమరావతి: పాడి పంటలు.. భోగి మంటలతో కళకళలాడాల్సిన అన్నదాతల లోగిళ్ల కళ తప్పాయి. పంటలు చేతికందే సమయంలో సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ సంక్రాంతి లక్ష్మికి స్వాగతాల తోరణాలు రైతన్నల ఇంట కనిపించడం లేదు. చంద్రబాబు సర్కార్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి రైతులకు కష్టాలు మొదలయ్యాయి. విత్తనాలు, ఎరువులు, చివరకు గిట్టుబాటు ధరల కోసం గత 19 నెలలుగా పడరాని పాట్లు పడుతున్నారు. ప్రభుత్వ నిర్వాకానికి తోడు వరుస వైపరీత్యాలతో పంటలు దెబ్బ తినగా, చేతికొచ్చిన అరకొర పంటకు మద్దతు ధర కోసం రైతన్నలు రోడ్డెక్కి ఆందోళనలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. గద్దెనెక్కగానే ఆర్బీకేల ద్వారా నాన్ సబ్సిడీ విత్తనాలకు మంగళం పాడేసిన చంద్రబాబు ప్రభుత్వం సబ్సిడీ విత్తనాలలో కూడా అడ్డగోలుగా కోతలు పెట్టి అన్నదాతలకు నాణ్యమైన విత్తనాలు అందించకుండా ముప్పు తిప్పలు పెడుతోంది. మరోవైపు అదునుకు యూరియా అందక రైతులు పడిన ఇక్కట్లు వర్ణనాతీతం. ఎన్నడూ లేనివిధంగా ఒక్క కట్ట యూరియా కోసం పొలం పనులు వదిలేసి కిలోమీటర్ల కొద్దీ క్యూలైన్లలో పడిగాపులు కాయాల్సిన దుస్థితి దాపురించింది. సూపర్ సిక్స్ సహా ఎన్నికల హామీల అమలులో ఘోరంగా విఫలమైన చంద్రబాబు సర్కారుపై రైతన్నలు మండిపడుతున్నారు.

మద్దతు ధర దక్కక.. కొనేవారు లేక..

చంద్రబాబు సర్కారు అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క పంటకూ గిట్టుబాటు ధర కాదు కదా కనీసం కొనేవారు లేని దుస్థితి ఏర్పడింది. ధాన్యం, పత్తి, ఉల్లి, టమాటా, మిరప, మామిడి, పొగాకు, అరటి, చీని... ఇలా ఏ ఒక్క పంటకు మద్దతు ధర దక్కక రైతులు తీవ్రంగా నష్టపోయారు. గత ఖరీఫ్ సీజన్‌లో ఓవైపు తీవ్ర వర్షాభావ పరిస్థితులకు తోడు మొంథా, దిత్వా లాంటి తుపాను వైపరీత్యాలు అన్నదాతల కష్టాన్ని మట్టిపాలు చేశాయి. ఒక్క మొంథా తుపాను వల్లే దాదాపు 15 లక్షల ఎకరాల్లో పంటలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. వర్షాభావ పరిస్థితులతో

ఏలూరు జిల్లా కో–ఆపరేటివ్ సొసైటీ వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు (ఫైల్)

రాయలసీమ జిల్లాల్లో మరో మూడు లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లినా చంద్రబాబు సర్కారు ఏ ఒక్క రైతుకూ పైసా పరిహారం ఇచ్చిన పాపాన పోలేదు. ఒకపక్క పతనమైన దిగుబడులు.. మరోపక్క కనీస మద్దతు ధరలు కరువై రైతన్నలు రోడ్డెక్కారు. చంద్రబాబు సర్కారు నిర్వాకాలతో గతేడాది రూ.35 వేల కోట్లకుపైగా దిగుబడి, పంట నష్టాలను చవి చూడాల్సిన దుస్థితి ఏర్పడింది.

సుఖీభవ పేరిట దగా..

తాము అధికారంలోకి రాగానే పీఎం కిసాన్‌తో సంబంధం లేకుండా ప్రతీ రైతుకు ఏటా రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తామని సూపర్ సిక్స్‌లో చంద్రబాబు హామీ ఇచ్చారు. తొలి ఏడాది ఈ పథకానికి పూర్తిగా ఎగనామం పెట్టారు. రెండేళ్లలో ఒక్కో రైతుకు రూ.40 వేల చొప్పున ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.పది వేలు మాత్రమే విదిల్చారు. అన్నదాతా సుఖీభవలో ఒక్కో రైతుకు రెండేళ్లలో రూ.30 వేలు ఎగ్గొట్టారు. ఎన్నికల హామీ మేరకు 53,58,366 మంది రైతులకు పథకాన్ని వర్తింప చేయాల్సి ఉండగా ఏడు లక్షల మందికి సాయం అందించకుండా కోత పెట్టారు. ఈ ఒక్క పథకం కింద రెండేళ్లలో రైతులకు రూ.16,746 కోట్లు ఎగ్గొట్టారు. ఇక ఏ ఒక్క కౌలు రైతుకూ పైసా కూడా పెట్టుబడి సాయం ఇచ్చిన దాఖలాలు లేవు.

బీమా పోయింది.. ఇన్‌పుట్ సబ్సిడీ లేదు

చంద్రబాబు సర్కారు రాగానే ఉచిత పంటల బీమాను అటకెక్కించింది. సున్నా వడ్డీ పంట రుణం పథకానికి సున్నా చుట్టేశారు. ధరల స్థిరీకరణ నిధిని ఎత్తేశారు. ఇన్‌పుట్ సబ్సిడీని ఎగ్గొట్టారు. ఈ–క్రాప్ విధానాన్ని నిర్వీర్యం చేశారు. రైతు సంక్షేమ పథకాలకు మంగళం పాడేశారు. 2024 జూన్‌లో కట్టాల్సిన రూ.930 కోట్ల ప్రీమియం సొమ్ములు చెల్లించకపోవడంతో 11 లక్షల మంది రైతులకు రూ.1,385 కోట్ల బీమా పరిహారం అందకుండా చేశారు. 3.91 లక్షల మంది రైతులకు రూ.328 కోట్ల కరువు సాయం ఎగ్గొట్టారు. దాదాపు 12 లక్షల మందికి రూ.500 కోట్ల సున్నా వడ్డీ రాయితీకి సున్నా చుట్టేశారు. వరుస వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న ఆరున్నర లక్షల మందికి రూ.వెయ్యి కోట్లకుపైగా ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించలేదు. ప్రభుత్వ నిర్వాకం వల్ల దాదాపు 300 మందికిపైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడగా ఏ ఒక్క కుటుంబానికీ పైసా పరిహారం ఇవ్వలేదు. మరి చేతిలో చిల్లిగవ్వ లేని దుస్థితిలో తాము పండగెలా చేసుకోవాలని రైతులు ప్రశ్నిస్తున్నారు.

ఏ పంటకూ మద్దతు లేదు..

అన్నదాతా సుఖీభవ కింద ఏటా రూ.20 వేలు ఇస్తామన్నారు. తొలి ఏడాది ఎగ్గొట్టారు. రెండో ఏడాది ఎవరికి పడ్డాయో తెలియడం లేదు. ఎకరాకు రూ.లక్ష చొప్పున అప్పు చేసి టమాటా, పత్తి, కూరగాయలు సాగుచేశా. అధిక వర్షాల వల్ల పంటలన్నీ దెబ్బతిన్నాయి. కొద్దిగా పత్తి మిగలగా క్వింటాకు రూ.5 వేలు మించి ఇవ్వలేదు. కేంద్రానికి తీసుకెళ్తే కొనే పరిస్థితి లేదు. చేతిలో పెట్టుబడి డబ్బులు లేక రబీ సాగుకు మా గ్రామంలో చాలా మంది రైతులు దూరమయ్యాం. ఏ ఒక్క పంటకూ మద్దతు ధర దక్కడం లేదు. రైతులందరూ ఆర్థికంగా చితికిపోయారు. పండుగలు చేసుకునే పరిస్థితి లేదు.

– కే.తిమ్మయ్య, నలకలదొడ్డి, కర్నూలు జిల్లా

ఆదుకోవడంలో దారుణ వైఫల్యం..



కౌలు రైతులకు పైసా కూడా పెట్టుబడి సాయం అందలేదు. ఉచిత పంటల బీమాను ఎత్తివేయడంతో ప్రీమియం భారంగా మారింది. లక్షలాది మంది రైతులు పంటల బీమాకు దూరమయ్యారు. పంట నష్టపరిహారం, సున్నా వడ్డీ రాయితీ లేదు. ఓవైపు దిగుబడులు తగ్గిపోగా మరోపక్క ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. రైతులను ఆదుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఏ ఇంటా సంక్రాంతి సంతోషం లేదు.

– వి. కృష్ణయ్య, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

90 శాతం కౌలు రైతులే...



కౌలు రైతులను ఆదుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం విఫలమైంది. దాదాపు 300 మందికి పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడితే వారిలో 90 శాతానికి పైగా కౌలురైతులే ఉన్నారు. ఏ ఒక్కరికీ పైసా పరిహారం ఇచ్చిన పాపాన పోలేదు.

– ఎం.హరిబాబు, ప్రధాన కార్యదర్శి, ఏపీ కౌలురైతుల సంఘం

హైలెస్సో.. హైలెస్సా..

ప్రకాశం జిల్లా మడనూరు పల్లెపాలెంలోని సముద్ర తీరంలో మత్స్యకార సంక్షేమ సమితి బుధవారం పడవల పోటీలు నిర్వహించింది. మత్స్యకారులు ఉత్సాహంగా పాల్గొనగా.. ప్రజలు పెద్దసంఖ్యలో గ్రామానికి చేరుకొని పోటీలను వీక్షించారు. – కొత్తపట్నం

పడవల పోటీలో పాల్గొన్న మత్స్యకారులు

భోగికి నిండుగా లక్షన్నర పిడకల దండ

రాయవరం: భోగభాగ్యాలను అందించే భోగి పండగ సందర్భంగా బుధవారం తూర్పుగోదావరి జిల్లా సోమేశ్వరంలో పిడకలతో తయారు చేసిన భారీ దండ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చేకూరి సాయిరామకృష్ణ ఆధ్వర్యంలో లక్షన్నర పిడకలతో తయారు చేసిన దండను గ్రామంలో ఊరేగించారు. అనంతరం భోగి మంట వేసి.. కానుమిల్లి సత్యం, శేషమ్మ వంశీయులు, గ్రామస్తులు ఆనందంగా గడిపారు.

కోడెగిత్తల జోరు.. యువత హుషారు

వెదురుకుప్పం: సంక్రాంతి సంబరాల్లో భాగంగా చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం కాపు మొండివెంగనపల్లెలో బుధవారం జల్లికట్టు పోటీలు ఉత్సాహంగా జరిగాయి. కోడెగిత్తలను వస్త్రాలతో అందంగా అలంకరించి, కొమ్ములకు పలకలు కట్టి బరిలోకి దింపారు. జోరుగా దూసుకువచ్చే కోడెగిత్తలను నిలువరించేందుకు యువకులు పోటీపడ్డారు. వాటికి కట్టిన చెక్క పలకలను సొంతం చేసుకునేందుకు పోటీపడ్డారు. ఈ సందర్భంగా పశువుల కిందపడి 15 మందికిపైగా గాయపడ్డారు.

బరుల వద్ద డబ్బుల కౌంటింగ్ మెషీన్లు

మురమళ్లలో కోడిపందేల బరుల వద్ద ఏర్పాటు చేసిన కౌంటింగ్ మెషీన్లు

ఐ.పోలవరం: కోడి పందేల బరుల వద్ద పెద్ద ఎత్తున డబ్బుల కౌంటింగ్ మెషీన్లు దర్శనమిస్తున్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం మురమళ్ల వద్ద కోడిపందేలు నిర్వహిస్తుండగా.. ఒక్కొక్క పందెం రూ.లక్షల్లో ఉంటోంది. పెద్ద బరిలో రోజుకు 25కు పైగా పందేలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నగదు చేతులు మారుతుండడంతో నిర్వాహకులు జూదగాళ్ల సౌకర్యార్థం ఏకంగా కౌంటింగ్ మెషీన్లు ఏర్పాటు చేయడం గమనార్హం.

తరతరాల తీపి జ్ఞాపకం..

పల్నాడు జిల్లా శావల్యాపురంలో నాలుగు తరాల కలయిక

గడుపూడి నరసయ్య–పాపమ్మ ఉమ్మడి కుటుంబసభ్యులు

శావల్యాపురం: పల్నాడు జిల్లా శావల్యాపురంలో తరతరాలు గుర్తుండిపోయేలా.. నాలుగు తరాల కుటుంబసభ్యులు ఒకేచోట చేరి సంతోషంగా సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటున్నారు. శావల్యాపురానికి చెందిన గడుపూడి నరసయ్య–పాపమ్మకు సంబంధించిన నాలుగు తరాల కుటుంబసభ్యులు దేశవిదేశాల్లో స్థిరపడ్డారు. వారంతా సంక్రాంతి సందర్భంగా కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. దీనిని నిజం చేస్తూ.. 65 మంది కుటుంబసభ్యులు శావల్యాపురం చేరుకున్నారు. అందరూ కలిసిమెలిసి పిండి వంటలు చేస్తూ.. యోగక్షేమాలు తెలుసుకుంటూ.. వేడుకల్లో పాల్గొని ఆనందంగా గడిపారు. ఇలా అందరూ ఒకేచోట కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. దీని వల్ల తరతరాల వాళ్లు కలిసిమెలిసి ఉంటారని, ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా అండగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో గడుపూడి వెంకట్రాయుడు, భిక్షావతి, ఆచార్య ఎంజీ రంగా వ్యవసాయ శాస్త్రవేత్త చెరుకూరి శ్రీనివాసరావు, గడుపూడి వెంకటరాయుడు, చెరుకూరి కోటినారాయణ, గడుపూడి విశ్వనాథం, జాలాది నాగప్రసాద్, గోరంట్ల సత్యనారాయణ పాల్గొన్నారు.



> సర్వవ్యాప్తి చెంది, వేయి కిరణాలు కలిగి,
> విశ్వ నేత్రుడివై, తేజస్సును అనుగ్రహిస్తున్న
> ఓ సూర్య భగవానుడా... నీకు నమస్కారం.
>
> – సూర్యోపనిషత్తు

సాక్షి
గురువారం, 15 జనవరి 2026

ముంబైని గెలిచేదెవరు?

దాదాపు దశాబ్ద కాలం తర్వాత బృహన్ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ)కి గురువారం ఎన్నికలు జరగబోతున్నాయి. రెండు కోట్లమంది జనాభాతో, కోటి మూడు లక్షలమంది ఓటర్లతో ఉండే ఆ మహానగరం మొగ్గు ఎటువైపుందోనన్న ఉత్కంఠ సామాన్యుల్లో మాత్రమే కాదు... రాజకీయపక్షాల్లో సైతం నెలకొనివుంది. ఇన్నాళ్లూ కరోనా మహమ్మారి, ఓబీసీ కోటాపై నడిచిన కోర్టు కేసులు ఎన్నికలకు ఆటంకంగా నిలిచాయి. దేశంలోనే అత్యంత సంపన్నవంతమైన కార్పొరేషన్‌గా, దాదాపు రూ. 60,000 కోట్ల బడ్జెట్‌తో ఢిల్లీ, బెంగళూరు, కోల్‌కతాలను ముంబై మించిపోయింది. అధికార మహాయుతి కూటమిలో ఉంటూ కీచులాడుకుంటున్న పార్టీలను ఏకం చేయటంతోపాటు, రెండు దశాబ్దాల నుంచి దూరదూరంగా ఉంటున్న దాయాదులు ఠాక్రే సోదరుల్ని సైతం కలిపిన ఘనత ఈ ఎన్నికలదే. ఇంతవరకూ తనతో కలిసి నడిచిన ఉద్ధవ్ ఠాక్రే, శరద్ పవార్‌లు దూరం జరగటంతో గత్యంతరం లేని కాంగ్రెస్ ప్రకాశ్ అంబేడ్కర్ నేతృత్వంలోని వంచిత్ బహుజన్ అఘాడీ(వీబీఏ)తో పొత్తు పెట్టుకుంది. 1998 నాటి లోక్‌సభ ఎన్నికల్లో తమ రెండు పార్టీలూ మహారాష్ట్రలో మెజారిటీ స్థానాలు గెల్చుకున్నాయని గుర్తుచేస్తోంది.

బీఎంసీ అనగానే కాంట్రాక్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, మహానగర పాలనాధికారం వగైరాలుంటాయి గనుక ఈ ఎన్నికల్లో విజేతగా ఆవిర్భవించే పార్టీ అదుపులో పుష్కలంగా నిధులు, దండిగా రాజకీయ పలుకుబడి, అస్మదీయులకు పంచిపెట్టేందుకు రకరకాల ప్రాజెక్టులు సిద్ధంగా ఉంటాయి. రాష్ట్రాన్నేలుతున్న బీజేపీ–షిండే శివసేన–అజిత్ పవార్ ఎన్సీపీలతో కూడిన మహాయుతి ఇప్పటికే బీఎంసీ తమ చేతికొచ్చినంత ఆత్మవిశ్వాసంతో ఉంది. తమ రాజ్యాధికార శక్తి, సంస్థాగత నిర్మాణం అందుకు తోడ్పడగలవని భావిస్తున్నాయి. శివసేన పేరునూ, గుర్తునూ ఏక్‌నాథ్ షిండే కైంకర్యం చేయగా బలహీనపడిన ఉద్ధవ్ ఠాక్రే నాయకత్వంలోని శివసేన(యూబీటీ) గత్యంతరం లేక ఇరవయ్యేళ్ల క్రితం వేరుపడిన దాయాది రాజ్ ఠాక్రేకు సన్నిహితమై ఆయన పార్టీ మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన(ఎంఎన్ఎస్)తో పొత్తు పెట్టుకుంది. ఎప్పటిలా ముంబైలో యూపీ, గుజరాత్, బిహార్‌ల నుంచి వలసొచ్చేవారితో మరాఠీలకు అన్యాయం జరుగుతున్నదంటూ ఆ సోదర ద్వయం నిప్పులు చెరుగుతోంది. త్రిభాషా సూత్రాన్ని మహాయుతి సర్కార్ ఆ మధ్య అమల్లోకి తీసుకొచ్చే ప్రయత్నం చేయటం మరాఠీ ప్రజల్ని దెబ్బతీయటానికేనన్నది వారి అభియోగం. అయితే బీఎంసీ పరిధిలో మరాఠీ మాట్లాడే వారు 30 శాతం మించరు. 1960ల్లో శివసేన ఎదుగుదలకు తోడ్పడిన ప్రాంతీయత, అస్తిత్వవాదం ఇప్పుడేమాత్రం పనికొస్తాయన్నది పెద్ద ప్రశ్న. అందుకే కావొచ్చు... ఇళ్లల్లో పనిచేసే మహిళలకు నెలకు రూ. 1,500; 700 చదరపు అడుగుల వరకూ ఉండే ఇళ్లకు ఆస్తి పన్ను మినహాయింపు వగైరా హామీలిస్తున్నారు.

ముంబైకి పెట్టుబడుల వరద పారించామంటూ ఎన్నికల ప్రచారం మొదలెట్టిన బీజేపీ ప్రత్యర్థుల దూకుడు చూసి పంథా మార్చుకుంది. నగరంలో 'బెస్ట్' బస్సుల్లో మహిళలకు 50 శాతం రాయితీ, వచ్చే అయిదేళ్లూ మున్సిపల్ చార్జీల పెంపుపై మారటోరియం, నిరుపేదలకు ఇళ్లు వగైరాలు మాట్లాడుతోంది. ఆ పార్టీ వలసొచ్చినవారి ప్రయోజనాలకే పాటుబడుతున్నదన్న అనుమానాలున్నా, మరాఠీ మధ్యతరగతి వర్గానికి దగ్గరయ్యామని బీజేపీ భావిస్తోంది. ఆ సంగతలా ఉంచి ఈ ఎన్నికల్లో కూడా ఉచితాలు వినబడటం ఆశ్చర్యం కలిగించే అంశం. ప్రభుత్వాలతో పోలిస్తే రుణ సేకరణకు పరిమితులుండే కార్పొరేషన్లలో ఇలాంటి రాయితీలు, వాగ్దానాలు ఆచరణ సాధ్యమేనా అని చూడటం లేదు.

దేశంలో అన్ని కార్పొరేషన్ల మాదిరే బీఎంసీకి... ఆమాటకొస్తే దాంతోపాటే ఎన్నికలు జరగబోతున్న మహారాష్ట్రలోని మరో 28 కార్పొరేషన్లకూ ఎన్నో సమస్యలున్నాయి. ఉపాధి లేమి, ప్రాథమిక సదుపాయాల లేమి, అస్తవ్యస్త రహదారులు వగైరాలు అందులో కొన్ని. అయితే భావోద్వేగాలూ... లేకుంటే తాయిలాలూ తప్ప ఏ పార్టీ దగ్గరా భవిష్యత్తుకు పనికొచ్చే పథకాలున్నట్టు కనబడదు. దేశ ఆర్థిక రాజధానిగా ఉంటున్న ముంబై ఎటు మొగ్గినా దానికి పెద్దగా ఒరిగేదేమీ ఉండబోదని ఎన్నికల ప్రచారం తంతు చూస్తే అనిపిస్తుంది.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు పుష్య మాసం, **తిథి:** బ.ద్వాదశి రా.8.18 వరకు, తదుపరి త్రయోదశి, **నక్షత్రం:** జ్యేష్ఠ తె.6.18 వరకు (తెల్లవారితే శుక్రవారం), తదుపరి మూల, **వర్జ్యం:** ఉ.9.53 నుండి 11.39 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.10.19 నుండి 11.03 వరకు, తదుపరి ప.2.44 నుండి 3.28 వరకు, **అమృత ఘడియలు:** రా.8.27 నుండి 10.14 వరకు, **మకర సంక్రాంతి, ఉత్తరాయణం ప్రారంభం**

సూర్యోదయం : 6.38
సూర్యాస్తమయం: 5.41
రాహుకాలం : ప.1.30 నుండి 3.00 వరకు
యమగండం : ఉ.6.00 నుండి 7.30 వరకు

సోషల్ టాక్

అన్నీ నువ్వే!



నిందల ఆట ఆపు. కిటికీ లోంచి చూడటం ఆపేసి, అద్దంలో చూడటం మొదలుపెట్టు. నీ సమస్య నువ్వే అని నువ్వు అంగీకరించలిగినప్పుడు, పరిష్కారం కూడా నువ్వే అవుతావు. జీవితంలోని లోపాలకు నీ వంతు బాధ్యత ఎంతో గుర్తించు. బతకటం తేలికవుతుంది.

– ఎరిక్ డి థామస్, మోటివేషనల్ స్పీకర్

సపోర్ట్

బాల్యంలో మన ఇష్టాలకు అనుకూలత కల్పించే వాతావరణం ఇంట్లో ఉండటం అవసరం. స్కూల్ నుండి ఇంటికి వచ్చాక నా తొలి ప్రాధాన్యం హోమ్‌వర్క్ కాదు, నృత్య సాధన చేయటం. ఆ నైపుణ్యమే ఆ తర్వాత నాకు సినిమాల్లో గొప్ప ఆస్తిగా మారింది.

– భానుప్రియ, నటి

మన వాదన

మనమందరం నిజమైన స్త్రీవాదులుగా ఉండాలి. మహిళాభ్యుదయ విధానాల కోసం మన వాదన వినిపించాలి. మహిళల ఆర్థిక సాధికారత అనేది వ్యక్తిగత గౌరవానికి సంబంధించినది మాత్రమే కాదు, మొత్తం సామాజిక పురోగతికి మార్గం కూడా.

– డింపుల్ యాదవ్, లోక్‌సభ ఎంపీ

విప్లవాలు

సంపూర్ణ విప్లవం అనేది విశ్వవ్యాప్త వ్యవహారం. కానీ, తలుపు వద్ద వేచి ఉన్న మన చిన్న చిన్న విప్లవాలకు ఏమైంది? అవి మనల్ని భారీ సంస్కరణల కోసం ఎదురు చూడకుండా మన సొంత జీవితాల్లో అర్థవంతమైన ప్రయత్నాలకు ప్రేరేపిస్తాయి.

– హరప్రసాద్ దాస్, ఒడియా కవి

దయ

జీవితం అనేది మసాలా దినుసులు వేసి చేసిన వంటకం కాదు. ఇది మానవ సంబంధాలలోని ఒడిదుడుకులను నేర్పుగా సమన్వయ చేసుకునే కళ. మీలోని నిజమైన బలం, పులుపులోని మాధుర్యాన్ని కనుగొనటానికి అవసరమైన దయను కలిగి ఉండటంలో ఉంది.

– గరిమా సంజయ్, రచయిత్రి

పురోగతి

నా దృష్టిలో విజయం అంటే, నిన్నటి కంటే నేడు మెరుగవటం. ఈ రోజు నేర్చుకున్న దాని వల్ల రేపు మెరుగ్గా ఉండటం. గతానికి, వర్తమానానికీ, భవిష్యత్తుకు తేడా లేకపోతే మనం ఎన్ని మైళ్లు నడిచినా, కదలకుండా ఒకే చోట ఉండిపోయినట్లు.

– నితిన్ రాకేష్, ఎంఫసిస్ సీఈవో

క్విక్ డెలివరీలో భద్రత ఎంత?

అభిప్రాయం

అనింద్యో చక్రవర్తి

సుమారు రెండేళ్ళ క్రితం నాటి ఘటన. డెలివరీ బాయ్ ఇంటి తలుపు తట్టాడు. వస్తువును అందుకునేందుకు తలుపు తెరవగానే ఆతని చీలమండపై లోతైన గాయం కనిపించింది. చిరిగిన ప్యాంటు అతని యాక్సిడెంట్ గురించి చెప్పకనే చెబుతోంది. నొప్పిని ఓర్చుకుంటూనే చెప్పిన సమయానికే వస్తువును అందజేశాడు. నేను ఊహించినట్లుగానే, అతని స్కూటర్‌ను ఏదో కారు ఢీకొట్టిందని తెలిసింది. కిందపడి గాయపడ్డాడు. అదృష్టవశాత్తు, స్కూటర్‌కు ఏమీ కాలేదని అతను ఊరట చెందడం నన్నింకా బాధించింది. అది అతనికి దినసరి అద్దెపై ఇచ్చింది కనుక, దానికి ఏమైనా అయితే, అతని అరకొర ఆదాయానికి మరింత చిల్లుపడుతుంది.

నైతిక బాధ్యతగా భావించి ఒకటి రెండు బ్యాండ్–ఎయిడ్లు, ఒక 200 రూపాయల నోటు అతని చేతిలో పెట్టాను. డాక్టర్ దగ్గరికి వెళ్ళి ఫస్ట్ ఎయిడ్ చేయించుకొమ్మని ఒక సలహా కూడా ఇచ్చాను. కానీ అతను ఆ నోటును జేబులో కుక్కుకుని, మళ్ళీ పనిలో పడతాడనే అనిపించింది. అతనికి గాయానికి ఏదో మందు పూయించుకోవడమో లేదా కట్టు కట్టించుకోవడమో చేసేంత వ్యవధి కూడా లేదు. ఇతని తప్పిదం వల్లనే ఆ యాక్సిడెంట్ అయివుంటుందని కూడా నా అనుమానం. డెలివరీ బాయ్‌లు తాము తీసుకెళుతున్నవాటిని వీలైనంత త్వరగా అందించాలన్న తొందరలో ట్రాఫిక్ సిగ్నల్స్ పట్టించుకోకపోవడం, రాంగ్ సైడులో వెళ్ళిపోవడం నేను అంతకుముందు గమనించక పోలేదు.

ట్రాఫిక్ ఉల్లంఘనలు

అంత హడావిడి పడవలసిన అవసరం లేదని వారికి పని ఇస్తున్న క్విక్–సర్వీస్ కంపెనీలు వాదిస్తాయి. ఆ రంగం పరిభాషలో వారు 'భాగస్వాముల' కింద కూడా లెక్క. తాము వారికి సరుకును అందించే 'గుప్త' ప్రదేశాలు, గమ్యస్థానాలకు తక్కువ సమయంలో వెళ్ళదగినవిగానే ఉంటాయని అవి చెబుతాయి. సిద్ధాంతం ప్రకారం డెలివరీ బాయ్ నడుచుకుంటూ వెళ్ళి కూడా ఇచ్చి రావచ్చు. వారు గంటకు సగటున 15 కిలోమీటర్ల వేగంతో మాత్రమే వెళుతున్న మాట కూడా నిజం. అయినా, వారు ట్రాఫిక్ రూల్స్‌ను ఎప్పటికప్పుడు ఎందుకు అతిక్రమిస్తున్నట్లు? ఒక్క బెంగళూరు నగరంలోనే, 2025లో వీరు దాదాపు 64,000 ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడినట్లు తేలింది. ఇది నవంబర్ 15 నాటి వరకు అందుబాటులో కొచ్చిన డేటా మాత్రమే.

మరి, డెలివరీ బాయ్‌లు ఎందుకంత పరుగులు తీస్తున్నట్లు? ఈ ప్రశ్నకు జవాబు క్విక్–సర్వీస్ రంగ లాభ నష్టాల లెక్కల్లో ఉంది. బాయ్‌లు గంటకు సగటున రూ. 102 సంపాదిస్తారని కామర్స్ కంపెనీలు పేర్కొంటున్నాయి. అవి తమకయ్యే ఖర్చును లెక్కలోకి తీసుకోవడం లేదని యూనియన్లు చెబుతున్నాయి. పెట్రోల్, మెయింటెనెన్స్ ఖర్చులు పోగా, మహా అయితే, గంటకు రూ. 81 చొప్పున లభిస్తుందని అవి అంటున్నాయి. నెలకు 26 రోజులు ఎవరన్నా రోజుకు 10 గంటలు పనిచేస్తే వచ్చేది రూ. 21,000.

- పది నిమిషాల్లో సరుకును గమ్యస్థానాలకు చేర్చే విధానాన్ని క్విక్ కామర్స్ సంస్థలు ఉపసంహరించుకుంటున్నాయి. ఈ 'వేగం' వల్ల డెలివరీ బాయ్స్ ఒత్తిడికి లోనవడం, ప్రమాదాలు జరుగుతుండటం వల్ల డిసెంబర్ 31న మెరుపు సమ్మెకు దిగడంతో కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ మధ్యవర్తిత్వం నెరిపింది.

నెలకి ఆ పాటి సంపాదించాలన్నా ఆ 10 గంటల లోపల డెలివరీ వర్కర్ 30–35 ట్రిప్పులు వేయాలి. ఒక డెలివరీ పూర్తి చేసి, దాన్ని యాప్‌లో మార్క్ చేసిన తర్వాతనే, అతనికి మరో ట్రిప్పునకు అవకాశం లభిస్తుంది. వారికి వెంట వెంటనే డెలివరీ అవకాశాలు రావు. కొంత సమయం వేచి ఉండక తప్పదు. అందుకని వేగంగా చేరవేస్తే మరో అసైన్‌మెంట్ లభిస్తుందని తాపత్రయపడతారు.

సరుకును అందివ్వడంలో మందకొడిగా వ్యవహరిస్తే వర్కర్లు పరోక్షంగా శిక్షకు గురవుతారని యూనియన్లు వెల్లడిస్తున్నాయి. అంతకుముందు వెన్ను తట్టి ఇచ్చిన 'బ్యాడ్జీ'లను కంపెనీలు వెనక్కి తీసేసుకుంటాయి. ఆ మేరకు డెలివరీ అవకాశాలు తగ్గిపోతాయి. ఇంతమందికి చేర్చగలిగితే అంటూ లక్ష్యాలు నిర్దేశించి, వాటిని పూర్తి చేసినవారికి ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. ఇది వారు బండ్లు నడపడంలో వ్యక్తిగత భద్రతను గాలికొదిలేసేటట్లు చేస్తోంది.

శ్రమ–ఒత్తిడి

అయినా, వేలాది మంది ఈ ఉద్యోగానికి ఎందుకు తరలి వస్తున్నట్లు? ఇంతకన్నా మెరుగైన ఉద్యోగాలు లేకపోబట్టే అని దానికి జవాబు చెప్పుకోవచ్చు. అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేటు ఉద్యోగాలు రెండూ అంతగా లేకపోవడంతో, వారికి ఇంతకన్నా గత్యంతరం కనిపించడం లేదు. దేశంలో గిగ్ వర్కర్లలో దాదాపు మూడొంతుల మంది 24–38 ఏళ్ళ మధ్య వయసు వర్గం వారని వివిధ సర్వేలలో తేలింది. వారిలో చాలా మంది మిడిల్ లేదా హైస్కూలు విద్యతో ఆపేసినవారని మరికొన్ని సర్వేల్లో వెల్లడైంది. దీన్ని బట్టి వారు ఏదైనా మంచి ఉద్యోగం లభిస్తుందేమోనని కొంత కాలం ఎదురు చూసి, ఆ తర్వాత, క్విక్–కామర్స్ డెలివరీలలో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారని స్పష్టమవుతోంది.

కానీ ఈ ఉద్యోగాల్లో చేరుతున్నవారిలో చాలామంది శ్రమ, ఒత్తిడి తట్టుకోలేక మూడు నెలల లోపలే వీడ్కోలు పలుకుతున్నారు. సత్వర సేవ సంస్థల మధ్య ముఖ్యంగా బ్లింకిట్, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, జెప్టోల మధ్య పోటీ పెరిగింది. వేటికవి వ్యాపార విస్తరణకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఫలితంగా, చేతులూ కాల్చుకుంటున్నాయి. ఉదాహరణకు, కడచిన నాలుగు త్రైమాసికాలలో బ్లింకిట్‌కు వడ్డీ, పన్నులు, తరుగుదల, రుణ విమోచన వంటివాటికి ముందు ఆదాయాన్ని సర్దుబాటు చేసి చూసినా కూడా దాదాపు రూ. 600 కోట్ల నష్టం వచ్చినట్లు చెబుతున్నారు. ఉద్యోగుల స్టాక్ యాజమాన్య ప్రణాళికను మినహాయించగా తేలిన లెక్క అది. అంటే, అసలు నష్టం అంతకన్నా ఇంకా ఎక్కువే ఉండవచ్చు. బ్లింకిట్ తమ వేదిక, డెలివరీ రుసుము కింద కొద్ది మొత్తాన్ని వసూలు చేస్తోంది. స్విగ్గీ ఒక నిర్దిష్ట మొత్తానికి మించిన విలువైన ఆర్డర్లకు ఏ రకమైన చార్జీలూ వసూలు చేయడం లేదు.

దీంతో క్విక్–కామర్స్ రంగం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. వ్యయాలు మరీ పెరగకుండా చూసుకుంటూనే, సేవలను మరిన్ని విభాగాలకు పెంచి, మరింత మంది కస్టమర్లను కూడగట్టుకోవాలి. ఇంకా ఎక్కువ రాయితీలు ఆఫర్ చేయాలి. అదే సమయంలో, డెలివరీకి మరింత మంది సిబ్బందిని తీసుకోవాలి.

ఇదొక దురవస్థ

అయితే, గత కొద్ది నెలల్లో గ్రామీణ ప్రాంతాల్లో యువకులకు ఉపాధి అవకాశాలు (వార్షికంగా లెక్కగట్టి చూసినపుడు) 4.5 శాతం నుంచి 5 శాతం రేటు చొప్పున పెరిగినట్లు 'సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ' చెబుతోంది. గత ఏడాది అదే కాలంతో పోల్చి చూసినపుడు ఆ రకమైన మెరుగుదల కనిపించినట్లు అది పేర్కొంది. 'కోవిడ్' తర్వాత ఉద్యోగ వృద్ధిలో ఇదే వేగవంతమైన రేటు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వచ్చి తిప్పలు పడాల్సిన అవసరం తప్పుతోంది. గ్రామాలకు తిరిగి వెళ్లినా ఫరవాలేదని భరోసా ఏర్పడుతోంది. మరింత నగదు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, సమ్మెకు దిగడానికి గిగ్ వర్కర్లకు అందుకే ధైర్యం వచ్చింది.

కానీ, దురదృష్టవశాత్తు, ఇది ఈ రంగంలోని అందరికీ నష్టదాయకంగానే ఉంది. మూసేయకుండా వ్యాపారం కొనసాగించాలంటే, క్విక్–కామర్స్ సంస్థలు ఇప్పటికన్నా ఎక్కువ ఇవ్వగలిగిన స్థితిలో లేవు. ఇంతోటి ఆదాయానికి అంత ఒత్తిడిని తట్టుకోవడం అవసరమా అని డెలివరీ వర్కర్లు భావిస్తున్నారు. ఇంకో వైచిత్రి ఏమిటంటే, ప్రారంభ స్థాయి వైట్–కాలర్ ఉద్యోగులకన్నా, ప్రస్తుతానికి డెలివరీ వర్కర్లు గడిస్తున్నదే కాస్త ఎక్కువ. అలాగని ఎంబీఏ డిగ్రీ ఉన్నవాళ్లు ఈ ఉద్యోగాలకు రాలేరు కదా! ఇది సత్వర పరిష్కారం కనుచూపు మేరలో కనిపించని ప్రతిష్టంభన.

వ్యాసకర్త ఆర్థికాంశాల విశ్లేషకుడు
('ద ట్రిబ్యూన్' సౌజన్యంతో)

రైతు శ్రమకు పట్టాభిషేకమే పండగ

భారతీయ సంస్కృతి కేవలం ఆచారాల సమాహారం కాదు, అది ప్రకృతితో పెనవేసుకున్న ఒక గొప్ప జీవన తత్వం. మానవుడు వేట నుంచి వ్యవసాయం వైపు మళ్లిన సుమారు 8,000 ఏళ్ల క్రితమే ఋతువుల మార్పును గమనించడం ప్రారంభించాడు. ఈ ఖగోళ జ్ఞానమే సంక్రాంతి పండుగకు పునాది వేసింది. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే ఈ సమయం... చీకటి నుంచి వెలుగు వైపు, చైతన్యం వైపు సాగే ప్రయాణానికి ప్రతీకగా నిలుస్తుంది.

ఋగ్వేదంలో సూర్యుని ప్రాముఖ్యత, ఉపనిషత్తుల్లో ఉత్తరాయణాన్ని మోక్ష మార్గంగా భావించడం వంటి అంశాలు ఈ పండుగ ప్రాచీనతను చాటుతున్నాయి. రైతు పండించిన ఖరీఫ్ పంటలు ఇంటికి చేరిన వేళ, తన శ్రమకు ఫలితం దక్కిన ఆనందంలో జరుపుకొనే వేడుక ఇది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో దాదాపు సగం ఆదాయం ఈ పంట కోతల కాలంలోనే రైతుల చేతికి అందుతుంది.

సంక్రాంతి కేవలం ఒక రోజు పండుగ కాదు. అది భోగి, సంక్రాంతి, కనుమ అనే మూడు ఘట్టాల సామాజిక ప్రక్రియ. భోగి మంటలతో పాత జ్ఞాపకాలను, సమస్యలను వదిలేసి కొత్త చైతన్యానికి స్వాగతం పలుకుతాం. రెండో రోజు సంక్రాంతి బంధుమిత్రుల కలయికతో కుటుంబాల్లో అనుబంధాలు బలపడతాయి. మూడో రోజైన కనుమ నాడు వ్యవసాయంలో వెన్నెముకగా నిలిచే పశువులను పూజించి, కృతజ్ఞత చాటుకుంటాం. ఈ మూడు రోజులు గ్రామాల్లో సందడి, పలకరింపులు వెల్లివిరుస్తాయి.

మారుతున్న కాలంలో పారిశ్రామికీకరణ పెరిగినా, పట్టణాల్లో నివసించే 60 శాతం మంది తెలుగు వారు ఈ పండుగ కోసం తమ సొంత గ్రామాలకు చేరుకుంటున్నారు. వినియోగ సంస్కృతి పెరగడం వల్ల సంవత్సరంలో జరిగే మొత్తం కొనుగోళ్లలో 20 శాతం ఈ సమయంలోనే జరుగుతున్నాయి. సాంకేతికత పుణ్యమా అని దూరంగా ఉన్న కుటుంబ సభ్యులు సైతం దృశ్య మాధ్యమాల ద్వారా ఈ వేడుకలో పాలుపంచుకుంటున్నారు. పర్యావరణ స్పృహ పెరగడంతో సహజ రంగులతో ముగ్గులు వేయడం, స్థానిక ఆహార పదార్థాల వినియోగం పెరుగుతోంది. కొత్త ధాన్యాన్ని దైవానికి నైవేద్యంగా సమర్పించి, సమాజంతో పంచుకోవడం వెనుక ఒక గొప్ప సామాజిక సందేశం ఉంది.

ఆధునిక జీవన ఒత్తిడులు, వినియోగ ధోరణులు ఎంత పెరిగినా, సంక్రాంతి రైతు కేంద్రిత భావనను పూర్తిగా కోల్పోలేదు. గ్రామీణ సమాజంలోనే కాదు, పట్టణాల్లో నివసించే తెలుగు ప్రజల మనస్సుల్లో కూడా ఈ పండుగ రైతు శ్రమను గుర్తుచేసే ఒక సాంస్కృతిక జ్ఞాపకంగా నిలిచింది. ఈ అర్థంలో సంక్రాంతి గతానికి చెందిన సంప్రదాయం మాత్రమే కాదు; వర్తమానానికి అర్థం చెప్పే జీవన పాఠం, భవిష్యత్తుకు దారి చూపే విలువల నిల్వ. అందుకే సంక్రాంతి తెలుగు ప్రజల సామాజిక జీవనానికి మూలాధారంగా, వ్యవసాయ సంస్కృతికి ప్రతీకగా, రైతు శ్రమకు గౌరవ చిహ్నంగా శాశ్వతంగా నిలుస్తుంది. రైతు కేంద్రంగా సాగే ఈ శ్రమ జీవుల పండుగ తరతరాలకూ స్ఫూర్తిదాయకం.

– డా॥ రక్కిరెడ్డి ఆదిరెడ్డి | కాకతీయ విశ్వవిద్యాలయం

సంక్రాంతి లక్ష్మి

తెలుగువారు జరుపుకొనే పండగలన్నీ చాంద్రమాన పంచాంగంలో తిథులూ, మాసాలను అనుసరించి వస్తాయి. ఒక్క సంక్రాంతి పండగ తప్ప. సంక్రాంతి సూర్య చలనం బట్టి గణించే సౌరమానం ప్రకారం వస్తుంది. 'మకర సంక్రాంతి' అంటేనే సూర్యుడు ధనుస్సు రాశిని దాటి, మకర రాశిలో సంచారం ఆరంభించే దినం.

సూర్యుడి మకర సంక్రమణంతో ఉత్తరాయణం ఆరంభమౌతుంది. ఇది ఆరు నెలలు సాగే తేజోమయమైన పుణ్యకాలం అని శాస్త్రం చెబుతుంది. భౌగోళికంగా కూడా, మనం ఉండే భూగోళ ఉత్తరార్ధంలో, సంక్రాంతి నుంచి ఆరునెలల పాటు సూర్యుడి తేజస్సు క్రమంగా పెరుగుతూ వెళుతుంది. ఆ తరవాత వచ్చే దక్షిణాయనం ఆరు నెలలూ అది క్రమంగా తగ్గుతూ రావటం అనుభవంలో విషయమే. ఉత్తరాయణంలో దేహత్యాగం చేసిన వాళ్ళకు పునర్జన్మ ఉండదని శాస్త్రాల సూచన. మకర సంక్రాంతి సందర్భం దానధర్మాలకూ, పుణ్యకార్యాలకూ, పితృపూజలకూ ప్రశస్తం అని ఆస్తికుల ప్రగాఢ విశ్వాసం.

ప్రత్యక్షంగా కనిపించే విషయం మాత్రం, మన గ్రామసీమలలో సంక్రాంతి సమయానికి విజృంభించే ప్రకృతి రామణీయకత. అత్యంత ఆహ్లాదకరమైన పర్యావరణం. 'అరుదెంచే సంక్రాంతి లక్ష్మి ముఖమంతా పచ్చి పసుపు కాంతి. దాని మీద గుమ్మడిపూవు దుమారాల తెల్లని పూత. ఆ నుదుట మిలమిలలాడే మిరపపండు బొట్టు. సన్నని నునుమంచు తెరల చక్కని చీరగట్టి, సిగలో బంతులూ, చేమంతులూ సింగారించి ఠీవిగా వేంచేసే సంక్రాంతి రాజ్ఞికి, తెలిమబ్బులు తెల్లగొడుగు పడతాయి. ఆమె ముందర పంటకళ్ళాలు బరాబరులు (హంగులు) చేస్తాయి' అంటూ 'తెలుగు లెంక' తుమ్మల కవి చేసిన వర్ణనలో అతిశయోక్తి ఏమయినా ఉంటే, అది అతిస్వల్పం.

ఆ సంక్రాంతి లక్ష్మి ఆగమనం పల్లెల్లో ఆబాలగోపాలాన్నీ ఆనంద సందోహాలలో ముంచెత్తుతుంది. ఆదాయాలు చేతిలో ఆడే కాలం కూడా కావటంతో, అసలే ఉల్లసిల్లి ఉన్న మనసులను ఆమె రాక మరింతగా ఉరకలు వేయిస్తుంది. స్ఫూర్తినీ, చురుకుతనాన్నీ కానుకగా తెచ్చే చుట్టం సంక్రాంతి పండగ. అన్ని అభిరుచుల వారికీ ఎన్నోరకాల 'హాయి'ని చవిచూచే అవకాశం కల్పించే సంబరాల సమాహారం సంక్రాంతి పండగ.

సంక్రాంతిలో కొదవ ఏమయినా ఉన్నదంటే, అది సంవత్సరానికి మరీ ఒక్కసారి మాత్రమే వచ్చిపోవటం. మరిన్నిసార్లు వస్తే నీ సొమ్మేం పోతుంది, సంక్రాంతి తల్లీ? అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు!

– ఎం. మారుతి శాస్త్రి

డేటా పాయింట్

మెడికల్ పీజీకి ప్రభుత్వ దన్ను

దేశంలో 2020–21 నుంచి 2025–26 (డిసెంబరు వరకు) మధ్య కొత్తగా 29,080 పీజీ మెడికల్ సీట్లు వచ్చాయి.



సంవత్సరాల వారీగా పెరిగిన పీజీ మెడికల్ సీట్లు

2020-21	4,983
2021-22	4,705
2022-23	2,874
2023-24	4,713
2024-25	4,186
2025-26	7,619

ఆధారం: రాజ్యసభలో కేంద్ర ఆరోగ్య శాఖ

ముంగిళ్లలో హరివిల్లు

వాకిళ్ళు చిమ్మి, కళ్ళాపి చల్లి,
ఒంటిని వింటిగా చేసి,
తెల్లని పిండిని
వేళ్ళ సందుల్లోంచి
పుడమి ఎదపై
చుక్కలుగా జాలువార్చి,
మెలికలు తిరిగే రేఖలుగా తీర్చి
వాటికి సప్తవర్ణాల శోభకూర్చి
పసుపు కుంకుమలను
వాయనంగా వసుధకిచ్చే
ముదితల కరపల్లవాల్లో
పురుడు పోసుకున్న రసరమ్య రూపాలై
ముంగిళ్ళలో కొలువు దీరుతూ,
హరివిల్లు నేలకొరిగిందా అన్నట్లు
సంస్కృతీ సంప్రదాయాల కిరవై,
హృదయాలను అలరించే రంగవల్లులు,
స్వాగతం పలుకుతున్నాయి
కాంతలు కూర్చిన కాంతుల సంక్రాంతికి.

– వేమూరి శ్రీనివాస్

సంక్రాంతి పొంగులు

ముంగిట్లో ముగ్గుల కాంతులు
చిరు నవ్వుల తొలకరులవలే
పల్లె సొబగుల కేరింతలు
చెరుకు గెడల తీపిదనంతో
నోరూరించే మధురిమలు
గంగిరెద్దుల గంటల సవ్వడి
గొబ్బెమ్మల శోభలతో
మెరిసిపోయే పల్లె వీధులు
హరిదాసుల కథనాలతో
వినసొంపు సంగీత నాదాలు
పాడి పంటల రాశులతో
నట్టింట నడయాడే సిరులు
కొంగొత్త వస్త్రధారణలతో
పులకించే పల్లె సీమలు
భక్తి పారవశ్యపు కోవెలలతో
పరవశించే ప్రాంగణాలు
మకర సంక్రమణ ఆగమనాలు
అలరించే సంక్రాంతి జ్ఞాపకాలు

– నరెద్దుల రాజారెడ్డి

కడపలో భోగి మంటల్లో మెడికల్ కళాశాలల జీవో ప్రతులను కాల్చుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, తదితరులు

గుంటూరులో పీపీపీ జీవో కాపీలను భోగి మంటల్లో వేస్తున్న మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మోదుగుల వేణుగోపాలరెడ్డి తదితరులు

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో పీపీపీ జీవో ప్రతులను మంటల్లో వేస్తున్న మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, పార్టీ నేతలు

బాబు పీపీపీపై భగ్గుమన్న భోగిమంట

రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నిరసనలు

సాక్షి, నెట్‌వర్క్: భోగి మంటలు నిరసన సెగలై ఎగసిపడ్డాయి. విప్లవ నినాదాలై మార్మోగాయి. ఆగ్రహ తాండవమై దనుమాడాయి. పేదల వైద్యంపై కత్తిగట్టిన చంద్రబాబు సర్కారుపై ప్రజలు నిప్పులుచెరిగారు. ప్రభుత్వ కళాశాలల ప్రైవేటీకరణ(పీపీపీ)పై వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ధ్వజమెత్తారు. పీపీపీ జీవో ప్రతులను భోగిమంటల్లో వేసి తగులబెట్టారు. ఖబడ్దార్ కూటమి సర్కారు అంటూ గర్జించారు. మొండిగా ముందుకెళ్తే పోరాటం ఉధృతం చేస్తామని, సర్కారు పతనం తప్పదని హెచ్చరించారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ వైద్యకళాశాలల ప్రైవేటీకరణపై ప్రజలు భగ్గుమన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్రవ్యాప్తంగా భోగిమంటల్లో ప్రైవేటీకరణ జీవోలను వేసి దహనం చేశారు.

- తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరు బాలాజీపేటలో మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ ఆధ్వర్యంలో భోగి మంటల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జీవో ప్రతులు వేసి దహనం చేశారు.
- కాకినాడ జిల్లా తుని మండలం ఎస్.అన్నవరంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పీపీపీ జీవో ప్రతులను భోగి మంటల్లో దహనం చేశారు.
- అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం భట్నవిల్లిలోని తన నివాసంలో మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, అల్లవరం మండలం మొగల్లమూరులో మాజీ ఎంపీ చింతా అనురాధ పీపీపీ జీవో ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయిల్ పాల్గొన్నారు.
- పశ్చిమగోదావరి జిల్లా కలగంపూడిలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ భోగిమంటల వద్ద నిరసన వ్యక్తం చేశారు. కైకలూరులో దూలం నాగేశ్వరరావు, ఏలూరులో మామిళ్లపల్లి జయప్రకాష్, చింతలపూడి మండలం ఫాతిమాపురంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు కారుమూడి వెంకటరెడ్డి, శ్యామల ఆధ్వర్యంలో భోగిమంటల్లో జీవో ప్రతులను వేసి దహనం చేశారు.
- గుంటూరు జిల్లా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని వెంకటరమణ కాలనీలో మెట్టు అంజిరెడ్డి కళ్యాణమండపంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి తదితరులు భోగిమంటల్లో జీవో కాపీలు వేసి నిరసన తెలిపారు.
- ఎన్టీఆర్ జిల్లా విజయవాడ గుణదలలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద పార్టీ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, కృష్ణా జిల్లా మచిలీపట్నంలో పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), పల్నాడు జిల్లా నరసరావుపేటలో మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి.
- నెల్లూరులో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ప్రకాశం జిల్లా చీమకుర్తిలో దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ జీవో ప్రతులను భోగిమంటల్లో వేసి దహనం చేశారు. మద్దిపాడులో మాజీ మంత్రి మేరుగు నాగార్జున, ఒంగోలులో చుండూరి రవిబాబు, అద్దంకిలో చింతలపూడి అశోక్‌కుమార్, మార్కాపురంలో అన్నా రాంబాబు, కె.నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి.

ఉత్తరాంధ్రలో ఉవ్వెత్తున

ఉత్తరాంధ్రలోని అన్ని నియోజకవర్గాల్లోనూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ధ్వజమెత్తారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, విజయనగరంలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పాలకొండలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, పార్వతీపురంలో మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

రగిలిన రాయలసీమ

రాయలసీమలోనూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజలు రగిలిపోయారు. అన్ని నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలు జరిగాయి. అనంతపురంలో జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఉరవకొండలో ముత్తులూరు అశోక్, శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలో మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో జీవో ప్రతులను భోగిమంటల్లో వేశారు.

- వైఎస్సార్ కడప జిల్లా కడపలో వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యులు, మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాష,- వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. చిత్తూరు జిల్లా నగరిలోని ఆర్కే రోజా, నంద్యాల జిల్లా కల్లూరులో కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో భోగిమంటలు వేసి నిరసన తెలిపారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అత్యంత దుర్మార్గం

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో నిరసన

సాక్షి, అమరావతి: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో భోగి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తూ చంద్రబాబు సర్కారు జారీ చేసిన జీవో కాపీలను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం అత్యంత దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైఎస్సార్‌సీపీ మంగళగిరి ఇన్‌చార్జ్ వేమారెడ్డి, నాయకులు బుర్రముక్కు వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలి

- చంద్రబాబు ప్రభుత్వంపై రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నేతల ఆగ్రహం
- భోగి మంటల్లో పీపీపీ జీవోలు దహనం

సాక్షి, అమరావతి: ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్–ప్రైవేట్–పార్టనర్‌షిప్(పీపీపీ) పేరుతో ప్రైవేటుపరం చేయడాన్ని నిరసిస్తూ చంద్రబాబు సర్కారు జారీ చేసిన జీవో ప్రతులను ఏపీ రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు భోగి మంటల్లో తగలబెట్టారు. విద్యుత్, విత్తన, లేబర్ కోడ్‌లు, వీబీజీ రామ్ జీ చట్టాల ప్రతులను కూడా భోగి మంటల్లో దహనం చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు, భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నేతలు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం తక్షణమే ప్రజావ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని హితవుపలికారు. విద్య, వైద్య రంగాన్ని ప్రైవేటుపరం చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని

పీపీపీ జీవోలను రాయనపాడులో దహనం చేస్తున్న రైతు సంఘం నేతలు

చెప్పారు. సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని పేద వర్గాలకు వైద్యం అందకుండా, చదువుకునే అవకాశాలు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, పీపీపీ విధానంలో ప్రైవేటుపరం చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు సర్కారు పూర్తిగా రైతులను గాలికొదిలేసిందన్నారు. విజయవాడ, పరిసర ప్రాంతాల్లో జరిగిన నిరసనల్లో ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

పీపీపీ పేరుతో చంద్రబాబు మోసం

- వైద్యవిద్య ప్రైవేటీకరణ సామాన్యులకు శాపం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య
- భోగి మంటల్లో జీవో కాపీలు దహనం

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): వైద్యవిద్యను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు సీఎం చంద్రబాబు పీపీపీ పేరుతో మరో మోసానికి తెరతీశారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య విమర్శించారు. పార్టీ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున విజయవాడలోని దాసరిభవన్ వద్ద 590, 847 జీవోల కాపీలను భోగి మంటల్లో దహనం చేశారు. ఈ నిరసనకు హాజరైన ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం పీపీపీని చేపట్టిందని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల వారు, మేధావులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వానికి చలనం లేకుండాపోయిందని విమర్శించారు. పీపీపీ విధానాన్ని తక్షణమే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. పార్టీ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ వైద్యవిద్య,

జీవో కాపీలను భోగి మంటల్లో దగ్ధం చేస్తున్న దృశ్యం

విద్యారంగాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని వెంకయ్యనాయుడు చెప్పారని గుర్తు చేశారు. అందుకు భిన్నంగా చంద్రబాబు ఈ రోజు వైద్యవిద్యను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ నిరసనలో పార్టీ సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు మూలి సాంబశివరావు, కార్యవర్గ సభ్యులు తూనం వీర య్య, ఎస్కే నజీర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు. కాగా, అన్నమయ్య జిల్లా మదనపల్లెలో కూడా సీపీఐ నాయకులు బుధవారం నిరసన తెలిపారు.

భోగి మంటల్లో టీడీపీ మేనిఫెస్టో దహనం

చంద్రబాబు ప్రభుత్వం నిరుద్యోగులను నిలువునా మోసగించడాన్ని నిరసిస్తూ బుధవారం విజయవాడ హనుమాన్‌పేటలోని దాసరి భవన్ వద్ద యువత భోగి మంటల్లో టీడీపీ మేనిఫెస్టోను దహనం చేశారు. ఎన్నికల సమయంలో బాబొస్తే జాబొస్తుందంటూ చంద్రబాబు, లోకేశ్ యువతను నమ్మించారని, అధికారంలోకి వచ్చాక మోసం చేశారని నిరుద్యోగులు మండిపడ్డారు. తక్షణమే యువతకు రూ.3వేలు చొప్పున నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు.

- గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్)

నారావారిపల్లిలో వేడుకగా సంక్రాంతి సంబరాలు

హరిదాసుకు ధాన్యం అందజేస్తున్న సీఎం దంపతులు

చంద్రగిరి: సంక్రాంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నారావారిపల్లిలోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. దివంగత ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ, బాలకృష్ణ చిన్న అల్లుడు, ఎంపీ భరత్ ఇంటి ముందు తెల్లవారుజామున భోగి మంటలు వేశారు.

బడ్జెట్ సమావేశాల సమయంలో 'చలో విజయవాడ': ఎస్టీయూ

సాక్షి, అమరావతి: 12వ పీఆర్సీ కమిటీ ఏర్పాటు చేయాలని, 30 శాతం మధ్యంతర భృతి (ఐఆర్)ను చెల్లించాలని, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన రూ.30 వేల కోట్లకు పైగా బకాయిలను విడుదల చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రఘునాథ రెడ్డి, సాయి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ.. మేనిఫెస్టో హామీల అమలు కోరుతూ ఈ నెలాఖరున మండల స్థాయిలో, వచ్చేనెల తొలి వారంలో కలెక్టరేట్ల వద్ద నిరసన తెలుపుతామన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా 'చలో విజయవాడ'కు పిలుపునిస్తున్నట్లు ప్రకటించారు.

పండుగలోనూ బాబు సర్కారు క్రెడిట్ చోరీ

కోనసీమ విశిష్ట కీర్తి 'ప్రభ'లనూ వదలని వైనం

ప్రభల తీర్థాలకు పెట్టిందిపేరు కొత్తపేట, జగ్గన్నతోట

- రాష్ట్ర పండుగగా గుర్తింపు ఇచ్చినట్లు హంగామా
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే అసలైన ప్రాధాన్యం
- 2023లో ఢిల్లీ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో చోటు
- అంతర్జాతీయ స్థాయికి జగ్గన్నతోట ప్రభల తీర్థం విశిష్టత

సాక్షి, అమలాపురం/కొత్తపేట/అంబాజీపేట: కొబ్బరాకుల నడుమనున్న కోనసీమకు సంక్రాంతి తెచ్చే వన్నె వేరు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు వెల్లివిరిసే ఈ పండుగ ఎక్కడా లేనంత వైభవంగా ఇక్కడ జరుగుతుంది. అందులోనూ మరింత ప్రత్యేకం 'ప్రభల ఉత్సవాలు'. పెద్ద పండగ, కనుమ, ముక్కనుమ రోజున డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లావ్యాప్తంగా సుమారు 40 ప్రభల తీర్థాలు జరుగుతాయి. వీటిలో ఖ్యాతి పొందినవి కొత్తపేట, జగ్గన్నతోటలో జరిగే ఉత్సవాలు. ప్రధాని మోదీని ఆకట్టుకున్న ఈ ప్రభల ఉత్సవం మూడేళ్ల క్రితం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చొరవతో రిపబ్లిక్ డే పరేడ్‌లో రాష్ట్ర శకటంగా ప్రదర్శనకు నోచుకుంది. ఇప్పుడు ప్రపంచాన్ని సైతం ఆకర్షిస్తోంది. అయితే, ప్రభల తీర్థాన్ని చంద్రబాబు ప్రభుత్వం తాజాగా రాష్ట్ర పండుగగా గుర్తించి, తమ ఘనతగా ప్రచారం చేసుకుంటోంది. కానీ, దీనివల్ల తీర్థానికి ప్రయోజనం ఏమిటనేది మాత్రం స్పష్టత ఇవ్వలేదు. నిధుల మంజూరు విషయం ప్రస్తావన లేదు. రాష్ట్ర పండుగగా గుర్తింపుతో గట్టి బందోబస్తు, ప్రొటోకాల్, లక్షలాది భక్తుల నియంత్రణ, పార్కింగ్, పరిసరాల శుభ్రత, పారిశుధ్యం, తాగునీరు వంటి పాలనా సౌకర్యాలు మాత్రమే కలుగుతాయని అధికారులు చెబుతున్నారు. ఏటా ఇవన్నీ చేస్తారని, కొత్తది ఏమీ లేదని వారితో పాటు ప్రజలు కూడా అంటున్నారు. ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం మినహా కొత్తగా వచ్చేదేమీ లేదని ప్రభల తీర్థాల నిర్వాహకులు పెదవి విరుస్తున్నారు.

సంక్రాంతి నాడే... కొత్తపేటలో

నయనానందం... శ్రవణానందం కలబోత 'కొత్తపేట ప్రభల ఉత్సవం'. రాష్ట్రవ్యాప్తంగానూ ప్రసిద్ధి చెందింది. ఇతర ప్రాంతాల్లో జిల్లావ్యాప్తంగా కనుమ నాడు ప్రభల ఉత్సవాలు నిర్వహిస్తారు. కొత్తపేటలో మకర సంక్రాంతి రోజునే జరపడం ఆనవాయితీ. సుమారు 500 ఏళ్లకు ముందునుంచే వీటిని

కోనసీమ జిల్లా అంబాజీపేట మండలంలో జరిగే జగ్గన్నతోట ప్రభల తీర్థం

నిర్వహిస్తున్నారని పెద్దలు చెబుతూంటారు. ఈ నెల 15న సంక్రాంతి నాడు కొత్త రామాలయం వీధి ప్రధాన ప్రభ రాజరాజేశ్వరీదేవిని, పాత రామాలయం ప్రధాన ప్రభ వీరభద్రస్వామిని, ఆయా వీధులకు చెందిన 11 ప్రభలు వివిధ దేవతామూర్తులను అలంకరించుకుంటాయి. ఈ సందర్భంగా కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం, రాత్రి బస్టాండ్ వద్ద కాల్చే బాణసంచా ప్రత్యేక ఆకర్షణ. పాత రామాలయం వీధి పరిధి బోడిపాలెం వీధి వారు కొన్నేళ్లుగా మూడో వీధిగా అరంగేట్రం చేసి, సాయంత్రం పై రెండు వీధులతో పాటు బాణసంచా కాలుస్తున్నారు.

జగ్గన్నతోటలో కొలువుతీరే ఏకాదశ రుద్రులు

అంబాజీపేట మండలం మొసలపల్లి–ఇరుసుమండ గ్రామాల మధ్య ఉన్న ఏడు ఎకరాలను జగ్గన్నతోటగా పిలుస్తారు. పురాణాల్లో 'ఏకాదశ రుద్రుల'కు ప్రతీకలైనవారు కోనసీమలోని ఇరుగుపొరుగు గ్రామాల్లో కొలువై ఉన్నారంటారు. మొసలపల్లి గ్రామదైవం భోగేశ్వరస్వామి ఆహ్వానం మేరకు వీరంతా సంవత్సరానికి ఒకసారి కనుమ నాడు సమావేశమై లోక కల్యాణం కోసం చర్చలు సాగిస్తారట. అలా 11 మందీ ఒకచోట నిర్వహించే సమావేశమే ప్రభల తీర్థం పరమార్థంగా భావిస్తారు. వ్యాఘ్రేశ్వరం (విశ్వేశ్వర రుద్ర రూపం) వ్యాఘ్రేశ్వరుడు, కృష్ణరాయుడి పెదపూడి (కె.పెదపూడి) (మహాదేవ రుద్రరూపం) మేనకేశ్వరుడు, ఇరుసుమండ–ఆనంద (త్రయంబక రుద్రరూపం) రామేశ్వరుడు, వక్కలంక (త్రిపురాంతక రుద్రుడు) విశ్వేశ్వరుడు, నేదునూరు (కాలరుద్రుడు) చెన్నమల్లేశ్వరస్వామి, ముక్కామల (కాలాగ్ని రుద్రుడు) రాఘవేశ్వరుడు, మొసలపల్లి (నీలకంఠ రుద్రుడు) భోగేశ్వరుడు, పాలగుమ్మి (మృత్యుంజయ రుద్రుడు) చెన్నమల్లేశ్వరుడు, గంగలకుర్రు అగ్రహారం (సర్వేశ్వర రుద్ర రూపం) వీరేశ్వరుడు, గంగలకుర్రు (సదాశివ రుద్ర రూపం) చెన్నమల్లేశ్వరుడు, పుల్లేటికుర్రు (శ్రీమన్మహాదేవ రుద్రరూపం) అభినవ వ్యాఘ్రేశ్వరుడు. వీరిలో మొదటివారైన వ్యాఘ్రేశ్వర స్వామి ప్రభల తీర్థానికి అధ్యక్షత వహిస్తారంటారు. అందుకే ఆ ప్రభ వచ్చేవరకు భక్తులు మొక్కులు తీర్చుకోకుండా వేచి ఉంటారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గుర్తింపు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జగ్గన్నతోట ప్రభల తీర్థానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు వచ్చింది. ఈ నేపథ్యంలో మరింత గుర్తింపు తేవాలనే ఉద్దేశంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 2023లో దేశరాజధాని ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ కవాతులో రాష్ట్ర శకటంగా జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని ప్రదర్శనకు ఉంచింది. మొత్తం తీర్థం కళ ఉట్టిపడేలా శకటం మీద 11 ప్రభలను సంప్రదాయబద్ధంగా తయారు చేయడంతో పాటు నిజమైన కొబ్బరి చెట్లు, మేళతాళాలు, గరగ నృత్యకారులు, వేద పండితులు, పల్లకీ, దానిని మోస్తున్న కార్మికుల బొమ్మలు, తీర్థానికి గూడెడ్ల బండ్ల మీద వచ్చేవారి నమూనాలతో వీక్షకులను కట్టిపడేసేలా తీర్చిదిద్దారు. అలా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జాతీయస్థాయిలోనే కాక, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చింది. ఈ విషయాన్ని కోనసీమ వాసులు తరచూ గుర్తుచేసుకుంటూ ఉంటారు.

2023లో ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్‌లో జగ్గన్నతోట ప్రభల తీర్థం నమూనాతో రాష్ట్ర శకటం

మేడారంలో గుడిమెలిగె సందడి

ఎస్ఎస్ తాడ్వాయి: ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారం జాతరలో భాగంగా సమ్మక్క, సారలమ్మ పూజారులు గుడిమెలిగె పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం పూజారులు సమ్మక్క, సారలమ్మ గుడులను శుద్ధి చేసి అమ్మవారి శక్తి పీఠం గద్దెను మట్టితో అలికారు. సమ్మక్క పూజారి (వడ్డె) కొక్కెర కృష్ణయ్య అడవి నుంచి తీసుకువచ్చిన మూడు గడ్డి కట్టలను గుడి ఈశాన్యం మూలన ఉంచారు. అలికి సిద్ధంగా ఉంచిన తల్లి శక్తిపీఠం గద్దెపై ఆడపడుచులు ముగ్గులు వేసి అలంకరించారు. పూజారులు ధూపదీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. అమ్మవారికి యాటను నైవేద్యంగా సమర్పించారు. గుడిమెలిగె పండుగతో మహాజాతర తొలిఘట్టం మొదలైనట్లు పూజారులు తెలిపారు.

సమ్మక్క ఆలయంలో అమ్మవారి శక్తిపీఠం గద్దె వద్ద ధూపదీపాలు వెలిగించిన పూజారులు

సీఎం ఇంటి ముందు వృద్ధ దివ్యాంగుడి ఆత్మహత్యాయత్నం

- గతేడాది తన సమస్యను సీఎంకు చెప్పుకున్నా ఫలితం సున్నా
- మరోమారు ముఖ్యమంత్రికి సమస్యను చెప్పుకునేందుకు నారావారిపల్లికి రాక
- అధికారులు అనుమతించకపోవడంతో పురుగుమందు తాగిన వైనం
- పరిస్థితి విషమం

చంద్రగిరి: తన గోడును ముఖ్యమంత్రికి చెప్పుకోవాలనే ఆశతో తిరుపతి జిల్లా నారావారిపల్లికి వచ్చిన వృద్ధ దివ్యాంగుడిని అధికారులు అనుమతించకపోవడంతో నిరాశలో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన బుధవారం తీవ్ర చర్చకు దారితీసింది. సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం తోడబుట్టిన అన్న తన ఇంటిని అన్యాయంగా స్వాధీనం చేసుకోవడమే కాకుండా, తనను చంపేస్తానని బెదిరింపులకు పాల్పడుతుండడంతో తనకు న్యాయం చేయాలంటూ చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం నగరేపల్లికి చెందిన గోవిందరెడ్డి (60) చిత్తూరు జిల్లా ఎస్పీ, కలెక్టర్‌లకు మొరపెట్టుకున్నాడు. న్యాయం జరక్కపోవడంతో తన సమస్యను పరిష్కరించాలని కోరుతూ గత ఏడాది జనవరిలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రం ఇచ్చాడు. అయినా ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. దీనితో మరోసారి తన గోడును ముఖ్యమంత్రికి చెప్పుకునేందుకు బుధవారం ఒక సహాయకుడితో కలిసి నారావారిపల్లికి చేరుకున్నాడు. ముఖ్యమంత్రికి వినతిపత్రాన్ని సమర్పించేందుకు పడిగాపులు కాశాడు. సీఎంను కలవడానికి అధికారులు అనుమతించలేదు. దీంతో మనోవేదనకు గురైన గోవిందరెడ్డి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుప్పకూలిపోయిన గోవిందరెడ్డిని అధికారులు హుటాహుటిన స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)కు తరలించారు. అక్కడ వైద్య పరీక్షల అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో 108 ద్వారా తిరుపతి రుయాకు పంపించారు. ప్రాథమిక చికిత్స అనంతరం ఆయనను మెరుగైన వైద్యం కోసం స్విమ్స్ ఆసుపత్రికి తరలించి వెంటిలేటర్‌పై చికిత్సను అందిస్తున్నారు.

వాంతులు చేసుకుంటున్న దివ్యాంగుడు గోవింద రెడ్డి

దివ్యాంగుడు తాగిన పురుగుమందు

మస్కట్ సముద్రతీరంలో కౌండిన్య

చరిత్ర సృష్టించిన 'కౌండిన్య'

పోరుబందర్ నుంచి విజయవంతంగా ఒమన్‌కు చేరిన ఐఎన్ఎస్‌వీ కౌండిన్య

మస్కట్: భారత పురాతన నౌకానిర్మాణ కౌశలంతో ఇంజిన్, ఇనుము లేకుండా కేవలం చెక్క, కొబ్బరి తాళ్లు, జిగురుతో నిర్మితమైన అపురూప, అద్భుత నౌక 'ఐఎన్ఎస్‌వీ కౌండిన్య' తన సత్తా చాటింది. కేవలం గాలివాటానికి అనుగుణంగా పయనించే నౌకను 17 మంది నిష్ణాతులైన సిబ్బంది విజయవంతంగా గమ్యానికి చేర్చారు. కేవలం 17 రోజుల వ్యవధిలోనే పోరుబందర్ నుంచి సముద్రయానం మొదలెట్టి ఒమన్‌లోని మస్కట్ సముద్రతీర నగరానికి చేరుకుని భారతీయ నావికానిర్మాణ పటిమను ప్రపంచానికి చాటిచెప్పింది. భారత్, ఒమన్‌ల మధ్య ప్రాచీన సముద్రయాన రాకపోకలను ఈ నౌక మరోసారి స్మరణకు తెచ్చిందని మస్కట్‌లో భారత రాయబార కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఐదో శతాబ్దంనాటి విఖ్యాత అజంతా గుహల్లోని కుడ్య చిత్రం నుంచి ప్రేరణ పొందిన నిపుణులు, కళాకారుల బృందం 65 అడుగుల పొడవుతో నిర్మించిన ఇండియన్ నావల్ సెయిలింగ్ వెసెల్(ఐఎన్ఎస్‌వీ) కౌండిన్య బుధవారం విజయవంతంగా మస్కట్‌లోని పోర్ట్ సుల్తాన్ ఖాబూస్‌కు చేరుకోవడంతో అందులోని నావికులు సంబరాలు చేసుకున్నారు.

నౌకకు ఘన స్వాగతం పలికిన మంత్రి, అధికారులు

మస్కట్ నౌకాశ్రయానికి చేరుకున్న ఐఎన్ఎస్‌వీ కౌండిన్యకు భారత పోర్ట్‌లు, షిప్పింగ్, వాటర్‌వేస్ శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ ఘన స్వాగతం పలికారు. మస్కట్‌లో భారతీయ రాయబార కార్యాలయ సీనియర్ అధికారులు, ఒమన్ పర్యాటక, వారసత్వ మంత్రిత్వ శాఖ, ఒమన్ రాయల్ నేవీ అధికారులు ఈ స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శర్బానంద మాట్లాడారు. ''ఈ నౌక ప్రయాణం భారతీయ సముద్రయాన ఘన చరిత్ర, వారసత్వాన్ని గుర్తుచేసింది. ఇంజిన్‌లేని నౌకను ధైర్యసాహసాలతో లక్ష్యం దిశగా నడిపించిన నావికాబృందాన్ని చూసి దేశం గర్విస్తోంది. భారత్, ఒమన్‌ల ప్రాచీన సముద్రయాన బంధాన్ని ఈ నౌక మరోసారి స్మరణకు తెచ్చింది. కమాండర్ హేమంత్ కుమార్, కమాండర్ వికాస్ షెవ్రాన్‌ల సారథ్యంలో మొత్తంగా నలుగురు అధికారులు, 13 మంది నావికుల బృందంతో ఈ నౌక గత ఏడాది డిసెంబర్ 29వ తేదీన గుజరాత్‌లోని పోరుబందర్ నుంచి బయల్దేరిన విషయం తెల్సిందే. 650 నాటికల్ మైళ్ల దూరాన్ని ఎలాంటి అవరోధాల్లేకుండా విజయవంతంగా పూర్తిచేశామని నావికాబృందం ఆనందం వ్యక్తం చేసింది. ప్రయాణం విజయవంతమవడంపై కమాండర్ హేమంత్ మాట్లాడారు.



''యుద్ధవిమాన వాహకనౌక మొదలు జలాంతర్గాముల దాకా ఎన్నింటినో భారత్ తయారుచేసింది. కానీ ఇలాంటి విలక్షణ నౌకను గతంలో తయారుచేయలేదు. అజంతా గుహలో రాతిపై వేసిన పురాతన పెయింటింగ్‌లో అస్పష్ట వివరాలు మినహా నౌక తయారీకి మన దగ్గర ఎలాంటి వివరాలు అందుబాటులో లేవు. కనీసం బ్లూప్రింట్ లేదు. అయినాసరే దీన్నో సవాల్‌గా తీసుకుని నిపుణులు తయారుచేశారు. నౌక తయారీలో ఇనుము, మేకులు, ఇంజిన్లను ఉపయోగించలేదు. కొబ్బరి నార తాళ్లను తెరచాపలను కట్టేందుకు ఉపయోగించారు. ఉప్పుమయ సముద్రనీటిలో నౌక అడుగుభాగం పాడవకుండా ఉండేందుకు సహజ జిగురును పూతగా ఉపయోగించారు. కేరళ కళాకారులు నౌక విడిభాగాలను ప్రాచీన విధానంలో అతికించారు'' అని ఆయన వెల్లడించారు.

గ్లోబల్ ఫెస్టివల్ పొంగల్

ప్రాచీన నాగరికతను ప్రతిబింబించే గొప్ప పండుగ

- ప్రకృతిని కాపాడుకోవాలన్న సందేశం ఇస్తోంది
- ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి
- ఢిల్లీలో కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు
- గోపూజ చేసి, పొంగలి వండిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ: ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన నాగరికతను ప్రతిబింబించే గొప్ప పండుగ పొంగల్ అంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఇది ప్రపంచ స్థాయి పండుగగా మారిందని ప్రశంసించారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి ఎల్.మురుగన్ నివాసంలో జరిగిన పొంగల్ వేడుకలకు ప్రధాని మోదీ హాజరయ్యారు. ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, కె.రామ్మోహన్ నాయుడితోపాటు పలువురు అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు. ప్రధాని మోదీ గోపూజ చేశారు. స్వయంగా పొంగలి వండారు. తమిళ సంప్రదాయం ప్రకారం ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. పంటలు ఇచ్చే భూమికి, సూర్యుడికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పొంగల్ నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందని గుర్తుచేశారు. పండుగ పరమార్థంలో రైతన్నల శ్రమ కూడా దాగి ఉందన్నారు. ప్రకృతిని కాపాడుకుంటూ ముందుకు సాగాలన్న సందేశాన్ని పొంగల్ ఇస్తోందని తెలిపారు. ప్రపంచంలో తమిళులు ఎక్కడున్నా సరే పొంగల్‌ను ఉత్సాహంగా నిర్వహించుకుంటారని, తమిళ సంస్కృతిని సుసంపన్నం చేసుకోవడంలో వారు ముందుంటారని గుర్తుచేశారు. పొంగల్ గ్లోబల్ ఫెస్టివల్‌గా మారడం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు.

తమిళ వారసత్వం నుంచి స్ఫూర్తి పొందుతున్నాం

''కృతజ్ఞత అనేది కేవలం మాటలకే పరిమితం కావొద్దని, నిత్య జీవితంలో అది అంతర్భాగం కావాలని పొంగల్ మనకు గుర్తుచేస్తుంది. మనం జీవించడానికి ఎన్నో ఇస్తున్న భూమాతను కాపాడుకోవడం మనందరి బాధ్యత. పొంగల్ పండుగలో భాగం కావడం గర్వంగా భావిస్తున్నా. ప్రపంచంలో ఇప్పటికీ మనుగడలో ఉన్న ప్రాచీన నాగరికతల్లో తమిళ నాగరికత, సంస్కృతి ఉన్నాయి. ఇది శతాబ్దాల జ్ఞానం, సంప్రదాయాల సమ్మేళనం. చరిత్ర నుంచి పాఠాలను స్వీకరిస్తూ భవిష్యత్తుకు దారిచూపుతున్న మహోన్నత సంస్కృతి ఇది. తమిళ వారసత్వం నుంచి స్ఫూర్తి పొందుతున్నాం. సాంస్కృతిక మూలాల ద్వారా బలోపేతం అవుతూ మున్ముందుకు సాగుతున్నాం. ప్రకృతి, కుటుంబం, సమాజం మధ్య సుహృద్భావ బంధం ఉండాలన్న పొంగల్ సందేశాన్ని మనమంతా స్వీకరిద్దాం. భవిష్యత్తు తరాల బాగు కోసం భూమి నిస్సారం కాకుండా రక్షించుకోవడం, జల సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం, వనరులను తెలివిగా, పరిమితంగా ఉపయోగించుకోవడం అత్యవసరం. ఇందులో భాగంగానే మిషన్ లైఫ్, ఏక్ పేడ్ మా కే నామ్, అమృత్ సరోవర్ వంటి పథకాలు తీసుకొచ్చాం. ఐక్యత, విశ్వాసం మన బలం. భూమిని గౌరవించుకోవడం మన సంస్కృతిలో అంతర్భాగం'' అని ప్రధాని మోదీ వెల్లడించారు.

ప్రధాని మోదీ గోపూజ..

ప్రజలకు మోదీ పొంగల్ శుభాకాంక్షలు

పొంగల్ సందర్భంగా ప్రధాన మోదీ తమిళం, ఆంగ్ల భాషల్లో ప్రజలకు బుధవారం లేఖ రాశారు. కష్టపడి పనిచేస్తూ మన జీవితాల్లో వెలుగులు నింపుతున్న వారికి కృతజ్ఞతలు తెలియజేసే పండుగే పొంగల్ అని పేర్కొన్నారు. దేశ ప్రజలకు పొంగల్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు సుఖ సంతోషాలు, సౌభాగ్యం, మంచి ఆరోగ్యంతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ పండుగతో వ్యవసాయం, అన్నదాతలు, గ్రామీణ, జీవితానికి బలమైన అనుబంధం ఉందన్నారు. ఈ సందర్భంగా కుటుంబాలు కలుస్తుంటాయని, ప్రజలు కష్టసుఖాలు కలబోసుకుంటారని, వారి మధ్య బంధం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ఐక్యతా స్ఫూర్తిని పొంగల్ మరింత బలోపేతం చేస్తోందన్నారు. ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన భాష అయిన తమిళం మన దేశంలో ఉన్నందుకు మనం గర్వించాలని మోదీ ఉద్ఘాటించారు.

సందడి చేసిన 'పరాశక్తి' టీమ్

కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో జరిగిన పొంగల్ వేడుకల్లో తమిళ సినీ నటులు కూడా సందడి చేశారు. తమిళ చిత్రం 'పరాశక్తి'లో నటించిన శివకార్తికేయన్, రవి మోహన్, సంగీత దర్శకుడు జి.వి.ప్రకాశ్ కుమార్ పొంగల్ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ప్రధానమంత్రితో కలిసి పొంగల్ నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని వారు తెలిపారు. 1960వ దశకంలో తమిళనాడులో జరిగిన హిందీ వ్యతిరేక నిరసన కార్యక్రమాల ఆధారంగా పరాశక్తి చిత్రాన్ని తెరకెక్కించారు. దివంగత ప్రధానమంత్రి ఇందిరా గాంధీ పేరును ఇందులో ప్రస్తావించడం పట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.

ఐప్యాక్ వివాదంలో.. టీఎంసీ పిటిషన్ కొట్టివేత

నేడు సుప్రీంకోర్టులో వాదనలు

కోల్‌కతా/న్యూఢిల్లీ: ఐప్యాక్ కార్యాలయంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దాడుల కేసులో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పిటిషన్‌ను కలకత్తా హైకోర్టు బుధవారం కొట్టేసింది. ఆ దాడుల సందర్భంగా ఐప్యాక్ డైరెక్టర్ ప్రతీక్ జైన్ కార్యాలయం, నివాసం నుంచి ఎలాంటి ఫైళ్లనూ తాము జప్తు చేయలేదని ఈడీ పేర్కొన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఇదే అంశానికి సంబంధించి ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరపనుంది. దాడుల సందర్భంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్‌కాంగ్రెస్ పార్టీ చీఫ్ మమతా బెనర్జీ పలు ఫైళ్లు తదితరాలను దౌర్జన్యంగా లాక్కెళ్లడం ద్వారా తమ విధులకు ఆటంకం కలిగించారని ఈడీ తన పిటిషన్‌లో ఆరోపించింది. న్యాయమూర్తులు జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, జస్టిస్ విపుల్ పంచోలీల ధర్మాసనం ఈ కేసును విచారించే అవకాశముంది. ఈ అంశానికి సంబంధించి తమ వాదన వినకుండా ఎలాంటి ఆదేశాలూ జారీ చేయొద్దని కోరుతూ బెంగాల్ సర్కారు సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేయడం తెల్సిందే. ఐప్యాక్ కార్యాలయంపై దాడుల్లో జప్తు చేసిన ఫైళ్లు తదితరాల్లోని డేటా సురక్షితంగా ఉంచేలా ఈడీని ఆదేశించాలంటూ టీఎంసీ కలకత్తా హైకోర్టును ఆశ్రయించడం తెలిసిందే. కానీ ఆ సందర్భంగా ఎలాంటి ఫైళ్లు, డేటానూ ఈడీ జప్తు చేయలేదని అదనపు సొలిసిటర్ జనరల్ రాజు బుధవారం విచారణ సందర్భంగా హైకోర్టుకు తెలిపారు. మమత స్వయంగా వచ్చి అన్ని ఫైళ్లు, డిజిటల్ పరికరాలను అక్కడినుంచి తీసుకెళ్లారని స్పష్టం చేశారు. దాంతో టీఎంసీ పిటిషన్‌ను మూసేస్తున్నట్టు న్యాయమూర్తి జస్టిస్ సువ్రా ఘోష్ పేర్కొన్నారు. నాటి ఘటనలపై ఈడీ దాఖలు చేసిన మరో పిటిషన్‌పై విచారణను వాయిదా వేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇదే అంశంపై సుప్రీంలో ఈడీ పిటిషన్ వేసినట్టు రాజు తెలిపిన మీదట ఈ నిర్ణయం తీసుకున్నారు.

75 దేశాల వీసా ప్రక్రియకు తాత్కాలిక బ్రేక్

అమెరికా ప్రభుత్వం ప్రకటన



న్యూయార్క్/వాషింగ్టన్: వీసాల మీద వస్తున్న విదేశీయులు అమెరికా ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను విచ్చలవిడిగా వాడేస్తున్నారన్న కారణంతో వాళ్లను కట్టడి చేసే చర్యల్లో భాగంగా ట్రంప్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. 75 దేశాల అభ్యర్థుల నుంచి వచ్చిన ఇమిగ్రెంట్ వీసా అభ్యర్థనల పరిశీలనను తాత్కాలికంగా పక్కనబెడుతున్నట్లు ట్రంప్ ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. ఈ జాబితాలో భారత్ లేకపోవడం విశేషం. '' అమెరికా పన్ను చెల్లింపుదారుల సొమ్మును కొత్తగా వచ్చే ఇమిగ్రెంట్లు దుర్వినియోగపర్చబోరని ప్రభుత్వం నిర్ధారించుకునేదాకా వీసాల ప్రక్రియను ఆపేస్తున్నాం'' అని అధ్యక్ష భవనం వైట్‌హౌస్ బుధవారం తన 'ఎక్స్' ఖాతాలో పేర్కొంది. అఫ్గానిస్తాన్, భూటాన్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, రష్యా, నేపాల్, సిరియా, థాయిలాండ్, ఇరాన్, ఇరాక్, కువైట్, ఈజిప్ట్, ఫిజీ, బ్రెజిల్, బర్మా, కాంబోడియా, బ్రెజిల్, కాంగో, హైతీ, లెబనాన్, లిబియా, మంగోలియా, నైజీరియా, కాంగో, సెనెగల్, సోమాలియా, సూడాన్, యెమెన్‌లు సైతం ఈ 75 దేశాల జాబితాలో ఉన్నాయి.

గ్రీన్‌లాండ్ సొంతం కావాల్సిందే!

- ఇంక దేనికీ ఒప్పుకోం: ట్రంప్
- నాటో సాయపడాలని వ్యాఖ్య
- గ్రీన్‌లాండ్‌లో వెల్లువెత్తుతున్న నిరసనలు

నూక్ (గ్రీన్‌లాండ్): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్‌లాండ్ నామజపం నానాటికీ శ్రుతి మించుతోంది. ఆ ద్వీపం పూర్తిగా అమెరికా వశం అయి తీరాల్సిందేనని, అది తప్ప ఇంక దేనికీ అంగీకరించే ప్రసక్తే లేదని ఆయన బుధవారం పునరుద్ఘాటించారు. అంతేకాదు, అందుకు నాటో కూటమి ఇతోధికంగా సాయపడాలని చెప్పుకొచ్చారు. వెనెజువెలాపై సైనిక చర్యతో అధ్యక్షుడు మదురో దంపతులను నిర్బంధించిన అనంతరం ట్రంప్ తన దృష్టినంతా గ్రీన్‌లాండ్‌పై కేంద్రీకరించడం తెలిసిందే. ఇది గ్రీన్‌లాండ్‌తో పాటు ఆ ద్వీపాన్ని నియంత్రిస్తున్న డెన్మార్క్‌తో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది.

అవసరమైతే సైనిక చర్య తప్పదని ట్రంప్, అలాగైతే తొలి తూటా పేల్చేది తామేనని డెన్మార్క్ పోటాపోటీ ప్రకటనలతో వాతావరణం బాగా వేడెక్కింది. ఈ పరిస్థితుల్లో ఉద్రిక్తతలను చల్లార్చేందుకు ఒకవైపు డెన్మార్క్, గ్రీన్‌లాండ్ విదేశాంగ మంత్రులు, ఉన్నతాధికారులతో కూడిన బృందంతో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో వాషింగ్టన్‌లో భేటీ అవుతుండగా, అంతకు కేవలం కొద్ది గంటల ముందు ట్రంప్ మళ్లీ ఇలా రెచ్చగొట్టే వ్యాఖ్యలకు దిగారు. 'అమెరికా జాతీయ భద్రత నిమిత్తం గ్రీన్‌లాండ్ మాకు కావాల్సిందే. ఆ ప్రయత్నాలకు నాటో కూటమే సారథ్యం వహించాలి. లేదంటే గ్రీన్‌లాండ్‌పై రష్యా, చైనా పట్టు సాధిస్తాయి. అలా జరగనివ్వబోం' అని సొంత సోషల్ మీడియా 'ట్రూత్ సోషల్'లో ఆయన వరుస పోస్టులు పెట్టారు. 'మేం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన గోల్డెన్ డోమ్ రక్షణ వ్యవస్థలో గ్రీన్‌లాండ్ అతి కీలకం' అని పేర్కొన్నారు. అంతేకాదు, గ్రీన్‌లాండ్ అమెరికా గుప్పెట్లోకి వస్తే నాటో మరింత బలోపేతమైన శక్తిగా మారుతుందని చెప్పుకొచ్చారు. డెన్మార్క్, గ్రీన్‌లాండ్ ప్రతినిధుల బృందం ఇప్పటికే వైట్‌హౌస్‌లో ఒక దఫా అమెరికా బృందంతో చర్చలు జరిపింది. వాన్స్‌తో భేటీ అనంతరం సెనేటర్లు, ఇతర ఉన్నతాధికారులతో వారు మరోసారి సమావేశం కానున్నారు. మరోవైపు, గ్రీన్‌లాండ్ స్వాధీన ప్రయత్నాలకు రక్షణ, లేదా ఇతర శాఖల నుంచి నిధులు వెచ్చించేందుకు వీల్లేదంటూ ఇద్దరు సెనేటర్లు తాజాగా బిల్లు ప్రవేశపెట్టారు. వీరిలో ఒకరు అధికార రిపబ్లికన్ పార్టీకి చెందినవారు కావడం విశేషం. శుక్ర, శనివారాల్లో వారి బృందం డెన్మార్క్‌లో పర్యటించనుంది. డెన్మార్క్ ప్రధాని తదితరులతో భేటీ కావాలని వారు నిశ్చయించారు. తమ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునేందుకు అమెరికా చేస్తున్న ప్రయత్నాలపై గ్రీన్‌లాండ్‌వాసులు మండిపడుతున్నారు. తాము అమ్మకానికి సిద్ధంగా లేమంటూ నినదిస్తున్నారు. ''మేం డెన్మార్క్‌ను ఎంచుకున్నాం. ఆ దేశంలో భాగంగా, యూరోపియన్ యూనియన్ భాగస్వామిగా మాత్రమే కొనసాగుతాం. అంతే తప్ప అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరడం కల్ల'' అని అంతర్జాతీయ మీడియా ప్రతినిధులతో వారు కుండబద్దలు కొడుతున్నారు. చైనా, రష్యాలతో తమ ద్వీపానికి ముప్పుందన్న ట్రంప్ వాదనను గ్రీన్‌లాండ్‌వాసులు ఎద్దేవా చేస్తున్నారు. ఆయన నోట వస్తున్నవన్నీ కాల్పనిక గాథలని వారు చెప్పుకొచ్చారు. ''ట్రంప్‌కు కావాల్సింది కేవలం మా ద్వీపంలోని అపార సహజ వనరులే. వాటికోసమే ఇలా ఇతర దేశాలను బూచిగా చూపుతూ ప్రయాస పడుతున్నారు'' అని మండిపడ్డారు. మరోవైపు, ఫిబ్రవరి 6న గ్రీన్‌లాండ్‌లో దౌత్య కార్యాలయం తెరుస్తున్నట్టు నాటో సభ్య దేశమైన ఫ్రాన్స్ కీలక ప్రకటన చేసింది. గ్రీన్‌లాండ్‌పై దాడి తప్పదన్న బ్లాక్‌మెయిలింగ్‌కు అమెరికా స్వస్తి పలకాలని ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్ నోయల్ బారొట్ హితవు పలికారు.

డెన్మార్క్, గ్రీన్‌లాండ్ నేతల యునైటెడ్ ఫ్రంట్!

ట్రంప్‌కు వ్యతిరేకంగా డెన్మార్క్, గ్రీన్‌లాండ్ సంఘటితమవుతున్నాయి. ఈ దిశగా సమైక్య పోరు కోసం యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటు చేయాలని వారు నిర్ణయానికి వచ్చారు. ''గ్రీన్‌లాండ్ పూర్తిగా డెన్మార్క్‌కు చెందిన భాగమే. కనుక దానికి నాటో సైనిక రక్షణ పూర్తిస్థాయిలో కొనసాగుతుంది'' అని ఇరు దేశాల ప్రధానులు మెట్టె ఫ్రెడరిక్సన్, జీన్స్ నీల్సన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ''ప్రియమైన గ్రీన్‌లాండ్‌వాసులారా.. ఈ రోజు మనమంతా సంయుక్తంగా ఒక్కతాటిపై నిలబడి ఉన్నాం. మున్ముందూ అలాగే ఉండబోతున్నాం''అని ఫ్రెడరిక్సన్ కోపెన్ హాగెన్‌లో మీడియా భేటీలో ప్రకటించారు. ''అమెరికా, డెన్మార్క్‌లలో ఏదో ఒకదాన్నే ఎంచుకోవాల్సి వస్తే మా చాయిస్ ఎప్పటికీ డెన్మార్కే. నాటోనే. యూరోపియన్ యూనియనే'' అని నీల్సన్ కుండబద్దలు కొట్టారు.

మరో ఇద్దరు నర్సులకు నిఫా!

కోల్‌కతా: కోల్‌కతాలో నిఫా వైరస్ కలకలం రేపుతోంది. తాజాగా మరో ఇద్దరు నర్సుల్లో నిఫా లక్షణాలు కన్పించాయి. వారిని వెంటనే బేలీఘాటా ఇన్ఫెక్షియస్ డిసీజెస్ ఆస్పత్రిలో చేర్చి పర్యవేక్షణలో ఉంచారు. వీరితోపాటు బురాద్వన్ వైద్య కళాశాల, ఆస్పత్రిలో ఓ హెల్త్ వర్కర్‌కు వైద్య చికిత్స అందిస్తున్న మరో ఇద్దరికి ఈ వైరస్ సోకినట్టు తేలింది. వారిలో ఒకరిని బుధవారం అర్ధరాత్రి హుటాహుటిన సిటీ హాస్పిటల్‌లో చేర్పించారు. మరొకరిని బుధవారం ఉదయమే బర్ధమాన్ ఆస్పత్రికి తరలించారు. వారి శాంపిళ్లను పరీక్షల నిమిత్తం పంపినట్టు ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. మరో ఇద్దరు నర్సులు అంతకుముందే నిఫా బారిన పడటం తెలిసిందే. వారి పరిస్థితి ప్రస్తుతం చాలా ఆందోళనకరంగా ఉన్నట్టు వివరించాయి. ''వారిప్పటికీ కోమాలోనే ఉన్నారు. ఐసీసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నాం'' అని అధికారులు వెల్లడించారు. అంతేగాక ఈ నర్సులతో కలిసి వైద్య సేవలందించిన ఓ రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్‌లోనూ నిఫా లక్షణాలు కన్పించడం కలకలం రేపుతోంది. ఆయనను ఐసోలేషన్‌లో ఉంచి పరీక్షిస్తున్నారు. తొలి దఫా పరీక్షల ఫలితాలైతే నెగెటివ్‌గా వచ్చినట్టు వైద్యులు తెలిపారు.

దాడులకు అమెరికా రెడీ!

- ఖతార్ సైనికస్థావరం నుంచి బయల్దేరిన సైనికులు
- ఇరాన్‌లో మరింత ఉధృతమైన నిరసనలు
- 2,571కు పెరిగిన మరణాలు
- ఆందోళనకారులపై ఖమేనీ ప్రభుత్వం కాస్తయినా దయ చూపాలి
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచన

దుబాయ్/వాషింగ్టన్/బ్యాంకాక్/న్యూఢిల్లీ: ఇరాన్‌తో వాణిజ్యంచేసే దేశాలపై పాతిక శాతం సుంకాలువేసి టారిఫ్‌ల కొరడా ఝుళిపించిన ట్రంప్ సేన హఠాత్తుగా సుంకాల మాటెత్తకుండా సైన్యంతో దండెత్తబోతోందన్న వార్త సంచలనం సృష్టిస్తోంది. దీనికి బలం చేకూర్చేలా ఖతార్‌లోని అమెరికా సైనిక స్థావరం నుంచి పెద్దసంఖ్యలో బలగాలు ఇరాన్ దిశగా కదులుతున్నట్లు వార్తలొచ్చాయి. అయితే తమ బలగాలపై ఇరాన్ దాడి చేయొచ్చనే ముందస్తు అంచనాతోనే తమ సైన్యాన్ని స్థావరం నుంచి వేరే ప్రాంతానికి తరలిస్తున్నామని, దాడి ఉద్దేశం తమకు లేదని అమెరికా అధికారి ఒకరు చెప్పారు. అయితే, ఆందోళనకారులపై కాల్పులు జరిపితే కన్నెర్ర జేస్తానని ఇప్పటికే ప్రకటించిన ట్రంప్.. ఇప్పుడు ఏకంగా తమ స్థావరం మీదనే ఇరాన్ దాడులకు దుస్సాహసం చేస్తే చూస్తూ ఊరుకోబోడని, ఇరాన్ కంటే ముందే దాడులతో విరుచుకుపడతాడని అంతర్జాతీయ యుద్ధరంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు ఇరాన్‌లో ఆందోళనలు మరింత ఉధృతమయ్యాయి. తొలుత వందల్లో కన్పించిన మరణాలు ఇప్పుడు వేలల్లో తేలుతున్నాయి. అయతొల్లా అలీ ఖమేనీ ప్రభుత్వం పరిపాలనా బాధ్యతల నుంచి తప్పుకోవాలంటూ మొదలైన ఆందోళనల్లో, పోలీసులతో ఘర్షణల్లో ఇప్పటిదాకా 2,571 మంది ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిలో 2,403 మంది ఉద్యమకారులు కాగా 147 మంది పోలీసులు ఉన్నారు. ఉద్యమంలో పాల్గొనని, అభంశుభం ఎరుగని 12 మంది చిన్నారులు, 9 మంది పౌరులు సైతం ఈ ఘర్షణల్లో చనిపోయారని అమెరికా కేంద్రంగా పనిచేసే ' ది హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్స్ న్యూస్ ఏజెన్సీ' బుధవారం ప్రకటించింది. ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచేస్తున్న ప్రభుత్వం ఇప్పటిదాకా 18,100 మందిని నిర్బంధంలోకి తీసుకుంది.

దీటుగా బదులిస్తాం..

దాడులు చేస్తామని బెదిరిస్తున్న అమెరికాకు దీటుగా బదులిస్తామని ఖమేనీ ప్రభుత్వం పునరుద్ఘాటించింది. ఈ మేరకు ఖమేనీ సలహాదారు అలీ షామ్‌ఖానీ 'ఎక్స్'లో ఒక పోస్ట్‌పెట్టారు. ''గతంలో ఇరాన్ అణు స్థావరాలపై దాడులు చేశామని ప్రగల్భాలు పలికే ట్రంప్.. మేం మీ అల్ ఉదేయిద్ స్థావరంపై క్షిపణులతో దాడి చేసి వినాశనం సృష్టించిన విషయాన్ని ఎందుకు మర్చిపోతున్నారు?. ఆనాటి మా దాడి మా సంకల్పం, సామర్థ్యాలకు బలమైన నిదర్శనం'' అని ఆయన వ్యాఖ్యానించారు.

స్టార్‌లింక్ నుంచి ఉచిత ఇంటర్నెట్ సేవలు

ఉద్యమకారులపై పోలీస్‌ల దమనకాండతో రక్తసిక్తమవుతున్న ఇరాన్‌లో వాస్తవ పరిస్థితులు ఇంటర్నెట్, ఫోన్ సేవలు నిలిచిపోవడంతో ఎప్పటికప్పుడు తెలిసే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ సంస్థ ఉచితంగా ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలు అందిస్తోందని ఉద్యమకారులు బుధవారం వెల్లడించారు. అయితే ఈవార్తలను స్టార్‌లింక్ ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు. ''టెహ్రాన్ ఫోరెన్సిక్ వైద్య కేంద్రం వరండాలో వరసబెట్టి మృతదేహాలు పడి ఉన్నాయి. ఇలాంటి దారుణోదంతాలను బయటి ప్రపంచానికి తెలియజేయాలంటే కనీసం ఇంటర్నెట్ సదుపాయం ఉండాలి. ఈ విషయంలో స్టార్‌లింక్ పాత్ర కీలకం'' అని ఇరాన్‌లోని మెహ్‌దీ యాహ్యానిజాద్ అన్నారు.

ఇరాన్‌ను వీడాలన్న భారత్

పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో ఇరాన్‌లోని తమ పౌరులు, భారతీయులు వెంటనే దేశం వీడాలని టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం ఒక అడ్వైజరీ జారీచేసింది. ఉద్యమస్థలాల వైపు వెళ్లొద్దని, ఎంబసీ వద్ద తమ పేర్లను నమోదుచేసుకోవాలని తమ పౌరులకు రాయబార కార్యాలయం సూచించింది. మరోవైపు ఇరాన్‌కు ప్రయాణాలను వాయిదావేసుకోవాలని భారత్‌లోని పౌరులకు భారత విదేశాంగ శాఖ ఒక సూచన చేసింది.

ప్రమాదస్థలంలో సహాయక చర్యలు

రైలుపై పడిన భారీ క్రేన్

థాయిలాండ్‌లో ఘోర ప్రమాదం • 31 మంది ప్రయాణికుల దుర్మరణం

నఖోన్ రాచసీమ(థాయిలాండ్): థాయిలాండ్‌లో హైస్పీడ్ రైలు ప్రాజెక్ట్ కోసం తెప్పించిన భారీ క్రేన్ అటుగా వెళ్తున్న రైలు ప్రయాణికులకు పెనుశాపంగా పరిణమించింది. అత్యంత వేగంగా వెళ్తున్న రైలు మీద భారీ క్రేన్ పడటంతో బోగీలు పట్టాలు తప్పి, అగ్నికీలలు వ్యాపించిన ఘోర ప్రమాదంలో 31 మంది ప్రయాణికులుప్రాణాలు కోల్పోయారు. పెద్ద సంఖ్యలో ప్రయాణికులు గాయాలపాలయ్యారు. విషయం తెల్సుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటల్ని ఆర్పే ప్రయత్నంచేశారు. సహాయక సిబ్బంది వెంటనే క్షతగాత్రులను సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్సనందిస్తున్నారు. చైనా, ఆగ్నేయాసియా ప్రాంతాలను అనుసంధానించే లక్ష్యంతో ఈ హైస్పీడ్ ట్రైన్ ప్రాజెక్టును చేపట్టారు. బ్యాంకాక్ నుంచి ఉమాన్ రాచసమీ ప్రావిన్స్‌కు బుధవారం ఉదయం బయల్దేరిన రైలుపై మార్గ మధ్యంలో నఖోన్ సిఖియో జిల్లా పరిధిలో భారీ క్రేన్ పడటంతో ఈ పెను ప్రమాదం సంభవించింది. వేగంగా వెళ్తున్న రైలుపై నిర్మాణరంగ క్రేన్ పడటంతో బోగీలు పట్టాలు తప్పి ధ్వంసమయ్యాయి. వెనువెంటనే బోగీల నుంచి మంటలు చెలరేగాయి. ఇంకా నలుగురి జాడ తెలియాల్సి ఉందని, బోగీల శిథిలాల కింద చిక్కుకుపోయిన ప్రయాణికుల కోసం అన్వేషణ కొనసాగుతోందని నఖోన్ రాచసీమ గవర్నర్ అనుఫోంగ్ సుక్‌సోమ్నిత్ చెప్పారు. ప్రమాదం జరిగినప్పుడు రైలులో 171 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. రైలు పట్టాలకు ఇరువైపులా దూరంగా రెండు కాంక్రీట్ సపోర్ట్ పిల్లర్ల మీదుగా గిర్డర్‌లను ఏర్పాటుచేయగా వాటిపై వినియోగిస్తున్న భారీ నిర్మాణరంగ క్రేన్ అదుపుతప్పి ఈ రైలుపై పడిందని అక్కడి అధికారులు వివరించారు. ఘటనపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించినట్లు రవాణా శాఖ మంత్రి ఫిఫాట్ రాచకిత్‌ప్రకరణ్ చెప్పారు.

Solve the pair of linear equations...



PAIR OF LINEAR EQUATIONS IN TWO VARIABLES

1 MARK QUESTIONS

1. **Generate a pair of linear equations, which are dependent**

Sol: x + 2y – 3 = 0, 3x + 6y - 9 = 0

2. **Create a linear equation which is parallel to the given linear equation 3x + 4y + 7 = 0**

Sol: 6x + 8y + 11 =0

3. **Generate a pair of linear equations which are consistant with unique solution**

Sol: x + y + 5 = 0;
2x + y + 1 = 0

4. **Write the number of solutions of the following pair of linear equations**
x + 3y – 4 = 0,
2x + 6y – 7 = 0

Sol: Given linear equations x + 3y– 4 = 0,
2x + 6y – 7 = 0
compare with $a_1x + b_1 + c_1 = 0$,
$a_2x + 6_2y + c_2 = 0$

$$\frac{a_1}{a_2}=\frac{1}{2};\frac{b_1}{b_2}=\frac{3}{6}=\frac{1}{2};\frac{c_1}{c_2}=\frac{-4}{7}$$

$$\because\frac{a_1}{a_2}=\frac{b_1}{b_2}\neq\frac{c_1}{c_2}$$

Given pair of linear equations can represent parallel lines. So they have no solution

5. **5 pencils and 7 pens together cost Rs. 50. Whereas 7 pencils and 5 pens together cost Rs. 46. Represent this situation in pair of linear equations.**

Sol: Cost of 1 pencil = Rs. x
Cost of 1 pen = Rs. y
5 pencils and 7 pens together cost Rs. 50
5x + 7y = 50 → (1)
7 Pencils and 5 pens together cost Rs. 46
7x + 5y = 46 → (2)
eq.(1) and (2) represents the situation in pair of linear equations.

6. By comparing the ratios $\frac{a_1}{a_2},\frac{b_1}{b_2},\frac{c_1}{c_2}$, state **whether the lines represented by the following pairs of linear equations intersect at a point or parallel or coincident.**

Sol: 2x + y – 6 = 0, 4x – 2y – 4 = 0
comparing with $a_1x + b_1y + c_1 = 0$,
$a_2x + b_2y + c_2 = 0$
$a_1 = 2, b_1 = 1, c_1 = -6$;
$a_2 = 4, b_2 = -2, c_2 = -4$

$$\frac{a_1}{a_2}=\frac{2}{4}=\frac{1}{2},\ \frac{b_1}{b_2}=\frac{1}{-2}=\frac{-1}{2},\frac{c_1}{c_2}=\frac{-6}{4}=\frac{3}{2}$$

$$Here\ \frac{a_1}{a_2}\neq\frac{b_1}{b_2}$$

So given pair of linear equations represent intersecting lines.

7. **Check whether 6x – 3y +10 = 0, 2x – y + 9 = 0 are consistent or inconsistent**

Sol: comparing given pair of linear equations with $a_1x + b_1y + c_1 = 0$, $a_2x + b_2y + c_2 = 0$

$$\frac{a_1}{a_2}=\frac{6}{2}=3,\quad \frac{b_1}{b_2}=\frac{-3}{-1}=3,\quad \frac{c_1}{c_2}=\frac{10}{9}$$

$$Here\ \frac{a_1}{a_2}=\frac{b_1}{b_2}\neq\frac{c_1}{c_2}$$

So given pair of linear equations represent parallel lines and inconsistent. No solution.

8. **For what value of k, 3x + 5y + 2 = 0, 9x + 15y + k = 0 represent coincident lines.**

Sol: Given coincident lines 3x + 5y + 2 = 0,
9x + 15y + k = 0

$$For\ coincident\ lines\ \frac{a_1}{a_2}=\frac{b_1}{b_2}=\frac{c_1}{c_2}$$

$$\Rightarrow\frac{3}{9}=\frac{5}{15}=\frac{2}{k}\Rightarrow\frac{1}{3}=\frac{1}{3}=\frac{2}{k}$$

$$\frac{2}{k}=\frac{1}{3}\Rightarrow k=2\times3=6$$

9. **From the graph find the value of k**



Sol: From the graph given lines are parallel lines
Given parallel lines x + y = 2, 3x + ky = 7
x + y – 2 = 0, 3x + ky – 7 = 0

$$\text{For parallel lines } \frac{a_1}{a_2}=\frac{b_1}{b_2}\neq\frac{c_1}{c_2}$$

$$\frac{1}{3}=\frac{1}{k}\neq\frac{-2}{-7}\Rightarrow\frac{1}{k}=\frac{1}{3}\Rightarrow k=3$$

10. **Given the linear equation 2x +3y– 8 = 0, write another linear equation in two variables such that the geometric representation of the pair so formed is :**
i) intersecting lines ii) parallel lines
iii) coincident lines

Sol: Given linear equation
2x + 3y – 8 = 0
i) Intersecting line to the given line is

$$3x+2y-7=0\left(\because\frac{a_1}{a_2}\neq\frac{b_1}{b_2}\right)$$

ii) Parallel line to the given line is

$$6x+9y-10=0\left(\frac{a_1}{a_2}=\frac{b_1}{b_2}\neq\frac{c_1}{c_2}\right)$$

iii) Coincident line to the give line is

$$6x+9y-24=0\left(\frac{a_1}{a_2}=\frac{b_1}{b_2}=\frac{c_1}{c_2}\right)$$

8 MARKS QUESTIONS

1. **The larger of two complementary angles exceeds the smaller by 18^{O}. Find the angles .**

Sol: Let the larger complementary angle be x^0
The smaller complementary angle be y^0
As per problem
x = y + 18
x – y = 18 → (1)
Sum of the supplementary angles is 90^0
x + y = 90^0 → (2)
x – y = 18
x + y = 90
2x = 108
x = 54
Substitute the value of x in (1) or (2)
x – y = 18
54 – y = 18 ⇒ y = 36^0.

2. **Two angles are supplementary The larger angle is 3^0 less than twice the measure of the smaller angle. Find the measure of each angle.**

Sol: Let the larger supplementary angle be x^0
Smaller supplementary angle be y^0
As per problem
x = 2y – 3 → (1)
Sum of the supplementary angles is 180^0
x + y = 180 → (2)
x + y = 180
x – 2y = -3
\- + +
3y = 183 ⇒ y = 61
Substitute the value of y in (1) or (2)
x + y = 180
x + 61 = 180 ⇒ x = 119^0
∴ Two angles are 119^0, 61^0.

3. **Solve the pair of linear equations x + y = 10, x – y = 4 by substitution method.**

Sol: x + y = 10 → (1)
x – y = 4 → (2)
From eq(2) x – y = 4, x = y + 4
Substitute x = y + 4 in eq (1) we get
y + 4 + y = 10
2y + 4 = 10
2y = 10 – 4 = 6

$$y=\frac{6}{2}=3$$

substitute y = 3 in eq (1)
x + 3 = 10, x = 10 – 3 = 7
∴ solution x = 7, y = 3

4. **Solve the pair of linear equations 2x – y = 5, 3x + 2y = 11 by elimination method.**

Sol: 2x – y = 5 → (1)
3x + 2y = 11 → (2)
(1) × 2 ⇒ 4x – 2y = 10
(2) × 1 ⇒ 3x + 2y = 11
7x = 21

$$x=\frac{21}{7}=3$$

Substitute x = 3 in eq (1), we get
2 × 3 –y = 5
6 – 5 = y
y = 1
∴ solution x =3, y =1

5. **Half the perimeter of rectangular garden is 36 m. If the length is 4m more than its width, then find the dimensions of the garden.**

Sol: Let the width of rectangular garden = b
length is 4m more than its width
l = b + 4 → (1)
Perimeter of rectangle
= 2 (l + b)
= 2 (b + 4 + b)
= 2 (2b + 4)

Continued on next page..

Half the perimeter of a rectangular garden is 36 m

$\frac{1}{2}$ 2(2b + 4) = 36

2b + 4 = 36

2b = 36 – 4 = 32

$b = \frac{32}{2} = 16$

substitute b =16, in eq (1), we get $l = 16 + 4 = 20$

∴ Dimensions of rectangular garden

l = 20 m, b = 16 m

6. The sum of a two digit number and the number obtained by reversing the digits is 66. If the digits of the number differ by 2, find the number how many such numbers are there?

Sol: Let the number in the units place = x

Ten's place = y

∴The number = 10 y + x

On reversing the digits = 10x + y

According to the problem

(10y + x) + (10x + y) = 66

$x + y = 6 \rightarrow (1)$

Difference of the digits = 2

$x - y = 2 \rightarrow (2)$

$x + y = 6$

$x - y = 2$

$2x = 8$

$x = 4$

Substitute the value of x in eq (1) or (2)

$x - y = 2$

$4 - y = 2 \Rightarrow y = 2$

∴The number = 10 × 4 + 2 = 42

There are only numbers possible ie 42 and 24.

7. Mary told her daughter "seven years ago, I was seven times as old as you were then also three years from now, I shall be three times as old as you will be". Find the present age of Mary and her daughter.

Sol: Let Mary's present age be x years and her daughter's age be y years.

Then, seven years ago

Mary's age was x – 7 and

Daughter's age was y – 7

As per problem

$x - 7 = 7(y - 7)$

$x - 7y + 42 = 0 \rightarrow (1)$

Three years hence, Mary's age will be $x + 3$ and

Daughter's age will be y + 3

$x + 3 = 3(y + 3)$

$x - 3y - 6 = 0 \rightarrow (2)$

$x - 7y = -42$

$x - 3y = 6$

– + –

$-4y = -48 \Rightarrow y = 12$

Substitute the value of y in (1) or (2)

$x - 3y = 6$

$x - 36 = 6 \Rightarrow x = 42$

∴ Mary's present age is 42 years and her daughter's age is 12 years.

8. Solve $2x + y - 6 = 0$, $4x - 2y - 4 = 0$ by graphically.

Sol: **Given equations**

$2x + y - 6 = 0$

$y = -2x + 6$

$4x - 2y - 4 = 0$

$2y = 4x - 4$

$y = \frac{4x-4}{2} = 2x - 2$

Plotting the points (0, 6), (1, 4), (2, 2), (3, 0) on the graph paper, drawing a line passing through these points. We obtain the graph of $2x + y - 6 = 0$

On the same graph paper plotting the points (0, –2), (1, 0), (2, 2), (3, 4), (4, 6), drawing a line passing through these points. We obtain the graph of $4x + 2y - 4 = 0$

From the graph clearly, we know that the two lines intersect point (2, 2)

Hence $x = 2$, y = 2 is the solution of the given system



9. A fraction will be equal to $\frac{4}{5}$, if 1 is added to both numerator and denominator. If, however 5 is subtracted from both numerator and denominator the fraction will be equal to ½. what is the fraction.

Sol: Let the fraction be $\frac{x}{y}$

If 1 is added to both numerator and denominator fraction will be equal to $\frac{4}{5}$

$\frac{x+1}{y+1} = \frac{4}{5}, \; 5(x+1) = 4(y+1)$

$5x - 4y = -1 \rightarrow (1)$

If 5 is subtracted from both numerator and denominator the fraction will be equal to ½

$\frac{x-5}{y-5} = \frac{1}{2}, \; 2(x-5) = 1(y-5)$

$2x - y = 5 \rightarrow (2)$

(1) × 1 ⇒ $5x - 4y = -1$

(2) × 4 ⇒ $8x - 4y = 20$

– + –

$-3x = -21$

$x = \frac{-21}{-3} = 7$

Substitute $x = 7$ in eq (2), we get

2 × 7 – y =5

y = 14 – 5 = 9

∴ Required fraction $= \frac{x}{y} = \frac{7}{9}$

10. Check whether the given pair of equations is consistent $3x + 4y = 2$ and $6x + 8y = 4$. Verify by graphical representation

Sol: $3x + 4y - 2 = 0$

$6x + 8y - 4 = 0$

$$\frac{a_1}{a_2} = \frac{3}{6} = \frac{1}{2}, \frac{b_1}{b_2} = \frac{4}{8} = \frac{1}{2}, \frac{c_1}{c_2} = \frac{-2}{-4} = \frac{1}{2}$$

Since $\frac{a_1}{a_2} = \frac{b_1}{b_2} = \frac{c_1}{c_2}$, therefore, they are coincident lines. So, the pair of linear equations are consistent and have infinitely many solutions

For the equation $3x+4y = 2$'

x	$y = \frac{2-3x}{4}$	(x, y)
2	$y = \frac{2-3(2)}{4} -1$	(2, –1)
6	$y = \frac{2-3(6)}{4} = -4$	(6, –4)

plotting the points (2, –1), (6, –4)

we obtain the graph of

$3x + 4y = 2$

For the equation $6x+8y = 4$

x	$y = \frac{4-6x}{8}$	(x, y)
2	$y = \frac{4-6(2)}{8} = -1$	(2, –1)
6	$y = \frac{4-6(6)}{8} = -4$	(6, –4)

plotting the points (2, –1), (6, –4)

we obtain the graph of

$6x + 8y = 4$

From the graph clearly, we know that the two lines are coincident lines and they have infinite solutions.



Y. Vanamraj
Subject Expert
Kurnool

Daily Quiz 15

1) **Which of the following describes a polynomial of degree zero?**
   A. Linear polynomial
   B. Zero polynomial
   C. Constant polynomial
   D. Quadratic polynomial

2) **What is the name given to a polynomial with a degree of 1?**
   A. Cubic polynomial
   B. Linear polynomial
   C. Quadratic polynomial
   D. Constant polynomial

3) **If $p(x)=x^3 - x^2 + 7$, what is the value of p(1)?**
   A. 7 B. 0 C. 1 D. 9

4) **Which condition must be met for a real number k to be considered a zero of the polynomial p(x)?**
   A. p(k)=0 B. p(k)=1
   C. p(0)=k D. p(k)>0

5) **What is the maximum number of zeros a quadratic polynomial can have?**
   A. Two B. Three C. One D. Unlimited

సమాధానాలు రాయడానికి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

మళ్లీ నంబర్‌వన్‌గా కోహ్లి

దుబాయ్: భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో మరోసారి అగ్ర స్థానానికి చేరుకున్నాడు. తాజా ర్యాంకింగ్స్‌లో ఒక స్థానం మెరుగుపర్చుకున్న కోహ్లి 785 రేటింగ్ పాయింట్లతో నంబర్‌వన్‌గా నిలిచాడు. ఈ క్రమంలో ఇప్పటి వరకు అగ్ర స్థానంలో ఉన్న మరో భారత ప్లేయర్ రోహిత్ శర్మ (775) తన టాప్ ర్యాంక్‌ను కోల్పోయి మూడో స్థానానికి పడిపోయాడు. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో కోహ్లి 11వసారి నంబర్‌వన్‌గా నిలవడం విశేషం. అక్టోబర్ 2013లో అతను మొదటిసారి శిఖరానికి చేరుకున్నాడు. ఓవరాల్‌గా 825 రోజుల పాటు నంబర్‌వన్‌గా నిలిచిన కోహ్లి... ఆల్‌టైమ్ జాబితాలో 10వ స్థానంలో ఉన్నాడు. దిగ్గజ క్రికెటర్ వివ్ రిచర్డ్స్ అందరికంటే ఎక్కువగా 2306 రోజుల పాటు నంబర్‌వన్ బ్యాటర్‌గా ఉన్నాడు. వన్డే బౌలర్ల జాబితాలో కుల్దీప్ యాదవ్ మూడో స్థానంలో నిలిచాడు. తాజా ర్యాంకుల్లో శ్రేయస్ అయ్యర్, రాహుల్ వరుసగా 10, 11వ స్థానాల్లో ఉన్నారు. టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో భారత్ నుంచి యశస్వి జైస్వాల్ (8వ), శుబ్‌మన్ గిల్ (10వ) టాప్-10లో ఉండగా... టి20ల్లో అభిషేక్ శర్మ తన టాప్ ర్యాంక్‌ను, తిలక్ వర్మ మూడో స్థానాన్ని నిలబెట్టుకున్నారు. టెస్టు బౌలర్లలో బుమ్రా, టి20 బౌలర్లలో వరుణ్ చక్రవర్తి నంబర్‌వన్‌గా కొనసాగుతున్నారు.

ఢిల్లీ తొలి గెలుపు

7 వికెట్ల తేడాతో యూపీ వారియర్స్ ఓటమి ● లిజెల్లీ లీ మెరుపులు

ముంబై: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో ఢిల్లీ క్యాపిటల్స్ గెలుపు బోణీ కొట్టింది. బుధవారం యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఏడు వికెట్ల తేడాతో నెగ్గింది. మొదట యూపీ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది. కెప్టెన్ మెగ్‌లానింగ్ (38 బంతుల్లో 54; 9 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్‌సెంచరీతో సత్తా చాటగా... హర్లీన్ డియోల్ (36 బంతుల్లో 47; 7 ఫోర్లు), లిచ్‌ఫీల్డ్ (20 బంతుల్లో 27; 5 ఫోర్లు) రాణించారు. ఢిల్లీ బౌలర్లలో షఫాలీ వర్మ, మరిజానే కాప్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. తెలుగమ్మాయి నల్లపురెడ్డి శ్రీచరణి, స్నేహ్ రాణా, నందిని శర్మ తలా ఒక వికెట్ తీశారు. అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 3 వికెట్లకు 158 పరుగులు చేసింది. లిజెల్లీ లీ (44 బంతుల్లో 67; 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) దంచికొట్టగా... 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' షఫాలీ వర్మ (32 బంతుల్లో 36; 6 ఫోర్లు) రాణించింది. వీరిద్దరూ తొలి వికెట్‌కు 11.3 ఓవర్లలో 93 పరుగులు జోడించి జట్టుకు గట్టి పునాది వేయగా... వోల్వార్ట్ (25 నాటౌట్; 2 ఫోర్లు, 1 సిక్స్), జెమీమా (21; 3 ఫోర్లు) మిగిలిన పని పూర్తిచేశారు. ఇన్నింగ్స్ చివరి బంతికి వోల్వార్ట్ ఫోర్ కొట్టి గెలిపించింది. **నేడు జరిగే మ్యాచ్‌లో ముంబైతో యూపీ వారియర్స్ ఆడుతుంది.**

లిజెల్లీ

స్కోరు వివరాలు

యూపీ వారియర్స్ ఇన్నింగ్స్: కిరణ్ నవగిరె (సి) షఫాలీ (బి) కాప్ 0; లానింగ్ (సి) హెన్రీ (బి) నందిని 54; లిచ్‌ఫీల్డ్ (స్టంప్డ్) లిజెల్లి (బి)స్నేహ్ రాణా 27; హర్లీన్ (రిటైర్డ్ అవుట్) 47; శ్వేత (సి) శ్రీచరణి (బి) షఫాలీ 11; ట్రియాన్ (సి) నికీ (బి) శ్రీచరణి 1; ఎకిల్‌స్టోన్ (ఎల్బీ) (బి) కాప్ 3; శోభన (నాటౌట్) 1; దీప్తి (సి) స్నేహ్ రాణా (బి) షఫాలీ 2; శిఖా (నాటౌట్) 2; ఎక్స్‌ట్రాలు 6; **మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 154. వికెట్ల పతనం:** 1–0, 2–47, 3–132, 4–141, 5–143, 6–148, 7–150, 8–152. **బౌలింగ్:** కాప్ 4–1–24–2; మిన్ను మణి 1–0–16–0; చినెల్లి 2–0–20–0; నందిని 3–0–29–1; స్నేహ్ రాణా 2–0–20–1; శ్రీచరణి 4–0–29–1; షఫాలీ 4–0–16–2. **ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్:** షఫాలీ (సి) దీప్తి (బి) శోభన 36; లిజెల్లీ (సి) కిరణ్ (బి) దీప్తి 67; వోల్వార్ట్ (నాటౌట్) 25; జెమీమా (సి) హర్లీన్ (బి) దీప్తి 21; కాప్ (నాటౌట్) 5; ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం (20 ఓవర్లలో 3 వికెట్లకు) 158. వికెట్ల పతనం:** 1–94, 2–114, 3–148. **బౌలింగ్:** క్రాంతి 2–0–10–0; శిఖ 4–0–22–0; ఎకిల్‌స్టోన్ 4–0–44–0; ట్రియాన్ 3–0–35–0; శోభన 4–0–20–1; దీప్తి 3–0–26–2.

నేటి నుంచి అండర్-19 వన్డే ప్రపంచకప్ టోర్నీ
తొలి మ్యాచ్‌లో అమెరికాతో భారత్ 'ఢీ'

తొలి రౌండ్‌లోనే సింధు పరాజయం
ఇండియా ఓపెన్ ప్రిక్వార్టర్స్‌లో శ్రీకాంత్

మరిన్ని క్రీడా వార్తలు
సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

న్యూజిలాండ్‌దే పైచేయి...

రాహుల్

భారత్ వరుసగా గత ఎనిమిది వన్డేల్లో న్యూజిలాండ్‌ను ఓడిస్తూ వచ్చి తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఎట్టకేలకు ఈ జోరును కివీస్ ముగించగలిగింది. ముందుగా సమష్టి బౌలింగ్‌తో భారత్‌కు 300 పరుగులు కూడా దాటనీయకుండా నిలువరించిన జట్టు... ఆ తర్వాత మిచెల్, విల్ యంగ్ పదునైన బ్యాటింగ్‌తో విజయాన్ని సొంతం చేసుకుంది. మన బౌలర్లంతా విఫలం కాగా, అంతకుముందు కేఎల్ రాహుల్ చేసిన అజేయ సెంచరీ వృథా అయింది.



మిచెల్

యంగ్

రెండో వన్డేలో కివీస్ విజయం
- మిచెల్ 131 నాటౌట్, యంగ్ 87
- 7 వికెట్లతో ఓడిన భారత్
- కేఎల్ రాహుల్ సెంచరీ వృథా
- ఆదివారం మూడో వన్డే

రాజ్‌కోట్: భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ 1–1తో సమమైంది. బుధవారం జరిగిన రెండో మ్యాచ్‌లో కివీస్ 7 వికెట్ల తేడాతో భారత్‌పై గెలిచింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 284 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ (92 బంతుల్లో 112 నాటౌట్; 11 ఫోర్లు, 1 సిక్స్) అజేయ శతకం సాధించాడు. కెప్టెన్ శుబ్‌మన్ గిల్ (53 బంతుల్లో 56; 9 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీ నమోదు చేశాడు. అనంతరం న్యూజిలాండ్ 47.3 ఓవర్లలో 3 వికెట్లకు 286 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' డరైల్ మిచెల్ (117 బంతుల్లో 131 నాటౌట్; 11 ఫోర్లు, 2 సిక్స్‌లు), విల్ యంగ్ (98 బంతుల్లో 87; 7 ఫోర్లు) మూడో వికెట్‌కు 25.2 ఓవర్లలో 162 పరుగులు జోడించి జట్టు గెలుపును సులువు చేశారు. సిరీస్ ఫలితాన్ని తేల్చే చివరి వన్డే ఆదివారం ఇండోర్‌లో జరుగుతుంది.

కీలక భాగస్వామ్యాలు...

భారత్ ఇన్నింగ్స్‌ను రోహిత్ శర్మ (38 బంతుల్లో 24; 4 ఫోర్లు), గిల్ నెమ్మదిగా ప్రారంభించారు. ఫలితంగా తొలి 5 ఓవర్లలో 10 పరుగులే వచ్చాయి. అయితే తాను ఆడిన తర్వాతి 10 బంతుల్లో రోహిత్ 4 ఫోర్లు కొట్టగా, ఫోక్స్ ఓవర్లో గిల్ వరుసగా 4, 6 కొట్టడంతో 3 ఓవర్లలో భారత్ 33 పరుగులు రాబట్టింది. 10 ఓవర్లలో జట్టు స్కోరు 57 పరుగులకు చేరింది. 70 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యం తర్వాత రోహిత్ వెనుదిరగ్గా, 47 బంతుల్లో గిల్ అర్ధసెంచరీ పూర్తయింది. ఈసారి విరాట్ కోహ్లి (29 బంతుల్లో 23; 2 ఫోర్లు) ఎక్కువ ప్రభావం చూపలేకపోయాడు. గత ఐదు ఇన్నింగ్స్‌లలో వరుసగా 74, 135, 102, 65, 93 చేసిన అతను ఈ మ్యాచ్‌లో అర్ధసెంచరీ అందుకోలేకపోయాడు. కివీస్ మెరుగైన బౌలింగ్ ప్రదర్శనతో 19 పరుగుల వ్యవధిలో భారత్ గిల్, శ్రేయస్ అయ్యర్ (8), కోహ్లి వికెట్లు కోల్పోయింది. మధ్య ఓవర్లలో న్యూజిలాండ్ కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఒక దశలో 62 బంతుల పాటు ఒక్క ఫోర్ కూడా రాలేదు! ఇలాంటి స్థితిలో రాహుల్ రెండు కీలక భాగస్వామ్యాలతో జట్టును ఆదుకున్నాడు. ముందుగా జడేజా (44 బంతుల్లో 27; 1 ఫోర్)తో ఐదో వికెట్‌కు 73 పరుగులు జోడించిన రాహుల్... ఆ తర్వాత ఆరో వికెట్‌కు నితీశ్ కుమార్ రెడ్డి (21 బంతుల్లో 20; 1 సిక్స్)తో 57 పరుగులు జత చేశాడు. హర్షిత్ రాణా (2) విఫలం కాగా 48 ఓవర్లు ముగిసేసరికి రాహుల్ 88 పరుగులతో ఉన్నాడు. జేమీసన్ వేసిన 49వ ఓవర్లో తొలి 5 బంతుల్లో 8 పరుగులు రాబట్టిన అతను... ఆఖరి బంతిని లాంగాన్ మీదుగా భారీ సిక్సర్‌గా మలచి 87 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు.

బౌలర్లు విఫలం...

లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో న్యూజిలాండ్ కూడా ఆరంభంలో తడబడింది. పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో భారత్ పేస్ బౌలింగ్‌నే ఎక్కువసేపు కొనసాగించింది. పేసర్లే వేసిన తొలి 15 ఓవర్లలో కివీస్ 64 పరుగులు మాత్రమే చేసి కాన్వే (16), నికోల్స్ (10) వికెట్లు కోల్పోయింది. అయితే మిచెల్, యంగ్ పట్టుదలగా క్రీజ్‌లో నిలబడి భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ముందుగా నిలదొక్కుకోవడంపై దృష్టి పెట్టిన వీరిద్దరు ఆ తర్వాత స్వేచ్ఛగా ఆడుతూ పరుగులు రాబట్టారు. ఈ క్రమంలో ముందుగా మిచెల్ 52 బంతుల్లో, ఆ తర్వాత యంగ్ 68 బంతుల్లో హాఫ్ సెంచరీలను అందుకున్నారు. ఈ జోడీని విడదీసేందుకు భారత బౌలర్లు తీవ్రంగా శ్రమించారు. కుల్దీప్ బౌలింగ్‌లో 80 పరుగుల వద్ద మిచెల్ ఇచ్చిన క్యాచ్‌ను బౌండరీ వద్ద ప్రసిధ్ వదిలేయడం కూడా జట్టుకు కలిసొచ్చింది. ఎట్టకేలకు కుల్దీప్ తర్వాతి ఓవర్లో యంగ్ వెనుదిరగడం భారత్‌కు కాస్త ఊరటనిచ్చింది. అయితే మిచెల్ మాత్రం తగ్గలేదు. 96 బంతుల్లోనే శతకం పూర్తి చేసుకున్న అతను... గ్లెన్ ఫిలిప్స్ (25 బంతుల్లో 32 నాటౌట్; 2 ఫోర్లు 1 సిక్స్)తో కలిసి మరో 15 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్‌ను ముగించాడు.

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: రోహిత్ (సి) యంగ్ (బి) క్లార్క్ 24; గిల్ (సి) మిచెల్ (బి) జేమీసన్ 56; కోహ్లి (బి) క్లార్క్ 23; అయ్యర్ (సి) బ్రేస్‌వెల్ (బి) క్లార్క్ 8; రాహుల్ (నాటౌట్) 112; జడేజా (సి అండ్ బి) బ్రేస్‌వెల్ 27; నితీశ్ రెడ్డి (సి) ఫిలిప్స్ (బి) ఫోక్స్ 20; హర్షిత్ (సి) బ్రేస్‌వెల్ (బి) లెనాక్స్ 2; సిరాజ్ (నాటౌట్) 2; ఎక్స్‌ట్రాలు 10; **మొత్తం (50 ఓవర్లలో 7 వికెట్లకు) 284. వికెట్ల పతనం:** 1–70, 2–99, 3–115, 4–118, 5–191, 6–248, 7–256. **బౌలింగ్:** జేమీసన్ 10–2–70–1, ఫోక్స్ 9–0–67–1, క్లార్క్ 8–0–56–3, లెనాక్స్ 10–0–42–1, బ్రేస్‌వెల్ 10–1–34–1, ఫిలిప్స్ 3–0–13–0. **న్యూజిలాండ్ ఇన్నింగ్స్:** కాన్వే (బి) హర్షిత్ 16; నికోల్స్ (బి) ప్రసిధ్ 10; యంగ్ (సి) నితీశ్ (బి) కుల్దీప్ 87; మిచెల్ (నాటౌట్) 131; ఫిలిప్స్ (నాటౌట్) 32; ఎక్స్‌ట్రాలు 10; **మొత్తం (47.3 ఓవర్లలో 3 వికెట్లకు) 286. వికెట్ల పతనం:** 1–22, 2–46, 3–208. **బౌలింగ్:** సిరాజ్ 9–0–41–0, హర్షిత్ 9.3–1–52–1, ప్రసిధ్ 9–0–49–1, నితీశ్ రెడ్డి 2–0–13–0, జడేజా 8–0–44–0, కుల్దీప్ 10–0–82–1.

సాక్షి సినిమా

భారతీయ సంస్కృతి గొప్పదనంతో...

● కె. అచ్చిరెడ్డి, సాయికుమార్, పిడుగు విశ్వనాథ్, ఎస్వీ కృష్ణారెడ్డి

ప్రముఖ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి తెరకెక్కిస్తున్న 43వ సినిమా 'వేదవ్యాస్'. ఈ చిత్రం ద్వారా పిడుగు విశ్వనాథ్‌ని హీరోగా పరిచయం చేస్తున్నారు. బుధవారం (జనవరి 14న) కె. అచ్చిరెడ్డి పుట్టినరోజుని పురస్కరించుకుని జరిపిన వేడుకల్లో హీరో పిడుగు విశ్వనాథ్‌ని పరిచయం చేశారు. కె. అచ్చిరెడ్డి సమర్పణలో సాయిప్రగతి ఫిలింస్ బ్యానర్‌పై కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగిన పిడుగు విశ్వనాథ్ పరిచయ కార్యక్రమానికి నటుడు సాయికుమార్ అతిథిగా హాజరై, మాట్లాడుతూ– ''అచ్చిరెడ్డి, కృష్ణారెడ్డిగార్ల సినిమాలకు డబ్బింగ్ చెప్పాను కానీ నటించడం కుదరలేదు. 'వేదవ్యాస్'లో నటుడిగా అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రంలో వేద నారాయణ అనే మంచి క్యారెక్టర్ చేస్తున్నాను'' అని తెలిపారు. ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ– ''విశ్వనాథ్‌ను హీరోగా పరిచయం చేయడం సంతోషంగా ఉంది. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పదనం చాటేలా రూపొందుతోన్న సినిమా ఇది'' అని చెప్పారు. కె. అచ్చిరెడ్డి మాట్లాడుతూ– ''దాదాపు ఐదారేళ్లుగా ఈ మూవీ స్క్రిప్ట్‌పై పని చేస్తున్నారు కృష్ణారెడ్డి. కొత్త హీరో అయితేనే బాగుంటుందని విశ్వనాథ్‌ని తీసుకున్నారు. ఈ మూవీలోని నటీనటులను చూశాక కృష్ణారెడ్డి జడ్జిమెంట్ ఎంత కరెక్ట్ అనేది అర్థమైంది'' అని పేర్కొన్నారు. ''అచ్చిరెడ్డి, కృష్ణారెడ్డిగార్ల సినిమాతో హీరోగా పరిచయం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను'' అని పిడుగు విశ్వనాథ్ అన్నారు. ఈ చిత్రం ద్వారా సౌత్ కొరియా నటి జున్ హ్యూన్ జీ టాలీవుడ్‌కి పరిచయం అవుతున్నారు.

లోకేశ్‌తో ఫిక్స్

● అల్లు అర్జున్

'పుష్ప: ది రైజ్' (2021), 'పుష్ప 2: ది రూల్' (2024) సినిమాలతో అంతర్జాతీయ స్థాయిలో క్రేజ్ సొంతం చేసుకున్నారు హీరో అల్లు అర్జున్. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'ఏఏ 22' (వర్కింగ్ టైటిల్). తమిళ దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న ఈ మూవీలో దీపికా పదుకోన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. కళానిధి మారన్ సమర్పణలో సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా మూవీ ప్రస్తుతం ముంబైలో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ ఎవరి దర్శకత్వంలో నటిస్తారు? అంటే... లోకేశ్ కనగరాజ్, సందీప్ రెడ్డి వంగా, బాసిల్ జోసెఫ్ పేర్లు వినిపించాయి. ఫైనల్‌గా ఆ అవకాశాన్ని లోకేశ్ కనగరాజ్ అందుకున్నారు. అల్లు అర్జున్ నటించనున్న 'ఏఏ 23' (వర్కింగ్ టైటిల్) సినిమాకి దర్శకుడిగా లోకేశ్ కనగరాజ్ ఫిక్స్ అయ్యారు. మైత్రీ మూవీ మేకర్స్, బన్నీ వాసు వర్క్స్‌పై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. బన్నీ వాసు, నట్టి, శాండీ, స్వాతి సహ నిర్మాతలుగా వ్యవహరించనున్న ఈ మూవీని బుధవారం ప్రకటించారు. ''ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ఇద్దరు స్టార్స్ కలిసి పని చేయబోతున్న 'ఏఏ 23' ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందించేలా ఉంటుంది. అల్లు అర్జున్‌ని ఇప్పటివరకు చూడని కొత్త లుక్‌లో చూపించనున్నారు లోకేశ్ కనగరాజ్. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించనున్న ఈ సినిమా చిత్రీకరణను ఈ ఆగస్టులో ఆరంభిస్తాం'' అని చిత్రయూనిట్ పేర్కొంది.

స్పెషల్ సంక్రాంతి

ఒకవైపు సంక్రాంతి సంబరాలు... మరోవైపు సక్సెస్ సంబరాలతో సుష్మిత కొణిదెల ఫుల్ జోష్‌గా ఉన్నారు. తండ్రి చిరంజీవి హీరోగా ఆమె నిర్మించిన 'మన శంకర వరప్రసాద్‌గారు' ఈ సంక్రాంతికి విడుదలై, సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. అందుకే సుష్మిత ఫుల్ ఖుషీగా ఉన్నారు. ఇది తనకు 'సూపర్ సంక్రాంతి... స్పెషల్ సంక్రాంతి' అంటున్నారామె. ఇంకా సంక్రాంతి పండగ గురించి 'సాక్షి'కి ఇచ్చిన స్పెషల్ ఇంటర్వ్యూలో సుష్మిత పలు విశేషాలు పంచుకున్నారు.

మా చిన్నప్పుడు చెన్నైలో ఉండేవాళ్లం. అక్కడ సంక్రాంతి సెలబ్రేషన్స్ మా ఇంటికే పరిమితం. కాలేజ్ టైమ్‌లో హైదరాబాద్ షిఫ్ట్ అయ్యాం. అప్పట్నుంచి బెంగళూరులో మా ఫామ్‌హౌస్‌లో జరుపుకోవడం ఆనవాయితీ అయింది. పండగలప్పుడు అందరూ కలిసి మన సంప్రదాయం ప్రకారం జరుపుకోవాలని మా నాన్నగారు అనుకుంటారు. అలా అందరూ కలిసి ఈ పండగ నాలుగు రోజులు హాయిగా కబుర్లు చెప్పుకుంటూ, ఆటలు ఆడుకుంటూ, పిండివంటలు, నాన్‌వెజ్ అవీ తింటూ సరదాగా గడపటం వల్ల బంధాలు బలపడతాయని ఆయన నమ్ముతారు. అది నిజం అని మాకు అర్థం అయింది.

వేడి కాఫీ... హాట్ దోసె

భోగితో ప్రారంభించి, కనుమ వరకూ మా సెలబ్రేషన్స్ హంగామాగా ఉంటాయి. భోగి రోజున తెల్లవారు జాము ఐదు గంటలకల్లా చలి మంట వేస్తాం. అక్కడే లైవ్ కిచెన్ ఏర్పాటు చేసుకుంటాం. ముందు వేడి వేడి కాఫీతో మొదలుపెట్టి, రకరకాల దోసెల వరకూ బ్రేక్‌ఫాస్ట్ ఫుల్లుగా లాగించేస్తాం. ముందు మా నాన్న ఒక దోసె వేస్తారు. ఆ తర్వాత ఇంట్లో మిగతా మగవాళ్లు కూడా గరిటె తిప్పుతారు. భోగి రోజు మా ఇంట్లో లేడీస్‌కి దాదాపు రెస్ట్ అన్న మాట (నవ్వుతూ). ఆ తర్వాత లంచ్ కూడా గ్రాండ్‌గా ఉంటుంది. వెజిటేరియన్ నుంచి నాన్ వెజిటేరియన్ వరకూ బోలెడన్ని వంటకాలు. మా ఇంటికి ఉపాసన వచ్చాక సంక్రాంతి మెనూ ఇంకా పెద్దదైంది. ముఖ్యంగా ఈ పండగకి మేం 'మిక్సర్' చేస్తాం. ఆ మిక్సర్ నా ఫేవరెట్. నో డైట్... ఓన్లీ చీట్ అనుకుని, నచ్చినవన్నీ తింటాం.

నేను... చరణ్ వేరే జట్టు

చిన్నప్పట్నుంచి నాకు కైట్స్ పెద్దగా ఇంట్రస్ట్ లేదు. కైట్స్ అంటే మాత్రం వరుణే (హీరో వరుణ్ తేజ్). తను హైట్‌గా ఉంటాడు కాబట్టి అదో అడ్వాంటేజ్. అయితే సేఫ్టీగా ఎగురవేస్తాం. అలాగే అందరం కలిసి అంత్యాక్షరి ఆడతాం. మా కజిన్ నైనికా గొంతు బాగుంటుంది. 'మన శంకర వరప్రసాద్‌గారు'లోని ఫ్యామిలీ మాంటేజ్ సాంగ్ తనే పాడింది. ఆ తర్వాత మా పిన్ని పద్మజ కూడా బాగా పాడుతుంది. ఇక 'టగ్ ఆఫ్ వార్' (తాడు లాగే ఆట) గేమ్ సందడి భలేగా ఉంటుంది. ఈ గేమ్‌లో నన్ను, చరణ్ (హీరో రామ్‌చరణ్)ని వేరే జట్టులో వేస్తారు. ఇద్దరం ఒకే జట్టులో ఉంటే చీట్ చేస్తామని అలా ప్లాన్ చేస్తారు. యంగ్, మిడిల్ ఏజ్డ్, ఎల్డర్స్... ఇలా మూడు జట్లుగా విడిపోయి టగ్ ఆఫ్ వార్ ఆడతాం. చిన్నవాళ్లందరం కలిసి కబడ్డీ కూడా ఆడతాం.

ఈసారి అమ్మ చీరలే...

పండగకి మంచి మంచి ఔట్‌ఫిట్స్ సెలక్ట్ చేసుకుంటుంటాను. అయితే ఈసారి సినిమా ప్రొడక్షన్‌తో బిజీ కాబట్టి ప్లాన్ చేయలేదు. మా అమ్మ దగ్గర మంచి మంచి చీరలు ఉన్నాయి. ఆవిడ వార్డ్‌రోబ్ ఓపెన్ చేసి, నచ్చిన చీరలు కట్టుకోవాలనుకుంటున్నాను. సంక్రాంతి అంటేనే నాకో పెద్ద సెలబ్రేషన్‌లా అనిపిస్తుంది. పల్లెటూళ్లల్లో బాగా చేసుకుంటారు. మేం స్వయంగా విలేజ్‌కి వెళ్లకపోయినా అక్కడ బంధువులు అందరూ కలిసి ఎలా చేసుకుంటారో మేం అలా చేసుకుంటాం. ఫ్యామిలీ అంతా గ్యాదర్ అయినప్పుడు ఆ స్ట్రెంత్, ఆ వైబ్ వేరు. పిల్లలకు మన సంప్రదాయాలు తెలుస్తాయి... కుటుంబ అనుబంధాల విలువ కూడా తెలుస్తుంది.

ఆ డైలాగ్ ఇష్టం

ఈసారి మా సంక్రాంతి సెలబ్రేషన్ హైదరాబాద్‌లోనే. 'మన శంకర వరప్రసాద్‌గారు' రిలీజ్ హడావిడి, ప్రమోషన్, ఇప్పుడు సక్సెస్‌ని ఎంజాయ్ చేస్తూ హైదరాబాద్‌లో పండగ చేసుకుంటున్నాం. నా గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బేనర్ మీద మా నాన్నగారితో సినిమా తీయడం, అది సూపర్ హిట్ కావడంతో ఇది మాకు 'సూపర్ సంక్రాంతి... స్పెషల్ సంక్రాంతి'లా భావిస్తున్నాను. ఈ సినిమాలో ఒక సీన్‌లో 'రేఖ... శశిరేఖ' అని నాన్న చెప్పిన డైలాగ్ నాకు ఇష్టం. మా అమ్మ పేరు (సురేఖ) కూడా ఉంది కాబట్టి, ఆ విధంగానూ ఈ సినిమా నాకు స్పెషల్. అమ్మ మనసు ఎప్పుడూ పిల్లల కష్టం గురించే ఆలోచిస్తుంటుంది. ఆ కష్టం తాలూకు సక్సెస్ గురించి కూడా ఆలోచించదు. ఒకవైపు సినిమా ప్రొడక్షన్, పిల్లలను చూసుకుంటూ కష్టపడిపోతున్నావని అమ్మ తెగ ఫీల్ అయ్యేది (నవ్వుతూ). ఇక మేం ఎంజాయ్ చేస్తున్నట్లే అందరూ తమ ఫ్యామిలీతో కలిసి ఈ సంక్రాంతి జరుపుకోవాలని, అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నాను.

ఇంటర్వ్యూ: **డి.జి. భవాని**

మూడేళ్ల కష్టానికి తగ్గ ఫలితం వచ్చింది
- నిధీ అగర్వాల్

''ది రాజా సాబ్' సినిమాకు ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందనతో సంతోషంగా ఉన్నాను. ఈ సినిమా కోసం యూనిట్ అంతా మూడేళ్లు కష్టపడ్డాం. ఆ కష్టానికి తగ్గ ఫలితాన్ని ప్రేక్షకులు ఇచ్చారని భావిస్తున్నాం. ఈ సినిమాలో నన్‌గా నేను చేసిన బెస్సీ రోల్ కోసం చాలా ప్రిపేర్ అయ్యాను'' అని నిధీ అగర్వాల్ తెలిపారు. ప్రభాస్ హీరోగా నటించిన చిత్రం 'ది రాజా సాబ్'. మారుతి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నిధీ అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్ధీ కుమార్ హీరోయిన్లుగా నటించారు. టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 9న విడుదల అయింది. ఈ నేపథ్యంలో నిధీ అగర్వాల్ మాట్లాడుతూ– ''ది రాజా సాబ్'లో తాంత్రిక విద్యలు, సైకలాజికల్ గేమ్స్ ఆడే ఓ దుష్టశక్తిని దైవికంగా ఎదుర్కోవడాన్ని కొత్తగా చూపించారు మారుతిగారు. ప్రభాస్‌గారు తానో బిగ్గెస్ట్ పాన్ ఇండియా స్టార్ అనుకోరు. మా అందరితో సరదాగా కలిసిపోయేవారు. విజువల్ ఎఫెక్ట్స్, భారీ సెట్స్, ప్రొడక్షన్ క్వాలిటీ విషయంలో విశ్వప్రసాద్‌గారు రాజీ పడలేదు. 'హరి హర వీరమల్లు' సినిమాతో పాటు 'ది రాజా సాబ్' సినిమా షూటింగ్ ఒకే సమయంలో చేశాను. ఈ సినిమాల షూటింగ్స్, ప్రయాణం వల్ల నిద్ర కూడా ఉండేది కాదు. ఆ టైమ్‌లో 'రాజా సాబ్' మేకర్స్ సెట్‌లో నన్ను బాగా చూసుకునేవారు. అందుకే నేనంటే సెట్‌లో అందరికీ ఇష్టమని ప్రభాస్‌గారు చెప్పారు. ఈ సంక్రాంతికి వచ్చిన ప్రతి సినిమా ఆదరణ పొందాలని కోరుకున్నాను. ఎందుకంటే... మేమంతా ఒకే పడవలో వెళ్తున్నాం. ప్రమాదం జరగాలని చూస్తే అందరం మునిగిపోతాం. ప్రస్తుతం తెలుగులో మూడు, హిందీలో రెండు సినిమాల్లో నటిస్తున్నాను. తెలుగులో బిజీగా ఉండటం వల్ల హైదరాబాద్‌లో ఇల్లు తీసుకున్నాను'' అని పేర్కొన్నారు.

పల్నాడు షురూ

● రోహిత్ వర్మ

రోహిత్ వర్మ హీరోగా రూపొందుతున్న చిత్రానికి 'పల్నాడు' టైటిల్ ఖరారైంది. గోవింద రెడ్డి చందా దర్శకత్వంలో క్రేజీ కింగ్స్ స్టూడియోస్ ఎల్ఎల్‌పీ బ్యానర్ పై ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీ రూపొందుతోంది. ఈ చిత్రంలో రియా సుమన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. భోగి పండగ సందర్భంగా ఈ చిత్రం టైటిల్‌ని ప్రకటించి, పోస్టర్‌ని విడుదల చేశారు. ''హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్న ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా ఉంటుంది. హీరో క్యారెక్టర్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుంది'' అని చిత్రబృందం పేర్కొంది. హరీశ్ ఉత్తమన్, నవీన్ నేని, వినోద్ కుమార్, దేవి ప్రసాద్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: మణిశర్మ, కెమెరా: రవికుమార్ .వి.

ప్రేమలో కొత్త మలుపు

● ఆకాశ్, భైరవి

ప్రముఖ గాయని సునీత తనయుడు ఆకాశ్ హీరోగా, భైరవి అర్థ్యా హీరోయిన్‌గా నటించిన చిత్రం 'కొత్త మలుపు'. శివ వరప్రసాద్ కేశనకుర్తి దర్శకత్వంలో తాటి బాలకృష్ణ నిర్మించారు. సంక్రాంతి సందర్భంగా ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. శివ వరప్రసాద్ మాట్లాడుతూ– ''గ్రామీణ నేపథ్యంలో ప్రేమ, రొమాన్స్, సస్పెన్స్, వినోదంతో రూపొందించిన చిత్రం ఇది'' అని చెప్పారు. ''ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలో సినిమా విడుదల తేదీని ప్రకటిస్తాం'' అన్నారు తాటి బాలకృష్ణ. ఈ చిత్రానికి సహ నిర్మాత: తాటి భాస్కర్, సంగీతం: యశ్వంత్.

స్టాక్ మార్కెట్లు

(తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
245	67
83,383	25,666

విదేశీ సూచీలు

సూచీ			
నాస్‌డాక్	23,388	▽	321
డోజోన్స్	49,118	▽	173
ఎఫ్‌టీఎస్‌ఈ 100	10,166	△	29
డాక్స్	25,391	▽	30
షాంఘై	4,126	▽	13
నికాయ్	54341	△	492

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	89.75	90.77
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	119.90	122.88
€	యూరో	ఎస్‌బీఐ	103.70	106.57
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	56.05	57.41
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	57.98	61.87
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	67.85	71.59
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.18	24.69
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.69	24.95
¥	చైనా యువాన్	థామస్‌కుక్	12.07	13.89

తొలగని భయం... కొనసాగిన పతనం

- విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాలు.
- సెన్సెక్స్ నష్టం 245 పాయింట్లు
- 25,700 దిగువకు నిఫ్టీ

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ రెండో రోజూ నష్టపోయింది. వాణిజ్య సుంకాల భయాలు, అంతర్జాతీయ భౌగోళిక ఉద్రిక్తతలు, విదేశీ ఇన్వెస్టర్ల వరుస విక్రయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఫలితంగా బుధవారం సెన్సెక్స్ 245 పాయింట్లు నష్టపోయి 83,383 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 67 పాయింట్లు కోల్పోయి 25,666 వద్ద నిలిచింది. ఉదయమే స్వల్ప నష్టంతో మొదలైన సూచీలు రోజంతా లాభ, నష్టాల మధ్య కదలాడాయి. ముఖ్యంగా ఐటీ, వినిమయ, బ్యాంకింగ్ రంగ షేర్లలో విక్రయాలు వెల్లువెత్తాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 442 పాయింట్లు క్షీణించి 83,185 వద్ద, నిఫ్టీ 128 పాయింట్లు పతనమై 25,604 వద్ద కనిష్టాలు నమోదు చేశాయి. దిగువ స్థాయిలో మెటల్, కమోడిటీ, ఇంధన షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించడంతో నష్టాలు కొంత మేర తగ్గాయి. ఆసియాలో కొరియా, జపాన్, హాంగ్‌కాంగ్ స్టాక్ సూచీలు లాభపడగా.., చైనా ఇండెక్సు నష్టపోయింది. యూరప్ మార్కెట్లు అరశాతం పెరిగాయి.

- బీఎస్‌ఈ ఇండెక్సుల్లో రంగాల వారీగా ఐటీ, 1.30%, రియల్టీ, కన్జూమర్ డ్యూరబుల్స్ 1% క్షీణించాయి. ఆటో, ఎఫ్‌ఎంసీజీ, కన్జూమర్ డిస్క్రెషనరీ సూచీలు 0.50% పతనమయ్యాయి. మరోవైపు, మెటల్ 2.67%, ప్రభుత్వరంగ బ్యాంకులు 2.42%, కమోడిటీస్ 1.59%, టెలికమ్యూనికేషన్ 0.76%, ఇంధన 0.64 శాతం లాభపడ్డాయి. స్మాల్, మిడ్‌క్యాప్ ఇండెక్సులు వరుసగా 0.25%, 0.16% పెరిగాయి.
- వేదాంత షేరు 6% పెరిగి రూ.676 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో 6.63% లాభపడి రూ.679 వద్ద జీవితకాల గరిష్టాన్ని నమోదు చేసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.2.64 లక్షల కోట్లకు చేరింది. ఈ జనవరిలో షేరు 12% ర్యాలీ చేసింది. గతేడాది మొత్తంగా 36% పెరిగింది.

ఇన్ఫోసిస్‌కూ తప్పలేదు

- క్యూ3లో రూ. 6,654 కోట్లు
- ఆదాయం రూ. 45,479 కోట్లు
- 5,043 మందికి ఉద్యోగాలు
- ఆదాయ అంచనాల పెంపు
- ఫ్రెషర్స్‌కు ఉపాధి కల్పన

ముంబై: సాఫ్ట్‌వేర్ సేవల దేశీ దిగ్గజం ఇన్ఫోసిస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం వార్షికంగా 2 శాతం క్షీణించి రూ. 6,654 కోట్లకు పరిమితమైంది. కొత్త కార్మిక చట్టాల అమలు నేపథ్యంలో రూ. 1,289 కోట్లమేర వన్ టైమ్ కేటాయింపులు ప్రభావం చూపినట్లు కంపెనీ పేర్కొంది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 6,806 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం 9 శాతం ఎగసి రూ. 45,479 కోట్లను తాకింది. గత క్యూ3లో రూ. 41,764 కోట్ల టర్నోవర్ సాధించింది. కాగా.. ఈ ఏడాది క్యూ2(జూలై–సెప్టెంబర్)తో పోలిస్తే నికర లాభం 9.6 శాతం క్షీణించగా.. ఆదాయం 2.2 శాతం పుంజుకుంది.

ఏఐలో ముందంజ

ఎంటర్‌ప్రైజ్ ఏఐలో ప్రత్యేకత కలిగిన విలువ ఆధారిత సర్వీసులను టోపజ్ ప్లాట్‌ఫామ్ ద్వారా అందిస్తున్నట్లు కంపెనీ సీఈవో, ఎండీ సలీల్ పరేఖ్ పేర్కొన్నారు. తద్వారా మార్కెట్ వాటాను పెంచుకుంటున్నట్లు తెలియజేశారు. కంపెనీకున్న నైపుణ్యం, కొత్త ఆవిష్కరణలు, పటిష్ట డెలివరీ సామర్థ్యాలు క్లయింట్లను ఆకట్టుకుంటున్నట్లు వివరించారు. దీంతో ఇన్ఫోసిస్‌ను తమ భాగస్వామిగా ఎంచుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కాలంలో కంపెనీ చరిత్రలోనే అత్యధికంగా రూ. 18,000 కోట్లు వెచ్చించి షేర్ల బైబ్యాక్‌తో పాటు వాటాదారులకు మధ్యంతర డివిడెండ్‌ను సైతం చెల్లించింది. గతంలో ప్రకటించిన విధంగా ఈ ఏడాది 20,000 మంది ఫ్రెషర్స్‌కు ఉపాధి కల్పించనున్నట్లు సీఎఫ్‌వో జయేష్ ఎస్. పేర్కొన్నారు. ఈ బాటలో ఇప్పటికే 18,000 మందికి ఉద్యోగాలిచ్చినట్లు తెలిపారు.

ఇన్ఫోసిస్ షేరు బీఎస్‌ఈలో నామమాత్ర లాభంతో రూ. 1,599 వద్ద ముగిసింది.

ఇతర విశేషాలు

- తాజా సమీక్షా కాలంలో ఇన్ఫోసిస్ 4.8 బిలియన్ డాలర్ల విలువైన కాంట్రాక్టులను కుదుర్చుకుంది. వీటిలో 57 శాతం కొత్తగా సాధించిన ఆర్డర్లు కావడం గమనార్హం!
- యూకే నేషనల్ హెల్త్ సర్వీస్‌తో 1.6 బిలియన్ డాలర్ల విలువైన కాంట్రాక్ట్ అందుకుంది.
- మార్చితో ముగిసే పూర్తి ఏడాదికి ఆదాయ అంచనాలను 3–3.5 శాతానికి మెరుగుపరచింది. ఇంతక్రితం 2–3 శాతం ఆదాయ వృద్ధిని ప్రకటించిన సంగతి తెలిసిందే.
- 2025 డిసెంబర్ 31కల్లా 5,043 మంది ఉద్యోగులు జత కలిశారు. దీంతో మొత్తం సిబ్బంది సంఖ్య 3,37,034కు చేరింది.
- కంపెనీ సీఈవో పరేఖ్‌కు రూ. 3 కోట్ల విలువైన స్టాక్ ప్రోత్సాహకాల(ఆర్‌ఎస్‌యూలు) కేటాయించేందుకు బోర్డు అనుమతించినట్లు ఇన్ఫోసిస్ వెల్లడించింది.
- కొత్త కార్మిక చట్టాల ప్రభావంతో ఇప్పటికే ఐటీ దిగ్గజాలు టీసీఎస్ రూ. 2,128 కోట్లు, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ రూ. 719 కోట్లు చొప్పున క్యూ3లో కేటాయింపులు చేపట్టిన విషయం విదితమే.

ఎగబాకిన టోకు ధరలు

- 8 నెలల గరిష్టానికి ద్రవ్యోల్బణం
- డిసెంబర్‌లో 0.83 శాతంగా నమోదు

సాక్షి, న్యూఢిల్లీ: ఆహార, ఆహారేతర పదార్థాల రేట్లు పెరుగుదలతో టోకు ద్రవ్యోల్బణం వరుసగా రెండో నెలా పెరిగింది. డిసెంబర్‌లో 0.83 శాతంగా నమోదైంది. ఇది ఎనిమిది నెలల గరిష్టం. క్రితం రెండు నెలల్లో నెగటివ్‌గా ఉన్న ధరల పెరుగుదల తాజాగా పాజిటివ్‌లోకి వచ్చింది. అక్టోబర్‌లో మైనస్ 1.02 శాతంగా, నవంబర్‌లో మైనస్ 0.32 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం డిసెంబర్‌లో ప్లస్‌లోకి వచ్చింది. ఖనిజాలు, యంత్రపరికరాలు, ఆహార పదార్థాలు, టెక్స్‌టైల్స్ మొదలైన వాటి రేట్లు పెరగడం కూడా ఇందుకు కారణమని పరిశ్రమల శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. బుధవారం విడుదల చేసిన డేటా ప్రకారం ఆహార పదార్థాలకు సంబంధించి ప్రతిద్రవ్యోల్బణం (డిఫ్లేషన్) నవంబర్‌లో 4.16 శాతంగా ఉండగా డిసెంబర్‌లో 0.43 శాతంగా నమోదైంది. కూరగాయలకు సంబంధించి ప్రతిద్రవ్యోల్బణం 3.50 శాతంగా (నవంబర్‌లో 20.23 శాతం) ఉంది. తయారీ రంగ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం నవంబర్‌లో 1.33 శాతంగా ఉండగా, గత నెల 1.82 శాతంగా నమోదైంది. టోకు ధరల పెరుగుదల ఒక మోస్తరుగా కొనసాగే అవకాశం ఉందని బార్‌క్లేస్ ఇండియా చీఫ్ ఎకనమిస్ట్ ఆస్థా తెలిపారు.

ఇన్వెస్టర్లకు జాక్‌పాట్ పసిడి, వెండి కొత్త రికార్డ్

- రూ. 2.86 లక్షలకు సిల్వర్
- రూ. 1.46 లక్షలకు పుత్తడి

న్యూఢిల్లీ: అంతర్జాతీయంగా పటిష్టమైన సంకేతాలకు అనుగుణంగా బంగారం, సిల్వర్ రికార్డుల పరుగు కొనసాగుతూనే ఉంది. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం బుధవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో కిలో వెండి ధర మరో రూ. 15,000 ఎగిసి కొత్త రికార్డు స్థాయి రూ. 2,86,000కు చేరింది. అటు 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం ధర కూడా 10 గ్రాములకు రూ. 1,500 పెరిగి రూ. 1,46,500కి చేరింది. ఇది మరో కొత్త గరిష్ట స్థాయి. మొత్తం మీద డిసెంబర్ 31న రూ. 2,39,000గా నమోదైన వెండి రేటు ఈ ఏడాది ప్రారంభం నుంచి చూస్తే ఏకంగా రూ. 47,000 మేర (దాదాపు 20 శాతం) ఎగిసింది. నాలుగు సెషన్ల వ్యవధిలోనే రూ. 42,500 పెరిగింది. అటు బంగారం కూడా గడిచిన నాలుగు సెషన్లలో రూ. 6,000 మేర (4.3 శాతం) పెరిగింది. ఈ ఏడాది ప్రారంభం నుంచి చూస్తే రూ. 8,800 మేర ఎగిసింది. అంతర్జాతీయంగా స్పాట్ మార్కెట్లో సిల్వర్ ధర ఔన్సుకి (31.1 గ్రాములు) 91.56 డాలర్లను తాకగా, బంగారం సైతం రూ. 4,640.13 డాలర్లకు చేరింది. ఇవి రెండూ కొత్త రికార్డు స్థాయిలే.



యూనియన్ బ్యాంక్ లాభం అప్

- క్యూ3లో రూ. 5,073 కోట్లు

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ దిగ్గజం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో నికర లాభం 10 శాతం ఎగసి రూ. 5,073 కోట్లను తాకింది. ప్రొవిజన్లు భారీగా తగ్గడం ఇందుకు అనుకూలించింది. అయితే నికర వడ్డీ ఆదాయం నామమాత్ర వృద్ధితో రూ. 9,328 కోట్లకు చేరింది. బ్యాంకింగ్ వ్యవస్థకంటే తక్కువగా రుణ వృద్ధి 7 శాతానికి పరిమితంకావడం, నికర వడ్డీ మార్జిన్లు 0.15 శాతం నీరసించి 2.76 శాతానికి చేరడం ప్రభావం చూపాయి. డిపాజిట్లు సైతం 3.4 శాతం మాత్రమే పుంజుకున్నాయి. వడ్డీయేతర ఆదాయం 3 శాతం పెరిగి రూ. 4,541 కోట్లకు చేరింది. కాగా.. తాజా స్లిప్పేజీలు రూ. 2,199 కోట్ల నుంచి రూ. 1,820 కోట్లకు నీరసించగా.. స్థూల మొండిబకాయిలు(ఎన్‌పీఏలు) 3.29 శాతం నుంచి 3.06 శాతానికి దిగివచ్చాయి. ప్రొవిజన్లు రూ. 1,599 కోట్ల నుంచి భారీగా తగ్గి రూ. 322 కోట్లకు పరిమితమయ్యాయి. వెరసి లాభాలు పుంజుకోవడానికి దోహదపడ్డాయి.

బ్యాంక్ షేరు బీఎస్‌ఈలో 8 శాతం జంప్‌చేసి రూ. 180 వద్ద ముగిసింది.

గ్రో ఏఎంసీలో స్టేట్ స్ట్రీట్‌కు వాటా

రూ. 580 కోట్లతో 23 శాతం కొనుగోలు

న్యూఢిల్లీ: గ్రో అసెట్ మేనేజ్‌మెంట్(ఏఎంసీ)లో యూఎస్ అసెట్ మేనేజర్.. స్టేట్ స్ట్రీట్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ 23 శాతం వాటా కొనుగోలు చేయనుంది. ఇందుకు ఒకేసారి లేదా దశలవారీగా 6.5 కోట్ల డాలర్లు(రూ. 580 కోట్లు) వెచ్చించనుంది. తద్వారా దేశీయంగా కార్యకలాపాలను పటిష్టపరచుకోనుంది. మాతృ సంస్థ బిలియన్ బ్రెయిన్స్ గ్యారేజ్ వెంచర్స్‌తో వాటా కొనుగోలుకి స్టేట్ స్ట్రీట్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు గ్రో ఏఎంసీ వెల్లడించింది. కాగా, స్టేట్ స్ట్రీట్.. రూ. 381 కోట్లతో సెకండరీ షేర్ల కొనుగోలుకి, తాజాగా జారీ చేయనున్న ఈక్విటీకి మరో రూ. 199 కోట్ల చొప్పున పెట్టుబడులను వెచ్చించనున్నట్లు గ్రో బ్రాండ్ కంపెనీ బిలియన్ బ్రెయిన్స్ వివరించింది. అయితే ఈ లావాదేవీ పూర్తయ్యాక గ్రో ఏఎంసీలో 4.99 శాతానికి మించిన ఓటింగ్ హక్కులను పొందేందుకు కొనుగోలుదారు సంస్థకు వీలుండదు.

క్లుప్తంగా...

ఐఆర్‌ని వెంటనే ప్రకటించాలి
వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్

సాక్షి, అమరావతి: ఎన్నికల మేనిఫెస్టోలో ఐఆర్ హామీని రెండేళ్లు గడుస్తున్నా ప్రకటించకపోవడం విచారకరమని వైఎస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేశవరపు జాలిరెడ్డి, షేక్ జంషీద్ అన్నారు. డీఏ బకాయిలతోపాటు సీపీఎస్, పెన్షనర్స్‌కు సంక్రాంతి కానుక ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని, అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ ఐఆర్ ప్రకటించి ఉన్నట్లయితే వారంతా సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకునే వారని వారన్నారు. ఐఆర్ ఆలస్యమైతే రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలన్నీ ఏకమై ఉద్యమాన్ని చేపట్టవలసిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

విష ప్రయోగంతో ఆరు వందల కుక్కలు హతం

- తెలంగాణలోని కామారెడ్డి జిల్లాలో ఘటన
- ఐదుగురు సర్పంచులపై కేసు నమోదు

మాచారెడ్డి: తెలంగాణలోని కామారెడ్డి జిల్లా మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాల్వంచతోపాటు భవానీపేట, ఫరీదుపేట, వాడి, బండరామేశ్వర్‌పల్లి గ్రామాల్లో 600 కుక్కలు విష ప్రయోగంతో చనిపోయాయి. కుక్కలను చంపివేయించారన్న ఆరోపణలపై ఆ గ్రామాల సర్పంచులపై కేసు నమోదైంది. వీధి కుక్కలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న కారణంగా మూడు రోజుల వ్యవధిలో ఆరు వందల కుక్కలను విష గుళికలు, ఇంజెక్షన్లు ఇప్పించి చంపివేయించినట్టు పోలీసులు కేసు నమోదు చేశారు. గుట్టుచప్పుడు కాకుండా ఆ గ్రామాల శివార్లలో మృతిచెందిన కుక్కలను పూడ్చివేయించి చేతులు దులిపేసుకున్నారు. కుక్కలను హతమార్చిన విషయం స్వచ్ఛంద సంస్థలకు తెలియడంతో వారు స్ట్రే యానిమల్ ఫౌండేషన్‌కు సమాచారం అందించారు. సంస్థ ప్రతినిధి గౌతం, ఎన్జీవో సంస్థ ప్రతినిధి రజనీ జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్రకు ఫిర్యాదు చేయడంతో మాచారెడ్డి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం భవానీపేట శివారులో పాతిపెట్టిన కుక్కలను వెలికితీసినట్టు ఎన్జీవో సంస్థ ప్రతినిధి రజని తెలిపారు. మిగిలిన నాలుగు గ్రామాల్లో పూడ్చి వేసిన కుక్కల ఆనవాళ్లు దొరకలేదన్నారు. ఐదు గ్రామాల సర్పంచులపై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ అనిల్ వివరించారు.

భవానీపేట శివారులో వెలికితీసిన కుక్కల కళేబరాలు

కోస్తాలో 'బరుల' రాజ్యం

విచ్చలవిడిగా జూదం, కోడిపందేలు
అత్యాధునిక ఏర్పాట్లు

విజయవాడ రామవరప్పాడు ఫ్లై ఓవర్ వద్ద బరిలో కోడిపుంజుల కొట్లాట

సినిమా సెట్టింగ్‌ల తరహాలో విజయవాడ రామవరప్పాడు ఫ్లై ఓవర్ వద్ద కోడిపందేలు, జూదాలకు ఏర్పాట్లు

ఏలూరు మండలం మాదేపల్లిలో బరి వద్ద పేకాట శిబిరం, మాదేపల్లిలో రెవెన్యూ శాఖ హెచ్చరిక ఫ్లెక్సీ కట్టిన చోటే కోడి పందేలు జరిపిస్తున్న టీడీపీ నాయకులు

సాక్షి నెట్‌వర్క్: కోస్తా జిల్లాల్లో భోగి రోజే కోడి పందేలు జోరుగా సాగాయి. పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామంటూ ఊదరకొట్టిన పోలీసు యంత్రాంగం... బుధవారం ఉదయం నుంచి ఎక్కడా కానరాలేదు. కొన్ని బరుల వద్ద రెవెన్యూ శాఖ హెచ్చరికల ఫ్లెక్సీలు ఉన్నా ఎవరూ పట్టించుకోలేదు. పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో పదుల సంఖ్యలో బరులు ఏర్పాటు చేశారు. బరుల వద్ద జూదం, గుండాట, కోతాట, పేకాట వంటి జూదక్రీడలను విచ్చలవిడిగా నిర్వహించారు. పందేలను వీక్షించే విధంగా పెద్ద బరుల వద్ద ఎల్‌ఈడీ స్క్రీన్‌లు సహా అత్యాధునిక ఏర్పాట్లు చేశారు. కోడి పందేల శిబిరాల వద్ద గుండాటలో మహిళలు సైతం పాల్గొనడం గమనార్హం.

ప్రజా ప్రతినిధులు, నేతలే సాక్షిగా చేతులు మారిన కోట్ల రూపాయలు

- ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం ఫైబోయిన వెంకట్రామన్న బరి, ఉంగుటూరు నారాయపురంలో, భీమవరం, ఉండిలో పెద్ద పందేలు జరిగాయి.
- నారాయణపురం, భీమవరంలో డేగాపురం, ఉండిలో పెదఅమిరం, సీసలిలో రూ.కోట్లలో పందేలు జరగ్గా, మిగిలిన చోట్ల రూ.5 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు పందేలు జరిగాయి.
- దెందులూరులో టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన బరి వద్దకు తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో వచ్చారు.
- భీమవరంలో కోడి పందేలకు రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరయ్యారు.
- నూజివీడు నియోజకవర్గంలోని మీర్జాపురంలో పెద్ద ఎత్తున పందేలు నిర్వహిస్తున్నారు.
- ఉంగుటూరు నియోజకవర్గం నారాయణపురంలో ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, పోలవరం నియోజకవర్గంలో జీలుగుమిల్లి, కొయ్యలగూడెంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, కాళ్ల మండలం పెదఅమిరంలో ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ప్రారంభించారు.
- కుక్కునూరు మండలం వేలేరులో బరి ఏర్పాటు చేసిన ప్రాంతంలో రోడ్డుపై అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపివేయడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసులు దగ్గరుండి వాహనాలను పక్కన పెట్టించే ప్రయత్నం చేశారు.
- డేగాపురం, నరసాపురం, పెద అమిరంలో కేసినోలు ఏర్పాటుచేశారు. తాడేపల్లిగూడెం, నూజివీడు, ఉంగుటూరు, తణుకు, విజయవాడ రామవరప్పాడు తదితర చోట్ల పెద్ద బరుల వద్ద బౌన్సర్లను నియమించారు.
- ఇక కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోనూ టీడీపీ నేతలు భారీ బరులు సిద్ధం చేశారు. 24 గంటలూ ఇక్కడ పందేలకు ఏర్పాట్లు చేశారు.

ఎన్‌టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ అరెస్టు

- రిపోర్టర్ సుధీర్‌ను సైతం అరెస్టు చేసిన సిట్
- మరో రిపోర్టర్‌తో సహా ఆరుగురి నుంచి వాంగ్మూలాలు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఓ ఐఏఎస్ అధికారిణి పేర్లు ప్రస్తావించకుండా కథనం ప్రసారం చేసిన కేసులో ముగ్గురు జర్నలిస్టులను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఎన్‌టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్, రిపోర్టర్ సుధీర్‌ను అరెస్టు చేసిన దర్యాప్తు అధికారులు మరో రిపోర్టర్ పరిపూర్ణాచారిని సుదీర్ఘంగా విచారించి నోటీసులు జారీ చేసి విడిచి పెట్టారు. రాష్ట్ర ఐఏఎస్ అధికారుల సంఘం తరఫున సంఘ కార్యదర్శి జయేష్ రంజన్ ఫిర్యాదుతో సీసీఎస్‌లో ఈ కేసు నమోదైంది. దీంతోపాటు నారాయణపేట జిల్లా మద్దూరు పోలీసుస్టేషన్‌లో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో మార్ఫింగ్‌పై నమోదైన కేసు దర్యాప్తు కోసం డీజీపీ మంగళవారం సిట్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ పర్యవేక్షణలో సంయుక్త సీపీ శ్వేత ఈ సిట్‌కు నేతృత్వం వహిస్తున్నారు. గత గురువారం ఓ టీవీ ఛానల్‌లో ప్రసారమైన వార్తా కథనమే ఈ దుష్ప్రచారానికి మూలమని ఐఏఎస్ అధికారుల సంఘం ఆరోపించింది. ఆపై వివిధ వెబ్ సైట్లు, యూట్యూబ్ ఛానళ్లలో ఆ వివరాలు వచ్చాయని పేర్కొంది. దీనికి ఆధారంగా కొన్ని యూఆర్‌ఎల్ లింకులను తన ఫిర్యాదులో పొందుపరిచింది. ఈ కాపీతోపాటు ఆయా క్లిప్పులతో కూడిన పెన్ డ్రైవ్‌ను అందించింది. ఆ కథనం ప్రసారం చేసిన ఛానళ్లతోపాటు దాని మేనేజ్‌మెంట్లు, ఎడిటర్లు, రిపోర్టర్లు, కథనాలను చదివిన యాంకర్లను నిందితులుగా చేర్చి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అభ్యర్థించింది. వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌తోపాటు యూట్యూబ్‌లో ఉన్న సదరు కథనాన్ని తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ మేరకు బీఎన్‌ఎస్‌లోని 75, 78, 79, 351 (1), 352 (2) సెక్షన్ల కింద ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్‌ఐఆర్) రిజిస్టర్ అయింది. ఇందులో టీవీ, యూట్యూబ్ ఛానళ్లతో పాటు వెబ్‌సైట్లు కలిపి తొమ్మిదింటిని నిందితుల జాబితాలో చేర్చారు. ఈ కేసుకు సంబంధించిన సాంకేతిక ఆధారాలు సేకరించిన దర్యాప్తు అధికారులు ఎన్‌టీవీ ఛానల్ ఛైర్మన్ నరేంద్రనాథ్ చౌదరి, సీఈఓ రాజశేఖర్, ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్ సహా మరికొందరిపై ఎల్‌ఓసీ జారీ చేశారు. బుధవారం తెల్లవారుజామున కుటుంబంతో సహా బ్యాంకాక్ వెళ్లే ప్రయత్నాల్లో ఉన్న ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్‌ను అదుపులోకి తీసుకున్న ఇమ్మిగ్రేషన్ అధికారులు సిట్‌కు అప్పగించారు. ఆపై ఇద్దరు రిపోర్టర్లు సుధీర్, పరిపూర్ణాచారిలను వారి ఇళ్ల వద్దే అదుపులోకి తీసుకున్నారు. మరోపక్క సిట్ అధికారులు ఆ కథనానికి సంబంధించిన యాంకర్ సహా మరికొందరి నుంచి వాంగ్మూలాలు నమోదు చేశారు. పరిపూర్ణా చారిని సుదీర్ఘంగా విచారించిన సిట్ వాంగ్మూలం నమోదు చేసి నోటీసులు ఇచ్చి పంపింది. దొంతు రమేష్, సుధీర్‌కు కింగ్‌కోఠి ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆపై ఇద్దరిని మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు ఎన్‌టీవీ సహా పలు మీడియా, యూట్యూబ్ చానల్స్ కార్యాలయాల్లో సోదాలు జరిపి హార్డ్ డిస్క్‌లను స్వాధీనం చేసుకున్నారు.త్వరలో ఈ కేసుల్లో నిందితులుగా ఉన్న మరికొందరిపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. కాగా, బషీర్‌బాగ్ సీసీఎస్ కేంద్రంగా పని చేస్తున్న సిట్ ఆఫీస్‌కు బుధవారం రాత్రి సీపీ సజ్జనార్ వెళ్లి అధికారులతో కేసు దర్యాప్తు, పురోగతిపై ఆరా తీశారు.

చట్టం తన పని తాను చేస్తుంది: సజ్జనార్

'మహిళా అధికారిపై విమర్శలు చేయడం వల్ల కేసు అయింది. ప్రముఖ టీవీ ఛానళ్ల రిపోర్టర్లను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నాం. ఆధారాలు లేకుండా మహిళా అధికారులపై ఆరోపణలు చేయడం క్రూరత్వం. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారు... రాణిస్తున్నారు. మహిళలపై విమర్శలు చేస్తే వారి కుటుంబాలు ఇబ్బందులు పడతాయి. ఈ కేసులో చట్టం తనపని తాను చేసుకొని వెళ్తుంది. కొందరు బ్యాంకాక్ పేరుతో అర్ధరాత్రి పారిపోతున్నారు. చట్ట ప్రకారమే మేము వెళ్తున్నాం. మేము ఎవరి తలుపులు పగలగొట్టలేదు. సదరు ఛానల్ ఛైర్మన్, సీఈఓ ప్రస్తుతం పరారీలో ఉన్నారు.' అని సీపీ సజ్జనార్ తెలిపారు.

ఎన్‌టీవీ జర్నలిస్టుల అరెస్టులను ఖండించిన వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: ఎన్‌టీవీ జర్నలిస్టులను తెలంగాణ పోలీసులు అరెస్టు చేయడాన్ని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్రంగా ఖండించారు. దీనిని పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలపై ప్రత్యక్ష దాడిగా అభివర్ణించారు. ఈ మేరకు బుధవారం 'ఎక్స్'లో వైఎస్ జగన్ పోస్టు చేశారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఏమన్నారంటే.. 'చట్టపరమైన ప్రక్రియను పాటించకుండా, నోటీసులు జారీ చేయకుండా.. పండుగ వేళ అర్ధరాత్రి తలుపులు పగలగొట్టి బలవంతంగా జర్నలిస్టుల ఇళ్లలోకి చొరబడి, వారిని అరెస్టు చేయడం దారుణం. ఈ అరెస్టులు నిరంకుశ మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. జర్నలిస్టులు నేరస్తులో, ఉగ్రవాదులో కాదు. వారిపై కఠినంగా వ్యవహరించడం హేయం. ఇటువంటి చర్యలతో జర్నలిస్టుల కుటుంబాలు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతాయి. మీడియా సోదరులలో భయాన్ని సృష్టిస్తాయి. అరెస్టు చేసిన జర్నలిస్టులను విడుదల చేయాలని, రాజ్యాంగాన్ని, చట్టాన్ని గౌరవించాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను' అని చెప్పారు.

విజయ్ సేల్స్
నమ్మకం ముఖ్యం
www.vijaysales.com
సంక్రాంతి శుభాకాంక్షలు
70% వరకు తగ్గింపు
నూతన షోరూమ్
vijay sales
గవర్నర్ పేట, ఏలూరు రోడ్, విజయవాడ
SANSUI 32 QLED SMART TV
PRICE ₹20,990
OFFER PRICE ₹9,990
DOWN PAYMENT ₹1,998 | EMI ₹999 x 8 Months
LLOYD 43 4K UHD
PRICE ₹45,900
OFFER PRICE ₹22,990
ZERO DOWN PAYMENT | EMI ₹2,874 x 8 Months
LG 75 4K NANO webOS
CASHBACK UPTO ₹9,000
EMI STARTS FROM ₹8,983
SONY 75 4K UHD Google TV
CASHBACK UPTO ₹7,500
EMI STARTS FROM ₹7,500
IFB TOP LOAD WASHING MACHINE (7.5 KG) UPTO ₹7,790 OFF CASHBACK UPTO ₹2,500*
Whirlpool TOP LOAD WASHING MACHINE (10 KG) UPTO ₹11,100 OFF CASHBACK UPTO ₹4,500*
GET FREE
Fire-Boltt Smart Watch worth Rs. 2000/- OR Kent Multi Cooker worth Rs. 2900/-
On Purchase of AC, Refrigerator & Washing Machine.
SAMSUNG FRONT LOAD WASHING MACHINE (9 KG) UPTO ₹14,490 OFF CASHBACK UPTO ₹8,000*
LG FRONT LOAD WASHING MACHINE (12 KG) UPTO ₹18,990 OFF CASHBACK UPTO ₹10,000*
AIR CONDITIONERS
RANGE AVAILABLE FROM 1 T TO 3 T
UPTO 40%* OFF
CASHBACK 10% UPTO ₹4,000*
Whirlpool DIRECT COOL REFRIGERATOR (192 LITRES) UPTO ₹3,500 OFF Cashback Upto ₹2,500*/-
SAMSUNG FROST FREE REFRIGERATOR (236 LITRES) UPTO ₹6,500 OFF Cashback Upto ₹2,500*/-
Godrej SIDE BY SIDE REFRIGERATOR (600 LITRES) UPTO ₹30,000 OFF Cashback Upto ₹12,000*/-
LG SIDE BY SIDE REFRIGERATOR (650 LITRES) UPTO ₹40,000 OFF Cashback Upto ₹10,000*/-
iPhone 16
PRICE ₹69,900
VSP ₹62,990
Cashback Upto ₹3,000
Effective Price ₹59,990*
EMI Starting At ₹5,249
REDMI Note 15
Starting from ₹19,999*
Available now
oppo Reno15 Series 5G
AI Portrait Camera
Available Now
Upto ₹7,300* Instant Discount on SBI card
IT & MOBILE ACCESSORIES
UPTO 70% OFF
MacBook Air M4
PRICE ₹99,900
VSP ₹90,990
Cashback ₹10,000
Effective Price ₹80,990*
EMI Starting At ₹3,791
hp
OMNIBOOK, VICTUS, SPECTRE, OMEN, ENVY
• Cashback upto ₹15,000/-*
• Hyper X CloudX Stinger 2 Core Wired Headset @ ₹499/-*
• 1 Year Warranty + 3 Years Antivirus @ ₹1999/-*
Lenovo
LENOVO GAMING, YOGA SERIES, SLIM 5 & FLEX 5, LOQ
• Cashback upto ₹10,000/-*
• Exchange Bonus Upto ₹15,000/-*
• 2 Years Warranty + 2 Years Premium Care + 1 Year ADP @ ₹1,999/-*
DELL Technologies
INSPIRON, INSPIRON GAMING, XPS, ALIENWARE
• Cashback upto ₹10,000/-*
• 1 Year Extended Warranty and 2 Year ADP @ ₹1299/-*
• Dell Wireless Keyboard & Mouse Combo @ ₹799/-*
ASUS
ROG, STRIX, ZENBOOK, TUF GAMING, ZEPHYRUS DUO
• Asus CW101 Keyboard + Mouse @ ₹999/-*
• Laptop Warranty Starting @ ₹99/-*
• Upto 15 Months Paper Finance Offer*
LED TVs | Large Appliances | Air Conditioners
Mobiles | Laptops | Accessories
Kitchen Appliances
For special discounts on corporate and builder enquiries, please email us at b2b@vijaysales.com
ICICI Bank INSTANT DISCOUNT UP TO ₹15,000*
ON CREDIT CARDS NON EMI, CREDIT & DEBIT CARDS EMI
HDFC BANK INSTANT DISCOUNT UP TO ₹7,500*
WITH EASYEMI ON HDFC BANK CREDIT CARDS
UP TO ₹15,000/- INSTANT DISCOUNT & CASHBACK ON CREDIT CARD / DEBIT CARD & PAPER FINANCE
onecard BOBCARD YES BANK pnb HDB FINANCIAL SERVICES
విజయ్ సేల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
ఆంధ్ర ప్రదేశ్ | హైదరాబాద్ | వరంగల్ | ముంబయి | పూణే | అహ్మదాబాద్ | సూరత్ | వడోదర | ఢిల్లీ | గురుగ్రామ్ | నోయిడా | ఇందిరాపురం | ఫరీదాబాద్ | ఘజియాబాద్
SCAN FOR STORES
Scan to Shop Online
www.vijaysales.com

క్లుప్తంగా...

అర్హులందరికీ డీఏ బకాయిలు చెల్లించాలి

సాక్షి, అమరావతి : రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కరువు భత్యం బకాయిల చెల్లింపుల్లో తీవ్ర అసమానతలు నెలకొన్నాయని, అందరికీ న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీఎస్టీఏ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాడిశెట్టి శ్రీనివాసులు, తమ్మినాన చందనరావు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కొంత మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు 2018, 2019కు సంబంధించిన డీఏ బకాయిలు పూర్తిగా చెల్లించగా, అదే అర్హత గల మరికొంత మంది సీపీఎస్ ఉద్యోగులకు కేవలం ఒకటి, రెండు విడతలు మాత్రమే అందాయన్నారు. చాలా మందికి ఒక్క విడత బకాయి కూడా అందలేదని తెలిపారు. అర్హులైన ఉద్యోగులందరికీ డీఏ బకాయిలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు.

రాహుల్ నుంచి ఎలాంటి సందేశం లేదు

కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్

బనశంకరి: తమ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ నుంచి ఎలాంటి సందేశం లేదని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలని చెప్పడంతో ఐకమత్యంగా పనిచేస్తున్నామని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తెలిపారు. సీఎం పదవి కోసం సీఎం సిద్దరామయ్య, డిప్యూటీ సీఎం శివకుమార్ పోటీ పడుతున్న తరుణంలో మంగళవారం సాయంత్రం రాహుల్ మైసూరుకు రావడం, ఇద్దరు నేతలతో మంతనాలు జరపడం ఉత్కంఠకు కారణమైంది. ఈ క్రమంలో డీకే బుధవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడారు. ప్రొటోకాల్ ప్రకారం రాహుల్ గాంధీకి స్వాగతం పలికి, మాట్లాడినట్లు చెప్పారు. 'ఆఫ్ ది రికార్డు' అని మీడియా వారు ఏదేదో ప్రసారం చేసి గందరగోళం చేస్తున్నారని మండిపడ్డారు. రాహుల్‌తో ఉపాధి హామీపై బీజేపీ రాజకీయం గురించి చర్చించామని తెలిపారు. కాగా, డిప్యూటీ సీఎం ఓ ట్వీట్ చేశారు. 'ప్రయత్నం విఫలమైనా కూడా ప్రార్థన విఫలం కాదు' అని పేర్కొన్నారు. దీంతో ఈ ట్వీట్ సీఎం పదవి గురించే అని భావిస్తున్నారు.

చంద్రబాబు ప్రభుత్వానికి కళ్లు తెరిపించండి

ముంబైకి వెళ్లి సోనుసూద్‌కు ఏఐఎస్ఎఫ్ నాయకుల వినతి

తిరుపతి సిటీ: 'ఏపీలో విద్యార్థులను ఆదుకోండి. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలకు మీ సొంత నిధులు ఇచ్చి చంద్రబాబు ప్రభుత్వానికి కళ్లు తెరిపించండి' అంటూ ఏఐఎస్ఎఫ్ నేతలు ప్రముఖ నటుడు సోనుసూద్‌కు విన్నవించారు. ఏఐఎస్ఎఫ్ నేతలు బుధవారం ముంబై వెళ్లి సోనుసూద్‌ను కలిశారు. ఆంధ్రలో విద్యార్థుల దయనీయ పరిస్థితిని ఆయనకు వివరించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ ఎస్వీయూ ఇన్‌చార్జి చిన్న మాట్లాడుతూ ఆంధ్రలో పేద విద్యార్థుల పెండింగ్‌లో ఉన్న రూ.6400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని ఎన్ని పోరాటాలు చేసినా బాబు సర్కార్‌కు చీమ కుట్టినట్లు కూడా అనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు, బెదిరింపులు, నిర్బంధాలకు గురిచేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి వేలమంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచమని విద్యాశాఖ మంత్రి లోకేశ్‌ను బతిమలాడుకున్నా పట్టించుకోకుండా విదేశీ పర్యటనలకు వెళ్లడం దారుణమన్నారు. ఆంధ్ర పేద విద్యార్థుల భవిష్యత్తు మారాలంటే సోనుసూద్ లాంటి మహనీయులు వ్యక్తిగత బాధ్యతలు తీసుకొని సొంత నిధులు కేటాయించి పేద విద్యార్థుల భవిష్యత్తు మారడానికి కృషి చేయాలని విన్నవించారు. అలాగే సీఎం చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేశ్‌లకు మూసుకుపోయిన కళ్లు తెరిపించాలని విజ్ఞప్తి చేశారు.

బీన్యూలో సరికొత్త సంక్రాంతి ఆఫర్లు

బీన్యూ షోరూమ్స్‌లో సరికొత్త సంక్రాంతి ఆఫర్లు నడుస్తున్నాయి. మొబైల్ ఫోన్స్, యాక్సెసరీస్, హోమ్ అప్లయెన్సెస్.. ఇలా కొనుగోలు చేసిన ప్రతి వస్తువుపై కచ్చితమైన బహుమతులు అందిస్తున్నట్లు సంస్థ సీఈవో సాయి నిఖిలేష్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి నితీష్, సీఎండీ వైడీ బాలాజీ చౌదరి తెలిపారు. అంతేగాక, క్రెడిట్ కార్డులపై 10 శాతం క్యాష్ బ్యాక్ ఉన్నట్లు పేర్కొన్నారు. నో కాస్ట్ ఈఎంఐ, జీరో డౌన్ పేమెంట్ వంటి సదుపాయాలు సైతం ఉన్నాయన్నారు. ఈ ఆఫర్లు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తమ 150 బీన్యూ షోరూమ్‌లలో వర్తిస్తాయని చెప్పారు.

ప్రభుత్వ తీరుపై ఉపాధ్యాయుల కన్నెర్ర

- భోగి మంటల్లో రోల్ ఆఫ్ పీఎస్ హెచ్ఎం ఆదేశాల ప్రతులు దహనం

సాక్షి, అమరావతి: ప్రభుత్వం అనుసరిస్తోన్న విద్యా విధానాలపై ఉపాధ్యాయుల్లో ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఈ విద్యా సంవత్సరంలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన మోడల్ ప్రైమరీ స్కూళ్లపై ఎంతో గొప్పగా ప్రచారం చేసినా, అనుకున్న స్థాయిలో విజయం సాధించలేదు. చివరికి ఉపాధ్యాయులు కూడా లేని పరిస్థితి తలెత్తింది. దీంతో ఆయా స్కూళ్లల్లో పీఎస్ హెచ్ఎంలే అన్ని పాత్రలు పోషించాల్సిన దుస్థితి నెలకొంది. అయినా ప్రతి రోజు ఏదో ఒక సాకుతో వేధిస్తుండడంపై 6 నెలలుగా నిరసన తెలపడంతోపాటు ఉన్నతాధికారులు, మంత్రులకు విజ్ఞప్తులు చేస్తున్నా ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదు. దీంతో ప్రభుత్వ తీరును ఖండిస్తూ బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు నిరసనకు దిగారు. ఇటీవల విద్యాశాఖ విడుదల చేసిన రోల్ ఆఫ్ పీఎస్ హెచ్ఎం ఆదేశాలను సవరించాలంటూ ఆ ప్రతులను భోగి మంటల్లో దహనం చేశారు.

తిరుపతి జిల్లా పుత్తూరులో 'రోల్ ఆఫ్ పీఎస్ హెచ్ఎం' ప్రతులను భోగి మంటల్లో దహనం చేస్తున్న ఉపాధ్యాయులు

ఉద్యమ కార్యాచరణ సిద్ధం

ఏపీ పీఎస్‌హెచ్ఎం ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సీవీ ప్రసాద్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఫోరం ప్రతినిధులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ జిల్లా విద్యాశాఖాధికారులకు వినతిపత్రాలిస్తారు. ప్రజాప్రతినిధులు, మంత్రులకు పీఎస్ హెచ్ఎంల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేలా వినతిపత్రాలు సమర్పిస్తారు. కడప,ఏలూరు, శ్రీకాకుళంల్లో సమావేశాలు నిర్వహిస్తారు.

అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠాపై ఉక్కుపాదం

- షేర్ మార్కెట్ పేరుతో దోచుకుంటున్న 12 మంది అరెస్ట్
- రూ.240 కోట్ల భారీ మొత్తం ఫ్రీజ్
- బెంగళూరు పోలీసుల ఆపరేషన్

బనశంకరి: షేర్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరుతో అమాయకులను దోచుకుంటున్న ఘరానా సైబర్ నేరగాళ్ల అంతర్రాష్ట్ర ముఠా గుట్టును బెంగళూరు హుళిమావు పోలీసులు రట్టు చేశారు. బెంగళూరు, ఉత్తరప్రదేశ్, బిహార్, రాజస్థాన్, జార్ఖండ్ తదితర ప్రాంతాలకు చెందిన 12 మందిని అరెస్టుచేశారు. వారి బ్యాంకు అకౌంట్లలో ఉన్న రూ.240 కోట్లను ఫ్రీజ్ చేశారు. నగర పోలీస్ కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ బుధవారం వెల్లడించిన వివరాల ప్రకారం ఢిల్లీలోని ఓల్డ్ రాజేంద్రనగర్‌లో కాల్‌సెంటర్ నిర్వహించే వంచకులు ప్రజలకు ఫోన్లు చేసి నకిలీ పెట్టుబడి పథకాలు గురించి ఆశ చూపించేవారు. తమ మోసపూరిత యాప్‌ను మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేయించి పెట్టుబడి పెట్టించేవారు. మొదట్లో కొంత లాభం అందించి వారిలో నమ్మకం కలిగించేవారు. అలా ఎక్కువ మొత్తాల్లో పెట్టుబడి పెట్టించి యాప్‌ను బ్లాక్ చేసేవారు. ఇలా వందలాదిమందిని మోసగించడంతో పలు ఫిర్యాదులు దాఖలయ్యాయి. నగదు బదిలీ అయిన అకౌంట్ల ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేశారు. అరెస్టయిన వారిలో ప్రధాన నిందితుడు మహమ్మద్ హుజైషా, అతని తల్లి సబాను ఉన్నారు. వీరికి సహకరిస్తున్న 10 మందిని ఢిల్లీతో పాటు వివిధ ప్రాంతాల్లో పట్టుకున్నారు. ముఠా సభ్యులు దాదాపు 9 వేల మ్యూల్ అకౌంట్లను వాడినట్లు దర్యాప్తులో వెలుగుచూసింది. వీరి వద్ద నుంచి 58 మొబైల్ ఫోన్లు, 242 డెబిట్ కార్డులు, 7 ల్యాప్‌టాప్‌లు,, 530 గ్రాములు బంగారు ఆభరణాలు, రూ.4.89 లక్షల నగదు, 21 బ్యాంకు పాస్‌బుక్‌లు, 33 బైక్‌లు, 9 విలాసవంతమైన వాచ్‌లు, ఆన్‌లైన్ డిజిటల్ పేమెంట్ సాధనాలు, క్రిప్టోకరెన్సీ లెడ్జర్ స్వాధీనం చేసుకున్నారు. దుబాయ్‌లో ఉన్న ప్రధాన సూత్రధారిని పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు.

ముఠా నుంచి స్వాధీనం చేసుకున్న నగదు, నగలను పరిశీలిస్తున్న పోలీసు కమిషనర్

రోడ్డు ప్రమాదంలో ముగ్గురి మృతి

ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో దుర్ఘటన

అరకులోయ టౌన్ (అల్లూరి జిల్లా) : రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో ముగ్గురు మృతిచెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. సంక్రాంతి వేళ అరకులోయలో తీవ్ర విషాదం నింపిన ఈ దుర్ఘటనకు వివరాలు ఇలా ఉన్నాయి. అరకులోయ మండలం బస్కీలో మంగళవారం రాత్రి జరిగిన రామ్‌డోలి పండగకు ఇదే మండలం చినలబుడు గ్రామం నుంచి స్కూటీపై బురిడి నిరంజన్ (21), సమర్థి మోహన్(21) బయలుదేరారు. పాతభల్లుగుడ నుంచి ఆ గ్రామానికి చెందిన కిల్లో గంగబాబు (24), కిల్లో మొష్యా (24) బైక్‌పై అరకులోయకు బయలుదేరారు. ఈ రెండు వాహనాలు అరకులోయ – విశాఖ రోడ్డులో బెంజిపూర్ – బోసుబెడ గ్రామాల మధ్య ఓ రిసార్ట్స్ సమీపంలో ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి. దీంతో గంగబాబు అక్కడికక్కడే మరణించాడు. తీవ్రంగా గాయపడిన ముగ్గురినీ 108లో అరకులోయలోని ఆస్పత్రికి తరలిస్తుండగా బురిడి నిరంజన్ మార్గంమధ్యలో మరణించాడు. అరకులోయ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఇద్దరిని విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం కిల్లో మొష్యా (24) మృతి చెందాడు. సమర్థి మోహన్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ సంఘటనపై అరకులోయ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంక్రాంతి వేళ బాధితుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

రాయలసీమ ఎత్తిపోతల పనులు చేయాల్సిందే

- లేకపోతే సాగునీటిరంగ నిపుణులు, రైతులతో కలిసి ఉద్యమం
- వైఎస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: రాయలసీమతోపాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సంజీవని వంటి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను ఎట్టి పరిస్థితుల్లో తిరిగి ప్రారంభించాలి ్సందేనని వైఎస్సార్‌సీపీ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో చంద్రబాబు చేసుకున్న రహస్య ఒప్పందం వల్ల రాయలసీమ, నెల్లూరు ప్రాంతాలు ఎడారిగా మారుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. నెల్లూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమ లిఫ్ట్‌ను ఆపిన చంద్రబాబుపై జిల్లాలో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, అందుకే సోమశిల, కండలేరు ప్రాజెక్ట్‌ల సందర్శనకు టీడీపీ పిలుపునిచ్చినా వెళ్లడానికి రైతులు నిరాకరించారని చెప్పారు. తాము వెళ్తుంటే భయపడిపోయిన టీడీపీ పెద్దలు పోలీసులతో అడ్డుకున్నారన్నారు. చంద్రబాబు తక్షణం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు ప్రారంభించకపోతే సాగునీటిరంగ నిపుణులు, రైతులతో కలిసి తమపార్టీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం దిగొచ్చేదాకా పోరాడతామని స్పష్టం చేశారు.

రతనాల సీమగా మార్చేందుకే లిఫ్ట్ ఇరిగేషన్

దివంగత సీఎం వైఎస్సార్, ఆయన తనయుడు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు చరిత్రలో నిలిచిపోయే విధంగా సాగునీటి ప్రాజెక్ట్‌లకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. గతంలో శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు కెనాల్ ద్వారా సీమతోపాటు సోమశిల ప్రాజెక్ట్‌కు 1,500 క్యూసెక్కుల పారుదల సామర్థ్యంగల కాలువ ఉండేదని, దీని సామర్థ్యాన్ని వైఎస్సార్ 40 వేల క్యూసెక్కులకు పెంచడంద్వారా రాయలసీమతోపాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలు సస్యశ్యామలమయ్యేలా చరిత్ర లిఖించారని చెప్పారు. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా ఏపీకి 130 టీఎంసీలు కేటాయిస్తే 20 ఏళ్లలో మూడు, నాలుగుసార్లు తప్ప పూర్తిగా వినియోగించుకోలేకపోయామన్నారు. కేటాయించిన జలాలను కూడా వాడుకోలేని దుస్థితిలో ఉన్న రాయలసీమ రైతుల కన్నీటిని తుడవడానికే నాటి సీఎం వైఎస్ జగన్.. శ్రీశైలం రిజర్వాయర్‌లో 800 అడుగుల నుంచే రోజుకు 3 టీఎంసీల నీటిని తరలించేలా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారని చెప్పారు. సంజీవని వంటి ఈ ప్రాజెక్ట్‌ను రేవంత్‌రెడ్డితో కుమ్మక్కై చంద్రబాబు ఆపేశాడన్నారు. నెల్లూరు జిల్లాకు సాగునీటి విషయంలో చంద్రబాబు ఏమీ చేయలేదని, ఆయన సీఎం అయ్యాకే తాగు, సాగునీటికి సంబంధించి రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని చెప్పారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే తెలంగాణ అక్రమంగా ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి, కొన్ని పూర్తిచేసిందని ఆయన పేర్కొన్నారు.

అంబటి డ్యాన్స్ అదరహో!

సంక్రాంతి సంబరాలలో భాగంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో బుధవారం నిర్వహించిన భోగి వేడుకలలో టీడీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే పాటకు డ్యాన్స్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు

రూ.5 వేలలోపు చోరీకి పోలీసులు నేరుగా కేసు నమోదు చేయరాదు

- ప్రభుత్వం నియమించిన అధికారి ఫిర్యాదు ఆధారంగానే కేసు పెట్టాలి
- ఇసుక దొంగతనం కేసును కొట్టివేసిన హైకోర్టు

సాక్షి, అమరావతి: దొంగతనానికి గురైన ఆస్తి విలువ రూ.5 వేల కంటే తక్కువ ఉంటే అది 'నాన్–కాగ్నిజబుల్' నేరం కిందకు వస్తుందని, ఇలాంటి కేసుల్లో పోలీసులు నేరుగా కేసు నమోదు చేయడానికి వీల్లేదని హైకోర్టు తేల్చి చెప్పింది. అంతేకాక గనులు, ఖనిజాల (అభివృద్ధి, నియంత్రణ) చట్టం కింద ప్రభుత్వం నియమించిన అధికారి లిఖితపూర్వకంగా ఇచ్చే ఫిర్యాదు ఆధారంగా మాత్రమే ఇలాంటి కేసులను సంబంధిత కోర్టు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఇలాంటి నాన్–కాగ్నిజబుల్ నేరాల్లో దర్యాప్తు చేయడానికి ముందు సంబంధిత మేజిస్ట్రేట్ నుండి అనుమతి తప్పనిసరని తెలిపింది. ఈ మేరకు న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప ఇటీవల తీర్పు వెలువరించారు. కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరుకు చెందిన రషీదుల్లా ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తూ పట్టుబడ్డాడు. దీంతో సి. బెళగల్ పోలీసులు రషీదుల్లా మరికొందరిపై కేసు నమోదు చేశారు. కర్నూలు మొదటి తరగతి జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో తనపై కేసును కొట్టేయాలని కోరుతూ రషీదుల్లా హైకోర్టును ఆశ్రయించాడు. ఇసుక విలువ కేవలం రూ.1,500 మాత్రమేనంటూ పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు చేసిన వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి కేసును కొట్టేస్తూ తీర్పునిచ్చారు.

నారాయణా.. ఇది మీకు తగునా!

- రేణిగుంట నారాయణ కళాశాలలో భోగి రోజూ తరగతులు
- యాజమాన్యాన్ని నిలదీసిన విద్యార్థి సంఘాలు

తిరుపతి సిటీ: నారాయణ కళాశాలల వ్యవహార శైలిపై తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రేణిగుంట నారాయణ కళాశాలలో భోగి పండుగ రోజున సెలవు ఇవ్వకుండా ఉదయం 8 గంటల నుంచే తరగతులు నిర్వహిస్తుండడంపై తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలకు మొర పెట్టుకున్నారు. దీంతో విద్యార్థి సంఘాల నేతలు హుటాహుటిన కళాశాలలకు చేరుకుని కళాశాల యాజమాన్యాన్ని నిలదీశారు. వైఎస్సార్‌సీపీ ఎస్వీయూ విద్యార్థి సంఘం అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా ఉన్న నారాయణ సంక్రాంతి సంబరాలు జరుపుకుంటున్నారని.. ఆయన విద్యాసంస్థల్లోని విద్యార్థులు మాత్రం పండుగ నాడు కళాశాలలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను పశువుల కంటే హీనంగా చూస్తున్నారని ఆగ్రహం వ్యకం చేశారు. జిల్లా కలెక్టర్, ఆర్ఐఓ తక్షణం నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల ఆందోళనతో దిగివచ్చిన యాజమాన్యం విద్యార్థులకు సెలవు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా కమిటీ నాయకులు, పలు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



భోగి పండుగ రోజున తరగతి గదుల్లో కూర్చున్న విద్యార్థులు

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.



గురువారం । 15 । జనవరి । 2026

న్యూస్‌రీల్

అమరేశ్వరునికి భోగి సేవ

అమరావతి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలో వేంచేసియున్న శ్రీ బాలచాముండికా సమేత అమరేశ్వరుని సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా బుధవారం భోగి పండుగ సందర్భంగా గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామి వారికి వారు పోసి హారతులు ఇచ్చి పూజలు చేశారు. అలాగే అమరావతి పాండురంగస్వామి దేవాలయంలో గోదాదేవి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.

ఘనంగా రథోత్సవం

నకరికల్లు: భోగి పండుగ సందర్భంగా స్థానిక ఆదిలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి రథోత్సవం బుధవారం కనుల పండువగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయం నుంచి ప్రారంభమైన రథోత్సవం పురవీధుల్లో సాగింది. యువకులు, భక్తులు రథాన్ని లాగుతూ స్వామివారి నామస్మరణ చేస్తూ ముందుకు సాగారు. ముందుగా అర్చకులు కొడవటికంటి మధుసూదనాచార్యులు, పాండురంగాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

వైభవంగా గోదాదేవి కల్యాణం

రేపల్లె: పట్టణంలోని ఉప్పూడి రహదారిలోని రాజ్యలక్ష్మి, గోదా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం గోదాదేవి కల్యాణం వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని, రంఘనాథస్వామి వారిని వధూవరులుగా తీర్చి దిద్ద వేదమంత్రాల నడుమ కళ్యాణం కనుల పండువగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు.

శ్రీ పుట్టలమ్మతల్లికి కెంపు, పగడాల హారం

గుంటూరు రూరల్: నల్లపాడు, చల్లావారి పాలెం గ్రామాల ఇలవేల్పు దేవత శ్రీ పుట్టలమ్మతల్లి శ్రీ ఘంటాలమ్మ తల్లి సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. గత ఏడాది అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలందుకున్న 9 కిలోల లడ్డూను వేలంలో రూ.15 లక్షలకు పాడుకున్న భక్తుడు దుగ్గెంపూడి సుధాకర్‌రెడ్డి, శ్రీవాణి దంపతులు ఆలయానికి అందించిన నగదుతో ఆలయ కమిటీ చైర్మన్ ఇంటూరి అంజిరెడ్డి, కమిటీ సభ్యులు అమ్మవారికి కెంపు, పగడాలు పొదిగిన హారాన్ని తయారు చేయించారు. సుధాకర్‌రెడ్డి దంపతులు ఆలయ కమిటీ సమక్షంలో బుధవారం అమ్మవారికి బహూకరించారు. కార్యక్రమంలో దుగ్గెంపూడి యోగేశ్వర్‌రెడ్డి, గౌతమ్ కార్తికేయరెడ్డి, తరుణ్ కార్తికేయరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఐలమ్మకు నివాళి

మాచర్ల : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వీరనారి చాకలి ఐలమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ దంతవైద్యులు సిద్ధూ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా పలువురు పేద మహిళలకు చీరెలు పంపిణీ చేయటం ప్రశంసనీయమన్నారు. అనంతరం 100 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు కేశం శ్రీనివాసరావు, ఆవుల ఉదయ్ కుమార్, అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షులు పాషావలి, వ్యవస్థాపక అధ్యక్షులు మన్నెం పాండురంగారావు, మోరా భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు నగరం పశ్చిమ నియోజకవర్గంలో
వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి అంబటి ఆధ్వర్యంలో నిర్వహించిన భోగి వేడుకలలో భారీ జనసందోహం

గుంటూరు నగరం పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించిన భోగి వేడుకలలో కోడి పందెం వేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

ఆనందాల లోగిళ్లు

వాకిళ్లలో ఆనందాల రంగవల్లులు కళకళలాడుతున్నాయి.. సంబరాల భోగి మంటలు అనుబంధాల వెచ్చదనాన్ని పంచి ఇస్తున్నాయి..గొబ్బిళ్లలో విరిసిన బంతిపూలు చిన్నారుల దరహాసాల్లా కాంతులీనుతున్నాయి..కుటుంబాలతో తరలివచ్చిన కొడుకులు, కూతుళ్ల కోలాహలాన్ని తిలకించిన తల్లిదండ్రుల గుండెల్లో సంతోషాల సిరులు రాశుల్లా వెల్లివిరుస్తున్నాయి..పలకరింపులు, పరాచకాలు, పరవశాలతో వీధి వీధీ ప్రతిధ్వనిస్తున్నాయి..గంభీరంగా తల ఊపే గంగిరెద్దు ఆశీస్సులతో ఇళ్లన్నీ ఆనందాల లోగిళ్లుగా అవతరించాయి.

– జిల్లా వ్యాప్తంగా బుధవారం సంతోష సరదాలతో సాగిన భోగి పండుగ చిత్రమాలిక ఇది...

పొన్నూరు మండలం బ్రాహ్మణకోడూరులోని చైల్డ్‌హోమ్‌లో భోగి పండుగ నిర్వహించి అనాథ చిన్నారులకు దుస్తులు పంపిణీ చేసిన వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

భోగి వేడుకలలో సరదాగా స్టెప్ వేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి అంబటి, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డి తదితరులు

తెనాలిలో భోగి మంటలు వేస్తున్న మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ కుటుంబ సభ్యులు

దుగ్గిరాల రైలుపేటలోని బోసుబొమ్మ వద్ద భోగి మంటలు వేసి కోలాటం ఆడుతున్న మహిళలు

అన్ని పథకాల్లో బాబు కోతలే

ఊరు: గుంటూరు జిల్లా ప్రత్తిపాడు



అబ్బాయ్: బాబాయ్ ఎలా ఉన్నావు. పిన్ని, పిల్లలు అంతా బాగున్నారా.

బాబాయ్: మా సంగతి సరే.. నువ్వు ఎప్పుడు వచ్చావ్ సిటీ నుండి.

అబ్బాయ్: నిన్న రాత్రి వచ్చాను బాబాయ్. ఊరికొచ్చి రెండేళ్లపైనే అయ్యింది కదా.. అలా చూసొద్దామని వెళుతున్న. ఏంటీ ఊర్లో విశేషాలు. ఊరంతా రచ్చబండ దగ్గర ఉన్నట్లుందిగా బాబాయ్. ప్రకాశం తాత, సుబ్బన్న బాబాయ్, సందెపూడి పెద్దయ్యన్న, శీను గాడు, నరసాలుగాడు.. అంతా ఈడే ఉన్నారే. ఎలా ఉన్నారంతా.

అందరూ..: బానే ఉన్నాంలే అబ్బాయ్.

అబ్బాయ్: అయినా నీకేంటి ప్రకాశం తాత. ఇంట్లో నుంచి కాలు బయటకు పెట్టకుండా ఒకటో తారీకే ఇంటొకొచ్చే పింఛను.. షుగర్, బీపీలకు నెలకు సరిపడా మాత్రలిచ్చే ఊరికొచ్చే 104 బండి, ఇంటి ముందుకొచ్చే రేషన్‌బండి, నీ పని బానే ఉంటాదిగా.

ప్రకాశం: ఓరబ్బాయ్.. అయన్నీ పోయి రెండేళ్లయ్యిందిరా అయ్యా. పింఛను ఇంటికి వత్తారా.. మనమే వాళ్ల కాడికెళ్లాలా అన్నది ఆళ్ల దయ. మాత్రలంటావా.. నెలకు కాదు వారానికి పది రోజులకు చేతిలో పెట్టి పోతన్నారు లేవని. మిగిలిన ఇరవై రోజులకు నేనే కొనుక్కోవాలిరా అయ్యా. పింఛను వచ్చే నాలుగేలలో సగందాకా ఈ మందుబిళ్లలకే పోతాయి. ఇక రేషన్ బండ్లూ ఎత్తేసినారు. చౌకధరల దుకాణానికి పోయి సరుకులు తెచ్చుకోవాలా. కాళ్లు పట్టేయకుంటే సచ్చీ, చెడీ తెచ్చుకుంటున్నా. అయినా దూరంగా ఉండి చూత్తే కొండలు కూడా నున్నగా అగుపిత్తాయి. మా బతుకులు కూడా అంతేరా అబ్బాయ్.

అబ్బాయ్: సుబ్బన్న బాబాయ్.. ఎలా ఉంది పొలం? ఈ ఏడు ఏమేం పంటలేశావేంటి?

సుబ్బన్న: ఎందకడుగుతావులే రా అబ్బాయ్ ఎవసాయం గురించి. చావలేక, బతకలేక ఎవసాయం చేయడమే. నాకున్న ఐదెకరాలకు తోడు ఏదో పాముకుందామని ఓ పదిహేను ఎకరాలు భూమి కౌలుకు తీసుకుని ఎలగబెట్టాలే. సగం పత్తి, సగం మిరప ఏశాను. నల్లతామరతో మిరప ఊడ్సిపెట్టుకుపోయింది. గులాబీరంగు పురుగు పత్తిని ముంచేసింది. ఏదో పత్తి ఎకరాకు నాలుగైదు కింటాలొచ్చినా.. ఉపయోగం లేకుండా ఉంది. సీసీకి తీసకెళితే బాలేదని కొనలేదు. బయట బోకర్లకమ్మి వచ్చాను. తుపాను వచ్చింది. మిర్చి మునిగింది. కానీ రూపాయి కూడా ఇయ్యడం అవ్వదన్నారు. ఏం చేత్తం ఈ ఏడాది పదిలచ్చల దాకా ఎవసాయంలో నట్టాలొచ్చినట్టే. గత పెభుత్వంలో అయినా రైతు భరోసా అని, పంటల బీమా, రైతు భరోసా కేంద్రాల్లో ఎరువలని, మందులనీ వచ్చేటివి. ఇప్పుడు ఏదీ లేదు.

అబ్బాయ్: సందెపూడి పెద్దయ్యన్న గారూ.. మీ మనవడిని ఎంబీబీఎస్ చదివించాలన్నారుగా .

పెద్దయ్యన్న: ఏంది బాబూ చేర్పిచ్చేది. అప్పుడు అంటే అవన్నీ ప్రభుత్వానివి కదా.. ఎట్టాగూ మనవడికి మంచి మార్కులొస్తాయి. అందులో సీటు వచ్చిద్దని అనుకున్నా. ఇంతలో సర్కారు మారిందిగా. ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తున్నారంట. ఇప్పుడు వాటిల్లో సీట్లు కొనాలంటే ఎకరాలమ్ముకోవాలి. నీకు తెలిసిందేగా మా పెద్దోడు వ్యాపారమంటే అప్పట్లో మూడెకరాలమ్మాను. ఇంకా ఉన్న రెండు కూడా అమ్మి డాక్టరు చదివిస్తే రేపు పిల్లల పరిస్థితి ఏమిటని ఊరుకున్నాను బాబు. వాడిని కూడా ఏదో ఒకటి చేయాలి.

అబ్బాయ్: ఏం శీనుగా.. ఏం చేస్తున్నావురా నువ్వు. నిన్న సాయంత్రం మీ ఇంటికొచ్చాను. ఏక్కడికెళ్లినావ్?

శీను: చెల్లి చెప్పిందిరా వచ్చి ఎళ్లినావని. నిన్న ఉదయం మిర్చికి నీళ్లెట్టినాలే. ఇయ్యాల యూరియా సల్లాల. మొక్కలకు యూరియా కొందామని మండలానికి పోయి వచ్చినాను.

అబ్బాయ్: అదేంటిరా మండలం దాకా ఎందుకు. మన ఊరిలో రైతు భరోసా కేంద్రం ఉంది కదా.

శీను: ఆ ఆ ఉందిలే. అదిప్పుడు రైతు సేవ. కానీ ఆడ యూరియా దొరకదు. బుకింగ్ సేసేటి మిసన్లు దుమ్ముకొట్టుకోయి పడిన్నయి. అసలు ఎప్పుడు తీత్తారో, ఎప్పుడు ఉంటారో కూడా తెల్దు. బయటకెళ్లి బ్లాక్‌లో కొనాల్సిందే.

అబ్బాయ్: పిన్నమ్మ బాగున్నావా.. ?

పిన్ని: ఏముందిరా.. ఆరోగ్యమే ఏమీ బాగుండట్లేదు. నెల నెలా పట్నం పోయి ఆస్పత్రిలో చూయించుకుంటున్నా. ఉన్న నాలుగు రూపాయలూ ఈ రోగాలకే పోతాన్నాయిరా..

అబ్బాయ్: అదేంటి.. మన ఊర్లో అంత పెద్ద విలేజ్ క్లినిక్ కట్టారుగా!

పిన్ని: ఆ.. కట్టారుగానీరా. అప్పట్లో ఆడికి పెద్ద పెద్ద డాటర్లు వచ్చేవాల్లు, మనం ఆడదాకా పోలేకపోతే వాళ్లే ఇంటికొచ్చి పరీచ్చలు చేసి మందులిచ్చి పోయేటోళ్లు. పెభుత్వం మారింది. ఇప్పుడేమో అక్కడున్న వాళ్లే ఎప్పుడుంటారో తెలియట్లా. ఇక డాటర్లు రాడమే మానేశారు. అందుకని పట్నం పోయి చూయించుకుంటున్నా.

అబ్బాయ్: అవును పిన్నమ్మ... ఈ పక్కనిల్లు అప్పుడు రెండేళ్ల కింద నేనొచ్చినప్పుడే పడేత్తన్నారు కదా.. ఇంకా కట్టుకోలేదేంటీ..

పిన్ని: అదా.. అలా వదిలేసిందులే. పాత పెభుత్వం లచ్చాముప్పాతిక దాకా ఇచ్చేదంట. ఈ పెభుత్వం నాలుగు లచ్చలిత్తదని ఎలచ్చన్లప్పుడు చెప్పింద్రంటా. ఇత్తే కట్టేసుకుంటారు.

అబ్బాయ్: ఏమో పిన్నమ్మా.. ఇప్పుడు నువ్వు చెప్పే మాటలకు, ఇందాక అక్కడ రచ్చబండ దగ్గర బాబాయ్ వాళ్లు చెప్పే మాటలు చూస్తుంటే.. బాధగా ఉంది. రైతులు, మహిళలు, వృద్ధులు, చదువుకునే పిల్లలు.. ఇలా ఎవ్వరి పరిస్థితీ బాలేనట్లుగా ఉంది. ఏం చేస్తాం. ప్రభుత్వాలు సరిగా ఉంటేనే మనలాంటి ప్రజల పరిస్థితి బాగుంటుంది.

– సాక్షి, గుంటూరు

కోడ్ఢీ

పందె రాయుళ్లను ఆకట్టుకునేందుకు రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ బహుమతిగా ప్రకటన

కోడి పందెం నిర్వహిస్తున్న దృశ్యం

రేపల్లె: రేపల్లె తీరప్రాంతంలో టీడీపీ నేతల కనుసన్నల్లో కోడిపందాలు, పేకాట జూదాలు జోరుగా సాగుతున్నాయి. సంక్రాంతి సాంప్రదాయం పేరుతో అక్రమంగా బరులు ఏర్పాటు చేసి కోట్లు దండుకుంటున్నారు. చెరుకుపల్లి మండలం తూర్పుపాలెంలో ఉభయ గోదావరి జిల్లాలను తలతన్నేలా ఏర్పాటు చేసిన బరులలో భోగిపండుగ రోజు బుధవారం కోడిపందాలు, పేకాట జోరుగా జరిగాయి. పందెరాయళ్ళను ఆకట్టుకునేందుకు బరుల వద్ద రాయల్ ఎన్‌ఫీల్డ్ బండిని నిర్వాహకులు ప్రదర్శన చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అత్యధిక పందాలు కొట్టిన కోడిపుంజుకు రాయల్ ఎన్‌ఫీల్డ్‌ను అందిస్తామని పందెం రాయళ్ళను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. 50 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన పలు బరులలో పందాలు జోరుగా సాగాయి. పందాలు తిలకించేందుకు వెళ్ళిన వారుసైతం పైపందాలు కాస్తు జేబులకు చిల్లు పెట్టుకున్నారు. పేకాట, కోడిపందెం, నెంబర్లు, గుండాట వంటి జూదాలతో లక్షలాది రూపాయలు చేతులు మారాయి. బరుల వద్దనే మద్యం షాపులను తెరచి అధిక ధరలకు విక్రయించి టీడీపీ నేతలు జేబులు నింపుకుంటున్నారు.

కనులారా మకరజ్యోతి దర్శనం

వేడుకకు హాజరైన భక్తులు

మకర జ్యోతిని వెలిగిస్తున్న గ్రంధి వెంకట సత్యలక్ష్మీ కాంతారావు

నగరంపాలెం: గుంటూరు సంపత్‌నగర్‌లోని క్రేన్ రిలీజియస్ ట్రస్ట్ వారి శ్రీహరిహర సుత అయ్యప్ప స్వామి దేవస్థానంలో బుధవారం మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మకరజ్యోతి దర్శనం ఘనంగా జరిగింది. ట్రస్ట్, క్రేన్ సంస్థల చైర్మన్ గ్రంధి వెంకట సత్యలక్ష్మీకాంతారావు, లక్ష్మీహైమావతి దంపతులు, కుటుంబ సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి తిరువాభరణాలను సంపత్‌నగర్‌లోని ఫ్యాక్టరీ నుంచి దేవాలయానికి కాంతారావు దంపతులు, ఆయన అల్లుడు చక్కా వినోద్‌రామకృష్ణ, కుమార్తె విజయలక్ష్మి, కుటుంబ సభ్యులు దేవాలయానికి తీసుకొచ్చారు. అనంతరం స్వామి వారికి అలంకరించారు. రాత్రి భక్తుల స్వామి వారి శరణ ఘోష నడుము గ్రంధి కాంతారావు దంపతులు మకర జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం భక్తి గీతాల సంగీత విభావరి నిర్వహించారు. అయ్యప్ప భక్తులు, క్రేన్ గ్రూప్ సంస్థల సిబ్బంది, టంగుటూరి మణి, పుర ప్రముఖులు హాజరయ్యారు.

వైఎస్సార్ సీపీ నేతల సంక్రాంతి శుభాకాంక్షలు

పట్నంబజారు (గుంటూరు ఈస్ట్): తెలుగు ప్రజల తొలి పండుగ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు, శాసనమండలి సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పార్టీ కేంద్ర కార్యాలయ పర్యవేక్షకులు లేళ్ళ అప్పిరెడ్డి, మాజీ ఎంపీ, పార్టీ ఎన్టీఆర్ జిల్లా పరిశీలకులు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డిలు బుధవారం వేర్వేరుగా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. రైతు సంస్కృతి, గ్రామీణ జీవన సౌరభం ప్రతిబింబించే సంక్రాంతి పండుగ సమాజంలో ఐక్యతను, పరస్పర అనురాగాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. ఈ సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో ఆరోగ్యం, శాంతి, సుభిక్షత తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాలలో ఆనందాల సిరులు తేవాలని ఆయన ఆకాంక్షించారు.

వెంకటపాలెం వెస్ట్ బైపాస్ బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదం

తుళ్ళూరు ఎస్సీ కాలనీకి చెందిన ఇద్దరు మృతి

తాడికొండ: తుళ్ళూరు మండలం వెంకటపాలెం వద్ద పశ్చిమ బైపాస్ బ్రిడ్జిపై బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తుళ్ళూరు ఎస్సీ కాలనీకి చెందిన బుద్దా మార్క్ (50), పౌలు (65) లు మరణించారు. ద్విచక్ర వాహనంపై తుళ్లూరు మండలం వెంకటపాలెం పశ్చిమ బైపాస్ మీదుగా గొల్లపూడి వైపు వెళుతుండగా రాంగ్ రూట్‌లో వెళ్లి లారీని ఢీకొన్నట్లు స్థానికులు చెబుతున్నారు. మంగళగిరి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మార్క్‌కు కుమార్తె, కుమారుడు ఉండగా, పౌలు విశ్రాంత ఉద్యోగి అని వేరే ప్రాంతం నుంచి వచ్చి ఇక్కడ ఇల్లు అద్దెకు తీసుకొని ఉంటున్నారని స్థానికులు తెలిపారు.

తాడికొండలో 'బరి' తెగించారు..!

నిడుముక్కలలో టీడీపీ నేతలు ఏర్పాటు చేసిన కోడి పందేల బరి

కోడి పందేలకు భారీగా హాజరైన జనం

- నిడుముక్కల, మోతడక గ్రామాల్లో బరులు ఏర్పాటు చేసి కత్తి కట్టి కోడి పందేలు, పేకాట, గుండాట
- పండుగ మాటున అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో జోరుగా జూదం.. పట్టించుకోని పోలీసులు

తాడికొండ: సంక్రాంతి పండుగ మాటున తాడికొండ మండలంలో పందేల బరులు కొనసాగాయి. తెలుగుదేశం పార్టీ నాయకుల కనుసన్నల్లో మండల పరిధిలోని నిడుముక్కల గ్రామంలో కత్తులు కట్టి కోడి పందేలు నిర్వహించడంతో పాటు పేకాట, గుండాట యథేచ్ఛగా కొనసాగింది. మోతడకలో జోరుగా కోడి పందేలు వేయడంతో పండుగ మాటున మూగజీవాలు హింసకు గురై మృత్యువాత పడ్డాయి. నియంత్రించాల్సిన పోలీసు అధికారులు అటువైపు తొంగిచూసిన దాఖలాలు లేకపోవడంతో నిర్వాహకులు పందేల మాటున జోరుగా జేబులు నింపుకొన్నారు. అధికార పార్టీ కావడంతో అదుపుచేసే పరిస్థితి లేకపోయిందని పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి కోడి పందేల రాయుళ్లు భారీగా హాజరు కావడంతో ఆ ప్రాంతం కోలాహలంగా మారింది.

కోడికత్తుల తయారీ ముఠా అరెస్ట్

కోడి కత్తులు తయారు చేస్తున్న నిందితుడితో ఎస్బీ పోలీసులు

గుంటూరు రూరల్: కోడి కత్తుల తయారీ ముఠాను నల్లపాడు స్పెషల్ బ్రాంచ్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశాల మేరకు, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీ సీఐ అలహరి శ్రీనివాస్ పర్యవేక్షణలో స్పెషల్ బ్రాంచ్ పోలీస్ సిబ్బంది జిల్లావ్యాప్తంగా కోడి పందేలు జరగకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేశారు. కోడి పందేల నిర్వాహకులు, కోడి కత్తులు తయారు చేసి సరఫరా చేసే వ్యక్తులు, కోడి పందేల కోసం బరులు ఏర్పాటు చేస్తున్న వారిని గుర్తిస్తూ చట్ట ప్రకారం కఠిన చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో నల్లపాడు స్పెషల్ బ్రాంచ్ పోలీస్‌లకు అందిన సమాచారం మేరకు.. నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని నాయుడుపేట, అంబేద్కర్ కాలనీ (జిందాల్ ఫ్యాక్టరీ సమీపంలో)లో ఒక నివాసంలో కోడి కత్తులు తయారు చేస్తూ, వాటికి సాన పెట్టి అక్రమంగా వ్యాపారం నిర్వహిస్తున్నట్లు తెలిసింది. దీంతో సీఐ ఆదేశాలమేరకు నల్లపాడు పోలీస్ స్టేషన్ సిబ్బంది సహకారంతో ఇంటిపై దాడి నిర్వహించారు. దాడిలో గుంటూరు శ్రీనివాసరావుపేటకు చెందిన బండి బాలచంద్ర కోడి కత్తులు తయారు చేస్తున్నట్లు గుర్తించి అతనిని అదుపులోకి తీసుకున్నారు. దాడిలో తయరు చేసిన 60 కోడి కత్తులు, మూడు కోడి కత్తులకు సాన పెట్టే మిషన్లను స్వాధీనం చేసుకుని విచారణ నిమిత్తం నిందితుడిని నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు నిర్వహిస్తూ జీవ హింసకు పాల్పడే వారిపట్ల ఎలాంటి సడలింపు ఉండదని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

చెట్టును ఢీకొన్న కారు..

ఒకరి మృతి: ఇద్దరికి గాయాలు

ప్రత్తిపాడు: కారు అదుపుతప్పి చెట్టును ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా ఇద్దరు గాయాలపాలైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. గుంటూరుకు చెందిన అంచా వెంకట సువర్ణ అనే వృద్ధురాలు తన ఇద్దరు కుమారులతో కలిసి బుధవారం ప్రత్తిపాడు మండలం గనికపూడిలో దేవర కార్యక్రమానికి వచ్చారు. కార్యక్రమం పూర్తయిన తరువాత మహేంద్ర ఎక్స్‌యూవీ వాహనంలో గుంటూరుకు తిరుగు పయనమయ్యారు. మార్గ మధ్యలో ప్రత్తిపాడు మండలం కోయవారిపాలెం సమీపంలో వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వెంకట సువర్ణతో పాటు కారు నడుపుతున్న అంచా శ్రీనివాసరావులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ప్రత్తిపాడు పోలీసులు క్షతగాత్రులను అంబులెన్స్‌లో గుంటూరుకు తరలించారు. కాగా అందులో ప్రయాణిస్తున్న అంచా భాను ప్రసాద్ (60) తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిసింది. ప్రమాదంలో కారు ముందు భాగం నుజ్జునుజ్జయ్యింది. ప్రమాదానికి నిద్రమత్తు కారణమని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. క్షతగాత్రులది స్వగ్రామం గనికపూడి కాగా కొన్నేళ్లుగా గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులో నివాసం ఉంటున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రత్తిపాడు ఎస్ఐ ఎన్.నరహరి తెలిపారు.

అంతర్ జిల్లాల దొంగలు అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న సీఐ నాయబ్ రసూల్, పక్కన ఎస్ఐ ఆనంద్

తెనాలిరూరల్: వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక రూరల్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రూరల్ సీఐ నాయబ్ రసూల్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఈ నెల 11వ తేదీన తెనాలి ఆటోనగర్‌లోని ఓ కంపెనీలోనూ, టూటౌన్ పరిధిలోని ఏపీ గ్రామీణ బ్యాంకు, వైన్ షాపులు, మరో రెండు దుకాణాల్లో చోరీలు జరిగిన సంగతి తెలిసిందే. ఆటోనగర్ కేసును దర్యాప్తు చేస్తున్న రూరల్ పోలీసులు నిందితులను గుంటూరు శారదా కాలనీకి చెందిన మిక్కిలి సందీప్, పఠాన్ మస్తాన్‌వలిగా గుర్తించారు. నిందితుల కదలికలపై నిఘా ఉంచి వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా తెనాలి రూరల్, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధితో పాటు అమరావతి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్లాది గ్రామంలోని ఇంట్లో బంగారు ఆభరణాలు, వెండి పట్టీలు, అమరావతిలో ఓ దుకాణంలో నగదు అపహరించుకెళ్లినట్లు ఒప్పుకొన్నారు. చెడు అలవాట్లకు బానిసలై చోరులుగా మారిన వీరిద్దరూ డిసెంబరులోనే జైలు నుంచి బయటకు వచ్చి వెంటనే నేరాలకు పాల్పడడం ప్రారంభించినట్లు సీఐ తెలిపారు. సందీప్ 28 కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చాడని, మస్తాన్ వలి 12 కేసుల్లో జైలుకెళ్లాడని చెప్పారు. నిందితుల నుంచి 8.50 గ్రాముల బంగారు ఆభరణాలు, 250 గ్రాముల వెండి వస్తువులు, రూ. 17 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పండుగ సందర్భంగా ఊరు వెళ్లే వారు ఎల్‌హెచ్‌ఎంఎస్ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, అలానే ప్రతి ఇంట్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదని సీఐ సూచించారు. సమావేశంలో రూరల్ ఎస్ఐ కె. ఆనంద్, సిబ్బంది ఉన్నారు.

భోగిమంటల్లో పీపీపీ జీఓ ప్రతుల దహనం

లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్): అఖిల భారత విద్యార్థి సమాఖ్య, యువజన సమాఖ్య గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వైద్య కళాశాలలో 'పీపీపీ' విధానాన్ని రద్దు చేయాలని, మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ, జీఓలను భోగిమంటల్లో వేసి దహనం చేశారు. గుంటూరు కొత్తపేట మల్లయ్య లింగం భవన్ సీపీఐ కార్యాలయం ఎదుట బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో భోగిమంటలలో జీఓ ప్రతులను దహనం చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తుందని మండిపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజుల్లో 107, 108 జీఓలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తవుతున్నప్పటికీ జీవోలను రద్దు చేయకపోగా 100 శాతం వైద్య విద్యను పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంగాల చైతన్య, షేక్ వలి మాట్లాడుతూ.. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిద్ర వీడి ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు విడుదల చేసి, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కల్పించి, ప్రతి జనవరిలో విడుదల చేస్తామన్న జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థి నాయకులు యశ్వంత్ రమువీర్, అమర్నాథ్, చల్లా మరియదాసు, అజయ్, సాయి గణేష్, జోస్ మాథ్యూస్, సులేమాన్, శౌధర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | అసెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్.అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
{RULE 8(1) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002}

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ & ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత/తనఖాదారు: శ్రీ లక్ష్మీ గణేష్ ట్రేడర్స్**, డి.నెం.278/1, ... 2వ అంతస్తు, ... గుంటూరు. **శ్రీమతి రాపూరి ...**, 1-28, లింగారావుపాలెం, యడ్లపాడు మండలం, నాదెండ్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522233. **శ్రీ లక్ష్మీ గణేష్ ట్రేడర్స్**, డి.నెం.1/26, లింగారావుపాలెం, యడ్లపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522233. **హామీదారులు: శ్రీ రాపూరి నాగేశ్వరరావు**, తండ్రి: రాపూరి కోటయ్య, 1-38, ..., లింగారావుపాలెం, యడ్లపాడు మండలం, నాదెండ్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522234 వారు **30-09-2025 తేదీనాటికి చెల్లించవలసిన బకాయిమొత్తం రూ.32,12,288.77 (అక్షరాల ముప్పై రెండు లక్షల పన్నెండు వేల రెండు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మరియు డెబ్బై ఏడు పైసలు మాత్రమే)** మరియు వడ్డీ మరియు ఛార్జీలు చెల్లించవలసినదిగా సదరు నోటీసు తేదీనుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.10.10.2025న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **12 జనవరి 2026 తేదీన** దిగువ పేర్కొన్న **ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని** ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయిమొత్తం రూ.32,86,350.15 (అక్షరాల ముప్పై రెండు లక్షల ఎనభై ఆరు వేల మూడు వందల యాభై రూపాయలు మరియు పదిహేను పైసలు మాత్రమే)** మరియు వడ్డీ మరియు ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుండురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రేషన్, యడ్లపాడు మండలం, లింగారావుపాలెం, II/ఎ.మైదవోలు గ్రామము, సర్వే నెం.46, లింగారావుపాలెం గ్రామపంచాయతీ, డోర్ నెం.1-38 నందు **శ్రీ రాపూరి నాగేశ్వరరావు** పేరుపగల 190 చ॥గ॥లకు సమానమైన 158.86 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము మరియు భవనమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: **తూర్పు:** బజారు; **దక్షిణం:** గల్లీ బజారు; **పడమర:** సంబారి ఏశ్వేశ్వరరావుకు చెందిన స్థలము; **ఉత్తరం:** రాపూరి వీరయ్యకు చెందిన స్థలము.

తేది : 12-01-2026 | ప్రదేశము : విజయవాడ | సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | అసెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్.అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
{RULE 8(1) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002}

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ & ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత/తనఖాదారు: శ్రీ తోట సుబ్బారావు, తండ్రి: పరమేశ్వరరావు**, డి.నెం.4-91, పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, **శ్రీమతి తోట రాజేశ్వరి, భర్త: తోట సుబ్బారావు**, డి.నెం.4-91, పండరీపురం, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా-522616 వారు **30-09-2025 తేదీనాటికి చెల్లించవలసిన బకాయిమొత్తం రూ.68,00,945.51 (అక్షరాల అరవై ఎనిమిది లక్షల తొమ్మిది వందల నలభై ఐదు రూపాయలు మరియు యాభై ఒకటి పైసలు మాత్రమే)** మరియు వడ్డీ మరియు ఛార్జీలు చెల్లించవలసినదిగా సదరు నోటీసు తేదీనుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.15.10.2025న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **12 జనవరి 2026 తేదీన** దిగువ పేర్కొన్న **ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని** ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయిమొత్తం రూ.69,06,778.96 (అక్షరాల అరవై తొమ్మిది లక్షల ఆరు వేల ఏడు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మరియు తొంభై ఆరు పైసలు మాత్రమే)** మరియు వడ్డీ మరియు ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుండురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రేషన్, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామపంచాయతీ, గణపవరం గ్రామము, సర్వే నెం.487/1, సమీప డోర్ నెం.9-160/1 నందు **శ్రీ తోట సుబ్బారావు** పేరునగల స్థలము మరియు భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** మేకపోతుల కోటేశ్వరరావు యొక్క స్థలము-44.00 అ॥; **దక్షిణం:** 16 అ॥ వెడల్పుగల బజారు-34.8 అ॥; **పడమర:** కొత్తకోట లక్ష్మీ శేషు యొక్క స్థలము-44.00 అ॥; **ఉత్తరం:** సంక రమణ యొక్క స్థలము-34.80 అ॥.

తేది : 12-01-2026 | ప్రదేశము : విజయవాడ | సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | అసెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్.అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
{RULE 8(1) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002}

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ & ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం. 54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత/తనఖాదారు: M/s. జెయస్ఆర్ షాపింగ్ మాల్**, షాప్ నెం.28-279, మార్కెట్ సెంటర్, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616. **శ్రీమతి జంజనం పద్మావతి (పార్టనర్), తండ్రి: శ్రీనివాసరావు**, డి.నెం.2-1000, మార్కండేయ నగర్, చిలకలూరిపేట-522616, **శ్రీ జంజనం వేణు (హామీదారు), తండ్రి: శివ నాగేశ్వరరావు**, డి.నెం.2-997, 1వ లైను, రామాలయం టెంపుల్ దగ్గర, మార్కండేయ నగర్, చిలకలూరిపేట-522616, **శ్రీ జంజనం యువ కృష్ణ (పార్టనర్), తండ్రి: శ్రీనివాసరావు**, డి.నెం.2-998, మార్కండేయ నగర్, చిలకలూరిపేట-522616, **శ్రీ షేక్ వజీర్ (హామీదారు), తండ్రి: అబ్దుల్ గఫార్**, డి.నెం.2-1016, 1వ లైను, రామాలయం టెంపుల్ దగ్గర, మార్కండేయ నగర్, చిలకలూరిపేట-522616 వారు **30-09-2025 తేదీనాటికి చెల్లించవలసిన బకాయిమొత్తం రూ.92,13,537.16 (అక్షరాల తొంభై రెండు లక్షల పదమూడు వేల ఐదు వందల ముప్పై ఏడు రూపాయలు మరియు పదహారు పైసలు మాత్రమే)** మరియు వడ్డీ మరియు ఛార్జీలు చెల్లించవలసినదిగా సదరు నోటీసు తేదీనుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.14.10.2025న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత బకాయిసొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **12 జనవరి 2026 తేదీన** దిగువ పేర్కొన్న **ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని** ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయిమొత్తం రూ.93,91,686.68 (అక్షరాల తొంభై మూడు లక్షల తొంభై ఒక్క వేల ఆరు వందల ఎనభై ఆరు రూపాయలు మరియు అరవై ఎనిమిది పైసలు మాత్రమే)** మరియు వడ్డీ మరియు ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుండురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఆస్తి-1: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, పురుషోత్తమపట్నం గ్రామము, 2వ బ్లాక్, పాత డోర్ నెం.2-644 కు సమీపంలో, కొత్త డోర్ నెం.2-1016, యస్.నెం.167 నందు మొత్తం ఎకరా 5.91 సెంట్ల విస్తీర్ణములో శ్రీ షేక్ వజీర్ పేరునగల 97 చ॥గ॥లకు సమానమైన 81.10 చ॥మీ॥ విస్తీర్ణముగల ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** మేగావత్తు బాలనాయక్ యొక్క స్థలము-22.90 అ॥; **దక్షిణం:** షేక్ వజీర్ యొక్క స్థలము (క్లెమెంట్)-38.11 అ॥; **పడమర:** మునిసిపల్ బజారు-22.9 అ॥; **ఉత్తరం:** కేతావతి లక్ష్మీనాయక్ యొక్క ఇంటి గోడ-37.8 అ॥. ఈ పై హద్దుల మధ్యలోని **97 చ॥గ॥ లేదా 81.10 చ॥మీ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలము.**

ఆస్తి-2: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, పురుషోత్తమపట్నం గ్రామము, చిలకలూరిపేట మునిసిపాలిటీ, డోర్ నెం.2-1054 కు సమీపంలో, 2వ బ్లాక్, యస్.నెం.197/2 నందు శ్రీ జంజనం వేణు పేరునగల 162 చ॥గ॥లకు సమానమైన 135.36 చ॥మీ॥ విస్తీర్ణముగల ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** మండలనేని సత్యవతి యొక్క స్థలము-54.0 అ॥; **దక్షిణం:** 33 అ॥ వెడల్పుగల బజారు-27.00 అ॥; **పడమర:** ప్లాట్ నెం.55-55.00 అ॥; **ఉత్తరం:** ప్లాట్ నెం.54 (ఎగ్రిమెంట్ స్థలము)-27.00 అ॥. ఈ పై హద్దుల మధ్యలోని **162 చ॥గ॥ లేదా 135.36 చ॥మీ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలము.**

ఆస్తి-3: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, పురుషోత్తమపట్నం గ్రామము, డోర్ నెం.2-1003 కు సమీపంలో, 2వ బ్లాక్, యస్.నెం.167 నందు ఎకరా 5.91 సెంట్లలో శ్రీ జంజనం వేణు పేరునగల 133.1 చ॥గ॥లు లేదా సమానమైన 111.28 చ॥మీ॥ విస్తీర్ణముగల ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి, దీనికి హద్దులు: **తూర్పు:** తాటి శివపార్వతి యొక్క స్థలము; **దక్షిణం:** బజారు; **పడమర:** మద్దాలి ఇందిరా దేవి యొక్క స్థలము; **ఉత్తరం:** మద్దాలి ఇందిరా దేవి యొక్క స్థలము. ఈ పై హద్దుల మధ్యలోని **131.1 చ॥గ॥ లేదా 111.28 చ॥మీ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలము.**

తేది : 12-01-2026 | ప్రదేశము : విజయవాడ | సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బ్యాంక్ ఆఫ్ బరోడా | Bank of Baroda
లక్ష్మీపురం బ్రాంచి
డోర్ నెం. 5-87-5, లక్ష్మీపురం మెయిన్ రోడ్, గుంటూరు, ఏపీ. ఇండియా. పిన్-522007, ఫోన్: 0863-2272003 & 0863-2272001.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(1) తో

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, లక్ష్మీపురం బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: మెస్సర్స్ మీనాక్షి ఎక్స్‌పోర్ట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమాని: శ్రీ పాలపై హరి కృష్ణ, రిజిస్టర్డ్ ఆఫీస్ & నివాస చిరునామా: డోర్ నెం. 5-76-4-ఏ/1, మొదటి అంతస్తు, 4వ లైన్, పండరీపురం, గుంటూరు, ఏపీ-522007. ఫ్యాక్టరీ/గోదాం చిరునామా: మెస్సర్స్ మీనాక్షి ఎక్స్‌పోర్ట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమాని: శ్రీ పాలపై హరి కృష్ణ, కేరాఫ్: డోర్ నెం. 19-8-94, సూర్య దేవర ఎస్టేట్ 3వ గేట్‌లోని మొదటి గోదాం, ఏటుకూరు రోడ్డు, గుంటూరు, ఏపీ-522017. మరొక చిరునామా: మెస్సర్స్ మీనాక్షి ఎక్స్‌పోర్ట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమాని: శ్రీ పాలపై హరి కృష్ణ, కేరాఫ్: డోర్ నెం. 5-107, ముప్పవారి పాలెం, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా, ఏపీ-523226. మరొక చిరునామా: మెస్సర్స్ మీనాక్షి ఎక్స్‌పోర్ట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమాని శ్రీ పాలపై హరి కృష్ణ, కేరాఫ్: డోర్ నెం. 5-121, ... గ్రామం, ... మండలం, గుంటూరు జిల్లా, ఏపీ-522414. మరియు ఇప్పటి కూడా: మెస్సర్స్ మీనాక్షి ఎక్స్‌పోర్ట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమాని శ్రీ పాలపై హరి కృష్ణ, కేరాఫ్ డోర్ నెం. 1-643, ..., గుంటూరు, ఏపీ-522409. మరియు హామీదారు: శ్రీమతి పాలపై ప్రసన్న లక్ష్మి, భర్త: లేట్ శ్రీ శ్రీనివాసరావు, ఐడి/సి: డోర్ నెం. 5-76-4-ఏ/1, 4వ లైన్, పండరీపురం, గుంటూరు, ఏపీ-522002 వారు డి.11.10.2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.4,92,59,070.89** (అక్షరాలా నాలుగు కోట్ల తొంభై రెండు లక్షల యాభై తొమ్మిది వేల డెబ్బై రూపాయలు ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే) + **12.10.2025** నుండి విధింపని వడ్డీ + ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది 18-10-2025న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది మరియు సదరునోటీసు **తేదీ 11.11.2025** నాడు పత్రికా ప్రకటన జారీ చేయబడినది.

ఋణగ్రహీతలు/హామీదారు/ తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 4 ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము **తేది: 13-01-2026** దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనది. ప్రత్యేకముగా ఋణగ్రహీతలు / తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా డి. **11.10.2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.4,92,59,070.89** (అక్షరాలా నాలుగు కోట్ల తొంభై రెండు లక్షల యాభై తొమ్మిది వేల డెబ్బై రూపాయలు ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే) + **12-10-2025** నుండి విధింపని వడ్డీ + ఇతర ఖర్చులు, బ్యాంక్ ఛార్జీలు బ్యాంక్ ఆఫ్ బరోడా, లక్ష్మీపురం బ్రాంచి వారు ఛార్జీలకు లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు, తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించు కోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించవలసినదిగా శ్రద్ధ కోరడమైనది.

స్థిరాస్తి వివరములు

(గుంటూరు ఎస్.ఆర్.ఓ వద్ద రిజిస్టర్ చేయబడిన తేదీ 16.11.2020 నాటి సేల్ డీడ్ నెం. 7524/2020 ప్రకారం)

గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, పండరీపురం, 4వ లైన్ ఏరియా, మున్సిపల్ పాత వార్డు నెం. 8, కొత్త వార్డు నెం. 9, బ్లాక్ నెం. 1, టి.ఎస్.నెం. 22/3, మున్సిపల్ డోర్ నెం. 5-76-4/ఏ, పాత అసెస్‌మెంట్ నెం. 4414/ఏ, కొత్త అసెస్‌మెంట్ నెం. 1021015930 లో గల మొత్తం స్థలం మరియు భవనం 500 చదరపు గజాలు లేదా 418.05 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న గ్రౌండ్, మొదటి, రెండవ మరియు మూడవ అంతస్తుల బిల్డింగ్ దానికి హద్దులు: తూర్పు: ఆదిపల్లి ... శాస్త్రి గారికి చెందిన ఆస్తి - 49'.09"; దక్షిణం: వాళ్ల ధనలక్ష్మి సంధ్యా కుమారి కాంపౌండ్ వాల్ - 91'.06"; పడమర: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు - 49'.0"; ఉత్తరం: కూరాకుల ముత్యాల నాయుడు మరియు ఇతరులకు చెందిన ఆస్తి - 91'.0". ఈ హద్దుల మధ్య ఉన్న 500 చదరపు గజాలు లేదా 418.05 చదరపు మీటర్ల స్థలం మరియు కరెంట్ సర్వీస్ కనెక్షన్ నెం.లు. 088442, 088802, 088803, 088804, 088805, 088806 మరియు 088807లతో కూడిన గ్రౌండ్, మొదటి, రెండవ అంతస్తుల అరసీసి భవనం మరియు దాని అన్ని అనుబంధాలు, దీనితో పాటు ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో నిర్మించబడే అన్ని భవనాలు, నిర్మాణాలు మరియు కూడాలు దీనికి వర్తిస్తాయి.

CERSAI ID/S: 400069548516 & 400069561929

తేది: 13.01.2026 | ప్రదేశము : గుంటూరు | అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ ఏపి-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తులు అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 09.02.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 09.02.2026, మ॥ 2.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 09.02.2026, మ॥ 12.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 09.02.2026, మ॥ 12.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

క్ర. నెం	ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయడమైనవి)	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ లక్ష్మీ నారాయణ కాటన్ మిల్స్ (ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రైటర్ శ్రీమతి జి. సుధారాణి తేది 12.01.2026 నాటికి బకాయి మొత్తం: రూ. 5,46,12,122.56/- + వడ్డీ + ఇతర ఖర్చులు.	గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, నడింపాలెం గ్రామం & పంచాయితీ, సుప్రియ ఎన్‌క్లేవ్, డి.నెంలు. 2/సి1, 2/సి2, 11/ఎ2, 11/ఎ3, 11/ఎ4, 11/బి3 & 11/బి4, డాక్యుమెంట్ నెం. 99/2014 ప్రకారం శ్రీమతి జి. సుధారాణి పేరునగల 760 చ॥గ॥లు (ఐటమ్-1: 320 చ॥గ॥లు + ఐటమ్-2: 220 చ॥గ॥లు + ఐటమ్-3: 220 చ॥గ॥లు) విస్తీర్ణం కలిగిన ఒపెన్ ప్లాట్ నెంలు. 23,24 & 32. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 22,13,000/-	రూ. 2,22,000/-

ఆస్తి తనిఖీ తేది & సమయం: 06.02.2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695.
* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది.
బిడ్డర్లు తమ ఆఫర్లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet). వెబ్‌పోర్టల్ https://baanknet.com/eauction-psb హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051. ఇ-మెయిల్: support.baanknet@psballiance.com
తేది: 12.01.2026, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE
● గుంటూరు బుడంపాడులో 1074Sft 2BHK న్యూ ఫ్లాట్ 42ల & 1000Sft న్యూ ఫ్లాట్ 28ల & కంతేరు CRDA గ 23వేలు స్థలాలు రిజిస్ట్రేషన్ 9866906009
● గుంటూరు - నల్లపాడుల్లో 4ల్లక్షల రహదారి ప్రక్కన... ... 7895539879, 9644777888
FLAT FOR SALE
● సంపత్‌నగర్‌లో ... 2BHK ఫ్లాట్స్ ... 9849651331, 7989658788
PLOT FOR SALE
● అతి తక్కువ ధరకే గుంటూరు జిల్లా అంగలకుదురులో ... 9515520741
● గుంటూరు సిటీలో రెసిడెన్షియల్ ఫ్లాట్స్ ... 9618889846
● గుంటూరు బంపర్ ఆఫర్! ... 8886899212, 9398875236

SERVICES
GOLD FINANCE
● బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టు ఉన్నచో ... 81422 92071
● Best Money Gold ... 9150011538, 9750497504
WANTED
● లేడీ టెలికాల్లర్స్ కావలెను ... 9948139660, 9949930649
● శ్రీ కన్సల్టెంట్ ప్లేస్‌మెంట్ సర్వీస్ ... 9133444785 / 89
● తెనాలిలోని ... 9121819627, 9700100385
● శ్రీ శాంతి హోమ్ కేర్ ... 7995123705, 7893145549

ఏదైనా ఇండియా ... (Exp/Fresher) ... 9063111817, 9908266391
... 8520001558

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ఎడిషన్ రూ. 475/- మాత్రమే ...
7075167663
7075167541

క్లుప్తంగా

నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

దొంతిరెడ్డి వేమారెడ్డి, మురుగుడు హనుమంతరావు

మంగళగిరి టౌన్: మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావు, వైఎస్సార్‌సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డిలు బుధ వారం ఒక ప్రకటనలో సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి నవకాంతులు నింపాలని ఆకాంక్షించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

ఫిరంగిపురం: మండలంలోని పలు గ్రామాల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలేరమ్మ గుడి వద్ద శ్రీకృష్ణదేవ రాయ కాపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో సుమారు 45 మంది మహిళలు పాల్గొన్నారు. 113 తాళ్లూరు గ్రామంలో వేణుగోపాలస్వామి ఆలయం వద్ద పోటీల్లో 38 మంది మహిళలు పాలుపంచుకున్నారు. విజేతల వివరాలు గురువారం వెల్లడిస్తామని నిర్వాహకులు తెలిపారు.

సీపీఎం నేతకు నివాళి

తాడేపల్లి రూరల్ : సీపీఎం నాయకుడు, ఉండవల్లి ఉప సర్పంచ్ దొప్పలపూడి దాసు (87) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ నాయకులు బుధవారం ఉండవల్లిలోని ఆయన నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దాసు గతంలో ఉండవల్లి ఉప సర్పంచ్‌గా, వ్యవసాయ కార్మిక సంఘం మంగళగిరి డివిజన్, ఉమ్మడి గుంటూరు జిల్లా నేతగా పనిచేశారని అన్నారు. నివాళులర్పించిన వారిలో నాయకులు వై.నేతాజీ, ఎం.రవి, జొన్న శివశంకరరావు, ఈమని రామారావు, సంకురు ఇమ్మానియేలు, వల్లభాపురం వెంకటేశ్వరరావు, సుందరరావు, రాఘవయ్య, రామకృష్ణ, కంచర్ల శేషయ్య, దొంతిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

కార్మికులకు బకాయిలను చెల్లించాలి

తాడేపల్లి రూరల్: ఎసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు బకాయిలను యాజమాన్యం వెంటనే చెల్లించాలని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ అన్నారు. బుధవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షాశిబిరాన్ని నాయకులు గురవయ్య, సుభాని, తుపాకుల నాగేశ్వరరావు, విజయశ్రీలతో స్టీవెన్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు గత 407 రోజులుగా దీక్షలు నిర్వహిస్తున్నారని, పండుగను జరుపుకునే పరిస్థితుల్లో కూడా లేరని అన్నారు. సుదీర్ఘ కాలం యాజమాన్యం నిర్లక్ష్యానికి కార్మికులు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. దీక్షలో నవనీతమ్మ, రమణమ్మ, లక్ష్మమ్మ, శారద, కాసమ్మ కూర్చున్నారు. పిచ్చయ్య, ఆశీర్వాదం, యహోషువా, దేవ, హగ్గయ్య, శారమ్మ, నాగమల్లేశ్వరి, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా జ్యోతి దర్శనం

దుగ్గిరాల: శ్రీమణికంఠ అయ్యప్ప దేవాలయంలో కర్పూర జ్యోతి దర్శన కార్యక్రమం కనుల పండువగా నిర్వహించారు. ఏటా శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో మకరజ్యోతి దర్శనం సమయంలోనే ఇక్కడ జ్యోతి వెలిగిస్తారు. ఈ నేపథ్యంలో బుధవారం దుగ్గిరాలలో కర్పూర జ్యోతి దర్శన అవకాశం భక్తులకు కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గాంధీ పార్కులో క్యాంటీన్ నిర్వాహకులకు నోటీసులు

నెహ్రూనగర్: గాంధీ పార్కులో క్యాంటీన్ నిర్వాహకులు కార్పొరేషన్ అధికారులు బుధవారం నోటీసులు ఇచ్చారు. అధిక రేట్లకు తినుబండారాలు, వాటర్ బాటిల్ అమ్మడం, క్యాంటీన్ పక్కనే ప్రత్యేకంగా పొయ్యి ఏర్పాటు చేసి వంటకాలు చేసి అమ్ముకాలు జరపడంతో పాటు అనధికారికంగా పార్కు ముందు వాహనాలు నిలిపి పార్కు ఫీజు వసూలు చేయడంపై బుధవారం 'గాంధీ పార్కులో ఇష్టారాజ్యం' అంటూ 'సాక్షి'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన రెవెన్యూ సిబ్బంది క్యాంటీన్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. పొయ్యి పెట్టి వంటకాలు చేయరాదని సూచించారు.

ఊరూరా భోగి సందడి

- ఆకట్టుకున్న ముత్యాల ముగ్గులు
- సంక్రాంతి పండుగకు స్వాగతం

మంగళగిరి టిడ్కో గృహ సముదాయం వద్ద భోగి మంటలు

మంగళగిరి టౌన్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భోగి వేడుకలను మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. తొలిరోజైన భోగి పండుగను బుధవారం నియోజకవర్గ పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల మండలాల్లోని ప్రజలు కుటుంబాలతో, బంధుమిత్రులతో కలసి జరుపుకొన్నారు. గ్రామాల్లోని ప్రజలు తెల్లవారుజామునే భోగిమంటలు వేశారు. అనంతరం మంగళ స్నానాలు చేశారు. ఆయా ప్రాంతాల్లోని ఆలయాల్లో దైవదర్శనం చేసుకున్నారు. మరో వైపు మహిళలు వాకిళ్లలో అందమైన రంగవల్లులు తీర్చిదిద్దారు. సాయంత్రం చిన్నారులకు భోగి పళ్లు పోసి బొమ్మల కొలువు నిర్వహించారు. కుటుంబం భోగభాగ్యాలతో తులతూగాలని, ఆయురారోగ్యాలతో గడపాలని కోరుకుంటూ ప్రజలు భోగి పండుగను నిర్వహించుకున్నారు. భోగి మంటల చుట్టూ తిరుగుతూ యువకులు, మహిళలు నృత్యాలు చేశారు. మంగళగిరిలో వాడవాడలా సందడి వాతావరణం నెలకొంది. మంగళగిరి పట్టణ పరిధిలోని సీతారామ కోవెల సెంటర్, వీవర్స్ కాలనీ, పాత మంగళగిరి, టిడ్కో గృహ సముదాయాలు తదితర ప్రాంతాల్లో ప్రజలు భోగి మంటలు వేశారు.

చినకాకానిలో....

మంగళగిరి మండలం చినకాకాని షైన్ ఆనంద శరణాలయంలో బాలబాలికలు భోగిపండుగను ఆనందోత్సాహాలతో జరుపుకొన్నారు. శరణాలయం ఎదుట బుధవారం తెల్లవారుజామున భోగి మంటలు వేసి కేరింతలు కొట్టారు. తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా చెరుకు గడలు, పొంగలి కుండలను ప్రత్యేకంగా అలంకరించారు. కార్యక్రమంలో శరణాలయ నిర్వాహకులు సంధ్యారాణి, షైన్ ఫౌండేషన్ చైర్మన్ నాయక్‌లు పండుగ విశిష్టతను చిన్నారులకు వివరించారు.

పాత మంగళగిరిలో భోగి మంటల వద్ద చిన్నారులు

వేడుకల్లో ప్రజాప్రతినిధులు

దుగ్గిరాల: భోగి వేడుకల సందర్భంగా అంగన్వాడీ చిన్నారులను భోగి పండ్లు వేసి ప్రజాప్రతినిధులు ఆశీర్వదించారు. బుధవారం దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామంలో ప్రజాప్రతినిధులు, నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ఈ వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ షేక్ జబీన్ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి ప్రతిబింబించేలా వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలువూరు మాణిక్యం, పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కోలాటం

దుగ్గిరాల: దుగ్గిరాల రైలుపేటలో సంక్రాంతి సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. బుధవారం బోసుబొమ్మ విగ్రహం వద్ద యువత, చిన్నారులు ఉత్సాహంగా భోగి మంటలు వేశారు. వాటి చుట్టూ సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు కోలాటం ఆడారు. నృత్యాలు చేశారు. అలంకరించిన ఎద్దుల బండ్లు, హరిదాసుల కీర్తనల మధ్య శివాలయం సెంటరు మీదుగా బంగ్లాలోని క్రీడా ప్రాంగణానికి చేరుకున్నారు. ఊరేగింపు ఆకట్టుకుంది. దోస్త్ సభ్యులు, ప్రజలు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

చినకాకాని షైన్ ఆనంద శరణాలయంలో భోగి వేడుకలలో చిన్నారులు

జీవో ప్రతులు దహనం

ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేస్తున్న సీపీఐ నాయకులు

మంగళగిరి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..

మంగళగిరి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం పీపీపీ విధానంతో ప్రభుత్వ వైద్యకళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు తీసుకువచ్చిన జీవో ప్రతులను సీపీఐ నాయకులు బుధవారం భోగి మంటల్లో వేసి దహనం చేయడం ద్వారా నిరసన వ్యక్తం చేశారు. భోగి పండుగను పురస్కరించుకుని మంగళగిరి పట్టణం ద్వారకానగర్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వమే భవనాలను నిర్మించాలని, వైద్యకళాశాలలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. నాయకులు చిన్ని తిరుపతయ్య, శివాజీ, సత్యనారాయణ, హరికృష్ణ, ఆకురాతి శ్రీనివాసరావు, నందం బ్రహ్మేశ్వరరావు, జాలాది జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి టౌన్: మంగళగిరి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భోగి పండుగ సందర్భంగా బుధవారం జీవో నెం. 77 ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. నాయకులు అఖిల్, డేవిడ్, శశి, రత్న తదితరులు పాల్గొన్నారు. మంగళగిరి మండలం యర్రబాలెం గ్రామంలో సీఐటీయూ నాయకులు కార్మికులతో కలసి కార్మిక చట్టాలు, వీబీ జీ రామ్ జీ పథకం చట్ట ప్రతులను భోగి మంటల్లో వేసి దహనం చేశారు. నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల: సీపీఎం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు ఆధ్వర్యంలో బుధవారం దుగ్గిరాల మండలం తుమ్మపూడి గ్రామంలో వీబీ జీ రామ్ జీ జీవో ప్రతులను భోగి మంటల్లో దహనం చేశారు. కార్యక్రమంలో వై. బ్రహ్మేశ్వర రావు, సీహెచ్ నరేంద్ర, శ్రీకాంత్, బుల్లోడు, ఎం.దుర్గ, చక్రపాణి, సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు.

తాడికొండ: లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ రాజధాని నేత ఎం.రవి డిమాండ్ చేశారు. పలు గ్రామాలలో బుధవారం భోగి మంటల్లో లేబర్ కోడ్ చట్టం, వీబీ జీ రామ్ జీ చట్ట ప్రతులను మున్సిపల్, పారిశుద్ధ్య కార్మికులు ఆయన ఆధ్వర్యంలో దహనం చేశారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

దుగ్గిరాల: రెండు రోజులుగా నిర్వహిస్తున్న పలు క్రీడా పోటీలలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారని హెచ్‌ఎం ఎస్ శోభాదేవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని దుగ్గిరాలనందు డాక్టర్ కేఆర్‌ఎం డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో సంక్రాంతి క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నారు. హెచ్‌ఎం మాట్లాడుతూ పాఠశాలకు చెందిన విద్యార్థినులు కబడ్డీలో ప్రథమ స్థానం, మేఘన రంగోలిలో ద్వితీయ స్థానం, సీనియర్ స్లో సైక్లింగ్‌లో ద్వితీయ స్థానం, సీనియర్ డ్రాయింగ్‌లో తృతీయ స్థానం పొంది బహుమతులు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. జి.విష్ణుప్రియ డ్రాయింగ్‌లో ప్రథమ స్థానం, కె.తనూజ జూనియర్‌లో ప్రథమ స్థానం, ఎ.వైష్ణవి జూనియర్ రన్నింగ్‌లో ప్రథమ స్థానం, కె.భాను స్లో సైక్లింగ్‌లో ద్వితీయ స్థానం సాధించారని పేర్కొన్నారు.

అమ్మవారి చీరల వేలం



మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణంలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం భక్తులు సమర్పించిన చీరలకు ఆలయ అధికారులు బహిరంగ వేలం వేశారు. ఉదయం 9 గంటలకు మొదలైన ఈ వేలంలో సుమారు 250మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. 146 చీరలు విక్రయించగా రూ. 25,800 ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి కె. సునీల్‌కుమార్ తెలిపారు. గురువారం కూడా వేలం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

వైభవంగా మకర జ్యోతి దర్శనం

నగరంపాలెం: స్థానిక ఏలూరుబజార్ కోదండ రామ మందిరం వద్ద శ్రీవాసవి మణికంఠ సేవా భక్తులు బృందం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం అయ్యప్పస్వామి మకర జ్యోతి వైభవంగా నిర్వహించారు. బృందం కోశాధికారి నాళం శివప్రసాద్ జ్యోతి వెలిగించారు. భక్తులు, వ్యాపారస్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని, మకరజ్యోతిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో సభ్యులు పాదర్తి ఉమామహేశ్వర రావు, సురేష్, జుజ్జూరు శ్రీనివాసరావు, ఎల్ఐసీ రవి, ఓంప్రకాష్, దేవతీ శివకుమార్, పులిపాటి సుధాకర్ మూర్తి పాల్గొన్నారు.

మకరజ్యోతిని దర్శించుకుంటున్న నిర్వాహకులు, వ్యాపారస్తులు

అరండల్ పేట శివాలయంలో...

నగరంపాలెం: గుంటూరు అయ్యప్ప సేవా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం అరండల్‌పేట 4/4వ అడ్డరోడ్డులోని శివాలయంలో సిరిపురపు స్వరాజ్యలక్ష్మి మకర జ్యోతిని వెలిగించారు. శబరిమలైలోని అయ్యప్ప సన్నిధిలో జరిగే మకర విళ్లక్కు పర్వదినం సందర్భంగా మకరజ్యోతి దర్శనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం శ్రీధర్మశాస్త హోమం, పూర్ణాహుతి చేపట్టారు. సాయంత్రం స్వామి వారికి పలు ఆభరణాలతో విశేష అలంకరణ, వేద ఘోష నడుమ శాస్త్రోక్తంగా పూజాది కార్యక్రమాలు, డప్పు నాగేశ్వరావు ఆధ్వర్యంలో భజన నిర్వహించారు. కార్యక్రమంలో సిరిపురపు శ్రీధర్, ఆలయ ధర్మకర్త ఏకా ప్రసాద్, అర్చకులు కుందుర్తి సుబ్రహ్మణ్యం, కుందుర్తి భాస్కర్‌శర్మ, కుందుర్తి శ్రీనివాస్, మన్నవ రాధాకృష్ణ, డిఎస్.బాబు, సిరిపురపు అనీషా, . ధనేకుల మోహన్, దాలిపర్తి శారద పాల్గొన్నారు.

మకరజ్యోతిని వెలిగిస్తున్న స్వరాజ్యలక్ష్మి

సీఐటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

లక్ష్మీపురం: భవన నిర్మాణ కార్మిక సంఘం(సీఐటీయూ) క్యాలెండర్‌ను కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మి, యూడీసీ సుభాషిని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల కోసం క్యాలెండర్ రూపొందించడం సంతోషదాయకమని చెప్పారు. కార్యక్రమంలో ఏఎల్‌ఓ తిరుపతిరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఖాసిం వలి, దీవెనరావు, డి.కోటేశ్వరరావు, సీఐటీయూ గుంటూరు కన్వీనర్ ముత్యాలరావు, కో కన్వీనర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార వర్గాలకు అండగా ఐసీసీ



నగరంపాలెం: వ్యాపార వర్గాల సమస్యలను పరిష్కరించే దిశగా చాంబర్ ఆఫ్ కామర్స్ ఉంటుందని ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) గుంటూరు శాశ్వత అధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు అన్నారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన నగర రైస్ డీలర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం బుధవారం జిన్నాటవర్‌లోని ఐసీసీ కార్యాలయంలో ఆతుకూరి ఆంజనేయులను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. అధ్యక్షుడు కొప్పురావూరి లక్ష్మీశ్రీనివాస్, ఉపాధ్యక్షుడు వలివేటి శ్రీకాంత్, కార్యదర్శి ప్రసాద్, సంయుక్త కార్యదర్శి రాజేష్‌కుమార్‌జైన్, కోశాధికారి శిఖాకొల్లి జ్యోతివెంకటశ్రీనివాస్‌కుమార్ పాల్గొన్నారు.

కనుల పండువగా గోదా కల్యాణం

కల్యాణ వేడుక నిర్వహిస్తున్న అర్చకులు

ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణంలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో బుధవారం గోదాదేవి కల్యాణం కనుల పండువగా జరిగింది. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కల్యాణ మహోత్సవంలో 60 జంటలు పాల్గొన్నాయి. ఆలయ ప్రధాన అర్చకుడు మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో హాజరై ఉత్సవాన్ని తిలకించారు. ఆలయ ఈవో సునీల్‌కుమార్ భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

దుగ్గిరాలలో..

దుగ్గిరాల: దుగ్గిరాల గ్రామం రైలుపేట పసుపుయార్డు సమీపంలో వేంచేసియున్న శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో భోగి పర్వదినం సందర్భంగా గోదాదేవి కల్యాణం ఘనంగా నిర్వహించారు. అమర్తలూరి బెనర్జీ జశ్వంత్, దేవి వాసవి దంపతులు పాల్గొన్నారు. అర్చకుల ఆధ్వర్యంలో వైభవంగా క్రతువు నిర్వహించారు. గ్రామస్తులు పెద్దసంఖ్యలో మహోత్సవాన్ని తిలకించి, అమ్మవారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఏర్పాట్లను దేవస్థాన కమిటీ ప్రతినిధులు పర్యవేక్షించారు.

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నిబద్ధతతో ఎదిగిన 'అభినయ'

అతిథులను సన్మానిస్తున్న శ్రీనివాస్, బలరామకృష్ణ తదితరులు

ఫిరంగిపురం: నిబద్ధతతోనే అభినయ నాటక పరిషత్ ఎదుగుదల సాధ్యమయిందని నాటక పరిషత్ అధ్యక్షుడు వి.బలరామకృష్ణ అన్నారు. మండలంలోని పొనుగుపాడు గ్రామంలో పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి 20వ నాటక పోటీలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా బలరామకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమానికి హాజరైన పలువురు అతిథులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాటకపరిషత్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం సామాన్య విషయం కాదన్నారు. దీనికి శ్రీనివాస్ కృషి ఎనలేనిదని చెప్పారు. కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు. ఉత్తమ నాటిక, నటీనటుల వివరాలు వెల్లడించారు. ఉత్తమ ప్రదర్శనగా గోవాడ క్రియేషన్స్ (హైదరాబాద్) వారి అమ్మ చెక్కిన బొమ్మ, ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా సిరి మువ్వ కల్చరల్ (హైదరాబాద్) వారి గేమ్, ఉత్తమ నటుడుగా అమ్మ చెక్కిన బొమ్మలోని శశి పాత్రధారి భానుప్రకాష్, ఉత్తమ నటిగా అనసూయ పాత్రధారిణి జ్యోతిరాజ్ బాశెట్టి, ఉత్తమ రచనకు గాను అమ్మ చెక్కిన బొమ్మ రచయిత జ్యోతిరాజ్ బాశెట్టి, ఉత్తమ ప్రతినాయకుడిగా గేమ్ నాటికలోని సతీష్ పాత్రధారి సతీష్, ఉత్తమ హాస్యనటుడిగా కొత్త భూతంలోని పూజారి పాత్రధారి చలపతి, ఉత్తమ దర్శకుడిగా అమ్మ చెక్కిన బొమ్మ దర్శకుడు నాగరాజు, ఉత్తమ క్యారెక్టర్ నటుడిగా దీపం కింద చీకటి నాటికలోని పాత్రధారి వైబీ చౌదరి, ఉత్తమ లైటింగ్ కింద గేమ్ నాటికకుగాను సురభి జయవర్ధన్, ఉత్తమ రంగుల అలంకరణకు దీపం కింద చీకటి నాటికకుగాను భీమ్‌రావు, ఉత్తమ సహాయ నటిగా మంచి మనసులు నాటికలోని జానకి పాత్రధారిణి అమృతవర్షిణిలకు బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా ఎస్. నాగభూషణం, గద్దె వరప్రసాద్, ఎం. సత్యనారాయణ వ్యవహరించారు.

వైభవంగా గోదాదేవి పల్లకి ఉత్సవం

గోదాదేవిని పల్లకిలో ఊరేగిస్తున్న భక్తులు

కల్యాణోత్సవంలో పాల్గొన్న శ్రీ నరేంద్ర రామానుజ దాస స్వామి

తెనాలిటౌన్: స్థానిక అమరావతి కాలనీలోని శ్రీ గోదా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి బుధవారం శ్రీ గోదాదేవి అమ్మవారిని పల్లకిలో భక్తులు ఊరేగింపు ఉత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ మాట్లాడుతూ తిరుప్పావై సేవా కాలంలో గోదాదేవికి వివిధ రకాల మంగళకర ద్రవ్యాలతో సాంప్రదాయ బద్ధంగా ఒడిబియ్యం, భోగి పండ్లు కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు. ప్రతి ఏడాది ధనుర్మాస ఉత్సవాలు ఆలయంలో చేస్తున్నట్లు వివరించారు. దీనిలో భాగంగా భోగి పండుగ రోజున 10 సంవత్సరాలలోపు పిల్లలందరికీ భోగిపండ్లతో ఆశీర్వచనం చేసినట్లు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు గోదా రంగనాథ కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి భక్తులు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న గోదాదేవి గోశాలలో భోగి పండుగ రోజున ఆవు కోడెదూడకు జన్మనివ్వడంతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో దేవాభక్తునీ ఉమామహేశ్వరరావు, కిక్కురి చిన్న కృష్ణారెడ్డి, గడ్డి పాటి పుష్పకుమారి ,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రామానుజ దాసస్వామి ఆధ్వర్యంలో ..

తెనాలిటౌన్: పట్టణ వీఎస్ఆర్ కళాశాల రోడ్లో శ్రీ శరణాగతి గోష్ఠి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ నరేంద్ర రామానుజ దాస స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న 12వ ధనుర్మాస వ్రత మహోత్సవాలు నెల రోజులుగా అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా బుధవారం చివరి రోజున శ్రీ గోదారంగనాథుల కళ్యాణ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీ నరేంద్ర రామానుజ దాస స్వామి పాల్గొని కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణోత్సవాన్ని కన్నులారా వీక్షించారు. లోకం సుభిక్షంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన పాటించాలని శ్రీ నరేంద్ర రామానుజ దాస స్వామి సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు.

అంగలకుదురులో ..

రూరల్ మండలం అంగలకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మద్వి రాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో 1961లో నిర్మించబడిన స్వామి ఆలయంలో ఈరోజు భోగి పండుగను పురస్కరించుకొని గోదాదేవి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. గ్రామస్తుల సహకారంతో రెండవ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని కడియాల లక్ష్మి, తాటివాక వెంకటరమణ లింగినేని నాగ శిరోమణి ఆధ్వర్యంలో కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవస్థానంలో నిత్యం హోమము విశేష పూజలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రతినెల రెండవ సోమవారం అన్నదాన కార్యక్రమం మహిళలచే నిర్వహించబడుతుందని వివరించారు.కొల్లిపర గ్రామంలోని జనార్థన స్వామివారి దేవాలయంలో గోదాదేవి కల్యాణోత్సవం నిర్వహించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

తెలంగాణలో సంక్రాంతికి సజ్జరొట్టెలు చేస్తారు. నల్ల నువ్వుల పొడి కలిపిన కూర చేస్తారు. శీత గాలులు వీచే వేళ వచ్చే సంక్రాంతికి ఇలాంటి తగు జాగ్రత్తలు తీసుకుంటూనే పండుగ కళను ఆనందిస్తారు. తెలంగాణలో నాటి సంక్రాంతి వేడుకను గుర్తు చేసుకుంటున్నారు సుప్రసిద్ధ రచయిత్రి **పోల్కంపల్లి శాంతాదేవి**

ముగ్గులు మురిపాలు

పోల్కంపల్లి శాంతాదేవి

పంచాంగం ప్రకారం మనకు పన్నెండు రాశులు ఉన్నాయి. సూర్యుడు ధనుర్రాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించే రోజునే మకర సంక్రాంతిగా జరుపుకుంటాం. ఈ రోజు నుండి సూర్యుడు తన దిశను మార్చుకొని ఉత్తరం వైపు ప్రయాణం సాగిస్తాడు. దీన్ని ఉత్తరాయణ పుణ్యకాలం అంటారు. ఉత్తర ద్వారాలు తెరిచి ఉండే సమయమని పురాణాలు చెబుతున్నాయి.

సూర్యుడు పన్నెండు రాశులలో వరుసగా ప్రవేశిస్తూ పోగా మనకు పన్నెండు సంక్రాంతులు వస్తాయి. అయినా పుష్యమాసంలో, హేమంత ఋతువులో శీత గాలులు వీస్తూ మంచు కురిసే కాలంలో సూర్యుడు మకరరాశిలోకి మారగానే వచ్చే సంక్రాంతికే ప్రాధాన్యత నిచ్చి పండుగ జరుపుకోవడం జరుగుతుంది.

భారతీయ పండుగలకు ఎంతో విశిష్టత ఉంది. ప్రతిపండుగా ప్రకృతితో మమేకమౌతూ శాస్త్రీయతతో, ఆరోగ్యంతో ముడిపడి ఉన్నాయి. ఆంధ్రా వాళ్లకిది పెద్ద పండుగ. తెలంగాణాలో కూడా పెద్ద పండుగే కానీ కీడు పండుగ అంటారు. అందుకే గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టరు. వేప కొమ్మలు పెడతారు. కొత్త బట్టలు వేసుకోరు. అయితే తెలంగాణ అంతటా ఇలా ఉందనుకోను. ప్రాంతాలవారీగా తేడాలు ఉండొచ్చు. ఆ చిన్నప్పుడే కాదు పెద్దగయ్యాక కూడా మేము కొత్త బట్టలు వేసుకోలేదు. చుట్టుపక్కల వాళ్ళు వేసుకోగా చూడలేదు

భోగి రోజు ఆనాటికీ ఈ నాటికీ పిల్లల పాలిట యమగండం. సూర్యోదయానికి ముందే భోగి స్నానాలు అయిపోవాలట. దుప్పట్లలో ముడుచుకొని ముడుచుకొని వెచ్చగా పడుకున్న మా పిల్లల మీద దుప్పట్లు లాగేసి స్నానానికి లాక్కు పోయే వాళ్ళు. ఈ లోపల ముఖాలు కడిగించడం, ఒంటికి నువ్వుల నూనె మర్దనా చేసి సబ్బుకు బదులుగా నువ్వుల పిండితో ఒళ్ళు రుద్దేసి తలస్నానం కానిచ్చేయడం చలిలో శరీరానికి నువ్వులు వేడి తెప్పిస్తాయన్నమాట.

భోగి మరురోజు సంక్రాంతి పండుగ. ఆ రోజు స్పెషల్ పాలు పొంగించడం. పెద్దవాళ్ళు వెనకుండి ఇంటి ఆడపిల్లలతో చేయించే కార్యక్రమం. తులసికోట దగ్గర అలికి చక్కగా ముగ్గులేసి చుట్టూ ఇరవై ఒక్క గొబ్బెమ్మలు పెట్టి పసుపు దారంతో వాటి చుట్టూ అయిదు చుట్లు చుట్టి మధ్యలో ఆవు పిడకలు రాజేసే వాళ్ళం. పాలు పొంగించడానికి కుమ్మరి వాళ్ళు గంపల్లో గురుగులు తెచ్చేవాళ్ళు. జొన్నలో వడ్లో చాటల్లో తెచ్చి గంపలో పోసి జంట గురుగులు తీసుకునే వాళ్ళం. వాటిలో ఒకదానిలో పాలుపోసి నుగ్గుల మీద పెట్టే వాళ్ళం. అవి పొంగిన దిక్కులో బాగా పంటలు పండి సస్యశ్యామలమౌతుందట. పాలు పొంగడానికి ముందు మరి కొంత కార్యక్రమం వుంటుంది. ఆ పక్కన పీట మీద దేవుడి పటం పెట్టి దీపం వెలిగించే వాళ్ళం. ఇంకొక విచిత్రం ఒక చెక్క బొమ్మ, అద్దం నిలబెట్టే వాళ్ళం. పొంగిన పాలల్లో కడిగి పెట్టిన కొత్త బియ్యం సెనగ పప్పు వేసి ఉడికించి, బెల్లం కలిపి పాయసం చేసి పీట మీదున్న దేవుడి పటానికి చిక్కుడాకు మీద నైవేద్యం పెట్టి పిల్లలకు తలా కాస్త పెట్టి మిగిలింది తీసుకుపోయి ధాన్యం బస్తాలుండే గదిలో సంచుల వెనుక పెట్టి ''ఎలుక రాజులూ! మా పాయసం తిని మా బట్టలూ, మా ధాన్యం బస్తాలు కొట్టకండి. ధాన్యం పాడు చేయకండి'' అని మొక్కేవాళ్ళం.

ఇంటి ఆడపిల్లలు పాలు పొంగించడం వల్ల పాలకుండ లో పాలు పొంగినట్టుగానే తమ ఇంట సిరిసంపదలు వెల్లువెత్తుతాయని పెద్దవాళ్ళ నమ్మకం.

ఇదంతా ఆ రోజుల్లోనేనా ఇప్పుడు లేదా అంటే ఇప్పుడూ ఉంది. పరంపరగా వస్తూనే వుంటుంది అది.

సంక్రాంతి రోజు దానానికి ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది.

పట్టణాలలో చదువుల కోసమో, ఉద్యోగాల కోసమో వుంటున్న వాళ్ళు పండుగలకు పల్లె దారి పట్టడం మామూలు విషయం. పండుగలకు పట్టణాలు ఖాళీ అయిపోతుంటే పల్లెలు తిరిగి వచ్చిన బంధువులతో సందడితో కళ కళ లాడిపోతుంటాయి. ఇంటిగడపలో కాలు పెట్టీ పెట్టగానే నోరూరించే పిండి వంటల వాసనలు స్వాగతం చెబుతాయి. దొడ్లోకి వెళ్ళి కాళ్ళు కడుక్కుని వచ్చేసరికి పేట్లలో నువ్వుల కజ్జికాయలు, అరిసెలు, మురుకులు , అటుకులు తయారుగా వుంటాయి. సంక్రాంతి పండుగ ఆ నాలుగు రోజులు కోడి పందాలు, ఎద్దుల పందాలతో, భిక్షకు వచ్చే హరిదాసుల సంకీర్తనలతో, గంగిరెద్దుల నాడించేవాళ్ళ సన్నాయి పాటలతో, పిల్లలు ఉత్సాహంగా ఎగురవేసే గాలి పటాలతో,పేరంటాళ్ళ పట్టు చీరల రెప రెపలతో, ధాన్యం కోతలై సంచుల్లో ఇంటికి వస్తున్న ఎద్దుల బండ్లతో కోలాహలంగా సందడి సందడిగా తయారైన పల్లె పల్లెంతా పండగ ముగిసి ఎక్కడి వాళ్ళక్కడికి వెళ్ళిపోతుంటే దిగులు దిగులుగా నిశ్శబ్దమై పోతుంది.

అన్ని పండుగల కంటే సంక్రాంతి సందడి ఎక్కువ కదా!

తెల్లవారగానే వాకిట్లో అమ్మ వాళ్ల చేతుల్లో ప్రాణం పోసుకున్నట్టుగా రంగురంగులతో తీరు తీరుగా కనిపించే ముగ్గులు... వాటి మధ్య కొలువుతీరిన గొబ్బెమ్మలు (తెలంగాణాలో గొబ్బెమ్మలను గొంతెమ్మలంటాము.పేడను పెండ అంటాము.) చక్కగా పసుపు కుంకుమలద్దుకుని, తలమీద గరిక పోచ, చిక్కుడు పూలు అలంకరించుకుని, మృదువైన పూల రెక్కల మీద నాలుగు గొబ్బెమ్మలు, వాటి మధ్య పెద్ద గొబ్బెమ్మ, చిన్న గొబ్బెమ్మలు గోపికలైతే, పెద్ద గొబ్బెమ్మ కృష్ణుడట. గోపికలతో కృష్ణుడి రాసలీల దృశ్యం కళ్ళముందు కదులుతుంది కదా! ఇక్కడ మరొక విశేషం కూడా ఉంది. ఆవుపేడతోటే చిన్న గురిగిలాగా చేసి (చిట్టి కుండ) అందులో నవధాన్యాలు నింపి, సూర్యదేవుడికి ప్రతీక అయిన రేగుపండును పెడితే గాని ముగ్గుకు పూర్తి అందం రాదు. నవధాన్యాలలో నల్ల నువ్వులు తప్పక కలుపుతారు. ఆ గింజలను తినడానికి వచ్చే పక్షులు వాటితో మన కున్న అనుబంధాన్ని తెలియ జేస్తాయి. ఇక దేవుడి నైవేద్యంగా కొత్త బియ్యంతో సెనగపప్పు, బెల్లం కలిపి వండిన తియ్య పులగాన్ని పెడతారు.

మంగ్లీ

ఇప్పుడు తెలుగువారికి పండుగ రోజుల్లో పిండివంటలతో పాటు పాటలు కూడా వస్తున్నాయంటే ఆ ట్రెండ్‌కి సృష్టికర్త ఆమే. తెలుగు జానపద కళాకారులు యూ ట్యూబ్ వేదికగా సృష్టిస్తున్న నేటి సోలో సంచలనాలకు నిన్న నాంది పలికింది ఆమే. ఎక్కడో మారుమూల ప్రాంతంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఓ కుటుంబానికి చెందిన యువతి.. ఇప్పుడు కోట్లాది మంది తెలుగు లోగిళ్లలో నిత్యం కని-వినిపించే చిరపరిచిత స్వరంగా మారింది. **సత్యవతి చౌహాన్** అంటే తెలియని వారుంటారేమో గానీ **మంగ్లీ** అంటే తెలియని సంగీతాభిమానులుండరు. తెలుగువారి అచ్చమైన పండుగ సంక్రాంతి రోజున తెలుగు పాటల పండుగ మంగ్లీని పలకరించినప్పుడు ఆమె పంచుకున్న జీవితానుభవాల మాలిక ఇది... ఆ విశేషాలు... ఆమె మాటల్లోనే...

● పాటల ఫెస్టివల్

స్వరాల సంబురం

సంక్రాంతి అంటే ముగ్గుల పోటీలు, ఎడ్లపోటీలకు వెళుతుండే. నెల రోజుల ముందుగానే ముగ్గుల కోసం బాగా ప్రిపేరయేదాన్ని, చుక్కలు ప్రాక్టీస్ చేస్తుండేదాన్ని. తెల్లవారు ఝామునే లేచి చలిలో ముగ్గులు వేయడం ఎంత వెచ్చని జ్ఞాపకమో. పండుగ దుస్తుల్లో మెరిసిపోతూ అమ్మాయిలమందరం కలిసి వేప చెట్టుకు తాడు కట్టుకుని ఊయలు లూగేవాళ్లం. మా ఇళ్లలో ఈ పండుగకు పిండి వంటలు స్పెషల్... నువ్వులతో చేసే సిరిపిండి... ముగ్గులు, సద్దల స్వీట్... కజ్జికాయలు ఇవన్నీ బాగా ఎంజాయ్ చేస్తాం. పండుగలు అంటే అవి మన సంస్కృతీ సంప్రదాయాలకు పట్టుగొమ్మలు వాటిని ఆస్వాదించాలి.. ఆ జ్ఞాపకాలను తలచుకోవాలి అందరితో పంచుకోవాలి... అందుకే ఈ పండుగ పాటల ట్రెండ్‌కు నేనే శ్రీకారం చుట్టాను. సంక్రాంతి అంటే అర్థం పరమార్థం మొత్తం తెలిసేలా.. స్వర్గీయ కందికొండన్న రాసిన భోగి మంట భాగ్యం, వెచ్చనైన రాగంతో సంక్రాంతి పాటలు మొదలుపెట్టాను. ఆ పాటకు వచ్చిన ఆదరణతో ఆ తర్వాత కూడా పలు సంక్రాంతి పాటలు పాడాను. రంగుల పుట్టిల్లు, తెలుగు లోగిళ్లు. హేమంత మంచులో సూరీడు... పాటల్లో వాడ వాడలా సంక్రాంతి వేడుకలు భీమవరంలో పండుగ సందడి మొత్తం కనిపిస్తుంది.

పాట... మా సంస్కృతి

మాది ఒక బంజారా వ్యవసాయ కుటుంబం. పాటలు పాడటం మా బంజారా సంస్కృతి, జీవనంలో మమేకమై ఉంటుంది. ప్రకృతే మాకు పాటలు నేర్పిస్తుంది. మాలో చదువుకున్నవారికి తప్ప ఎవరికీ తెలుగు భాష సరిగా రాదు.

నాలోని గాయనిని మా నాన్న తర్వాత గుర్తించింది మా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఫాదర్ విన్సెంట్, బృందం.. ప్రతి గ్రామం నుంచి ఎవరెవరిలో ఏయే ప్రతిభ ఉంది... అనేది పరిశీలించి ప్రోత్సహించేవారు. ప్రత్యేక శిక్షణ ఇచ్చేవారు. అలా నన్ను కూడా వాళ్లే గుర్తించి పాటలు నేర్పించి తిరుపతిలోని ఎస్వీ మ్యూజిక్ కాలేజీలో జాయిన్ చేశారు. అప్పుడే సిటీ స్కూల్లో మ్యూజిక్ క్లాసులు, డ్యాన్స్ నేర్పితే డబ్బులు వస్తాయని మా సీనియర్స్ పిలవడంతో హైదరాబాద్‌కి 2013లో వచ్చాను. ఆ సమయంలోనే వి 6 చానల్‌లో పొలిటికల్ సెటైర్ ప్రోగ్రామ్ మాటకారి మంగ్లీతో నేను మొదటిసారిగా ప్రపంచానికి పరిచయం అయ్యాను. ఆ ప్రోగ్రామ్ లో అప్పుడప్పుడు పాటలు పాడి సింగర్‌గా తృప్తిపడేదాన్ని.

నా వేదిక యూట్యూబ్

క్లాసికల్ సంగీతం, క్లాసికల్ డ్యాన్స్ వచ్చి కూడా నేను యాంకర్ గా మిగిలిపోవడం బాధగా ఉండేది. పెద్ద మ్యూజిక్ డైరెక్టర్లని కలవడం ఎలాగో తెలీదు. ఆ సమయంలో యూ ట్యూబ్ అందుబాటులోకి వచ్చింది. ఇండిపెండెంట్ సింగర్‌గా 2017లో యూ ట్యూబ్ లో పోస్ట్ చేసిన 'రేలా.. రేలారే...' పాట సూపర్ హిట్ అయి యాంకర్ మంగ్లి సింగర్ మంగ్లిగా ప్రపంచానికి తెలిసింది. 'తెలంగాణలో పుట్టి.. పూల పల్లకి ఎక్కి..' బతుకమ్మ పాట కూడా దుమ్ము రేపింది. ఆ తర్వాత 'ఎండికొండలేలేటోడా... నర్స పెల్లె' ...ఇలా ఒక్కో పాట ఒక్కో మెట్టుగా మారి నా ఎదుగుదలకు నిచ్చెన వేశాయి. ఇక పండుగ పాటల ట్రెండ్‌కి ఊపునిస్తూ సాగిన ప్రతీ పాటా హిట్టే. కందికొండన్న రాసిన సమ్మక్క సారక్క సాంగ్ వింటే వేరే పుస్తకాలు కూడా చదవనక్కర్లేదు. ఆ తర్వాత సినిమా అవకాశాలు వచ్చాయి. శైలజా రెడ్డి అల్లుడు, జార్జి రెడ్డి సినిమాలలో పాడాను. ఇక రాములో రాములా... పాట నన్ను నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లింది. ఆ తర్వాత సారంగ దరియా.. రా రా రక్కమ్మ... ఇలా ఒకటొకటిగా నా హిట్ ఖాతాలో పడుతూ నన్ను నిలబెట్టాయి.

సింగర్... ఆల్‌రౌండర్...

శివుని పాటలు ప్రతియేటా చేయాలని.. చేస్తూ వస్తున్నా. కేదార్ నాద్‌లో డంగురు డంగురు శివ సాంగ్, తెలుగు, కన్నడ, తమిళ్, హిందీలో చేశాం. వంద మిలియన్లకు పైగా వ్యూస్ వచ్చాయి. కాశీలో 'సాధు జంగమ..' పాటను చిత్రీకరించాం. ఈషా ఫౌండేషన్ వాళ్ల ఆహ్వానం మేరకు 2022లో ఆ వేదిక మీద తొలిసారి పాడాను. ఆధ్యాత్మిక గీతాలతోనే పుట్టి పెరిగినా, ఎదిగినా.. ఏదో ఒక శైలికి పరిమితం కాకుండా అన్ని రకాల పాటలూ పాడాలనేది నా లక్ష్యం. గ్రామీణంలో ఉన్న జానపదాన్ని గ్లోబల్ వైజ్‌గా తీసుకెళ్లాను. సంగీత దిగ్గజాలు సలీం సులేమాన్, విజయ్ ప్రకాశ్, ఉషా ఉతప్, సుధా రఘునాథన్, ఎ.ఆర్.రెహ్మాన్ తో కలిసి పనిచేశాను. ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ ప్రోగ్రామ్‌లో పాడటం ఎప్పటికీ మర్చిపోలేను.

అందుకున్న పురస్కారాలు...

- సంగీత్ నాటక్ అకాడమీ వారి ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార్
- ఐఫా, సైమా, గామా..లలో బెస్ట్ ఫిమేల్ ప్లేబ్యాక్ సింగర్

లక్ష్యాలు ఇవే...

విదేశాలలో మా సంస్కృతీ సంప్రదాయాలకు గుర్తింపు తెచ్చేలా మా కమ్యూనిటీ కల్చర్ డ్రెస్ వేసుకుని ధరించి పాటలు పాడాను. ఫోక్ సాంగ్స్‌కి సంబంధించి ఒక ఫార్మాట్ చేయాలని, మా బంజారా కమ్యూనిటీ కల్చర్‌ని విశ్వవ్యాప్తం చేయాలని...ఆశ. గుజరాత్, రాజస్థాన్, మరాఠా .. బంజారాల మీద సాంగ్స్ ఇంకా చేయాలని ఉంది. భవిష్యత్తులో నాకు వచ్చిన విద్యను నేర్పించాలని ఉంది. నేను నేర్చుకున్న కర్నాటిక్ శాస్త్రీయ సంగీతంతో కచేరీలు చేయాలని ఉన్నది. అన్నమాచార్య కీర్తనలు, త్యాగరాజ కృతులు, ముత్తుస్వామి దీక్షితులు, శ్యామశాస్త్రి, పురంధర దాసుల వంటి మహామహుల కీర్తనలను నా గొంతుతో రికార్డు చేయాలనుంది.

– సత్యబాబు,
సాక్షి సిటీలైఫ్ ప్రతినిధి

● రాయలసీమ సంస్కృతి

దంతెలకు కొత్త కంకులు

సంక్రాంతి వస్తే ప్రభను ఊరేగిస్తారు. గరిసెలకు పూజలు చేస్తారు. నెయ్యి దీపాలు వెలిగిస్తారు. చెన్నకేశవ స్వామి ఉత్సవానికి పార్వేట గొర్రెను వదులుతారు. సంక్రాంతికి రాయలసీమ రకరకాల రంగులు అద్దుకుంటుంది. రచయిత **దర్పణం శ్రీనివాస్** చెబుతున్న పండగ విశేషాలు...

దర్పణం శ్రీనివాస్

తెలుగు నేలలోని అన్ని ఊర్లల్లో చేసుకున్నట్లే రాయలసీమలో కూడా సంక్రాంతికి భోగి మంటలు, రంగవల్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసుల సందడి ఉంటుంది. అక్కడక్కడా పెన్నేటిని ఆనుకొని ఉన్న కొన్ని పల్లెల్లో ఒక ప్రభను ఊరేగిస్తారు. కోడి పందాలు అడపా దడపా జరుగుతాయి. కానీ ఈ నేలలో సంక్రాంతికి కొన్ని ప్రత్యేకతలు ఉన్నాయి. పండగ రోజు గరిసెలకు, పాతర్లకు, కర్ర నాలకు మూతలు తీసి పూజలు చేస్తారు. పక్షుల కోసం ఇంటి పంచలో దంతెలకు కొత్త కంకులు కడతారు. కనుమ రోజున పశువులకు వేడి నీటి స్నానం, అలాగే పూజ సరే సరి.

పాడె ఎనుము ఉండే టోళ్లు పండుగకు మూడు రోజుల ముందు నుంచి మీదు పడతారు. అంటే పాలైతే పితుకుతారు కానీ వాటిని ఎవ్వరికీ ఇవ్వకుండా వాళ్లు కూడా వాడుకోకుండా కాచి పెరుగు చేసి వెన్న తీస్తారు. ఆ వెన్నను కాచి నెయ్యి చేసి ఆ నెయ్యితో దీపం వెలిగించి దాసంగాలు పెట్టుకుంటారు. మరికొందరు మీదు పట్టిన పాలలో కొత్త వడ్లు, బియ్యం, బెల్లం కలిపి కొత్తకుండలో వండి అమ్మవారికి పొంగు పాలు పెడతారు.

రాజంపేట, రైల్వే కోడూరు ప్రాంతాలలో సంక్రాంతికి ముందు ధనుర్మాసమంతా సూర్యాస్తమయం మొదలుకొని బాగా పొద్దుపోయే వరకు ప్రతిరోజు మహిళలు వీధులలో ఒక చోట చేరి గొబ్బెమ్మలు పెట్టి గొబ్బి పాటలు పాడతారు. పిల్లాపాపలకు అవి మరపురాని జ్ఞాపకాలు. బండెద్దు పందాలు (బండలాగే ఎద్దుల పందాలు) యాడ జరుగుతున్నా పిల్లా పాపలతో సహా పోతారు. ఎద్దు మీద సొలకాల దెబ్బ వెయ్యకుండా పందెం గెలిచే కాడెద్దుల ఆసామిని చూడనీకి వాళ్ళ కండ్లు కాయలు కాస్తాయి. గ్రామోత్సవాలూ, చెక్క భజనలు చూడడానికి తెల్లార్లూ జాగారం చేస్తారు. దాంతో అందరి కండ్లూ సింతనిప్పులవుతాయి. అయినా గానీ రాజీ పడకుండా పండుగ జరిగే మూడు రోజులు ఊర్లన్నీ వినోదాలలో సందడిగా ఉంటాయి.

అహోబిలం దగ్గరి ఊర్లల్లో నరసింహ స్వామి ఉత్సవానికి పార్వేట గొర్రెను వదిలితే చానా ఊర్లలో మాత్రం సంక్రాంతికి జరిగే చెన్నకేశవ స్వామి ఉత్సవానికి పార్వేట గొర్రెను వదులుతారు. గొర్రెకు తోక కత్తిరించి సున్నం రాసి దాన్ని పట్టుకోవడం కోసం ఊరంతా పరుగులు పెడతారు. సావిటి కాడ ఊరోళ్ళంతా జమ అయి వొట్టి టెంకాయను అరచేత్తో రెండు వొప్పులు చేస్తూంటే చూస్తూ రెండు గుంపులుగా విడిపోయి ఈలలతో గోలచేసి పందాలు కాస్తారు.

అంతలోనే ఎవరో వచ్చి చేలల్లో పచ్చి టెంకాయ విసిరేసే పందేలు జరుగుతాండాయి అని చెబుతూనే సావిటి ఖాళీ అయిపోయి చేన్లన్నీ నిండిపోతాయి.

పార్న రోజు మధ్యాహ్నం సియ్య బువ్వ తిని రచ్చ బండ కాడ ఊరంతా జమా అయితారు. ఊరికి వచ్చిన కొత్త అల్లుళ్లను ఆట పట్టించడానికి ఆడనే నేల మీద ఉండే అల్లెం గుండును ఎత్తే పందెం మొదలెడతారు. పంచె కట్టిన అల్లుడు అల్లం గుండును ఎత్తేటప్పుడు పంచ లాగుతున్నట్లు తమాషా పడతారు. ప్యాంటు వేసుకునే అల్లుని పిస్తా చిరిగిందని గోలగోల చేస్తారు. ఇవన్నీ దాటుకొని గెలిచిన వారికి గౌరవం. ఊర్లో పరపతి. కానీ ముక్కీ మూలిగి కూడా అల్లెం గుండు ఎత్తలేక పోతే ఆ అల్లునితో పాటు వాళ్ళ మామను కూడా ఆట పట్టిస్తారు ఏం మామా నీ అల్లునికి బువ్వన్నా పెట్టినవా లేదా అని.

ఇలాంటి సరదాలు, సంతోషాలతో రాయలసీమ సంక్రాంతి నిండిపోతుంది.

సంప్రదాయ సంక్రాంతి

మకర సంక్రాంతి పర్వదినాన ఏం చేస్తే మంచిదా... అని చాలామందికి సందేహం ఉంటుంది. అందువల్ల ఈ కింద చెప్పినవి అన్నీ కానీ, సాధ్యం అయినవాటిని కానీ ఆచరించడం మంచిది. అవేమిటో తెలుసుకుందాం.

మకర సంక్రాంతి నాడు నువ్వుల పిండిని నలుగు పెట్టుకుని ఒంటికి రాసుకుని స్నానం చేసి ఆ తర్వాత పితృదేవతలకు తర్పణాలు వదలడం వల్ల పితృదేవతల అనుగ్రహం కలుగుతుంది.

కూష్మాండదానం

సంక్రాంతి, ఉత్తరాయణపుణ్యకాలం ప్రారంభమయే పవిత్రమైన రోజు. ఈ పర్వదినాన గుమ్మడికాయను దానం చేస్తే దేవతలు సంతోషిస్తారు. పితృదేవతల అనుగ్రహంతో వంశాభివృద్ధి జరుగుతుందని పెద్దలంటారు.

గోపూజ

సంక్రాంతినాడు గోపూజ చేసినవారినీ, గోక్షీరంతో పాయసాన్నం వండి తనకు నివేదించి, ఆ ప్రసాదాన్ని స్వీకరించిన వారినీ, ఆవుపేడతో ఇంటి ముందు కళ్ళాపుచల్లి ముగ్గులు పెట్టినవారినీ సర్వసంపన్నులను చేస్తానని సాక్షాత్తూ శ్రీ మహాలక్ష్మీదేవే చెప్పినట్లుగా మహాభారతంలోని ఆనుశాసనిక పర్వంలో గల ఓ కథ చెబుతోంది.

పుష్పాలతో పూజ

అదేవిధంగా సంక్రాంతినాడు సువాసన గల పూలతో ఇష్టదేవతాపూజ చేయాలనీ, అలా చేస్తే సకలసుఖాలూ కలుగుతాయనీ మంత్రశాస్త్రం చెబుతోంది. అందుకే పుష్యమాసంలో ఇంటి నిండా పూలు ఉంచాలనీ, పూలవాసనతో, సురలు సంతోషిస్తారనీ, పూలదర్శనంతో యక్షులు తృప్తి పొందుతారనీ, పూలను అనుభవించి నాగదేవతలు ప్రసన్నులౌతారనీ, దేవతలు వరాలనూ, యక్షులు సంపదలనూ, నాగదేవతలు వంశాభివృద్ధినీ, ఆరోగ్యాన్నీ ప్రసాదిస్తారనీ పురాణాలు చెపుతున్నాయి.

వాటితోపాటు సూర్యుడికి అర్ఘ్యం సమర్పించడం, కలిగినంతలో దానధర్మాలు చేయడం చాలా మంచిదని పెద్దలు చెబుతారు.

– డి.వి.ఆర్.

- శుభకరమైన పరివర్తనకు సంక్రాంతి
- లక్ష్మీస్వరూపం గొబ్బెమ్మ
- ముంగిట మెరిసే ముత్యాలే ముగ్గులు

ప్రత్యేక కథనాలు... ముగ్గులు నేడు 'సాక్షి' సన్నిధి ప్లస్ ఈపేపర్‌లో...

బులియన్ (బంగారం 10 గ్రా.; వెండి కిలో) జనవరి 14న ముగింపు రూ.లలో

	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	రాజమండ్రి	ప్రొద్దుటూరు	చెన్నై
బంగారం (24 క్యారెట్లు)	1,46,560	1,46,180	1,44,000	1,46,180	1,43,300	1,43,920
బంగారం (22 క్యారెట్లు)	1,34,540	1,31,650	1,32,000	1,35,060	1,31,840	1,31,927
వెండి	2,90,780	2,86,000	3,07,000	2,86,000	2,78,000	2,90,040

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

క్లుప్తంగా...

దేశవ్యాప్తంగా ఆస్పత్రుల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు

సాక్షి, అమరావతి: దేశంలోని అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో 2027–28 లోపు డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని కేంద్ర ఆరోగ్య శాఖ సంయుక్త కార్యదర్శి విజయ్ నెహ్రా స్పష్టం చేశారు. ఇందులో భాగంగా 2025–26 సంవత్సరానికి ఏపీకి 14 సెంటర్లు మంజూరు చేశామన్నారు. న్యూక్లియర్ మెడిసిన్, సంచార వైద్యం, దంత, రేడియాలజీ, క్యాన్సర్ డే కేర్ సెంటర్ల విస్తరణపై పలు సూచనలు చేస్తూ విజయ్ నెహ్రా ఈ నెల 12న రాష్ట్ర వైద్య శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్‌కు లేఖ రాశారు. వివిధ రకాల వయసున్న ప్రజలు 60 శాతం నుంచి 90 శాతం మేర దంత సమస్యలతో బాధపడుతున్నారని వివరించారు. బాధితులకు సరైన వైద్య సేవలు లభించడం లేదని కేంద్ర ఆరోగ్య శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. క్యాన్సర్, కార్డియో వాస్క్యులర్, నరాల వ్యాధులకు ఉత్తమమైన సేవలను న్యూక్లియర్ మెడిసిన్ ద్వారా రోగులకు అందించవచ్చని పేర్కొంది. ఈ విషయాన్ని బుధవారం రాష్ట్ర వైద్య శాఖ ప్రకటించింది.

వ్యాధుల వ్యాప్తిపై ఫిర్యాదుల స్వీకరణ

సాక్షి, అమరావతి: అంటు వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి, తక్షణ చర్యలు తీసుకోవడంలో ప్రజలను భాగస్వాములు చేయాలని నిర్ణయించినట్టు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ వీర పాండియన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దిశగా కేంద్రం 'డిసీజ్ సర్వైలెన్స్' ప్రోగ్రాం కింద రూపొందించిన ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ ఫామ్ (ఐహెచ్ఐపీ) వెబ్ లింక్ ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపారు. ఇలాంటి సమయంలో క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారులు స్పందించడంలో ఆలస్యం అవుతుందన్నారు. దీన్ని అధిగమించే చర్యల్లో భాగంగా https://ihip.mohfw.gov.in వెబ్‌సైట్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలు తమ ప్రాంతాల్లో ప్రబలుతున్న వ్యాధుల వివరాల నమోదుకు అవకాశం కల్పించామని వివరించారు.

దూరమైన సంప్రదాయాలు

పల్లెల్లో క్రమంగా తగ్గుతోన్న సంక్రాంతి సందడి

- అలనాటి సంక్రాంతి పండుగ నిర్వహణ తీరే వేరు
- గ్రామాల్లో హరికీర్తనలు ఆలపించే హరిదాసుల సందడి
- సయ్యాటలతో సందడి చేసే డూడూ బసవన్నలు
- కళాకారులతో గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద పండుగ హుషారు

డూడూ బసవన్న విన్యాసం (ఫైల్)

ప్రత్తిపాడు: సంక్రాంతి.. అంటేనే సంప్రదాయాల కలబోత. ఆ పండుగతో పెనవేసుకున్న సంప్రదాయాలు, సంబరాలు, సరదాలు, అనుభూతులు అన్నీ ఇన్నీ కావు. తెలుగునాట మూడు రోజులపాటు ఉట్టిపడే ఈ పండుగ కళకు తాతల నాటి నుంచి వచ్చే అతిథులు ఎందరో ఉన్నారు. అతిథులంటే మనకు తెలిసిన బంధుమిత్రులు కాదండోయ్... సంక్రాంతి సరదాలను, సంప్రదాయాలు, సంస్కృతినీ మోసుకొచ్చే వారు. కాలం మారుతున్నా.. అలవాట్లు కొత్త పుంతలు తొక్కుతున్నా మన సంస్కృతీసంప్రదాయాలను మరిచిపోకుండా అరుదుగా అక్కడక్కడా ఇంకా మన మూలాలను వారు గుర్తుచేస్తున్నారు.

హరిదాసులు..

తెల్లవారకముందే తెల్లటి వస్త్రాల్లో తలపై అక్షయపాత్రతో, చేతిలో చిడతలతో హరిలో రంగ హరి.. అంటూ హరి నామస్మరణ చేస్తూ భక్తి గీతాలాపనలతో ఇంటి ముంగిటకు వస్తారు హరిదాసులు. ధనుర్మాసం ఆరంభం నుంచి సంక్రాంతి పండుగ ముగిసే వరకు వీధుల్లో సంచరిస్తూ ప్రజలు ఇచ్చే ధాన్యం, పిండివంటలు, కానుకలను స్వీకరిస్తారు. సంక్రాంతి సంప్రదాయానికి వీరిని ప్రతీకలుగా చెప్పవచ్చు.

గంగిరెద్దుల విన్యాసాలు..

గంగిరెద్దులు.. ఈ పేరు చెప్పగానే ముందుగా తెలుగునాట గుర్తుకొచ్చేది మూడురోజుల సంక్రాంతి పండుగ. పండుగకు నాలుగైదు రోజుల ముందు నుంచే గ్రామాల్లో గంగిరెద్దుల సందడి కనిపిస్తుంటుంది. బసవన్నా.. అయ్యా గారికి దండమెట్టు.. అంటూ పోషకులు గంగిరెద్దులతో ఇళ్ల ముంగిట చేయించే విన్యాసాలు, ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ప్రజలు వీరికి ధనధాన్యాలు, వస్త్రాలు సమర్పిస్తారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు గంగిరెద్దుల విన్యాసాలు చూసేందుకు ఆసక్తి చూపుతుంటారు.

బుడబుక్కల వారు..

చేతిలో ఢమరుకం.. ఒంటిపై నల్లని వస్త్రాలు.. ఒకదానిపై ఒకటి ధరించి తలకు పెద్ద పాగా చుట్టి, నుదుటిన పెద్ద కుంకుమబొట్టు పెట్టుకుని, పెద్ద మీసాలతో భుజంమీద జంపకానా, కోటు ధరించి సంక్రాంతి సమయంలో వీరు గ్రామాల్లో సంచరిస్తుంటారు. భక్తి సంబంధ విషయాలు, భవిష్యత్తును ప్రజలకు వివరిస్తూ నీతి బోధలు చేస్తుంటారు. ఈ జాతి వారు చాలా వరకు కనుమరుగైనప్పటికీ, సంక్రాంతి వేళ మాత్రం గ్రామాల్లో అక్కడక్కడా అరుదుగా కనిపిస్తుంటారు.

కొమ్మదాసరులు..

మన పూర్వీకుల కాలంలో కొమ్మదాసరులు సంక్రాంతి వేళ అధికంగా కనిపించేవారట. వీరు గ్రామాల్లో ఉన్న చెట్లపై కనిపించకుండా కూర్చుని దారిన వచ్చేపోయే వారి జాతకాలను వెటకారంగా, వ్యగ్యంగా చెప్పేవారట. రానురానూ కాలం మారడంతో ఎవ్వరూ పట్టించుకునే పరిస్థితులు లేకపోవడంతో, వారే ఓ కొమ్మను చేతిలో పట్టుకుని వేకువజాము నుంచే తిరుగుతున్నారు. కనిపించిన వారందరినీ బంధుమిత్రుల వరసలతో పిలుస్తూ సరదా సరదాగా అల్లరి చేస్తుంటారని చెబుతున్నారు. వీరు కూడా ప్రస్తుతం కనిపించని పరిస్థితి.

పిట్టల దొరలు.. పగటి వేషగాళ్లు..

ఇక సంక్రాంతి సంబరాల్లో పగటి వేషగాళ్లు.. పిట్టల దొరల సందడి కూడా తక్కువేం కాదు. ఈ పెద్ద పండుగ అప్పుడు మాత్రమే కనిపించే ఈ కళాకారుల కళ మాటల్లో చెప్పలేనిది. చేతిలో తుపాకీ పట్టుకుని తలపై టోపీ పెట్టుకుని గ్రామాల్లోనికి వచ్చే పిట్టల దొరలు చేసే మాటల గారడీని మాటల్లో వర్ణించలేం. వారి వాక్చాతుర్యానికి ఎంతటి వారైనా ఫిదా అయ్యి వారెవ్వా అని బహుమానం ముట్టచెప్పాల్సిందే. ఇక పగటి వేషగాళ్లు అంతరించిపోతున్నా.. అక్కడక్కడా పండగ సమయాల్లో మాత్రం మెరుపుతీగల్లా కనిపిస్తుంటారు. పులివేషాలు, దేవుళ్ల వేషాలు.. రకరకాల వేషాలు ధరించి వీధుల్లో తిరుగుతూ దానాలు తీసుకుంటుంటారు.

హరిదాసు సంచారం (ఫైల్)

బుడబుక్కల వారు (ఫైల్)

జంగమ దేవరులు..

వీరు సంక్రాంతి వేళ కాకుండా.. ఇతర రోజుల్లోనూ గ్రామాల్లో కనిపిస్తుంటారు. మెడలో శివలింగం, నుదుటిన విభూది, చేతిలో శంఖం ధరించి భుజానికి సంచీతో సంచరిస్తుంటారు. ప్రజలు ఇచ్చే భిక్షను స్వీకరించి జంగమేశ్వరునికి వినిపించేలా ఇంటి ముంగిట నిలబడి శంఖం ఊది వెళ్లిపోతారు.

అబ్బురపరిచే వించ్ జర్నీ

బలమైన ఇనుప తీగ సాయంతో నడిచే ట్రాలీ... దట్టమైన అడవి మధ్య లోయలో ప్రకృతిలో ప్రయాణం... భూమ్యాకాశాల నడుమ అన్నట్టుగా అబ్బురపరిచేలా ఏర్పాటు చేసిన వించ్‌పై ఒక్కసారైనా జర్నీ చేయాలని టూరిస్టులు భావిస్తారు... అధికారులు కొద్ది రోజులైనా అనుమతివ్వరా... తమ కోరిక తీరదా అని పలువురు ఎదురు చూస్తున్నారు.

2,750 అడుగుల ఎత్తులో వించ్ హౌస్ ఏర్పాటు


గతంలో వించ్‌లో ప్రయాణిస్తున్న పర్యాటకులు..

ముంచంగిపుట్టు: అల్లూరి జిల్లాలోని ఆంధ్ర–ఒడిశా రాష్ట్రాల ఉమ్మడి నిర్వహణలో వేల అడుగుల ఎత్తులో కొండల చాటున్న మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రం నిర్మాణం చారిత్రాత్మకం.ఈ విద్యుత్ కేంద్రానికి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన వించ్ ప్రయాణం సరికొత్త అనుభూతిని ఇస్తుంది.1948 సంవత్సరంలో మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రం నిర్మాణంలో భాగంగా అవసరమైన సామగ్రిని,యంత్రాలను తరలించేందుకు 2,750 అడుగుల ఎత్తులో రూ.60 లక్షల వ్యయంతో వించ్ హౌస్‌ను ఏర్పాటు చేశారు. 1955 ఆగస్టు19న విద్యుత్ కేంద్రాన్ని అప్పటి రాష్ట్రపతి బాబూరాజేంద్రప్రసాద్ ప్రారంభించి, జాతికి అంకితమిచ్చారు.అప్పటి నుంచి ప్రాజెక్టులో పని చేసే ఉద్యోగులు,సిబ్బంది వించ్ ద్వారా చేరుకుంటున్నారు.రెండుకొండల నడుమ లోయలో ఉండే మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రానికి దిగేందుకు 18 నిమిషాలు,పైకి వచ్చేందుకు 13 నిమిషాలు సమయం పడుతుంది.

దేశంలో రెండే రెండు ..

మన దేశంలో రెండే రెండు చోట్ల వించ్‌వేలు ఉన్నాయి. మొదటిది ఆంధ్ర–ఒడిశా సరిహద్దు మాచ్‌ఖండ్ దగ్గర ఒకటి ఉంటే, రెండోది తమిళనాడు రాష్ట్రంలోని పళని సుబ్రహ్మణ్యస్వామి క్షేత్రంలో ఉంది.భారీ సామర్థ్యం ఉన్న మోటార్ సాయంతో స్టీల్ రోప్ ద్వారా వించ్‌ని లోయలోకి దించడం,ఎక్కించడం జరుగుతుంది.స్టీల్ రోప్‌ను ప్రతి ఐదేళ్లకోసారి మారుస్తుంటారు.దీనికి సంబంధించిన డ్రైవర్ కంట్రోల్ రూంలో ఉండి వించ్‌ను నడుపుతుంటారు.ట్రాలీగార్డు మలుపుల దగ్గర వించ్ పట్టాలు తప్పకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.వించ్ ఏర్పాటు చేసి ఇప్పటికి 76సంవత్సరాలు అవుతోంది.ఇన్ని సంవత్సరాల్లో కేవలం ఒకే ఒక్కసారి మాత్రమే వించ్ అదుపుతప్పిన ఘటన చోటుచేసుకుంది.ఆ సంఘటనలో సిబ్బంది గాయాలతోనే బయటపడ్డారు.వించ్ ఏర్పాటు చేసినప్పుడే రోప్‌వే ఎక్కడుందో తెలుసుకునేలా జీపీఎస్‌ను ఏర్పాటు చేయడం విశేషం.వించ్ కదలిక బట్టి జీపీఎస్ సూచిక కదులుతూ ఉంటుంది.వించ్ ఎక్కడుందో సూచించే ముల్లు మలుపుల దగ్గరకి చేరుకోగానే కంట్రోల్‌రూమ్‌లోని డ్రైవర్ వేగాన్ని నియంత్రిస్తూ ఉంటాడు.గతంలో పర్యాటకులు,సిబ్బంది వించ్‌లో ప్రయాణించేవారు.అప్పుడు అధికారులు పర్యాటకుల వించ్ ప్రయాణానికి అనుమతి ఇచ్చేవారు.గత కొన్ని సంవత్సరాలుగా వించ్ ప్రయాణానికి ప్రాజెక్టు అధికారులు అనుమతి ఇవ్వడం లేదు. పలు రాష్ట్రాల నుంచి వచ్చే పర్యాటకులు వించ్‌ను చూసి ఆనందపడుతున్నారు తప్ప ప్రయాణించేందుకు అవకాశం లేకపోవడం తీవ్ర నిరాశ చెందుతున్నారు. వించ్ ప్రయాణానికి అధికారులు అనుమతి ఇవ్వాలని కోరుతున్నారు.వించ్ ప్రయాణ విషయాన్ని ప్రాజెక్టు ఎస్ఈ ఎ.వి.సుబ్రమణేశ్వరరావు వద్ద ప్రస్తావించగా ప్రాజెక్టు భద్రత దృష్ట్యా,ఉన్నతాధికారుల ఆదేశాలతో అనుమతులు ఇవ్వడం లేదని చెప్పారు.



వించ్ ప్రయాణాన్ని కంట్రోల్ చేసే వించ్ హౌస్

చిట్టివలస చెరువులో తక్కువగా కనిపిస్తున్న పక్షులు

గూడు చెదిరిన వలస పక్షులు



తగరపువలస: విశాఖలోని జీవీఎంసీ పరిధిలోని చిట్టివలస, చిల్లపేట గ్రామాల మధ్య 36 ఎకరాలలో విస్తరించిన చెరువు గతంలో వలస పక్షులకు ఆలవాలంగా ఉండేది. చిత్తడి నేలల రకానికి చెందిన ఈ చెరువులో పీఎం పాలేనికి చెందిన ఈస్ట్‌కోస్ట్ కన్జర్వేషన్ టీమ్, గ్రీన్ పా ప్రతినిధులు గతంలో 35 రకాల పక్షిజాతులను గుర్తించారు. వాటిలో నీటి కోడి, పావురాలు, కొంగలు, మునుగుడు కోడి, జెముడుకాకులు, తాటి చతకా, కుకూడు, నీటి కాకులు, చిలకలు, మైనాలు, కత్తెర పిట్టలు, జకన, ఉల్లంకి పిట్టలు తదితర పక్షులు ఉండేవి. భూసారం, ఇసుక నేలలు, డ్రైనేజీ నిల్వలు, రసాయన వ్యవసాయం, నీటి పారుదల, పట్టణ వ్యర్థాలు, కాలుష్యం పక్షుల మనుగడపై ప్రభావం చూపాయి. ఇటీవల జీవీఎంసీ చెరువులో పక్షులు సంతానోత్పత్తిలో భాగమైన చెట్లు, తుప్పలు తొలగించింది. అలాగే సంగివలస అనిల్ నీరుకొండ మెడికల్ కళాశాల, ఆసుపత్రి నుంచి వ్యర్థాలు నేరుగా చెరువులో కలవడం కూడా వీటి మనుగడపై ప్రభావం చూపింది. దీంతో తగరపువలస–భీమిలి రోడ్డులో నిత్యం ప్రయాణికులు, పర్యాటకులను పలకరించే పక్షులు ఇప్పుడు పలచబడ్డాయి. ఈ చెరువును వలస పక్షులకు ఆలవాలంగా మార్చాలని పక్షి ప్రేమికులు కోరుతున్నారు.

ఏంటీ గోల?

చంద్రబాబు సర్కార్‌లో ఐవీఆర్ఎస్ సర్వేల హోరు

సచివాలయ సేవతో మీరు సంతృప్తికరంగా ఉన్నారా..? సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా..? ఆస్పత్రిలో అందించిన సేవలు సంతృప్తినిచ్చాయా? ప్రభుత్వ సేవలకు గాను మిమల్ని డబ్బులు ఎవరైనా అడిగారా? అనే ప్రశ్నలతో కూడిన ఐవీఆర్ఎస్ కాల్స్ జనాన్ని విసుగు పుట్టిస్తున్నాయి. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక ఈ ఐవీఆర్ఎస్ సర్వేల జోరు పుంజుకుంది. ప్రతి పనికీ ట్రింగ్..ట్రింగ్‌మని కాల్స్ గోల పెడుతున్నాయి. వాళ్లు అడిగే ప్రశ్నలకు జవాబిచ్చినా... వ్యవస్థలో మార్పు మాత్రం శూన్యమవుతోంది. ఇది సామాన్య జనానికి చిర్రెత్తిస్తోంది. దీని దెబ్బకు ప్రభుత్వ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది బేజారవుతున్నారు.

చిత్తూరు మండలం జీఎన్ఆర్ పేటలో ఐవీఆర్ఎస్ సర్వేలో సిబ్బంది

- సర్వే సరే.. ఫలితం ఏదీ? క్షేత్ర స్థాయిలో మారని తీరు
- విసిగిపోతున్న జనం..తలలు పట్టుకుంటున్న అధికార యంత్రాంగం

కాణిపాకం: ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, నిర్ణయాలు,వినతుల పరిష్కారంపై బాబు ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతోంది. లోటుపాట్లను తెలుసుకునేందుకు ఐవీఆర్ఎస్ విధానాన్ని తీసుకొచ్చింది. ఈ కాల్స్‌తో నేరుగా ప్రజలకే ఫోన్ చేసి అమలు తీరుపై అభిప్రాయ సేకరణ జరుగుతోంది. ఇంత వరకు బాగానే ఉన్నా .. ఏ ఒక్కటీ పరిష్కారం కాకపోవడం జనానికి చిర్రెత్తిస్తోంది.

చిత్తూరు, పూతలపట్టు నియోజకవర్గాల్లో దాదాపు 2.5 లక్షల కుటుంబాలున్నాయి. ఆయా కుటుంబాలు ప్రభుత్వం ద్వారా అనేక పథకాలు పొందుతున్నాయి. వివిధ సమస్యల నిమిత్తం సచివాలయం, మండల కార్యాలయానికి వెళ్తుంటారు. నిత్యం ఆస్పత్రులకు వెళ్లి వస్తుంటారు. సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా అధికారులను కలిసి అర్జీలు ఇచ్చుకుంటున్నారు. లేకుంటే ఆన్‌లైన్‌లో అర్జీలు పెట్టుకుంటున్నారు. ఈ తరుణంలో వారు ఏమేర సంతృప్తికరంగా ఉన్నారో.. తెలుసుకోవడానికి ప్రభుత్వం ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతోంది. అయితే వారిచ్చే జవాబుకు మళ్లీ.. బదులురావడం లేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.

అధికారుల బేజారు

సచివాలయ సిబ్బంది సర్వేలతో కుస్తీ పడుతున్నారు. కొందరు డెప్యూటేషన్లపై మండలం, జిల్లా కార్యాలయాలకు పరిమితమయ్యారు. మిగిలిన ఒకరిద్దరూ కూడా మధ్యలో మీటింగ్‌లంటూ వెళ్లిపోతుంటారు. ఇక ప్రజాప్రతినిధుల పర్యటనలతో అరకొర సిబ్బంది అవస్థ పడుతున్నారు. ఇలాంటప్పుడు సేవల కోసం వెళ్లే ప్రజలకు సచివాలయం ఖాళీగా కనిపిస్తోంది. దీంతో మండల కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు. ఇలాంటప్పుడు ప్రజలు ఫీడ్ బ్యాక్ అధికారులు, సిబ్బందిని తెగ టెన్షన్ పెట్టిస్తోంది. ఇలాంటప్పుడు సర్వేలకు పరిమితం కావాలా..? ప్రజలకు సేవ చేయాలా..? తెలియక తికమక పడిపోతున్నారు. గతంలో వలంటీర్లు చేసే పనులంతా తమ వద్ద చేయిస్తే ఎలా అని పలువురు లోలోపల కుమిలిపోతున్నారు. కొందరు బహిరంగంగా చెప్పుకుని... రగిలిపోతున్నారు. జిల్లా అధికారులకు సైతం ఈ కాల్స్ తలనొప్పిని తెచ్చిపెడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత రావడంతో.. ఈ రకంగా బదులిస్తున్నారని, అయితే ఆ కాల్స్ అధికారుల కొంపు ముంచుతున్నాయని.. పలువురు తలలు పట్టుకుంటున్నారు.

చర్యలు శూన్యం

క్షేత్ర స్థాయిలో ఆ సమస్యలు అలానే ఉండిపోతున్నాయి. మార్పులు కనిపించకపోయినా మళ్లీ ఆ ఐవీఆర్ఎస్ కాల్స్ ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి. కొంత మంది అధికారులు ప్రజా సమస్యలను ఆ చెవిలో విని..ఈ చెవిలో వదిలేస్తున్నారు. తప్పుచేసే అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాక్ష్యాలతో సహా చూపించినా చర్యలు శూన్యమని మండిపడుతున్నారు. ఆస్పత్రుల్లో డాక్టర్లు ఉండడం లేదని, డబ్బులు అడుగుతున్నారని ఐవీఆర్ఎస్ కాల్స్‌కు బదులిచ్చినా మార్పు కవడం లేదు. ఈ సర్వేలో అసంతృప్తి వ్యక్త పరచే వారు అధికంగా ఉంటున్నారు.

మట్టి నుంచి బంగారం!

మట్టిని టబ్‌లలో వేసి శుభ్రం చేస్తున్న మహిళలు

రామగిరి: శ్రీసత్యసాయి జిల్లా రామగిరి వాసులు మట్టి నుంచి బంగారాన్ని వెలికి తీస్తున్నారు. ట్రాక్టర్ మట్టిని ఓ కుటుంబమంతా కలిసి ఓ 10 రోజుల్లో నీటితో కడిగితే తులం బంగారం దొరుకుతోంది. ప్రస్తుతం మార్కెట్‌లో తులం బంగారం రూ.లక్ష దాటగా...మట్టినే నమ్ముకున్న రామగిరి వాసుల జీవితాలు బంగారంగా మారాయి. కోలార్ గోల్డ్ ఫీల్డ్ (కేజీఎఫ్)కు అనుబంధంగా ఉండే భారత్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ (బీజీఎంఎల్) కంపెనీ రామగిరి గనుల నుంచి బంగారాన్ని వెలికితీసేది. వివిధ కారణాలతో ఒకేసారి ఈ రెండు కంపెనీలు మూతపడ్డాయి. అనంతరం రామగిరి బంగారు గనులను తెరిపించేందుకు జరిగిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఈ క్రమంలో ఖాయిలాపడ్డ ఈ పరిశ్రమలోని సామగ్రిని మహారాష్ట్రకు చెందిన నేషనల్ డైమండ్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌డీసీఎల్) టెండర్ ద్వారా దక్కించుకుని గత ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో తరలించింది. దీంతో అక్కడ సెక్యూరిటీ కూడా లేదు. దీంతో ఖాళీగా ఉన్న ఆ ప్రాంతంలోని మట్టిని స్థానిక ప్రజలు తవ్వుకుని తమ ఇళ్లవద్దకు తరలించుకుంటున్నారు. ఆ మట్టిని నీటితో పలుమార్లు కడిగి, వడబోయగా చివరలో కొంత బంగారం లభిస్తోంది. ఇలా ట్రాక్టర్ మట్టికి పలుమార్లు కడిగి వడబోయగా...తులం దాకా బంగారం లభ్యమవుతున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో ఒకరిని చూసి మరొకరు..ఇలా గ్రామమంతా మట్టి నుంచి బంగారాన్ని వెలికి తీయడాన్నే ఉపాధిగా మలచుకుంది. మరికొందరు సమీపంలోనున్న ఆర్డీటి చెక్‌డ్యాం వద్దకు మట్టిని తరలించుకొని ఆ మట్టిని నీటిలో కడిగి... వడబోసి బంగారం వెలికి తీస్తున్నారు.

● నిర్మల వాణి



లక్ష్మీ స్వరూపం గొబ్బెమ్మ

సంక్రాంతి పండుగలో గొబ్బెమ్మలు పెట్టడం అనేది కేవలం ఒక వేడుక, ఆచారం మాత్రమే కాదు, భక్తి, ప్రకృతి ఆరాధనల సమ్మేళనం. గొబ్బెమ్మలు పెట్టడం వెనుక లోతైన ఆధ్యాత్మిక, శాస్త్రీయ, సామాజిక అర్థాలు ఉన్నాయి. ఆధ్యాత్మికంగా గొబ్బెమ్మలను మహాలక్ష్మి స్వరూపంగా భావిస్తారు. ఇంటి ముందరి వాకిలిని శుభ్రం చేసి, ముగ్గులు వేసి, మధ్యలో గొబ్బెమ్మలను ఉంచడం అంటే సాక్షాత్తు ఆ లక్ష్మీదేవిని తమ ఇంటికి ఆహ్వానించడమే అని నమ్మకం. ఈ గొబ్బెమ్మలను పూజించడం వల్ల ఆ ఏడాది అంతా సిరిసంపదలు లభిస్తాయని భక్తుల విశ్వాసం. శ్రీకృష్ణుని అనుగ్రహం కోసం గోపికలు చేసిన కాత్యాయనీ వ్రతంలో భాగంగా గొబ్బెమ్మలు పెట్టే ఆచారం మొదలైందని పురాణాలు చెబుతున్నాయి. 'గొబ్బి' అనే పదం 'గోపి' నుండి వచ్చిందని అంటారు. (గోపి+బొమ్మలు = గొబ్బెమ్మలు.) అందుకే గొబ్బెమ్మల చుట్టూ పాటలు పాడుతూ తిరగడం అనేది భగవంతుని పట్ల ఉండే అనన్యమైన భక్తికి సంకేతం. గొబ్బెమ్మల పైన పెట్టే పసుపు, కుంకుమ, పూలు, ధాన్యపు గింజలు ప్రకృతిని గౌరవించడాన్ని సూచిస్తాయి. గొబ్బెమ్మల పైన ఉంచే రేగు పండ్లు, బంతి పూలు, నవ ధాన్యాలు ఉంచడమనేది – పంట చేతికి వచ్చిన తరుణంలో ప్రకృతి ప్రసాదించిన వరాలకు కృతజ్ఞత తెలపడం. ఇది భూమి (ధరణి) తో మనకున్న అనుబంధాన్ని గుర్తు చేస్తుంది. ఆధ్యాత్మికతతో పాటు ఇందులో ఆరోగ్య రహస్యం కూడా ఉంది. ఆవును మాతగా కొలిచే సాంప్రదాయం మనది, అందుకే ఆవు పేడను ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఆవు పేడలో సహజమైన క్రిమిసంహారక గుణాలు ఉంటాయి. చలికాలంలో గాలిలో ఉండే బ్యాక్టీరియాను ఇది అరికడుతుంది. ఇంటి వాకిలిలో పేడ నీటితో చల్లి గొబ్బెమ్మలు పెట్టడం వల్ల వాతావరణం శుద్ధి అవుతుంది. గొబ్బెమ్మలు పెట్టడం అంటే కేవలం అలంకరణ మాత్రమే కాదు, అది ఇంటికి శుభాన్ని, మనసుకి శాంతిని ఇచ్చే ఒక పవిత్రమైన సంప్రదాయం. గొబ్బెమ్మల అలంకరణ అనేది ఒక కళాత్మకమైన ప్రక్రియ.

ధనుర్మాసం ముగిసిన తర్వాత, కనుమ రోజున ఈ గొబ్బెమ్మలను ఎండబెట్టి పిడకలుగా చేస్తారు. వీటిని భోగి మంటల్లో వాడటం లేదా పొయ్యి వెలిగించడానికి ఉపయోగిస్తారు.

- రాజశేఖరి శాంతి శ్రీ

గొబ్బెమ్మల పూజలో అంతరార్థం

గొబ్బెమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడటం వల్ల మనస్సు దైవం వైపు మళ్లుతుంది. ధనుర్మాసం చివరిలో ఈ గొబ్బెమ్మలను ఎండబెట్టి, వాటిని 'పిడకలు'గా చేసి భోగి మంటల్లో వేస్తారు. ఇది మనలోని అహంకారాన్ని, చెడు ఆలోచనలను అగ్ని దేవుడికి అర్పించి, అంతరాత్మను శుద్ధి చేసుకోవడానికి సంకేతం. కన్నెపిల్లలు గొబ్బెమ్మలను పూజిస్తే మంచి భర్త లభిస్తాడని, సుమంగళిగా ఉంటారని నమ్ముతారు.

గోకవరపు సుహాసిని
మచిలీపట్నం
★★★
21 చుక్కలు,
1 వచ్చేవరకు,
చుక్కలు చూసి పెట్టుకోవాలి





సంక్రాంతి పండుగ సమయానికి పొలాల నుంచి వచ్చే ధాన్యం ఇంటికి చేరుకుంటుంది. చేతికి వచ్చిన పంటను చూసి రైతులు ఆనందంతో పొంగిపోతారు. ఆ కొత్త బియ్యంతో పొంగలి చేసి నైవేద్యం పెడతారు. అందుకే ఈ పండుగను పొంగల్ అని కూడా పిలుస్తారు. పంట చేతికందించిన దేవుడికి ధన్యవాదాలు తెలుపుతూ నైవేద్యం సమర్పిస్తారు. ఈ పండుగ సుహృద్భావ స్నేహానికి చిహ్నం. అంతేకాదు, గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ. ధాన్యలక్ష్మికి స్వాగతం చెప్పేందుకు ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు, పూలదండలు, వాకిట్లో అందమైన రంగవల్లులు, ఆ రంగురంగు ముగ్గులలో ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మల అలంకరణలు, సంక్రాంతి జానపదకళా సంప్రదాయాలలో హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దు ఆట, రంగవల్లుల పోటీలు ఇప్పటికీ సజీవంగా నిలబడి వున్నాయి.

శుభకరమైన పరివర్తనకు సంక్రాంతి

శ్రీ మాతాజీ నిర్మలాదేవి

సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణం అంటారు. ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారు. ఈ రోజు నుంచి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది. ఈ సమయంలో మనం సూర్యభగవానునికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. ఎందుచేతనంటే సూర్యుని అనుగ్రహం లేకపోతే మానవాళి మనుగడనే లేదు.

'సం–క్రాంతి' అనే పదంలో 'సం' అంటే శుభం,'క్రాంతి' అంటే పరివర్తన లేదా విప్లవం. సంక్రాంతి అంటే శుభకరమైన పరివర్తన వచ్చే దినం. ఇంతవరకు దక్షిణ దిక్కు వైపు ప్రయాణించిన సూర్యుడు తన దిశను మార్చుకుని ఉత్తరదిక్కులో సంచరించడం మొదలు పెడతాడు. సూర్యుడి గమనం మారడం వలన ఇప్పటి వరకు ఉన్న వాతావరణంలో మార్పులు వస్తాయి.

సర్వసాధారణంగా ప్రతి ఏటా జరుపుకునే సంక్రాంతికి ఒక విశిష్టత ఉంది. పంటలు సమృద్ధిగా పండి, పంటను ఇంటికి చేర్చే దినం. ప్రజలు దేవిని శాకాంబరీదేవిగా పూజిస్తారు.

మూడవ రోజు కనుమ పండుగ రైతులకు అత్యంత ప్రీతిపాత్రమైనది. కృషి వ్యవస్థకు మూలాధారామైన పశువులకు కృతజ్ఞతతో పూజలు జరిపి పండుగ చేసుకుంటారు. సూర్యుడు ఉదయించి నడినెత్తి మీదకు వచ్చే ఈ కాలంలో ప్రతివారు జాగ్రత్తగా వుండాలి. లేకుంటే మన చుట్టూ పచ్చని బయళ్ళతో నయనానందకరంగా చేసే ఆ సూర్య భగవానుడే మనలను తన వేడితో మాడ్చి వేయగలడు కూడా. ఈ సంక్రాంతి పండుగ ద్వారా తెలుసుకోవాల్సింది ముందుగా మనం ఆధ్యాత్మికతను అభివృద్ధి పరచుకోవాలి. ప్రతివారూ ప్రకృతి ధర్మసూత్రాలను అనుసరిస్తూ, ఎప్పటికప్పుడు మనలో ప్రవేశించిన ఆరు శత్రువులను గుర్తించి, ఆత్మ పరిశీలన చేసుకుంటూ ఉండాలి.

ఒకవైపు సూర్యారాధన చేస్తూ, మరొక వైపు మనకు ఆహారాన్ని ప్రసాదించే నేలతల్లికి కృతజ్ఞతలు తెలుపుకునే ప్రత్యేకమైన పండుగ దినం సంక్రాంతి. సమస్త సృష్టికి ఆధారభూతుడు సూర్యభగవానుడు. ముఖ్యమైన విషయం ఏమిటంటే, మిగిలిన పండుగలన్నీ చంద్రుని గమనం ఆధారంగా జరుపుకుంటాము. ఈ ఒక్క పండుగ మాత్రమే సూర్యుని గమనాన్ని పరిగణనలోకి తీసుకొని జరుపుకుంటాము. మన తెలుగు వారు సూర్యుడిని సూర్యనారాయణుడిగా పూజిస్తారు. అందుకే ఇది చాలా ముఖ్యమైన రోజు. సంక్రాంతి సౌరమానం ప్రకారం చేసుకుంటారు కాబట్టి ఈ పండుగ తేదీల్లో మార్పులు ఉండటం చాలా అరుదు.

ఈ మకర సంక్రాంతికి ఉన్న మరో ప్రాముఖ్యత సూర్యునికి శరణాగతులవటం. ఎంతో భక్తి శ్రద్ధలతో సూర్యభగవానునికి నమస్కరించుకుని అర్ఘ్యాన్ని సమర్పించుకుని సూర్యుని పట్ల తమకున్న భక్తిని, కృతజ్ఞతాభావాన్ని తెలుపుకుంటారు.

మరొక విషయమేమిటంటే ఎలాగైతే సూర్య చంద్రుల గమన ప్రభావం బాహ్యపరంగా మనపై ఉంటుందో అలాగే మన అంతర్గత సూక్ష్మ శరీర వ్యవస్థపై కూడా ఉంటుంది. మనలో ఎడమవైపు ఇడానాడి అంటే చంద్ర నాడి, కుడి వైపు పింగళనాడి, అంటే సూర్య నాడి ఉంటాయి. ఈ సూర్యనాడి క్రియాశక్తిని, చంద్ర నాడి ఇచ్ఛా శక్తిని సూచిస్తుంది. ఎప్పుడైతే మనం మన శక్తికి మించి పనిచేసి, లేదా అతిగా ఆలోచిస్తూ ఉంటామో అప్పుడు సూర్యనాడి అంటే కుడిపార్శ్వంపై భారం పడి శరీరంలో ఉష్ణం ఎక్కువై అది బలహీనమౌతుంది. అలాగని ఏ పనీ చేయాలనే ఇచ్ఛ లేకుండా ఎప్పుడూ సోమరితనంతో ఉండేవారిలో చంద్ర నాడి అంటే ఎడమ పార్శ్వానికి సంబంధించిన సమస్యలు వస్తాయి.

అలాంటప్పుడు మనలో ఉండవలసిన సహజమైన సమతుల్యత విచ్ఛిన్నమవుతుంది. కాబట్టి మనలోని సూర్య నాడిని, చంద్రనాడిని ప్రతినిత్యం ధ్యానం ద్వారా సమతుల్య స్థితిలో ఉంచుకోవాలి. అది సహజ యోగ ధ్యానం ద్వారానే సాధ్యమవుతుంది.

మన శరీరం పంచ మహా భూతాలతో నిర్మింపబడి ఉన్నందున నిత్య సహజ యోగాసాధన ద్వారా మనం సమతుల్య స్థితిలో ఉంటూ ప్రకృతితో మమైకమవ్వాలి.

- డా. రాకేశ్
(మాతాజీ నిర్మలాదేవి రచనలు, ప్రసంగాల ఆధారంగా)

ఎర్ర పద్మావతి
పురంధరపురం,
బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు జిల్లా
★★★
14 చుక్కలు,
14 వరుసలు, సరిచుక్క

కాసర లక్ష్మీసరోజా రెడ్డి
జంగారెడ్డిగూడెం
★★★
21 చుక్కలు
21 వరుసలు

బేతా విజయలక్ష్మి
కాకినాడ
★★★
15 చుక్కలు
15 వరుసలు

ముంగిట మెరిసే ముత్యాలే ముగ్గులు

సంక్రాంతి పండుగ అనగానే మనకు మొదట గుర్తుకు వచ్చేది లోగిళ్లలో మెరిసే అందమైన ముగ్గులు. కేవలం ఇంటి అలంకరణ కోసం మాత్రమే కాకుండా, ఈ ముగ్గుల వెనుక లోతైన ఆధ్యాత్మిక, శాస్త్రీయ సామాజిక అర్థాలు దాగి ఉన్నాయి. ముగ్గు అనేది కేవలం రంగుల కలయిక కాదు, అది లక్ష్మీదేవికి స్వాగతం పలికే చిహ్నం. ఇంటిముందు ముగ్గు ఉంటే ఆ ఇల్లు శుభప్రదంగా ఉంటుందని, దుష్టశక్తులు లోపలికి రాకుండా ఉంటాయని నమ్ముతారు.

సంక్రాంతి సమయంలో సూర్యుడు ఉత్తరాయణ పుణ్యకాలాన్ని ప్రారంభిస్తాడు కాబట్టి, కొత్త వెలుగును ఆహ్వానించడానికి ముగ్గులు వేస్తారు. ముగ్గులను సాధారణంగా బియ్యపు పిండితో వేస్తారు. దీని వెనుక ఉన్న గొప్ప ఆధ్యాత్మిక ఉద్దేశ్యం 'భూత యజ్ఞం'. అంటే, చీమలు, కీటకాలు, ఇతర చిన్న జీవులకు ఆహారాన్ని అందించడం. మనం పెట్టే బియ్యపు పిండిని తిని ఆ జీవులు తృప్తి చెందితే, ఆ పుణ్యం గృహస్థులకు లభిస్తుందని ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి. ముగ్గులో మనం పెట్టే చుక్కలు (బిందువులు) సృష్టికి మూలమైన పరమాత్మకు సంకేతం. ఆ చుక్కలను కలిపే రేఖలు జీవన ప్రయాణాన్ని సూచిస్తాయి. చుక్కలను కలిపి ముగ్గును పూర్తి చేయడం అంటే, విడివిడిగా ఉన్న శక్తులన్నీ కలిసి ఒక పరిపూర్ణమైన ఆకృతిగా (జీవితంగా) మారడమని అర్థం. ముగ్గుల మధ్యలో పెట్టే గొబ్బెమ్మలు సాక్షాత్తు గౌరీదేవికి లేదా లక్ష్మీ దేవికి స్వరూపాలుగా భావిస్తారు. ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలు క్రిమిసంహారిణిగా పనిచేస్తాయి, అలాగే ఇంటికి లక్ష్మీ కటాక్షాన్ని కలిగిస్తాయి.

రథం ముగ్గు వేసేటప్పుడు కొన్ని ముఖ్యమైన విషయాలను పాటిస్తారు. రథం ముగ్గు వేసినప్పుడు దాని తాడును (ముగ్గు గీతను) ఎక్కడా తెంచకుండా పక్కింటి ముగ్గుతో కలుపుతారు లేదా వీధి చివర వరకు తీసుకెళ్తారు. అంటే పుణ్యకాలం నిరంతరాయంగా సాగాలని అర్థం. రథం మధ్యలో సూర్య భగవానుని ప్రతిబింబించేలా స్వస్తిక గుర్తును లేదా చక్రం ఆకారాన్ని వేస్తారు. రథం ముగ్గుకు రంగులు అద్దడం ద్వారా ఇంటికి ఉన్న నకారాత్మక శక్తి పోతుందని నమ్ముతారు.

రథం ముగ్గు ప్రత్యేకత

సంక్రాంతి పండుగ చివరి రోజైన కనుమ నాడు లేదా మకర సంక్రాంతి రోజున ఇంటి ముందు 'రథం ముగ్గు' వేయడం ఒక ముఖ్యమైన సంప్రదాయం. ఉత్తరాయణ ప్రయాణ సూచిక. సంక్రాంతి అంటేనే సూర్యుడు ధనురాశి నుండి మకర రాశిలోకి ప్రవేశించడం. ఈ రోజు నుండి సూర్యుడు తన దిశను మార్చుకుని ఉత్తరాయణ పుణ్యకాలాన్ని ప్రారంభిస్తాడు. సూర్యుడు తన ఏడు గుర్రాల రథంపై ఉత్తర దిశగా ప్రయాణించడాన్ని గౌరవిస్తూ, భక్తులు తమ ఇంటి ముందు రథం ముగ్గులు వేస్తారు. రథం అనేది కదిలేది. మన జీవితం కూడా ఒక ప్రయాణం అని, ఆ ప్రయాణం ఎప్పుడూ ఉన్నతమైన (ఉత్తరాయణం వైపు) దిశలో సాగాలని ఈ ముగ్గు సూచిస్తుంది. రథం ముగ్గులో గీసే తాడును ఒక ఇంటి నుండి మరొక ఇంటికి కలిసేలా వేస్తారు. దీని వెనుక రెండు ప్రధాన అర్థాలు ఉన్నాయి. గ్రామంలోని అందరూ సామాజికంగా ఐకమత్యంగా ఉండాలని, ఒక తరం నుండి మరొక తరానికి సామాజికంగా జ్ఞానం, సంప్రదాయాలు అందాలన్నవే ఆ అర్థాలు.

కఠోపనిషత్తు ప్రకారం, మన శరీరం ఒక రథం.'ఆత్మానం రథినం విద్ధి శరీరం రథమేవ తు'. ఆత్మ – రథి (యజమాని), శరీరం – రథం, బుద్ధి –సారథి, మనస్సు –కళ్లెం, ఇంద్రియాలు –గుర్రాలు సంక్రాంతి నాడు రథం ముగ్గు వేయడం ద్వారా, మన ఇంద్రియాలను అదుపులో ఉంచుకుని, బుద్ధిని సారథిగా చేసి, జీవిత ప్రయాణాన్ని మోక్షం వైపు నడిపించాలని మనకు మనమే గుర్తుచేసుకుంటాము.

- చాగంటి సౌజన్య (చాసౌ)

దీప్తి .ఎన్.
నంది హిల్స్, హైదరాబాద్
★★★
18 చుక్కలు, 4 వరుసలు
4 వచ్చే వరకు,
చుక్క వదిలి చుక్క



భాగ్య బెజ్జంకి
ఇమ్మాపూర్, సిద్దిపేట
★★★
7 చుక్కలు
4 వచ్చే వరకు, సందు చుక్క







భార్గవి
సరూర్‌నగర్, హైదరాబాద్
★★★
18 చుక్కలు, 6 వరుసలు
6 వచ్చేవరకు, సరిచుక్క

బోయిని శ్రీజ
ఎలగందల్, కరీంనగర్
★★★
13 చుక్కలు
7 వచ్చేవరకు, సందు చుక్క

బొంతు నేహ
కూకట్‌పల్లి, హైదరాబాద్
★★★
21 చుక్కలు
1 వచ్చేవరకు, సరిచుక్క

కాసర సింధు
జంగారెడ్డిగూడెం
★★★
10 చుక్కలు, 4 వరుసలు
4 వచ్చే వరకు, సరి చుక్క

సముద్రాల సాయి సమీర
బెంగళూరు
★★★
21 చుక్కలు
11 వచ్చేవరకు, మధ్య చుక్క

దేవరకొండ శ్రీలత
మచిలీపట్నం
★★★
15 చుక్కలు
8 వచ్చేవరకు, మధ్య చుక్క

విజయోస్తు...!

నేటి నుంచి అండర్-19 వన్డే ప్రపంచకప్

- తొలి పోరులో అమెరికాతో యువ భారత్ ఢీ
- ఆరో టైటిల్ లక్ష్యంగా ఆయుశ్ మాత్రే బృందం
- మధ్యాహ్నం గం. 1 నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

ఆయుశ్ మాత్రే, వైభవ్ సూర్యవంశీ, ఆరోన్ జార్జి, అభిజ్ఞాన్ కుందు, విహాన్ మల్హోత్రా
వేదాంత్ త్రివేది, ఉధవ్ మోహన్, ఇనాన్, ఖిలాన్ పటేల్, హెనిల్ పటేల్
హర్‌వంశ్, కిషన్ సింగ్, అంబరీశ్, కనిష్క్ చౌహాన్, దీపేశ్

బులవాయో (జింబాబ్వే): యువ ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసే అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) అండర్-19 వన్డే ప్రపంచకప్ టోర్నమెంట్‌కు రంగం సిద్ధమైంది. గురువారం ప్రారంభమవుతున్న ఈ టోర్నమెంట్‌లో మొత్తం 16 జట్లు పాల్గొంటుండగా... వాటిని నాలుగు గ్రూప్‌లుగా విభజించారు. ఈ టోర్నీకి జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. వరల్డ్‌కప్ చరిత్రలో అత్యంత విజయవంతమైన జట్టుగా టీమిండియా బరిలోకి దిగనుంది. ఇప్పటి వరకు 15 సార్లు ఈ టోర్నమెంట్ నిర్వహించగా... అందులో యువ భారత్ ఐదుసార్లు (2000, 2008, 2012, 2018, 2022లో) చాంపియన్‌గా నిలిచింది. ఈసారి కూడా పటిష్టమైన బృందంతో బరిలోకి దిగుతున్న యంగ్ ఇండియా... బంగ్లాదేశ్, న్యూజిలాండ్, అమెరికాతో కలిసి గ్రూప్ 'బి' నుంచి పోటీ పడనుంది. టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో గురువారం ఆయుశ్ మాత్రే సారథ్యంలోని యువభారత్ అమెరికాతో పోటీపడుతుంది. వన్డే ఫార్మాట్‌లో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో గ్రూప్ దశలో మెరుగైన ప్రదర్శన చేసిన మూడు జట్లు 'సూపర్ సిక్స్' దశకు అర్హత సాధిస్తాయి. అందులో మెరుగైన ప్రదర్శన చేసిన నాలుగు జట్లు సెమీ ఫైనల్స్‌కు చేరుతాయి. వచ్చే నెల 6న జరిగే ఫైనల్‌తో వరల్డ్‌కప్ ముగియనుంది. టాంజానియా తొలిసారి ప్రపంచకప్‌నకు అర్హత సాధించగా... మిగిలిన 15 జట్లు గతంలోనూ వరల్డ్‌కప్‌లో పాల్గొన్నాయి. ఇప్పటి వరకు నాలుగుసార్లు (1988, 2002, 2010, 2024) చాంపియన్‌గా నిలిచిన ఆస్ట్రేలియా... ఐర్లాండ్, జపాన్, శ్రీలంకతో కలిసి గ్రూప్ 'సి' నుంచి బరిలోకి దిగనుంది. పాకిస్తాన్ 2004, 2006లో విజేతగా నిలవగా... బంగ్లాదేశ్ (2020), దక్షిణాఫ్రికా (2014), వెస్టిండీస్ (2016), ఇంగ్లండ్ (1998) **ఒక్కోసారి ట్రోఫీ కైవసం చేసుకున్నాయి. ఇండియన్** ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ద్వారా ఇప్పటికే సత్తా చాటిన పలువురు ఆటగాళ్లు యువభారత జట్టులో ఉండటంతో... మరోసారి యంగ్‌ఇండియా ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది.

ఏ గ్రూప్‌లో ఎవరున్నారంటే...

గ్రూప్ 'ఎ': ఆస్ట్రేలియా, ఐర్లాండ్, జపాన్, శ్రీలంక
గ్రూప్ 'బి': భారత్, బంగ్లాదేశ్, అమెరికా, న్యూజిలాండ్
గ్రూప్ 'సి': పాకిస్తాన్, ఇంగ్లండ్, స్కాట్లాండ్, జింబాబ్వే
గ్రూప్ 'డి': వెస్టిండీస్, అఫ్గానిస్తాన్, టాంజానియా, దక్షిణాఫ్రికా

ఎందరో హీరోలు...

మొహమ్మద్ కైఫ్, యువరాజ్ సింగ్, అంబటి రాయుడు, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శుబ్‌మన్ గిల్ వంటి ఎందరో స్టార్ ఆటగాళ్లు ఒకప్పుడు అండర్-19 ప్రపంచకప్ ద్వారా వెలుగులోకి వచ్చిన వారే. ముందు జూనియర్ స్థాయిలో సత్తా చాటి... ఆ తర్వాత సీనియర్ జట్టులో చోటు దక్కించుకున్నారు. కేన్ విలియమ్సన్, జో రూట్, స్టీవ్ స్మిత్ కూడా ఈ కోవలోకే వస్తారు. ఇలా చెప్పుకుంటూ పోతే... బ్రియాన్ లారా, సనత్ జయసూర్య, ఇంజమామ్ ఉల్ హక్, గ్రేమ్ స్మిత్, మైకెల్ క్లార్క్, హాషిమ్ ఆమ్లా, అలిస్టర్ కుక్ కూడా అండర్-19 వరల్డ్‌కప్ నుంచే వెలుగులోకి వచ్చారు. మరి ఇలాంటి అరుదైన అవకాశం ప్రస్తుతం యువ ఆటగాళ్ల ముందుంది. 2018లో అండర్-19 వరల్డ్‌కప్ గెలిచిన యువ భారత జట్టులో కీలక సభ్యుడైన గిల్ ప్రస్తుతం టీమిండియా టెస్టు, వన్డే కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ జట్లలో ప్రస్తుతం కీలకంగా ఎదిగిన ఆటగాళ్లు గతంలో అండర్-19 ప్రపంచకప్‌లో సత్తాచాటినవారే.

భారత్ X అమెరికా

ఆరోసారి ట్రోఫీ చేజిక్కించుకోవాలనుకుంటున్న యంగ్‌ఇండియా... అమెరికాతో ట్రోఫీ వేట ప్రారంభించనుంది. ఇంటా బయట వరుస విజయాలు సాధిస్తున్న యువ భారత జట్టు గత 16 మ్యాచ్‌ల్లో 13 విజయాలు సాధించి ఫుల్ జోష్‌లో ఉంది. స్వదేశంలోనే కాకుండా... ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలో సైతం ఈ జట్టు సత్తా చాటింది. ముఖ్యంగా బ్యాటింగ్‌లో యంగ్ ఇండియా శత్రుదుర్భేద్యంగా ఉంది. ఐపీఎల్‌లో మెరుపు సెంచరీతో ప్రపంచం దృష్టిని ఆకర్షించిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీపై భారీ అంచనాలు ఉన్నాయి. కెప్టెన్ ఆయుశ్ మాత్రే, వైస్ కెప్టెన్ విహాన్ మల్హోత్రా, హైదరాబాద్ ఆటగాడు ఆరోన్ జార్జ్, అభిజ్ఞాన్ కుందు ఇలా బ్యాటింగ్‌లో ప్రతిభకు కొదవలేదు. వీరంతా ఇటీవల ఆసియా కప్‌లో విజృంభించారు. ఐపీఎల్‌లో అంతర్జాతీయ బౌలర్లను ఎదుర్కొంటూ 35 బంతుల్లోనే సెంచరీ చేసిన వైభవ్... భావీ భారత స్టార్ అని పిలిపించుకుంటున్నాడు. మరి పెద్దగా అనుభవం లేని అండర్-19 బౌలర్లు అతడిని ఏమేరకు అడ్డుకుంటారో చూడాలి. ఫోర్ల కంటే ఎక్కువ సిక్స్‌లు బాదడాన్ని ఇష్టపడే సూర్యవంశీ వరల్డ్‌కప్‌లో తన సహజసిద్ధ దూకుడు కొనసాగిస్తే... యంగ్‌ఇండియాను ఎదుర్కోవడం ఎంతటి ప్రత్యర్థికైనా కష్టమే. దీపేశ్ దేవంద్రన్, అంబరీశ్, కిషన్ సింగ్, హెనిల్ పటేల్ బౌలింగ్‌లో కీలకం కానున్నారు. మరోవైపు అమెరికా జట్టులో అందరూ భారత సంతతి ఆటగాళ్లే ఉన్నారు. అరెపల్లి అమోఘ్ రెడ్డి, అప్పిడి రిత్విక్ రెడ్డి, సుదిని నితీశ్ రెడ్డి రూపంలో ముగ్గురు తెలుగు ప్లేయర్లు కూడా అమెరికా జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. మరి అన్ని విభాగాల్లో పటిష్టంగా ఉన్న యంగ్‌ఇండియాకు... ప్రవాస భారత అమెరికా జట్టు ఏమాత్రం పోటీనిస్తుందో చూడాలి. అమెరికాతో మ్యాచ్ తర్వాత భారత్ తమ తదుపరి లీగ్ మ్యాచ్‌ల్లో 17న బంగ్లాదేశ్‌తో; 24న న్యూజిలాండ్‌తో తలపడుతుంది.

సింధు తొలి రౌండ్‌లోనే...

భారత స్టార్ షట్లర్‌కు చుక్కెదురు-శ్రీకాంత్, ప్రణయ్ ముందంజ

న్యూఢిల్లీ: ఇండియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో మాజీ చాంపియన్ పీవీ సింధుకు నిరాశ ఎదురైంది. మహిళల సింగిల్స్ విభాగంలో భారత స్టార్ షట్లర్ తొలి రౌండ్ అడ్డంకిని అధిగమించడంలో విఫలమైంది. బుధవారం జరిగిన తొలి రౌండ్‌లో ప్రపంచ 12వ ర్యాంకర్ సింధు 22-20, 12-21, 15-21తో ప్రపంచ 23వ ర్యాంకర్ థుయ్ లిన్ నుగుయెన్ (వియత్నాం) చేతిలో ఓడిపోయింది. 68 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సింధు తొలి గేమ్‌ను దక్కించుకున్నా... అదే జోరును కొనసాగించలేకపోయింది. ఫలితంగా వియత్నాం ప్లేయర్ చేతిలో మూడోసారి ఓటమిని మూటగట్టుకుంది. 'నాకు ఏదీ కలసి రాలేదు. వియత్నాం క్రీడాకారిణి పటిష్ట ప్రత్యర్థి. ఈ స్థాయి టోర్నీల్లో అందరూ తమ అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు ప్రయత్నిస్తారు. ప్రతి పాయింట్ కోసం నువ్వా నేనా అన్నట్లు పోరాడతారు. కీలకదశలో చేసిన తప్పిదాలతో తుది ఫలితం తారుమారు అవుతుంది' అని 2017లో ఈ టోర్నీలో విజేతగా నిలిచిన సింధు వ్యాఖ్యానించింది. భారత్‌కే చెందిన తన్వీ శర్మ తొలి రౌండ్‌లో వెనుదిరగ్గా... మాళవిక బన్సోడ్ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. తన్వీ శర్మ 20-22, 21-18, 13-21తో ప్రపంచ రెండో ర్యాంకర్ వాంగ్ జి యి (చైనా) చేతిలో పోరాడి ఓడిపోగా... మాళవిక 21-18, 21-19తో పాయ్ యు పో (చైనీస్ తైపీ)పై గెలిచింది. పురుషుల సింగిల్స్ విభాగంలో ప్రపంచ మాజీ నంబర్‌వన్ కిడాంబి శ్రీకాంత్, హెచ్ఎస్ ప్రణయ్ శుభారంభం చేశారు. తొలి రౌండ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీకాంత్ 15-21, 21-6, 21-19తో హైదరాబాద్ ప్లేయర్ తరుణ్ మన్నేపల్లిపై... ప్రణయ్ 22-20, 21-18తో గత ఏడాది రన్నరప్ లీ చెయుక్ యియు (హాంకాంగ్)పై గెలుపొంది ప్రిక్వార్టర్ ఫైనల్ చేరుకున్నారు.

రుత్విక-రోహన్ ద్వయం అవుట్

మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో బరిలోకి దిగిన మూడు భారత జోడీలు తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాయి. తెలంగాణకు చెందిన గద్దె రుత్విక శివాని-రోహన్ కపూర్ 19-21, 14-21తో మార్విన్ సీడెల్-థుక్ ఫుయోంగ్ నుగుయెన్ (జర్మనీ) చేతిలో... తనీషా క్రాస్టో-ధ్రువ్ కపిల 15-21, 14-21తో పకాపోన్-సప్‌సిరీ (థాయ్‌లాండ్) చేతిలో... ఆశిత్ సూర్య-అమృత 15-21, 7-21తో యుచి షిమోగామి-సయాకా హొబారా (జపాన్) చేతిలో ఓడిపోయారు. మహిళల డబుల్స్‌లో నాలుగు భారత జోడీలకు కూడా నిరాశే ఎదురైంది. తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో గాయత్రి రావత్-మాన్సా రావత్ 5-21, 8-21తో బేక్ హా నా-లీ సో హీ (దక్షిణ కొరియా) చేతిలో... రుతపర్ణ-శ్వేతాపర్ణ పాండా 8-21, 18-21తో ననాకో హరా-రికో కియోసె (జపాన్) చేతిలో... అశ్విని భట్-శిఖా గౌతమ్ 18-21, 16-21తో మార్గోట్ లాంబర్ట్-కామిల్లె పొగ్నాంటె (ఫ్రాన్స్) చేతిలో... కవిప్రియ సెల్వం-సిమ్రన్ 18-21, 6-21తో పియర్లీ టాన్-థినా మురళీధరన్ (మలేసియా) చేతిలో ఓటమి చవిచూశారు.

టి20 ప్రపంచకప్ బరిలో శ్రేయస్ మొవ్వ

కెనడా జట్టులో తెలుగు సంతతి ప్లేయర్

మాంట్రియల్: వచ్చే నెలలో భారత్-శ్రీలంక వేదికగా జరిగే పురుషుల టి20 ప్రపంచకప్‌లో పాల్గొనే కెనడా జట్టును ప్రకటించారు. 15 మంది సభ్యులతో కూడిన కెనడా జట్టుకు దిల్‌ప్రీత్ బాజ్వా నాయకత్వం వహిస్తాడు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో జన్మించి కెనడాలో స్థిరపడ్డ తెలుగు సంతతి ప్లేయర్ శ్రేయస్ మొవ్వ వాసుదేవరెడ్డి కెనడా జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. టి20 ప్రపంచకప్‌లో ఆడటం కెనడా జట్టుకిది రెండోసారి. 2024లో ఈ మెగా ఈవెంట్‌లో తొలిసారి బరిలోకి దిగిన కెనడా జట్టు తమ గ్రూప్‌లో నాలుగో స్థానంలో నిలిచింది. ఆ టోర్నీలోనూ శ్రేయస్ పాల్గొన్నాడు. 2016లో విద్యాభ్యాసం కోసం మాంట్రియల్‌కు వెళ్లిన శ్రేయస్ మరోవైపు క్రికెట్ ఆడుతూ జాతీయ జట్టులో స్థానం సంపాదించాడు. ఇప్పటి వరకు కెనడా తరఫున 24 వన్డేలు, 24 టి20లు ఆడిన 32 ఏళ్ల శ్రేయస్ మొత్తం 814 పరుగులు సాధించాడు.

కెనడా టి20 జట్టు: దిల్‌ప్రీత్ బాజ్వా (కెప్టెన్), అజయ్‌వీర్ హుండల్, అంశ్ పటేల్, డిలాన్ హెలిగర్, హర్ష్ ఠాకెర్, జస్‌కరణ్‌దీప్ బుట్టర్, కలీమ్ సనా, కన్వర్‌పాల్, నవనీత్ ధలీవాల్, నికోలస్ కీర్తన్, రవీందర్‌పాల్ సింగ్, సాద్ బిన్ జఫర్, శివమ్ శర్మ, శ్రేయస్ మొవ్వ, యువరాజ్ సామ్రా.

మరీన్ బాధ్యతలు స్వీకరణ

భారత మహిళల హాకీ జట్టుతో చేరిన చీఫ్ కోచ్

న్యూఢిల్లీ: ఐదేళ్ల తర్వాత మళ్లీ భారత మహిళల హాకీ జట్టు చీఫ్ కోచ్‌గా జోయెర్డ్ మరీన్ బాధ్యతలు తీసుకున్నారు. ఇటీవల చీఫ్ కోచ్ పదవికి రాజీనామా చేసిన హరేంద్ర సింగ్ స్థానంలో మరీన్ వచ్చారు. నెదర్లాండ్స్ నుంచి బుధవారం భారత్ చేరుకున్న మరీన్‌కు కేంద్ర క్రీడా యువ మంత్రిత్వ శాఖ కార్యదర్శి హరిరంజన్ రావు, హాకీ ఇండియా అధ్యక్ష, కార్యదర్శులు భోలానాథ్ సింగ్, దిలీప్ టిర్కీ స్వాగతం పలికారు. హరేంద్ర సింగ్ శిక్షణలో మహిళల జట్టు ఆశించిన ఫలితాలు సాధించకపోవడం... ఆయన శిక్షణతీరుపై కూడా ఫిర్యాదులు రావడంతో హాకీ ఇండియా (హెచ్ఐ) కోచ్ మార్పు చేయాలని నిర్ణయం తీసుకుంది. 51 ఏళ్ల మరీన్ 2017 నుంచి 2021 వరకు భారత మహిళల జట్టుకు చీఫ్ కోచ్‌గా ఉన్నారు. ఆయన శిక్షణలో భారత జట్టు 2021 టోక్యో ఒలింపిక్స్‌లో నాలుగో స్థానంలో నిలిచి తమ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. అంతకుముందు 2017లో వరల్డ్ లీగ్ సెమీఫైనల్స్‌కు చేరిన టీమిండియా... 2018 ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో, జకార్తా ఆసియా క్రీడల్లో రజత పతకాలు సొంతం చేసుకుంది. 2019లో ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో అమెరికా జట్టును ఓడించి టీమిండియా టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత పొందింది. ఒలింపిక్స్ తర్వాత మరీన్ వ్యక్తిగత కారణాలరీత్యా తన పదవి నుంచి వైదొలిగి స్వదేశం నెదర్లాండ్స్‌కు వెళ్లిపోయారు. ఈ ఏడాది మార్చి 8 నుంచి 14 వరకు హైదరాబాద్‌లో జరిగే ప్రపంచకప్ క్వాలిఫయింగ్ టోర్నీలో మరీన్ ఆధ్వర్యంలో భారత జట్టు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటుంది. ఈ మెగా టోర్నీ కోసం భారత జట్టుకు ఈనెల 19 నుంచి బెంగళూరులోని భారత స్పోర్ట్స్ అథారిటీ (సాయ్) కేంద్రంలో శిబిరం ఏర్పాటు చేస్తారు.



సెమీస్‌లో యూకీ జోడీ

ఆక్లాండ్: ఏఎస్‌బీ క్లాసిక్ ఏటీపీ-250 టెన్నిస్ టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో యూకీ బాంబ్రీ (భారత్)-ఆంద్రీ గొరాన్‌సన్ (స్వీడన్) జోడీ సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లింది. బుధవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో టాప్ సీడ్ యూకీ-గొరాన్‌సన్ ద్వయం 6-3, 6-7 (3/7), 10-6తో 'సూపర్ టైబ్రేక్'లో పీటర్ నూజా-ప్యాట్రిక్ రికిల్ (చెక్ రిపబ్లిక్) జంటపై విజయం సాధించింది. 95 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండో-స్వీడిష్ జంట తొమ్మిది ఏస్‌లు సంధించి, ఒక డబుల్ ఫాల్ట్ చేసింది. తమ సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండుసార్లు బ్రేక్ చేసింది.

కెప్టెన్‌గా సిరాజ్

రంజీ ట్రోఫీ చివరి రెండు మ్యాచ్‌లకు హైదరాబాద్ జట్టు ప్రకటన

సాక్షి, హైదరాబాద్: దేశవాళీ ఫస్ట్‌క్లాస్ క్రికెట్ టోర్నమెంట్ రంజీ ట్రోఫీలోని చివరి రెండు మ్యాచ్‌ల్లో పాల్గొనే హైదరాబాద్ జట్టును ప్రకటించారు. భారత జట్టు సభ్యుడు, పేస్ బౌలర్ మొహమ్మద్ సిరాజ్‌కు హైదరాబాద్ జట్టు నాయకత్వ బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ తమ చివరి రెండు మ్యాచ్‌లను జనవరి 22 నుంచి ముంబై జట్టుతో... 29 నుంచి ఛత్తీస్‌గఢ్ జట్టుతో ఆడుతుంది.

హైదరాబాద్ జట్టు: సిరాజ్ (కెప్టెన్), రాహుల్ సింగ్ (వైస్ కెప్టెన్), సీవీ మిలింద్, తనయ్ త్యాగరాజన్, రోహిత్ రాయుడు, హిమతేజ, వరుణ్ గౌడ్, అభిరథ్ రెడ్డి, రాహుల్ రాధేశ్, పేరాల అమన్ రావు, రక్షణ్ రెడ్డి, నితిన్ సాయి యాదవ్, కన్నాల నితేశ్ రెడ్డి, సాయి ప్రజ్ఞయ్ రెడ్డి, పున్నయ్య. మికిల్ జైస్వాల్, అవనీశ్ రావు, కార్తికేయ కక్, ప్రణవ్ వర్మ, నితీశ్ రెడ్డి (స్టాండ్ బై).

'కాలుష్యం వల్లే వైదొలిగా'

- ప్రపంచ మూడో ర్యాంకర్ ఆంటోన్‌సెన్ వ్యాఖ్య
- ఇండియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీపై కొనసాగుతున్న విమర్శలు

న్యూఢిల్లీ: 'ఇండియా ఓపెన్' వరల్డ్ టూర్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నీ నిర్వహణపై విమర్శలు కొనసాగుతున్నాయి. తాజాగా ప్రపంచ మూడో ర్యాంకర్, నాలుగుసార్లు ప్రపంచ చాంపియన్‌షిప్‌లో పతకం గెలిచిన ఆండర్స్ ఆంటోన్‌సెన్ (డెన్మార్క్) కూడా ఏర్పాట్లను తప్పుపట్టాడు. టోర్నీ నుంచి తప్పుకున్న అతను ఢిల్లీలో కాలుష్యమే కారణమని తన సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్ట్ చేశాడు. 'వరుసగా మూడో ఏడాది ఈ టోర్నీ నుంచి తప్పుకోవడంపై చాలా మంది నన్ను వివరణ అడిగారు. ఢిల్లీలో ప్రస్తుతం తీవ్రమైన కాలుష్యం ఉంది. నా దృష్టిలో బ్యాడ్మింటన్ టోర్నీని నిర్వహించేందుకు ఇది సరైన వేదిక కాదు. వేసవిలో జరిపితే బాగుంటుంది. నేను ఇలా స్పందించినందుకు బీడబ్ల్యూఎఫ్ మరోసారి నాపై 5 వేల డాలర్ల జరిమానా విధించింది' అని అతను అన్నాడు. ఢిల్లీలో కాలుష్యాన్ని సూచిస్తున్న 348 ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఫోటోను కూడా అతను జత చేశాడు. మరోవైపు భారత సీనియర్ ఆటగాడు కిడాంబి శ్రీకాంత్ దీనికి భిన్నంగా స్పందించాడు. తనకు ఏ దశలోనూ ఇబ్బంది కనిపించలేదని అతను స్పష్టం చేశాడు. 'ప్రతీ దేశంలో వేర్వేరు పరిస్థితులు ఉంటాయి. అన్ని చోట్లా సవాళ్లు ఎదురవుతాయి. ఇప్పుడే నా మ్యాచ్ పూర్తయింది. కోర్టులో గానీ బయట గానీ ఎలాంటి సమస్యా ఎదురు కాలేదు. నా దృష్టిలో అంతా బాగుంది. 2016లో నేను డెన్మార్క్‌లో ఆడినప్పుడు వెలుతురు సరిగా లేకపోవడంతో మ్యాచ్ కోసం గంట సేపు ఎదురు చూడాల్సి వచ్చింది. ప్రణయ్ అయితే ఒకరోజు తొలి గేమ్ ఆడి రెండో రోజు మరో గేమ్ ఆడాడు. ఇలాంటివి జరగడం సహజం. ఎవరూ కావాలని ఇలా చేయరు. ప్రతీ ఒక్కరు బాగా నిర్వహించాలనే అనుకుంటారు. అరుదైన ఇలాంటి అంశాలపై ఎందుకు ఫిర్యాదు చేస్తున్నారో అర్థం కావడం లేదు' అని శ్రీకాంత్ వ్యాఖ్యానించాడు.

హైదరాబాద్ పరాజయం

రాంచీ: పురుషుల హాకీ ఇండియా లీగ్‌లో హైదరాబాద్ తూఫాన్స్ జట్టుకు నాలుగో ఓటమి ఎదురైంది. కళింగ లాన్సర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ తూఫాన్స్ 0-1 గోల్ తేడాతో ఓడింది. లాన్సర్స్ జట్టు తరఫున హెండ్రిక్స్ గోల్ చేశాడు.

టామ్ బూన్ 5 గోల్స్.... మరో మ్యాచ్‌లో రాంచీ రాయల్స్ 6-2 గోల్స్ తేడాతో ఎస్‌జీ పైపర్స్ జట్టుపై ఘనవిజయం సాధించింది. రాంచీ రాయల్స్ తరఫున టామ్ బూన్ ఏకంగా ఐదు గోల్స్ చేశాడు. టామ్ బూన్ 17వ, 40వ, 41వ, 50వ, 60వ నిమిషాల్లో గోల్స్ సాధించగా... మన్‌దీప్ (13వ నిమిషంలో) ఒక గోల్ చేశాడు. పైపర్స్ తరఫున గారెత్ (39వ నిమిషంలో), టొమాస్ (20వ నిమిషంలో) ఒక్కో గోల్ సాధించారు.

నేటి నుంచి ప్రొ రెజ్లింగ్ లీగ్

న్యూఢిల్లీ: ప్రొ రెజ్లింగ్ లీగ్ (పీడబ్ల్యూఎల్) ఐదో సీజన్ పోటీలకు రంగం సిద్ధమైంది. నేటి నుంచి జరిగే ఈ పోరులో మొత్తం ఆరు జట్లు ఆడుతున్నాయి. తొలి పోరులో యూపీ డామినేటర్స్‌తో పంజాబ్ రాయల్స్ తలపడుతుంది. ఈ రెండూ కాకుండా మరో నాలుగు జట్లు ఢిల్లీ దంగల్ వారియర్స్, హరియాణా థండర్స్, టైగర్స్ ఆఫ్ ముంబై దంగల్స్, మహారాష్ట్ర కేసరి జట్లు టోర్నీలో పోటీ పడుతున్నాయి. పలువురు అగ్రశ్రేణి, అంతర్జాతీయ రెజ్లర్లు తమ సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. అంతిమ్ పంఘాల్, నిషా దహియావంటి రెజ్లర్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఆసియా చాంపియన్‌షిప్ రజత పతక విజేత జస్‌పూరణ్ సింగ్, ఉక్రెయిన్‌కు చెందిన యూరోపియన్ చాంపియన్ వాసిల్ మిఖైలోవ్, అర్మేనియాకు చెందిన వరల్డ్ చాంపియన్‌షిప్ మెడలిస్ట్ అర్మాన్ ఆంద్రియాసిన్ తొలి రోజు బరిలోకి దిగుతున్నారు. ఆటను ఆసక్తికరంగా మార్చేందుకు టోర్నీ కొత్త నిబంధనల ప్రకారం రెండో రౌండ్ చివరి నిమిషంలో మూడు నిమిషాల పాటు సాగే మరో రెండు రౌండ్లను కూడా డబుల్ పాయింట్లతో జోడిస్తారు. దీని వల్ల ఆరంభంలో పైచేయి సాధించినా... విజయం కోసం ప్రతీ రెజ్లర్ చివరి వరకు పోరాడాల్సి ఉంటుంది.

బుధవారం మకర సంక్రాంతి శుభ సందర్భంగా
ప్రయాగ్‌రాజ్ వద్ద సంగంలో భక్తుల పుణ్య స్నానాలు

అమృతసర్‌లోని గోల్డెన్ టెంపుల్ 'అమృత్ సరోవర్'లో
ఓ భక్తుడి పుణ్యస్నానం

భారత్, చైనా నడుమ షాక్స్‌గావ్ రగడ

షాక్స్‌గావ్. భారత్, చైనా నడుమ సరికొత్త రగడకు కేంద్ర బిందువుగా మారిన లోయ. కల్లోల కశ్మీర్‌లో అత్యున్నత పర్వత శ్రేణుల సమీపంలో ఉన్న ఈ ప్రాంతం ఇరుదేశాల నడుమ మరోసారి ఘర్షణ వాతావరణాన్ని పెంచుతోంది. అది ఎప్పటికీ తమదేనని, అక్కడ జరిపే ఎలాంటి నిర్మాణాలనైనా అక్రమమైనవిగానే పరిగణిస్తామని భారత్ తాజాగా స్పష్టం చేయడం తెలిసిందే. షాక్స్‌గావ్ తమదేనంటూ చైనా ఎప్పట్లాగే తెంపరితనం ప్రదర్శిస్తోంది. అక్కడి తన నిర్మాణాలన్నీ సక్రమమేనని అడ్డగోలు వాదనకు దిగుతోంది. ఇంతకీ ఏమిటీ షాక్స్‌గావ్? ఎందుకీ వివాదం?

షాక్స్‌గావ్ లోయ కశ్మీర్‌లో హంజా–గిల్గిట్ ప్రాంతంలో ఉంటుంది. 5,180 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నెలకొని ఉన్న అతి శీతల ప్రాంతం. ఇటు కారకోరం పర్వత శ్రేణులను, అటు ప్రపంచంలోకెల్లా అత్యంత ఎత్తైన యుద్ధక్షేత్రం సియాచిన్‌ను ఆనుకునే ఉంటుంది. దీన్ని ట్రాన్స్ కారకోరం శ్రేణిగా అని పిలుస్తారు. దీనికి ఉత్తరాన చైనా, దక్షిణాన, పశ్చిమాన పాక్ ఆక్రమిత కశ్మీర్ భూభాగం (పీఓకే) ఉన్నాయి. అలా ఈ లోయ వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన స్థానంలో ఉండటంతో దీనిపై ఆధిపత్యం చాలా ప్రధానంగా మారింది.

పాక్ పెట్టిన చిచ్చు..

భారత్, చైనా నడుమ షాక్స్‌గావ్ చిచ్చు పెట్టింది దాయాది పాకిస్తానే. స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజుల్లోనే నాటి అస్థిర పరిస్థితులను ఆసరాగా చేసుకుని పాక్ సైన్యం షాక్స్‌గావ్ లోయను ఆక్రమించేసింది. దీనిపై భారత్ తీవ్ర అభ్యంతరం తెలిపినా అక్కడినుంచి వైదొలగలేదు. భారత్ కూడా ఈ ప్రాంతాన్ని తిరిగి అదుపులోకి తీసుకునే ప్రయత్నాలేవీ చేయలేదు. 1950ల్లో తూర్పు హంజా గుండా చైనా ఈ ప్రాంతాల్లోకి చొచ్చుకురావడం మొదలు పెట్టింది. దాంతో ఆ దేశంతో భారత సంబంధాలు క్రమంగా దిగజారడం మొదలైంది. దాంతో 1963లో నాటి పాక్ పాలకుడు అయూబ్ ఖాన్ ఓ కుటిలాలోచన చేశారు. యార్కండ్ నదితో పాటుగా షాక్స్‌గావ్ లోయ మొత్తాన్నీ చైనాకు ధారాదత్తం చేసేశారు. చైనా–పాక్ ఎకనామిక్ కారిడార్ (సీపీఈసీ)లో భాగంగా కొన్నేళ్లుగా చైనా అక్కడ దూకుడుగా పలు నిర్మాణాలు చేపట్టింది. ముఖ్యంగా ఇరు దేశాలనూ అనుసంధానిస్తూ హైవే నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేస్తోంది. ఏకంగా 10 మీటర్ల వెడల్పుతో ఇప్పటికే 75 కి.మీ. పొడవున రోడ్డు నిర్మాణం పూర్తయింది. దీనిపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. చైనా, పాక్ కుదుర్చుకున్న సీపీఈసీ ఒప్పందం షాక్స్‌గావ్‌లో చెల్లబోదని విదేశాంగ శాఖ పునరుద్ఘాటించింది. దానిని భారత్ ఎన్నడూ గుర్తించలేదని స్పష్టం చేసింది. అక్కడి చైనా–పాక్ ఆర్థిక కారిడార్‌ను అక్రమమైనదిగానే గుర్తిస్తామని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది సోమవారం కుండబద్దలు కొట్టారు. దీనిపై చైనా తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.

భారత్‌కు ఇరకాటమే..

ప్రాదేశికంగా, సైనికపరంగా షాక్స్‌గావ్ అత్యంత కీలకమైన ప్రాంతంలో ఉంది. అటు పాక్, ఇటు చైనా రూపంలో ఇద్దరు ప్రత్యర్థులు పొంచి ఉన్న నేపథ్యంలో ఈ కీలక ప్రాంతంపై పూర్తిస్థాయి పట్టు భారత్‌కు అత్యంత కీలకం. దీనికి ఒకవైపున్న సియాచిన్ గ్లేసియర్ నుంచి పాక్‌పై భారత్ నిత్యం డేగకన్ను వేసి ఉంచుతుంది. మరోవైపున ఉన్న కారకోరం శ్రేణి గుండా చైనాపై నిఘా నేత్రం సారిస్తూ ఉంటుంది. ''2024 నాటికే చైనా 4.8 కి.మీ. పొడవైన అఘిల్ కనుమ గుండా దిగువ షాక్స్‌గావ్ వరకు రోడ్డు నిర్మాణాన్ని దాదాపుగా పూర్తి చేసేసింది. నిర్మాణ బృందాల మాటున చైనా సైన్యం అక్కడ మోహరించింది. ఈ ప్రాంతం సియాచిన్‌కు 50 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఇది మన భద్రతకు ఎప్పటికైనా ముప్పే''అని ప్రముఖ భద్రత వ్యవహారాల నిపుణుడు బ్రహ్మ చెల్లాని ఆందోళన వెలిబుచ్చారు. ''దశాబ్దాలుగా సియాచిన్‌పై భారత్ పట్టు కొనసాగుతోంది. అక్కడినుంచి దక్షిణాన పాక్‌పై నిత్యం కన్నేసి ఉంచుతున్నాం. ఇప్పుడు ఉత్తరాన షాక్స్‌గావ్ వైపు నుంచి చైనా ముప్పు ముంచుకొచ్చింది. దాంతో సియాచిన్, పరిసర ప్రాంతాల్లో మనం నిత్యం రెండువైపులా శత్రువులను కాచుకుంటూ ఉండాల్సిన పరిస్థితి. మైనస్ 50 డిగ్రీల అతి శీతల పరిస్థితులుండే చోట మన సైనిక బలగాలను రెండు భాగాలుగా మోహరించాల్సి వస్తుంది''అని ఆయన వివరించారు.

– సాక్షి, నేషనల్ డెస్క్

'ఉపా' కేసులో అసియా అంద్రాబీ దోషే

మరో ఇద్దరు కూడా • ఢిల్లీ ప్రత్యేక కోర్టు స్పష్టీకరణ

న్యూఢిల్లీ: కాశ్మీర్ వేర్పాటువాది అసియా అంద్రాబీతోపాటు మరో ఇద్దరిని ఢిల్లీ ప్రత్యేక కోర్టు చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద దోషులుగా తేల్చింది. దేశానికి వ్యతిరేకంగా కుట్రలు సాగించినట్లు వారిపై అభియోగాలు నమోదయ్యాయి. అసియా అంద్రాబీ 1987లో మొత్తం మహిళలతో దుఖ్తరాన్ – ఇ – మిల్లత్ (డీఈఎం) అనే వేర్పాటు సంస్థను స్థాపించారు. దేశానికి వ్యతిరేకంగా జనాన్ని రెచ్చగొడుతున్నట్లు, యుద్ధానికి ప్రేరేపిస్తున్నట్లు ఆరోపణలు రావడంతో కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు 2018 ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌లో ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడడంతోపాటు ఇతర ఉగ్రవాద ముఠాలకు మద్దతు ఇస్తున్నట్లు గుర్తించారు. 'ఉపా' కింద కేసు నమోదు చేశారు. ఆమెతోపాటు కలిసి పనిచేస్తున్న ఇద్దరు అనుచరులను సోఫీ ఫమీదా, నహిదా నస్రీన్‌పై 2021 ఫిబ్రవరిలో కేసు నమోదయ్యింది. అసియా అంద్రాబీతో పాటు ఆమె అనుచరులు వేర్వేరు మీడియా వేదికలను ఉపయోగించుంటూ దేశానికి వ్యతిరేకంగా ప్రజల్లో విద్వేషం రగిలిస్తున్నారని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. దేశ భద్రత, సమగ్రత, సార్వభౌమత్వానికి ముప్పుగా మారారని వెల్లడించారు. ముగ్గురుని పటిష్టమైన భద్రత మధ్య బుధవారం కోర్టులో హాజరుపర్చారు. ఈ కేసులో ఢిల్లీ కోర్టు అదనపు సెషన్స్ జడ్జి చందర్‌జిత్ సింగ్ ప్రత్యేక ఎన్ఐఏ జడ్జి హోదాలో విచారణ చేపట్టారు. ఉపా సెక్షన్ 18 (కుట్రకు పాల్పడినందుకు శిక్ష), సెక్షన్ 38 (ఉగ్రవాద సంస్థలో సభ్యులుగా ఉండడం) తోపాటు ఐపీసీలోని పలు సెక్షన్ల కింద ముగ్గురినీ దోషులుగా గుర్తించారు. న్యాయమూర్తి తదుపరి విచారణను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేశారు.

'సంవిధాన్ సదన్'లో స్పీకర్ల సందడి

42 దేశాల ప్రతినిధులతో కామన్వెల్త్ సదస్సు

నేడు ప్రారంభించనున్న ప్రధాని మోదీ • హాజరుకానున్న 61 మంది స్పీకర్లు

28వ కామన్వెల్త్ స్పీకర్లు, ప్రిసైడింగ్ ఆఫీసర్ల సదస్సుకు సర్వం సిద్ధం

సాక్షి, న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థల బలోపేతమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకమైన 28వ కామన్వెల్త్ స్పీకర్లు, ప్రిసైడింగ్ ఆఫీసర్ల సదస్సుకు దేశ రాజధాని న్యూఢిల్లీ ముస్తాబైంది. జనవరి 15న ఉదయం 10:30 గంటలకు పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లోని 'సంవిధాన్ సదన్' సెంట్రల్ హాల్‌లో ఈ సదస్సును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. తర్వాత సభికులనుద్దేశించి ఆయన కీలక ప్రసంగం చేయనున్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన జరగనున్న ఈ సదస్సుకు భారీ స్పందన లభించింది. కామన్వెల్త్ దేశాల సమాఖ్యలోని 42 దేశాల నుంచి దాదాపు 61 మంది స్పీకర్లు, ప్రిసైడింగ్ ఆఫీసర్లు ఈ సదస్సుకు హాజరుకానున్నారు. వీరితో పాటు ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 4 పాక్షిక స్వయంప్రతిపత్తి కలిగిన పార్లమెంట్ల ప్రతినిధులు ఇందులో పాల్గొననున్నారు. ఈ సదస్సులో సమకాలీన పార్లమెంటరీ సవాళ్లు, పరిష్కారాలపై విస్తృతంగా మేధోమథనం జరగనుంది. ప్రధానంగా ప్రజాస్వామ్య సంస్థలను పటిష్టం చేయడంలో స్పీకర్లు, ప్రిసైడింగ్ ఆఫీసర్ల కీలక పాత్రపై చర్చించనున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్లమెంటరీ పనితీరులో కృత్రిమ మేధ వినియోగం, పార్లమెంట్ సభ్యులపై సామాజిక మాధ్యమాల ప్రభావం వంటి అంశాలపై లోతుగా చర్చలు జరగనున్నాయి. ఓటు హక్కు వినియోగించుకోవడమే కాకుండా పార్లమెంటరీ ప్రక్రియల్లో పౌరుల భాగస్వామ్యాన్ని పెంచడం, చట్టసభల పనితీరుపై సామాన్యుల్లో అవగాహన కల్పించేందుకు అనుసరించాల్సిన వినూత్న వ్యూహాలపై ఈ సమావేశంలో దిశానిర్దేశం చేయనున్నారు.

సదస్సులో ప్రధాన చర్చనీయాంశాలు..

1. ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణ, బలోపేతంలో స్పీకర్లు, ప్రిసైడింగ్ ఆఫీసర్ల బాధ్యత ఎంత?
2. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్లమెంటరీ వ్యవహారాల్లో కృత్రిమ మేధను ఎలా వాడుకోవాలి?
3. పార్లమెంట్ సభ్యులపై సామాజిక మాధ్యమాల ప్రభావం ఎలా ఉంది?
4. చట్టసభల పనితీరుపై సామాన్యుల్లో అవగాహన పెంచడం ఎలా?

ఇంట్లో ఉండాలంటారు వంట చేయాలంటారు

- ఉత్తరాది బాలికలకు అదే చెబుతుంటారు
- డీఎంకే నేత దయానిధి మారన్ వివాదాస్పద వ్యాఖ్యలు

చెన్నై: డీఎంకే సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి దయానిధి మారన్ వ్యాఖ్యలపై వివాదం మొదలైంది. తమిళనాడులోని బాలికలకు విద్యాబుద్ధులు నేర్చుకోవాలని, బాగా చదువుకోవాలని చెబుతుంటామని.. ఉత్తరాది రాష్ట్రాల్లో అయితే ఇంట్లోనే ఉండాలని, వంట చేయాలని, పిల్లలను చూసుకోవాలని బాలికలకు చెబుతుంటారని ఆయన అన్నారు. మంగళవారం ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. డీఎంకే ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న ల్యాప్‌టాప్‌లను ఉపయోగించుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. మీ అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి అని పేర్కొన్నారు. ఇక్కడ అందరూ తమిళంతోపాటు ఆంగ్ల భాషల్లో చదువుకుంటున్నారు కాబట్టే అంతర్జాతీయ కంపెనీలు వస్తున్నాయని చెప్పారు. 'అందరికీ అన్నీ' అనే విధానాన్ని డీఎంకే ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మరోవైపు దయానిధి మారన్ వ్యాఖ్యలను తమిళనాడు బీజేపీ నేత నారాయణన్ తిరుపతి తప్పుపట్టారు. ప్రాంతాల మధ్య విద్వేషాలు సృష్టించడానికి డీఎంకే కుట్రలు సాగిస్తోందని ఆరోపించారు. మారన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఉత్తరాది బాలికలను అవమానించేలా మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. తమను తాము గొప్పవాళ్లమని చెప్పుకోవడానికి ఇతరులను తక్కువ చేయొద్దని హితవు పలికారు. ఉత్తర భారతీయులను కించపర్చడానికి ద్రావిడియన్ మోడల్‌ను ఒక ఆయుధంగా వాడుకోవడం పరిపాటిగా మారిందని నారాయణన్ తిరుపతి మండిపడ్డారు. హిందీ మాట్లాడేవారిపై విద్వేషాలు ప్రేరేపించవద్దని సూచించారు.

తేజ్ ప్రతాప్ ఇంటికి లాలూ ప్రసాద్

సంక్రాంతి వేడుకలో పాల్గొన్న ఆర్జేడీ అధినేత

పట్నా: రాష్ట్రీయ జనతాదళ్(ఆర్జేడీ) అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ బుధవారం తన పెద్ద కుమారుడు, జనశక్తి జనతాదళ్ నేత తేజ్ ప్రతాప్ యాదవ్ ఇంటికి వెళ్లారు. అక్కడ మకర సంక్రాంతి పండుగలో పాల్గొన్నారు. తేజ్ ప్రతాప్ యాదవ్‌ను గత ఏడాది ఆర్జేడీ నుంచి బహిష్కరించిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా ఆయనతో అన్ని రకాల వ్యక్తిగత సంబంధాలు తెంచుకుంటున్నట్లు ప్రకటించారు. ఈనేపథ్యంలో తేజ్ ప్రతాప్ ఇంటికి లాలూ వెళ్లడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ కార్యక్రమానికి లాలూ మరో కుమారుడు, రాజకీయ వారసుడు తేజస్వీయాదవ్ దూరంగా ఉండిపోయారు. తన తండ్రి రావడం పట్ల తేజ్ ప్రతాప్ ఆనందం వ్యక్తంచేశారు. ఆయన తనను ఆశీర్వదించారని చెప్పారు. లాలూ ప్రసాద్ యాదవ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఆర్జేడీ నేతలు, కార్యకర్తలంతా జనశక్తి జనతాదళ్‌లో చేరాల్సిన సమయం వచ్చిందని వివరించారు.

బిష్ణోయి గ్యాంగ్ వెనుక భారత ప్రభుత్వ హస్తం

- ప్రభుత్వం తరపున ఆ ముఠా పనిచేస్తోంది
- కెనడా పోలీసుల సంచలన ఆరోపణలు

టోరంటో: లారెన్స్ బిష్ణోయి గ్యాంగ్‌పై కెనడా పోలీసులు ఉగ్రవాద ముద్ర వేశారు. ఈ ముఠాను ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చారు. అంతేకాకుండా భారత ప్రభుత్వం తరపున బిష్ణోయి గ్యాంగ్ కార్యకలాపాలు సాగిస్తోందంటూ సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసు(ఆర్‌సీఎంపీ) విభాగం తాజాగా మూడు పేజీల ఒక రిపోర్టు విడుదల చేసింది. భారత ప్రభుత్వంతో బిష్ణోయి గ్యాంగ్‌కు సంబంధాలున్నట్లు నివేదికలో పేర్కొనడం గమనార్హం. భారత్, కెనడా మధ్య సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. తమ దేశంలో విధ్వంసం, హింసకు భారత ప్రభుత్వం కుట్ర పన్నుతోందని, గూఢచర్యం సాగిస్తోందని కెనడా ప్రభుత్వం పలుమార్లు ఆరోపించింది. అయితే, అందుకు ఎలాంటి సాక్ష్యాధారాలు బయటపెట్టలేదు. కెనడా ఆరోపణలను భారత్ ఖండించింది. కెనడాలో ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ హత్యను భారత ప్రభుత్వమే చేయించినట్లు కెనడా ఆరోపించింది. దాన్ని భారత ప్రభుత్వం ఖండించింది. సాక్ష్యాలు చూపించాలని కోరగా, కెనడా ప్రభుత్వం ఇప్పటిదాకా చూపించలేకపోయింది. ఈ నేపథ్యంలో బిష్ణోయి గ్యాంగ్ వెనుక భారత్ హస్తం ఉందంటూ కెనడా పోలీసులు పేర్కొనడం సంచలనాత్మకంగా మారింది. కెనడా సహా ఇతర దేశాల్లో ఆ గ్యాంగ్ వేగంగా విస్తరిస్తోందని, చురుగ్గా కార్యకలాపాలు సాగిస్తోందని వారు తమ నివేదికలో వెల్లడించారు. బలవంతపు వసూళ్లు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, మనీ లాండరింగ్, హత్యల వంటి నేర కార్యకలాపాల్లో ఆ ముఠా నిమగ్నమైనట్లు పేర్కొన్నారు. బిష్ణోయి గ్యాంగ్ వెనుక రాజకీయ, మతపరమైన కారణాలు, ఉద్దేశాలు లేవని.. కేవలం ధనదాహం, అత్యాశ మాత్రమే ఉన్నట్లు స్పష్టంచేశారు.

లైఫ్ జాకెట్ వద్దన్నాడు

జుబెన్ గార్గ్ మరణోదంతంలో కోర్టుకు నివేదించిన దర్యాప్తు అధికారి

సింగపూర్: ప్రఖ్యాత భారతీయ సంగీత కళాకారుడు, గీత రచయిత జుబేన్ గార్గ్ గత ఏడాది సింగపూర్‌లో సముద్రజలాల్లో జలసమాధి అయిన ఘటనలో గార్గ్ స్వీయ తప్పిదం ఉందని ప్రధాన దర్యాప్తు అధికారి సింగపూర్‌లోని కరోనర్స్ న్యాయస్థానంలో నివేదించారు. ''52 ఏళ్ల గార్గ్ సెప్టెంబర్ 19న సముద్రజలాల్లో ఈత కొట్టడానికంటే ముందే బాగా మద్యం సేవించారు. గిన్నిస్ స్కాట్, లిక్కర్, జిన్, విస్కీ ఇలా చాలా తాగారు. తర్వాత ఈత కొట్టారు. తాను అలసిపోయాయని అక్కడి తోటి వాళ్లకు చెప్పి తిరిగి పడవలోకి చేరుకున్నాడు. అయినాసరే మరోసారి ఈత కొట్టేందుకు వెళ్లాడు. రెండోసారి వెళ్లేటప్పుడు లైఫ్‌జాకెట్‌ను తీసేశాడు. మరొకటి ఇవ్వబోతే వద్దని వారించారు. అలాగే నీటిలో ఈతకొట్టారు. కేవలం తల మాత్రమే బయటకు కన్పించేలా ఈత కొట్టాలని చూశారు. లజారస్ ద్వీపం వైపు ఒక్కడే ఈతకొడుతూ వెళ్లేందుకు ప్రయత్నించి మునిగిపోయారు. వెంటనే ఆయనను వెంట వచ్చిన వ్యక్తులు యాక్ మీదకు చేర్చి సీపీఆర్(కార్డియో పల్మోనరీ రీసక్సిటేషన్) చేసి మేల్కొపేందుకు శతథా ప్రయత్నించారు. కానీ అప్పటికే ఆయన కన్నుమూశారు. నిజానికి ఆయనకు అధిక రక్తపోటు, మూర్ఛ వ్యాధి సమస్యలున్నాయి. చివరిసారిగా 2024లో ఆయనకు మూర్ఛ వచ్చింది. అయితే ఈ ఆరోగ్య సమస్యలకు సంబంధించి ఆయన సవ్యంగా మందులు ఉపయోగిస్తున్నారా లేదా అనే సమాచారం లేదు'' అని చీఫ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ అక్కడి కోర్టులో చెప్పారు. ఇప్పటిదాకా సేకరించిన సాక్ష్యాధారాలు, వైద్య నివేదికల మేరకు గార్గ్ మరణోదంతంలో హత్య కోణం కన్పించట్లేదని సింగపూర్ పోలీసులు సైతం భావిస్తున్నారని అక్కడి ప్రముఖ న్యూస్ ఆసియా ఛానల్ ఒక కథనం ప్రసారంచేసింది. ఈ కేసులో యాక్‌లో గార్గ్‌తో పాటు ఉన్న వ్యక్తులు, సిబ్బంది, ప్రత్యక్ష సాక్షులు, బోటు కెప్టెన్‌లనూ దర్యాప్తు అధికారులు ఇప్పటికే విచారించారు.

భారత పాస్‌పోర్టుకు 80వ ర్యాంక్

న్యూఢిల్లీ: భారత పాస్‌పోర్టు ర్యాంకు మెరుగుపడింది. ప్రపంచంలో బలమైన పాస్‌పోర్టుల జాబితాలో 80వ స్థానంలో నిలిచింది. హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్–2026 జాబితాను తాజాగా విడుదల చేశారు. 80వ స్థానాన్ని భారత్‌తోపాటు అల్జీరియా, నైజీరియా కూడా పంచుకున్నాయి. భారత పాస్‌పోర్టుతో ప్రస్తుతం 55 దేశాలకు వీసా–ఫ్రీ లేదా వీసా ఆన్ అరైవల్(వీఓఏ) సదుపాయం లభిస్తోంది. ఈ పాస్‌పోర్టు కలిగి ఉంటే అంగోలా, బార్బడోస్, భూటాన్, బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్, కుక్ ఐలాండ్స్, డొమినికా, ఫిజి, గ్రెనడా, హైతీ, జమైకా, మలేషియా, మారిషస్, నేపాల్, ఫిలిప్పైన్స్, థాయ్‌లాండ్, ట్రినిడాడ్ అండ్ టొబాగో, కజకిస్తాన్, తదితర దేశాలకు వీసా లేకుండా వెళ్లొచ్చు. అలాగే బురుండి, కాంబోడియా, ఇథియోపియా, ఇండోనేషియా, జోర్డాన్; కెన్యా, లావోస్, మడగాస్కర్, మాల్దీవ్స్, మంగోలియా, మయన్మార్, ఖతార్, శ్రీలంక, టాంజానియా, జింబాబ్వే తదిరత దేశాలకు వీసా ఆన్ అరైవల్ సదపాయం లభిస్తుంది. హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్–2026లో సింగపూర్ పాస్‌పోర్టుకు మొదటి స్థానం, జపాన్ పాస్‌పోర్టుకు రెండో స్థానం, డెన్మార్క్ పాస్‌పోర్టుకు మూడో స్థానం దక్కింది. అమెరికా పాస్‌పోర్టు పదో స్థానంలో నిలిచింది. 2025లో 85వ స్థానంలో ఉన్న భారత పాస్‌పోర్టుకు ఈ ఏడాది 80వ స్థానం లభించింది. అంటే ఏడాదిలో ఐదు స్థానాలు మెరుగుపడింది.

కెనడాలో పంజాబీ వ్యాపారవేత్త హత్య

తుపాకీతో కాల్చి చంపిన దుండగులు

టోరంటో: పంజాబీ వ్యాపారవేత్త బిందర్ గర్చా(48) కెనడాలో దారుణ హత్యకు గురయ్యాడు. సర్రే ప్రాంతంలోని తన ఇంటి సమీపంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. గుర్తు తెలియని దుండగులు అతడిపై తుపాకీపై కాల్పులు జరిపి, వెంటనే అక్కడి నుంచి పరారయ్యారు. ఇంటి గేటు వద్ద వేచి ఉన్న బిందర్ బిర్చాపై కాల్పులు జరిపినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. కాల్పుల సమాచారం తెలిసిన వెంటనే ఎమర్జెన్సీ సర్వీసు సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన బిందర్ బిర్చా ఘటనా స్థలంలోనే కన్నుమూశాడు. అయితే, ఈ ప్రాంతానికి సమీపంలోనే మంటల్లో కాలిపోయి ఉన్న ఓ వాహనాన్ని దర్యాప్తు అధికారులు గుర్తించారు. బిందర్ బిర్చాను హత్య చేసిన దుండగులకు ఆ కారుతో సంబంధం ఉండొచ్చని భావిస్తున్నారు.

రాజ్యసభ పోటీలో ఉండను: దిగ్విజయ్

భోపాల్: రాజ్యసభ సభ్యునిగా మూడో పర్యాయం పోటీలో ఉండబోనని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మధ్యప్రదేశ్ మాజీ ముఖమంత్రి దిగ్విజయ్ సింగ్ స్పష్టం చేశారు. ఆ తరువాత ఆ సీటు ఎవరికి ఇవ్వాలనేది అధిష్టానం నిర్ణయమని ఆయన ప్రకటించారు. ఈసారి రాజ్యసభకు షెడ్యూల్డ్ కులాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఛైర్మన్ ప్రదీప్ అహిర్వార్ చేసిన అభ్యర్థనకు దిగ్విజయ్ పైవిధంగా స్పందించారు. 2014 నుంచి రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతున్న దిగ్విజయ్ పదవీకాలం ఏప్రిల్‌లో ముగియనుంది.

ముర్ముతో గోర్ భేటీ

న్యూఢిల్లీ: భారత్‌తో సన్నిహితంగా కలిసి పని చేసేందుకు ఉత్సుకతతో ఎదురు చూస్తున్నట్టు అమెరికా నూతన రాయబారి సెర్గియో గోర్ చెప్పారు. రక్షణ, వర్తకం, టెక్నాలజీ, అరుదైన ఖనిజాల వంటి పలు రంగాల్లో ఇరు దేశాలకు ఉమ్మడి ప్రయోజనాలున్నాయని గుర్తు చేశారు. ఇలాంటి కీలక సమయంలో భారత్‌కు రాయబారిగా రావడం తనకు చాలా ఆనందంగా ఉందని ఆయన చెప్పారు. ఆస్ట్రియా, ట్రినిడాడ్ అండ్ టొబాగో నూతన రాయబారులతో పాటు గోర్ బుధవారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలిశారు. వారంతా ఆమెకు తమను తాము పరిచయం చేసుకున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు గోర్ అతి సన్నిహితుడు. భారత రాయబారిగా రాకముందు ఆయనకు అసిస్టెంట్‌గా, వైట్‌హౌస్‌లో ప్రెసిడెంట్ సిబ్బంది డైరెక్టర్‌గా పని చేశారు. రెండు రోజుల క్రితమే అమెరికా రాయబారిగా బాధ్యతలు స్వీకరించారు. తమ దేశానికి భారత్ కంటే ముఖ్యమైన భాగస్వామి మరెవరూ లేరని ఆ సందర్భంగా ఆయన చెప్పడం తెలిసిందే. అంతేగాక అమెరికా ఇటీవల ఏర్పాటు చేసిన కీలకమైన పాక్స్ సిలికా కూటమిలో చేరాల్సిందిగా భారత్‌ను ఆయన ఆహ్వానించారు.

మాలిలో పడవ ప్రమాదం.. 38 మంది మృతి

బమాకో (మాలి): ఉత్తర మాలిలోని టింబక్టు ప్రాంతంలో నైజర్ నదిలో పడవ మునిగిపోయి 38 మంది మరణించారు. డైర్ పట్టణంలో నిలపడానికి ప్రయత్నిస్తున్న ఫెర్రీ బోట్ రాళ్లను ఢీకొని మునిగిపోయింది. ఈ ఘటనలో 23 మంది ప్రాణాలతో బయటపడ్డారు. అల్ ఖైదాతో సంబంధం ఉన్న ఉగ్రవాదుల దాడులను అడ్డుకునే లక్ష్యంతో భద్రతా చర్యల్లో భాగంగా ఇక్కడ డాకింగ్ నిషేధించారు. కానీ ఉదయం వరకు వేచి ఉండటానికి ఇష్టపడని డ్రైవర్ మరొక ప్రదేశం గుండా ఒడ్డుకు రావడానికి ప్రయత్నించాడు. అక్కడ రాళ్లను ఢీకొని పడవ మునిగిపోయింది. మృతుల్లో మహిళలు, పిల్లలు ఉన్నారు. ప్రమాదంతో టింబక్టు ప్రాంతమంతా శోకసంద్రంలో మునిగింది. 25 లక్షల జనాభా ఉన్న నైజర్ దశాబ్దాలుగా జిహాదీ ఉగ్రవాదులతో పోరాడుతోంది.

10 లక్షల మంది ఆఫ్గన్లు స్వదేశానికి తరలింపు

పెషావర్: ఏప్రిల్ 2025 నుంచి ఇప్పటివరకు 10 లక్షల మంది ఆఫ్గన్లను వారి దేశానికి పాకిస్తాన్ పంపింది. చట్టవిరుద్ధంగా తమ దేశంలో ఉన్న ఆఫ్గన్ శరణార్థులను వెనక్కి పంపుతామని 2023లోనే పాకిస్తాన్ ప్రకటించింది. అదే సంవత్సరం సెప్టెంబర్‌లో మొదటి దశను, ఏప్రిల్ 2025లో రెండో దశను అమలు చేసింది. మూడోదశ గతేడాది సెప్టెంబర్‌లో ప్రారంభమైంది. ఈ ప్రక్రియను దశలవారీగా, క్రమబద్ధంగా నిర్వహిస్తున్నామని అధికారులు పునరుద్ఘాటించారు. అందులో భాగంగా ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని వివిధ సరిహద్దు పాయింట్ల ద్వారా 10 లక్షల మంది ఆఫ్గనిస్తానీలను తిరిగి పంపినట్లు రాష్ట్ర హోంశాఖ వెల్లడించింది. రవాణా కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపింది.

విద్యావేత్త వినీతాగార్గ్‌కు అంతర్జాతీయ అవార్డు

లండన్: ఢిల్లీకి చెందిన విద్యావేత్త వినీతాగార్గ్ అంతర్జాతీయ అవార్డు అందుకున్నారు. విద్యాబోధనలో కృత్రిమ మేధ వినియోగాన్ని ప్రోత్సహించినందుకుగాను ఆమె ఈ పతకానికి ఎంపికయ్యారు. సమాచార, సాంకేతిక రంగంలో అగ్రగామి అయిన హెచ్‌పీ ఈ అవార్డులను అందిస్తోంది. విద్యావిధానంలో అర్థవంతమైనప మార్పును సృష్టించడానికి ఏఐ శక్తిని గుర్తించినందుకు ఆమె హెచ్‌పీకి కృతజ్ఞతలు తెలిపారు. వినీత గార్గ్.. ఢిల్లీలోని ఎస్ఆర్‌డీఏవీ పబ్లిక్ స్కూల్‌లో ఐటీ విభాగాధిపతిగా ఉన్నారు. ఆమె.. రిమోట్ రెస్పిరేటరీ హెల్త్ స్క్రీనింగ్ మోడల్, సైబర్ సెక్యూరిటీ, స్పీచ్ ప్రాసెసింగ్ వంటి సంక్లిష్ట రంగాలను నేర్చుకోవడానికి ఉన్నతస్థాయి ఏఐ ప్రాజెక్టులను తయారు చేశారు.

జార్ఖండ్‌లో బాంబు పేలుడు.. ముగ్గురు మృతి

హజారీబాగ్: జార్ఖండ్‌లోని హజారీబాగ్‌లో బుధవారం తీవ్ర విషాదం నెలకొంది. హబీబీనగర్ ప్రాంతంలో ఇంటి నిర్మాణం కోసం తవ్వకాలు చేస్తుండగా భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో భార్యాభర్తలు, మరో మహిళ ఉన్నారు. సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఈ పేలుడు సంభవించింది. ఇద్దరు వ్యక్తులు సంఘటనా స్థలంలోనే మరణించగా, మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలొదిలారు. ఘటనపై సమాచారం అందిన వెంటనే పోలీసులు, ఫోరెన్సిక్ బృందాలు రంగంలోకి దిగాయి. పేలుడుకు గల కారణాలు తెలియరాలేదు. హబీబీనగర్‌లో 2016లోనూ పేలుడు సంభవించింది. బాంబులు తయారు చేస్తుండగా పేలుడు సంభవించడంతో నలుగురు మృతి చెందారు.

గ్లోబల్ టీచర్ ప్రైజ్ ఫైనలిస్టుగా రూబుల్ నాగి

లండన్: గ్లోబల్ టీచర్ ప్రైజ్–2026 ఫైనలిస్టుగా ముంబైకి చెందిన కళాకారిణి, ఆర్ట్, సైన్స్ టీచర్ రూబుల్ నాగి ఎంపికయ్యారు. రూబుల్ నాగి ఆర్ట్ ఫౌండేషన్, మిసాల్ ఇండియా వ్యవస్థాపకురాలైన ఆమె.. భారతదేశంలో అంతటా మురికివాడలు, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యపై పనిచేస్తున్నారు. గత 20 ఏళ్లలో మిసాల్ ద్వారా 800 కంటే ఎక్కువ అభ్యాస కేంద్రాలను స్థాపించారు. 600 కంటే ఎక్కువ మంది వలంటీర్లను, తన ఉపాధ్యాయులను నియమించారు. అసాధారణ ఉపాధ్యాయులను గౌరవించడానికి, సమాజంలో మార్పునకు వారు చేస్తున్న కృషిని ప్రోత్సమించడానికి ఏర్పాటు చేసిన గ్లోబల్ టీచర్ ప్రైజ్‌కు ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా 100,000 కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి.

దశరాజ యుద్ధానికి కారణమైన పురోహితుడు?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ హిస్టరీ

వైదిక నాగరికత - 2

తొలి వేద కాలంలో ఆర్యులు ప్రధానంగా సప్త సింధూ ప్రాంతానికే పరిమితమయ్యారు. తూర్పున యమునా నదిని దాటి విస్తరించలేదు. అందుకే తొలివేద కాలానికి చెందిన రుగ్వేదంలో సింధూ, దాని ఐదు ఉపనదులతోపాటు సరస్వతిని అధికంగా ప్రస్తావించారు. కానీ మలివేద కాలానికి ఆర్యులు యమునను దాటి గంగామైదాన ప్రాంతానికి విస్తరించారు. ఈ భౌగోళిక విస్తరణతో పాటే మలివేద కాలం నాటికి ఆర్యుల ఆర్థిక, సామాజిక, రాజకీయ, మత వ్యవస్థల్లో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి.

వైదిక నాగరికత లక్షణాలు

సామాజిక వ్యవస్థ: ఆర్యులు భారతదేశంలో వర్ణ వ్యవస్థను ప్రవేశపెట్టారు. సమాజాన్ని నాలుగు వర్ణాలుగా విభజించారు. ఇందులో మొదటి మూడు వర్ణాలైన బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులను ద్విజులుగా పరిగణించారు. నాలుగో వర్ణమైన శూద్రులు రుగ్వేద కాలం చివరలో కనిపిస్తారు. అయితే ఈ వర్ణ వ్యవస్థ అంత కఠినంగా లేదు. ఏ వర్ణం వారైనా ఏ వృత్తినైనా చేపట్టవచ్చు. వర్ణాంతర వివాహాలు అధికంగానే జరిగేవి. అయితే అనులోమ వివాహాల సంఖ్య అధికంగా ఉంది. ఆనాటి సమాజంలో పైన పేర్కొన్న నాలుగు వర్ణాలతోపాటు దస్యులు అనే మరొక వర్గం కూడా ఉంది. వీరు ఆర్యుల చేతిలో ఓడిపోయిన స్థానిక ప్రజలు. వాస్తవంగా 'వర్ణం' అనే పదానికి రంగు అని అర్థం. నలుపు వర్ణంలో ఉన్న స్థానిక ప్రజలను సూచించేందుకు దీన్ని వాడారు. నాటి సమాజంలో స్త్రీలకు గౌరవప్రదమైన స్థానం ఉండేది. పాలనా సభల్లో కూడా మహిళలకు ప్రాతినిధ్యం ఉంది. స్త్రీలు భర్తతోపాటు యజ్ఞ యాగాది క్రతువుల్లో పాల్గొనేవారు. తమ జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకోవడంలోనూ స్వేచ్ఛ ఉండేది. వీరికి విద్యా హక్కు కూడా ఉండేది. ఉన్నత విద్యను అభ్యసించిన 20 మంది మహిళా మేధావుల ప్రస్తావన రుగ్వేదంలో కనిపిస్తోంది. బాల్య వివాహాలు, సతీ సహగమనం వంటి దురాచారాలకు తావు లేదు. వితంతు పునర్వివాహాలకు, నియోగ వివాహాలకు అవకాశముండేది. అపాల, విశ్వవర, ఘోష మొదలైన బ్రహ్మవాదినులు.. జీవితాంతం వివాహం లేకుండా విద్యార్జనకే తమ జీవితాలను అంకితం చేసినట్లు తెలుస్తోంది. రుగ్వేదంలోని చాలా శ్లోకాలను మహిళలే రచించారని చరిత్రకారుల అభిప్రాయం. బృహదారణ్యక ఉపనిషత్‌లో గార్గి అనే బ్రహ్మవాదినికి యజ్ఞవల్క్య మహర్షికి మధ్య జరిగిన తాత్విక చర్చల ప్రస్తావన ఉంది.

మలివేద కాలం నాటికి చాతుర్వర్ణ వ్యవస్థ బాగా స్థిరపడింది. వర్ణ వ్యవస్థ కఠినంగా మారింది. దీనికితోడు వర్ణాశ్రమ ధర్మ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. దీని ప్రకారం జీవితాన్ని బ్రహ్మచర్యం, గృహస్థం, వానప్రస్థం, సన్యాసం అనే నాలుగు దశలుగా విభజించారు. ఒకే వర్ణానికి చెందిన వారి మధ్య మాత్రమే వివాహాలను అనుమతించేవారు. గోత్ర సంప్రదాయం అమల్లోకి వచ్చింది. ఒకే గోత్రానికి చెందిన వారి మధ్య వివాహాలను అనుమతించేవారు కాదు. వర్ణాంతర వివాహాలు నిషేధించినా అవి ఆగలేదు. అందుకే వర్ణ సంకర సిద్ధాంతాన్ని రూపొందించారు. ఈ కాలంలోనే అష్ట వివాహ పద్ధతి ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇందులో బ్రహ్మ, దైవ, అర్స, ప్రజాపత్య, గాంధర్వ, అసుర, రాక్షస, పైశాచ అనే 8 రకాల పద్ధతులున్నాయి. వీటిలో గాంధర్వ, రాక్షస వివాహాలకు క్షత్రియులను అనుమతించారు. వర్ణాంతర వివాహాల వల్ల సమాజంలో అనేక మిశ్రమ కులాలు వచ్చి చేరాయి. రుగ్వేద కాలంతో పోలిస్తే స్త్రీల గౌరవ మర్యాదలు క్షీణించాయి. వారిపై అనేక రకాలైన ఆంక్షలను విధించారు. స్త్రీలకు సంబంధించి అనేక సామాజిక దురాచారాలు ప్రారంభమయ్యాయి. బాల్య వివాహాలు, సతీ సహగమనం, వితంతు వివాహాలను నిషేధించారు. వేదాధ్యయనం చేసే అవకాశం స్త్రీలకు లేదు. పున్నామ నరకాన్ని తప్పించేవాడు అని పుత్ర సంతానానికి ప్రాధా న్యం పెరిగింది. సభ, సమితి వంటి వాటిలోనూ స్త్రీలకు సభ్యత్వం లేకుండా పోయింది.

ఆర్థిక వ్యవస్థ: రుగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి పశుపోషణ. కాబట్టి గోవులకు అమిత ప్రాధాన్యతనిచ్చారు. రుగ్వేదంలో 'గోవ్' అనే పదాన్ని 176సార్లు ప్రస్తావించారు. వీరి సంపదకు మూలం పశువులే. కాబట్టి పశువుల దొంగతనాలను ఘోరాపరాధంగా పరిగణించేవారు. ఈ నేరానికి కఠినమైన శిక్షలుండేవి. ఆ కాలంలో 'పాణిలు' అనేవారు పశువుల దొంగతనాలకు పాల్పడేవారు. పశు సంపదను రక్షించడం రాజన్ ముఖ్య విధి. కాబట్టి రాజన్‌ను 'గోప, గోపతి' అనే పేర్లతో పిలిచేవారు. సంపన్నమైన వ్యక్తిని 'గోమత్' అనేవారు. 'గవిష్టి' అంటే గోవుల కోసం చేసే యుద్ధం లేదా గోవుల కోసం వెదకడం అని అర్థం. ఈ విధంగా వీరి ఆర్థిక వ్యవస్థలో సమస్త పదాలు గోవులతో ముడిపడి ఉండడాన్ని బట్టి చూస్తే పశువులు రుగ్వేదార్యుల ఆర్థిక వ్యవస్థలో ముఖ్య స్థానం ఆక్రమించినట్లు తెలుస్తోంది. పశుపోషణ తర్వాత ఆర్యుల ప్రధాన వృత్తి వ్యవసాయం. ఇంకా స్థిర జీవనం ఏర్పడనందున వ్యవసాయాన్ని పరిమితంగానే చేపట్టారు. వీరి ముఖ్య పంటలు గోధుమ, బార్లీ. తొలివేద కాలంలో అనేక రకాల చేతివృత్తుల వారు ఉన్నారు. చేతివృత్తుల్లో రథాలను తయారు చేసే రథకారులకు (వడ్రంగులు) ప్రముఖ స్థానముండేది.

ఇంకా ఇతర వృత్తుల్లో వస్త్రాలు, కుండలు, చర్మ వస్తువుల తయారీ మొదలైనవి పేర్కొనదగినవి. లోహాన్ని 'ఆయాస్' అని పిలిచారు. లోహ వస్తువులను తయారు చేసేవారిని 'కర్మార' అనేవారు. ఆ కాలంలో రాగి లేదా కంచును అధికంగా ఉపయోగించారు. తొలివేద కాలంలో పరిమిత స్థాయిలో వ్యాపార, వాణిజ్యాలు జరిగాయి. రుగ్వేదంలో 'నిష్క' అనే నిర్దిష్ట విలువ కలిగిన బంగారు ఆభరణం గురించి ప్రస్తావన ఉంది. దీన్ని నాణెంగా ఉపయోగించారని కొందరి అభిప్రాయం. అయినప్పటికీ వాణిజ్యం ప్రధానం వస్తు మార్పిడి పద్ధతిలోనే జరిగేది. వేదాల్లో 'ఫణి' అనే అనార్య జాతికి చెందిన వ్యాపారస్థుల ప్రస్తావన ఉంది.

మలివేద కాలానికి ఆర్యుల ఆర్థిక జీవనంలో పెనుమార్పులు సంభవించాయి. దీనికి ప్రధాన కారణం వీరు సప్త సింధూ నుంచి ప్రపంచంలోనే అత్యంత సారవంతమైన గంగా మైదానానికి విస్తరించడమే. ఈ విస్తరణకు ఇనుప పరిజ్ఞానం తోడై ఆర్యుల ఆర్థిక వ్యవస్థ వ్యవసాయాధార ఆర్థిక వ్యవస్థగా మారడానికి కారణమైంది. ఇనుమును వీరు 'కృష్ణ ఆయా' లేదా 'శ్యామ ఆయా' అని పిలిచారు. ఇనుప నాగళ్ల ఉపయోగం ప్రారంభమైంది. శతపథ బ్రాహ్మణంలో వివిధ రకాలైన వ్యవసాయ కార్యకలాపాల గురించిన ప్రస్తావన ఉంది. గోధుమ, బార్లీ తోపాటు వరి ప్రధాన పంటగా రూపొందింది. ఈ వ్యవసాయాభివృద్ధి వల్ల ఆర్యుల సంచార జీవితం అంతమై స్థిర జీవనం ప్రారంభమైంది. తొలివేద కాలంతో పోలిస్తే వృత్తుల సంఖ్య కూడా పెరిగింది. లోహకారులకు ప్రాధాన్యం పెరిగింది. ఈ అభివృద్ధి అంతా కలిసి చిన్న చిన్న పట్టణాలు ఏర్పడటానికి దారి తీసింది. మలివేద గ్రంథాల్లో కనిపించే 'నగరం' అనే పదాన్ని ఈ పట్టణాలకు సంకేతంగా భావించవచ్చు. అయితే వాస్తవంగా పట్టణాలు ఏర్పడింది మాత్రం మలివేద యుగం చివరలో మాత్రమే. మలివేద గ్రంథాల్లో పేర్కొన్న కొన్ని ముఖ్య పట్టణాలు.. కాశీ, కౌశాంబి, వైదేహ, అయోధ్య, హస్తినాపూర్, ఇంద్రప్రస్థ మొదలైనవి. విస్తృత వ్యవసాయం, స్థిరమైన జీవన విధానం, పట్టణ జీవితం, చేతి వృత్తులు ఇవన్నీ కలిసి వ్యాపార వాణిజ్యాల అభివృద్ధికి దోహదపడ్డాయి. దీంతో వ్యాపార నిర్వహణకు వ్యాపారస్తులు 'శ్రేణులు' లేదా 'గణ'లుగా ఏర్పడ్డారు. రుగ్వేద కాలపు నిష్కతోపాటు అనేక రకాలైన నాణేలు వచ్చాయి. అవి.. శతమాన, క్రిష్ణాల, సువర్ణ, హిరణ్య పిండ మొదలైనవి. బృహదారణ్యక ఉపనిషత్‌లో 'పడ' అనే నాణెం ప్రస్తావన ఉంది. అయితే వాస్తవంగా ఇవన్నీ నిర్ణీత విలువ కలిగిన ఆభరణాలు మాత్రమే. అసలైన నాణేలు వాస్తవంగా క్రీ.పూ. 6వ శతాబ్దంలో ప్రారంభమయ్యాయి. అవే విద్ధాంక నాణేలు. అధర్వణ వేదం సంతల గురించి, అక్కడి సందడిని గురించి ప్రస్తావిస్తోంది. ఈ కాలంలో వడ్డీ వ్యాపారం కూడా ఒక వృత్తిగా గుర్తింపు పొందింది. వడ్డీ వ్యాపారిని 'కుసిదిన్' అని పిలిచేవారు.

రాజకీయ వ్యవస్థ: రుగ్వేద కాలంలో పూర్తిస్థాయి రాచరిక వ్యవస్థ ఏర్పడలేదు. పాలక వర్గాలను రాజన్య అని పిలిచేవారు. ఈ వర్గాల నుంచే రాజన్‌ను ఎన్నుకునేవారు. రాజన్‌ను రాజుగా కంటే తెగ నాయకుడిగా పరిగణించడమే సబబుగా ఉంటుంది. రాజన్ ముఖ్య విధి ప్రజలను కాపాడడంతో పాటు వారి ప్రధాన సంపద అయిన గోవులను దొంగిలింపకుండా కాపాడటం. దీని కోసం గూఢచారులను నియమించేవారు. ఇంకా పురోహితుడు, సేనాపతి, ప్రజాపతి మొదలైన వారు రాజుకు సహాయకులుగా ఉండేవారు. 'ప్రజాపతి' ముఖ్య విధి గడ్డి మైదానాల పర్యవేక్షణ. రుగ్వేద కాలంలో వశిష్ఠుడు, విశ్వామిత్రుడు ప్రసిద్ధి చెందిన పురోహితులు. దశరాజ యుద్ధానికి వీరు పరోక్ష కారకులు. రుగ్వేద కాలంలో కుటుంబాన్ని 'కుల' అన్నారు. కుటుంబ పెద్దను 'కులప' అని పిలిచేవారు. కొన్ని కులాల కలయికతో ఏర్పడేదే గ్రామం. దీనికి 'గ్రామణి' అధిపతిగా ఉండేవాడు. కొన్ని గ్రామాల సమూహాన్ని 'విస్' అనేవారు. దీనికి విస్పతి అధిపతిగా ఉండేవాడు. ఇలాంటి విస్‌ల సముదాయంతో 'జన' లేదా'తెగ' ఏర్పడుతుంది. దీని నాయకుడే 'రాజన్'. అయితే రుగ్వేద కాలంలో రాజన్ అధికారం అపరిమితమైంది కాదు. సభ, సమితి, విధాత, గణ అనే ప్రజా సభలు రాజన్ అధికారాన్ని నియంత్రించేవి. రుగ్వేదంలో బలి, భాగ అనే పన్నుల ప్రస్తావన ఉంది. ఇవి వాస్తవంగా పన్నులు కావు. 'బలి' అనేది ప్రజలు రాజుకు ఇచ్చే కానుక. 'భాగ' అనేది యుద్ధంలో కొల్లగొట్టిన సంపదలో రాజు వాటా.

మలివేద కాలానికి ఆర్యులు స్థిర జీవనానికి అలవాటు పడ్డారు. కాబట్టి రుగ్వేద కాలం నాటి తెగల ఆధారిత పాలనా వ్యవస్థ స్థానంలో ప్రదేశం ఆధారిత పాలనా వ్యవస్థ ఏర్పడింది. వీటినే 'జనపదాలు' అంటారు. ఈ కాలంలో రాజన్ కేవలం గోవులను రక్షించే గోపతి మాత్రమే కాదు.. సుశిక్షిత సైన్యాన్ని కలిగి ఉండి పక్క రాజ్యాలను ఆక్రమించే స్థాయికి ఎదిగాడు. దీనికోసం రాజసూయ, అశ్వమేధ, వాజపేయ వంటి యజ్ఞ, యాగాలూ ప్రారంభమయ్యాయి. రాజుపై నియంత్రణాధికారమున్న సభలు క్షీణించి సభ, సమితులు మాత్రమే మిగిలాయి. అవి కూడా నామమాత్రపు సలహా మండళ్లుగా మారిపోయాయి. దీనివల్ల సభలతో ఎంపికయ్యే రాజన్ పదవి వంశపారంపర్య పదవిగా మారిపోయింది. ఈ కాలంలో రాజుకు సహాయ సహకారాలు అందించేందుకు 'ద్వాదశ రత్నిన్' అనే మంత్రి మండలి ఏర్పడింది. వీరిలో ప్రధాన పురోహితుడు, పట్టమహిషి, సేనాని, సూత, సంగ్రహిత్రి, భాగదుఘ, అక్షావాప, గోవికర్తన, గ్రామణి మొదలైనవారు సభ్యులుగా ఉండేవారు. బలి, భాగ అనేవి పూర్తిస్థాయి పన్నులుగా మారాయి. వాటి వసూలుకు బాగదుఘ అనే అధికారి ఉండేవాడు. అయినప్పటికీ ఈ కాలానికి పూర్తిస్థాయి అధికార యంత్రాంగం మాత్రం ఏర్పడలేదు.

మత వ్యవస్థ: రుగ్వేద కాలపు ఆర్యులు ప్రకృతి శక్తులను అర్థం చేసుకోలేకపోవడంతో వాటికి దైవత్వాన్ని ఆపాదించారు. మానవ రూపమిచ్చి పూజించారు. రుగ్వేదంలో మొత్తం 33 మంది దేవతల ప్రస్తావన ఉంది. వీరందరిలో అతిముఖ్య దైవం ఇంద్రుడు లేదా పురంధరుడు. ఇతడు యుద్ధ దేవత. రెండో ముఖ్య దైవం అగ్ని. ఇతడిని మానవులకు, దేవతలకు మధ్య వారధిగా భావించారు. వరుణుడు ప్రకృతిని క్రమబద్ధీకరించే దేవత. ఇంకా సోమ, ఉషస్,అదితి, పృథ్వీ, అరణ్యాని మొదలైన దేవతల ప్రస్తావన ఉంది. వీరి పూజా విధానంలో భక్తికి ప్రాధాన్యముండేది. భక్తి శ్లోకాలను ఆలపించడం, కానుకలను సమర్పించడం ద్వారా దేవతలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నించారు. తమకు ప్రీతిపాత్రమైన సోమ, సుర అనే పానీయాల్ని నైవేద్యంగా సమర్పించేవారు. వీరు ప్రధానంగా సంతానం, పశు సంపద కోసం దేవతలను ప్రార్థించారు.

మలివేద కాలానికి రుగ్వేదపు ప్రధాన దేవతల ప్రాధాన్యత తగ్గిపోయింది. ఇంద్రుడు, అగ్ని వంటి దేవతల స్థానాన్ని త్రిమూర్తులు ఆక్రమించారు. రుగ్వేదపు ప్రధాన దేవతలు అష్టదిక్పాలకులుగా మారిపోయారు. సృష్టికర్త అయిన ప్రజాపతి ప్రధాన దేవతగా, రుద్రుడు, విష్ణువు మొదలైనవారు ఇతర ముఖ్య దేవతలుగా అవతరించారు. ఈ కాలంలో వచ్చిన మరొక ముఖ్యమైన మార్పు వర్ణాల వారీగా దేవతలు ఏర్పడటం. ఈ విధంగా ఏర్పడిన దేవతే 'పుషాన్' అనే శూద్రుల దేవత. ఆర్యుల పూజా విధానంలోనూ మార్పులు సంభవించాయి. భక్తి ప్రాధాన్యత తగ్గి యజ్ఞ యాగాలు,బలిదానాలకు ప్రాధాన్యత పెరిగింది. విపరీతమైన జంతు బలుల వల్ల పశు సంపదకు పెద్ద నష్టం వాటిల్లింది. మోక్ష మార్గం సంక్లిష్టం, వ్యయభరితం అవడమే కాకుండా శూద్రులు, స్త్రీలు వంటి కొన్ని వర్గాలకు మోక్ష మార్గాన్ని నిరాకరించారు. మలివేద కాలంలో మత వ్యవస్థలో చోటు చేసుకున్న ఈ పరిణామాలన్నీ కలిసి వైదిక యుగం చివరినాటికి అంటే క్రీ.పూ. 6వ శతాబ్దం నాటికి వైదిక మతంపై తిరుగుబాటుగా అనేక మత ఉద్యమాలు రావడానికి కారణమయ్యాయి.

మాదిరి ప్రశ్నలు

1. వేద కాలం నాటి 'పాణిలు' అంటే?
   1) నాణేలు 2) సైనిక వర్గం
   3) వ్యాపారులు 4) పశువుల దొంగలు
2. రుగ్వేదంలో వ్యవసాయదారుడిని ఏ పేరుతో సూచించారు?
   1) కినాస 2) శూద్ర 3) క్షేత్రక 4) కర్షక
3. వీటిలో తప్పుగా జతపర్చిన దాన్ని గుర్తించండి?
   1) గోఘన – అతిథి 2) దౌహిత్రి – కూతురు
   3) గోప – పశుకాపరి 4) గవిష్టి – యుద్ధం
4. వీరిలో పురోహితుల దైవం?
   1) ఇంద్రుడు 2) అగ్ని
   3) వరుణుడు 4) సూర్యుడు
5. వైదిక యుగంలోని ఏ సభలను ప్రజాపతి (బ్రహ్మ) పుత్రికలుగా భావిస్తారు?
   1) సభ, సమితి 2) సమితి, విధాత
   3) విధాత, గణ 4) గణ, పరిషత్
6. వేద కాలంలో ఏ వృత్తి వారికి ఉపనయనం ధరించే అర్హతను కల్పించారు?
   1) స్వర్ణకారులు 2) రథకారులు
   3) చర్మకారులు 4) లోహకారులు
7. వీటిలో సరైన జతను గుర్తించండి?
   1) కులాల–కుండలు తయారు చేసేవారు
   2) నిషాద – చేపలు పట్టేవారు
   3) కైవర్త – బుట్టలు అల్లేవారు
   4) వేణ – వేటాడేవారు
8. కింద ఇచ్చిన జాబితాల నుంచి సరైన సమాధానాన్ని గుర్తించండి?

జాబితా -1	జాబితా-2
ఎ) సూత	1) మంగలి
బి) దౌహిత్రి	2) వధించరానిది (ఆవు)
సి) గోఘన	3) రథకారుడు
డి) అఘన్య	4) కూతురు
ఇ) వాప్త	5) అతిథి

కోడ్స్:	ఎ	బి	సి	డి	ఇ
1	5	4	1	2	3
2	3	4	5	2	1
3	3	4	1	2	5
4	1	2	3	4	5

9. దశరాజ యుద్ధానికి కారకుడైన పురోహితుడు?
   1) దుర్వాసుడు 2) విశ్వామిత్రుడు
   3) యజ్ఞవల్క్య 4) సుదాసు
10. వైదిక యుగ పాలనా విభాగాలను సరైన ఆరోహణ క్రమంలో అమర్చండి?
    1) రాష్ట్ర, జన, విశ్, గ్రామ, కుల
    2) జన, రాష్ట్ర, గ్రామ, కుల, విశ్
    3) కుల, గ్రామ, విశ్, జన, రాష్ట్ర
    4) కుల, గ్రామ, విశ్, రాష్ట్ర, జన

సమాధానాలు

1) 4; 2) 1; 3) 3; 4) 2; 5) 1;
6) 2; 7) 1; 8) 2; 9) 2; 10) 3.

అసోం దుఃఖదాయనిగా పేరొందిన నది?

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

జాగ్రఫీ

1. భారతదేశం ఏ రకమైన శీతోష్ణస్థితిని కలిగి ఉంది?
జ. ఉష్ణమండల రుతుపవన శీతోష్ణస్థితి
2. మన దేశంలో పశ్చిమ దిశగా ప్రవహించి అరేబియా సముద్రంలో కలుస్తున్న నదులేవి?
జ. నర్మద, తపతి, మహి, సబర్మతి
3. దేశంలో అత్యల్ప వర్షపాతం నమోదయ్యే ప్రాంతం?
జ. రాజస్థాన్‌లోని జైసల్మీర్
4. మనదేశంలో నైరుతి రుతుపవన కాలం?
జ. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు
5. ఈశాన్య రుతుపవనాలు (తిరోగమన రుతుపవనాలు) వీచే కాలం?
జ. సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు
6. నైరుతి రుతుపవనాల వల్ల మొదటగా ఏ రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయి?
జ. కేరళ
7. ఈశాన్య రుతుపవనాలు మొదటగా ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తాయి?
జ. పంజాబ్
8. ప్రస్తుతం హిమాలయాలున్న భూభాగంపై మధ్య మహాయుగంలో ఉన్న సముద్రం?
జ. టెథిస్
9. భారత ద్వీపకల్ప పీఠభూమిని పూర్వం ఏమని పిలిచేవారు?
జ. గోండ్వానా పీఠభూమి
10. హిమాలయాలు ఏ రకమైన పర్వతాలు?
జ. నవీన ముడుత పర్వతాలు
11. సిమ్లా పట్టణం ఏ పర్వత శ్రేణిలో ఉంది?
జ. ధౌల్‌దార్ శ్రేణి
12. అరుణాచల్‌ప్రదేశ్‌లోని బాహ్య హిమాలయాలను ఏమని పిలుస్తారు?
జ. మిష్మి కొండలు
13. ప్రముఖ వేసవి విడిది కేంద్రమైన డెహ్రాడూన్ ఏ రాష్ట్రంలో ఉంది?
జ. ఉత్తరాఖండ్
14. ప్రపంచంలో రెండో అతి ఎత్తైన శిఖరం ఏ పర్వత శ్రేణిలో ఉంది?
జ. కారకోరం శ్రేణి
15. మడ అడవులు (సుందర వనాలు) ఏ రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నాయి?
జ. పశ్చిమ బెంగాల్
16. ఆరావళి పర్వతాల్లో ఎత్తైన శిఖరం?
జ. గురుశిఖర్ పర్వతం (1722 మీటర్లు)
17. ఆరావళి పర్వతాలు ఏ రకాని చెందినవి?
జ. అతి పురాతన ముడుత పర్వతాలు
18. ఛోటా నాగపూర్ పీఠభూమి ఏ రాష్ట్రంలో ఉంది?
జ. జార్ఖండ్
19. ఆరావళి పర్వత శ్రేణి ఏ రాష్ట్రంలో ఉంది?
జ. రాజస్థాన్
20. ఊటీ ఏ కొండల్లో ఉంది?
జ. నీలగిరి కొండలు (తమిళనాడు)
21. సింధు నది ముఖ్య ఉపనదులు?
జ. జీలం, చీనాబ్, బియాస్, సట్లెజ్, రావి
22. బ్రహ్మపుత్ర నదిని అరుణాచల్‌ప్రదేశ్‌లో ఏమని పిలుస్తారు?
జ. ది హాంగ్
23. అసోం దుఃఖదాయనిగా పేరొందింది?
జ. బ్రహ్మపుత్రా నది
24. కృష్ణా నది జన్మస్థానం?
జ. మహాబలేశ్వర్ (మహారాష్ట్ర)
25. సింధు నది జన్మస్థానం?
జ. మానస సరోవరం (టిబెట్)
26. అమర్ కంటక్ వద్ద జన్మించిన నది?
జ. నర్మద
27. తపతి నది జన్మస్థానం?
జ. ముల్టాయి (బేటల్, మధ్యప్రదేశ్)
28. కోరమండల్ తీరంలో ఏ రుతుపవనాల వల్ల అధిక వర్షం కురుస్తుంది?
జ. ఈశాన్య రుతుపవనాలు
29. కరువుకు గురయ్యే ప్రాంతాల ప్రణాళిక(DPAP)ను ఏ సంవత్సరంలో ప్రవేశ పెట్టారు?
జ. 1973
30. మహానది ఏ రాష్ట్రంలో ఎక్కువ దూరం ప్రవహిస్తోంది?
జ. ఒడిశా
31. బెంగాల్ దుఃఖదాయని అని ఏ నదిని పిలుస్తారు?
జ. దామోదర్ నది
32. సుగంధ నూనెలను తయారుచేయడానికి ఉపయోగపడే రూసా గడ్డిని ఏ జిల్లాలో పండిస్తున్నారు?
జ. నిజామాబాద్
33. భారతదేశ సగటు అటవీ శాతం?
జ. 20.55%
34. అడవుల విస్తీర్ణం పరంగా మధ్యప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా, చివరిస్థానంలో ఉన్న రాష్ట్రం?
జ. హర్యానా
35. వైశాల్యం పరంగా అత్యధిక శాతం అడవులు ఉన్న రాష్ట్రం?
జ. అరుణాచల్ ప్రదేశ్
36. మృత్తికా క్రమక్షయం అంటే?
జ. సహజ కారణాల వల్ల సారవంతమైన నేలల పైపొర కొట్టుకొని పోవడం
37. ఉష్ణమండల చెర్నోజెమ్ మృత్తికలుగా పేరొందినవి?
జ. నల్లరేగడి నేలలు
38. మౌసమ్ అనేది ఏ భాషా పదం?
జ. అరబిక్ (అర్థం–రుతువు)
39. మన దేశంలో ఇప్పటి వరకూ అత్యల్ప ఉష్ణోగ్రత (–40°C) ఎక్కడ నమోదైంది?
జ. ద్రాస్ (కార్గిల్– కశ్మీర్)
40. అత్యధిక వర్షపాతం(1141సెం.మీ.) నమోదయ్యే మాసిన్‌రామ్ ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
జ. మేఘాలయ
41. తమిళనాడులో అత్యధిక వర్షపాతం సంభవించడానికి కారణమయ్యే రుతుపవనాలు?
జ. తిరోగమన రుతుపవనాలు
42. పత్తి పంటకు అత్యంత అనుకూలమైన నేలలు?
జ. నల్లరేగడి నేలలు
43. భంగర్, ఖాదర్ మృత్తికలుండే నేలలు?
జ. ఒండ్రు నేలలు
44. మృత్తికా పరిరక్షణ పద్ధతులేవి?
జ. కాంటూర్ బండింగ్, ఫిర్రోయింగ్, స్రిప్ క్రాసింగ్
45. దక్కన్ లావా నేలలుగా పేరుగాంచినవి?
జ. నల్లరేగడి నేలలు
46. జనసాంద్రత అంటే?
జ. చదరపు కిలోమీటరుకు నివసించే సగటు జనాభా
47. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకుంటాం?
జ. జూలై 11
48. తెలంగాణలో అక్షరాస్యత ఎక్కువగా ఉన్న జిల్లా హైదరాబాద్ కాగా తక్కువగా ఉన్న జిల్లా?
జ. మహబూబ్‌నగర్ (55.4%)
49. తెలంగాణ రాష్ట్ర మొత్తం జనాభా?
జ. 3 కోట్ల 52 లక్షలు
50. రాష్ట్రంలో ఎక్కువ జనాభా ఉన్న జిల్లా రంగారెడ్డి. కాగా, అతి తక్కువ జనాభా ఉన్న జిల్లా?
జ. నిజామాబాద్
51. తెలంగాణలో ఎస్సీ జనాభా తక్కువగా ఉన్న జిల్లా హైదరాబాద్. కాగా, ఎక్కువగా ఉన్న జిల్లా?
జ. కరీంనగర్
52. తెలంగాణలో ఎస్టీ జనాభా అధికంగా ఉన్న జిల్లా ఖమ్మం కాగా, తక్కువగా ఉన్న జిల్లా ఏది?
జ. హైదరాబాద్
53. దేశంలో ఎక్కువగా వ్యవసాయానికి తోడ్పడే నీటి పారుదల వనరు?
జ. బావులు
54. పెరియార్, మెట్టూరు కాలువలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
జ. తమిళనాడు
55. చెరువుల ద్వారా సాగయ్యే భూమి ఏ రాష్ట్రంలో ఎక్కువగా ఉంది?
జ. తెలంగాణ
56. కాలువలు, బావుల ద్వారా సాగయ్యే భూమి అత్యధికంగా ఉన్న రాష్ట్రం?
జ. ఉత్తరప్రదేశ్
57. ఏ రాష్ట్రంలో చాలా వరకు వ్యవసాయమంతా నీటిపారుదల వసతుల కిందే జరుగుతుంది?
జ. పంజాబ్
58. భారీ నీటిపారుదల పథకాల ఆయకట్టు ప్రాంతం ఎంత ఉంటుంది?
జ. 10,000 హెక్టార్ల కంటే ఎక్కువ
59. చిన్నతరహా నీటిపారుదల పథకాల ఆయ కట్టు ప్రాంతం ఎన్ని హెక్టార్లలోపు ఉం టుంది?
జ. 2000
60. తెల్లబొగ్గుగా పిలిచేది?
జ. జలవిద్యుచ్ఛక్తి
61. దేశంలో ఉత్పత్తయ్యే మొత్తం విద్యుచ్ఛక్తిలో జలవిద్యుచ్ఛక్తి వాటా?
జ. 22 శాతం
62. మనదేశంలో జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అత్యంత అనువైన ప్రాంతం?
జ. హిమాలయ పర్వతపాద ప్రాంతం
63. ఏ బహుళార్థసాధక పథకం వల్ల అధికంగా జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది?
జ. భాక్రానంగల్
64. మనదేశంలోని ఏకైక అంతర్జాతీయ బహుళార్థసాధక ప్రాజెక్టు
జ. కోసి ప్రాజెక్టు
65. భాబర్ అంటే?
జ. గులకరాళ్లతో కూడిన సచ్ఛిద్ర మండలం
66. టెరాయి అంటే?
జ. చిత్తడి ప్రాంతం
67. భంగర్ అంటే?
జ. ప్రాచీన కాలంలో ఏర్పడిన ఒండలి మైదానం.
68. ఖాదర్ అంటే?
జ. నూతనంగా ఏర్పడిన ఒండలి మైదానం
69. రే/ కల్లార్ అంటే?
జ. చవుడు, లవణీయ, స్ఫటికీయ భూభాగం

బహుళార్థసాధక ప్రాజెక్టు	నది	నిర్మించిన ప్రదేశం	లబ్ధి పొందుతున్న రాష్ట్రాలు
భాక్రానంగల్ ప్రాజెక్టు	సట్లెజ్	భాక్రానంగల్ (హిమాచల్ ప్రదేశ్)	పంజాబ్, హర్యానా, రాజస్థాన్
బియాస్ ప్రాజెక్టు	బియాస్	పాంగ్ (పంజాబ్)	పంజాబ్, హర్యానా, రాజస్థాన్
దామోదర్ ప్రాజెక్టు	దామోదర్	జార్ఖండ్	పశ్చిమ బెంగాల్, జార్ఖండ్
హిరాకుడ్ ప్రాజెక్టు	మహానది	సంబల్‌పూర్	ఒడిశా
నాగార్జునసాగర్ ప్రాజెక్టు	కృష్ణా	నందికొండ (నల్గొండ, తెలంగాణ)	తెలంగాణ, ఆంధ్రప్రదేశ్
తుంగభద్ర ప్రాజెక్టు	తుంగభద్ర	మల్లాపూర్ (బళ్లారి)	కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
కోసి ప్రాజెక్టు	కోసి నది	హనుమాన్ నగర్ (బిహార్)	బిహార్, నేపాల్ (అంతర్జాతీయ పథకం)
చంబల్ ప్రాజెక్టు	చంబల్	మధ్యప్రదేశ్	మధ్యప్రదేశ్, రాజస్థాన్
గండక్ ప్రాజెక్టు	గండక్	వాల్మీకి నగర్ (బిహార్)	బిహార్, ఉత్తరప్రదేశ్, నేపాల్
రామ్‌గంగా ప్రాజెక్టు	రామ్‌గంగా	కాలాగర్	ఉత్తరాఖండ్

పర్వతాలు	రాష్ట్రం
మహాదేవ్ కొండలు	మధ్యప్రదేశ్
రాజ్‌మహల్ కొండలు	జార్ఖండ్
మిష్మి కొండలు, డాఫ్లా కొండలు	అరుణాచల్‌ప్రదేశ్
కచార్ కొండలు	అసోం
పాట్‌కాయ్ కొండలు	నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్
ఖాసీ కొండలు, జాంతియా కొండలు, గారో కొండలు	మేఘాలయ
పళని కొండలు, నీలగిరి కొండలు, షేవరాయ్ కొండలు	తమిళనాడు
యాలకుల (కార్డమమ్) కొండలు, అన్నామలై కొండలు	కేరళ
లూషాయ్ కొండలు	మిజోరాం
గిర్ కొండలు	గుజరాత్

తీరప్రాంత మైదానం	విస్తరించిన రాష్ట్రం
సర్కార్ తీరం	ఆంధ్రప్రదేశ్
ఉత్కల్ తీరం	ఒడిశా
కోరమండల్ తీరం	తమిళనాడు
మలబార్ తీరం	కేరళ
కెనరా తీరం	కర్ణాటక
కొంకణ్ తీరం	గోవా, మహారాష్ట్ర

2011 జనాభా లెక్కల ప్రకారం భారత్‌లో	
మొత్తం జనాభా	121 కోట్లు
జనాభా పెరుగుదల రేటు (దశాబ్దంలో)	17.7%
అక్షరాస్యత	74%
లింగనిష్పత్తి	1000 : 943
జనసాంద్రత	382
పట్టణ జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం	గోవా (62.2%)
గ్రామీణ జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం	హిమాచల్ ప్రదేశ్ (90%)

జనబాహుళ్యంలో ఆదరణ పొందిన కళారూపాలు

తెలంగాణలో పుట్టి ఇక్కడే అభివృద్ధి చెందిన ఒక అపురూప జానపద కళారూపం 'ఒగ్గుకథ'. ఒగ్గు అంటే శివుడి చేతిలోని 'ఢమరుకం' అనే అర్థం కూడా ఉంది. ఇది అచ్చమైన తెలంగాణా దేశీ పదం. ఒగ్గు కథలను తెలంగాణ ప్రాంతంలోని గొల్ల, కురుమలు తమ 'కుల పురాణం'గా భావిస్తారు. మిద్దె రాములు, చుక్క సత్తయ్య లాంటి వారు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఒగ్గు కళాకారులు.

జానపద కళలు - కళాకారులు

తెలంగాణ రాష్ట్రంలో అనేక రకాల జానపద కళాకారులు ఉన్నారు. వీరు తమ కళలనే కులవృత్తులుగా చేసుకొని వాటి ద్వారా జీవనం సాగిస్తున్నారు. టీఎస్‌పీఎస్సీ సిలబస్‌లో వీటన్నింటినీ ప్రత్యేక అధ్యాయంగా పేర్కొన్నారు. అందువల్ల అభ్యర్థులు తెలంగాణ సంస్కృతి, జానపద కళలు, కళారూపాలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలి.

కొలనుపాక భాగవతులు

కొలనుపాక భాగవతులనే గంటె భాగవతులుగా పేర్కొంటారు. వీరికి, ఆంధ్ర ప్రాంతంలో ఉండే గంటె భాగవతులకూ వ్యత్యాసం ఉంది. తెలంగాణలో గంటె భాగవతులు ఎక్కువగా కరీంనగర్ జిల్లా కొలనుపాకలో ఉన్నారు. వీరు రాత్రి వేళల్లోనే ప్రదర్శన చేస్తారు. వీరి ప్రదర్శనలకు సాహిత్యపరంగా అంతగా ప్రాముఖ్యం లేదు. వీరు ప్రదర్శనల్లో ప్రధానంగా గరిటెలను ఉపయోగిస్తారు. అందువల్ల వీరిని గరిటె భాగవతులు, గంటె భాగవతులుగా వ్యవహరిస్తారు. ప్రతి పాత్రధారి చేతిలోనూ ఒక గరిటె ఉంటుంది. అందులో చమురు పోసి, వత్తి వేసి వెలిగిస్తారు. ప్రతి పాత్ర హావభావాలూ, ఆంగిక చలనాలు ఈ గరిటె వెలుతురు వల్ల ప్రేక్షకులకు విశదంగా వెల్లడవుతాయి. ప్రదర్శనలో భాగంగా మధ్య మధ్య నటనను సాగిస్తూ, గరిటెలలోని వత్తిని ఎగదోస్తూ ఉంటారు. గరిట ప్రాముఖ్యంతోనే నాటకాలను ప్రదర్శిస్తారు.

శారదకాండ్రు

శారదకాండ్రు అనే జానపద కళాకారులు కేవలం తెలంగాణాలోనే కనిపిస్తారు. వీరు ఎక్కువగా వరంగల్ ప్రాంతంలో ఉన్నారు. బుర్రకథ వాయిద్యకారులు, శారద కథకులకు మధ్య పెద్ద వ్యత్యాసమేమీ కనిపించదు. బుర్రకథకుల మాదిరిగానే వీరు కూడా డక్కీలను ఉపయోగిస్తారు. వీరు ఉపయోగించే తంబురాను 'శారద' అంటారు. అందువల్ల వీరికి శారదకాండ్రు అనే పేరు వచ్చింది.

గంగిరెద్దులాట

ఇది తెలంగాణ రాష్ట్రంలో ఒక చక్కని జానపద కళ. సాధారణంగా పూజగొల్ల కులానికి చెందిన వారు గంగిరెద్దులను ఆడిస్తారు. వీరు ఎద్దును చక్కగా అలంకరించి, ఊళ్లలో తిరుగుతూ దాన్ని ఆడిస్తారు. వీరు ప్రధానంగా భిక్షాటన ద్వారా జీవనం సాగిస్తారు. ఒక గంగిరెద్దుతో పాటు ముగ్గురు వ్యక్తులు ఉంటారు. వీరిలో ఒకరు గంగిరెద్దును ఆడిస్తే.. మరో వ్యక్తి డోలు వాయిస్తాడు. మూడో వ్యక్తి సన్నాయి వాయిస్తాడు. ఇది గ్రామస్థులకు మంచి వినోదం. సాధారణంగా వీరు డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఎక్కువగా కనిపిస్తారు.

ఒగ్గుకథ

ఒగ్గుకథ ఒక కళారూపం. కురు కులానికి చెందినవారు దీన్ని ప్రదర్శిస్తారు. 'ఒగ్గు' అంటే త్రినేత్రుడైన శివుడిని ప్రార్థించడం. వీరశైవారాధకుల్లో పురోహితులైనవారు శైవ దీక్ష తీసుకుంటారు. ఒగ్గు దీక్ష తీసుకున్నవారు మల్లన్న, వీరన్న కథలను వల్లె వేస్తారు. కోయతెగకు చెందిన ఒక వంశస్థులు సమ్మక్క కథ చెబుతూ పాటలు పాడతారు.

బుడబుక్కల వాళ్లు

వీరు తెలంగాణ రాష్ట్రంలో సంచార జాతికి చెందినవారు. వీరు ఊరూరా తిరుగుతూ ఉంటారు. సాధారణంగా వీరు క్షుద్రదేవతలను పూజిస్తారు. తెల్లవారుజామున విచిత్ర వేషధారణతో ఢమరుకం వాయిస్తూ గ్రామాల్లో వీధుల వెంట తిరుగుతారు. జ్యోతిషం చెబుతూ, తాయత్తులు కడుతూ యాచిస్తారు.

బుడగ జంగాలు

బుడగ జంగాలు శివభక్తులు. ఒక చేతిలో గంట వాయిస్తూ, శివుడి గురించి యక్షగానం చేస్తూ భిక్షాటన చేస్తారు. వినసొంపైన జానపద పాటలు పాడుతారు. ప్రజలకు విభూతిని పంచుతారు. అందువల్ల వీరిని 'జంగమదేవర' అని పిలుస్తారు. వీరు వాయించే గంటపై చిన్న 'నంది' విగ్రహం ఉంటుంది.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ హిస్టరీ

భిక్షుక కుంట్లు

వీరు కూడా తెలంగాణా ప్రాంతానికి చెందిన సంచారజాతివారే. వీరు సత్యహరిచ్చంద్ర, మార్కండేయ, భక్త ప్రహ్లాద కథలను ఎంతో రమ్యంగా చెబుతారు. ప్రదర్శనలో నలుగురు కళాకారులు ఉంటారు. ప్రధాన కథకుడు చేతిలో 'పన్నుకర్ర' పట్టుకొని అటూ ఇటూ ఊపుతూ కథ చెబుతాడు. మిగిలినవారు మద్దెల, హార్మోనియం, తాళాలు వాయిస్తూ అతడిని అనుకరిస్తారు.

రంజు కళాకారులు

విశ్వ బ్రాహ్మణులపై ఆధారపడి రంజు, పవన, సమయాలు ఇచ్చే ప్రదర్శనలు ఎంతో రమ్యంగా ఉంటాయి. వీరు 'రంజు' అనే వాయిద్యాన్ని వాయిస్తారు. వీర బ్రహ్మేంద్ర స్వామి కథ, విశ్వకర్మ పురాణం చెబుతారు. వీరు శైవ మతాన్ని అనుసరిస్తారు.

డోలి కళాకారులు

కోయ జాతికి చెందిన వీరు అడవుల్లో, పర్వత ప్రాంతాల్లో నివసిస్తారు. డోలి కళాకారులు వారి జాతికి చెందిన ఆదిపురుషుల గురించి కథల రూపంలో చెబుతారు. కోయజాతిలో మూడో తరానికి చెందిన 'పేరంబోయరాజు' కథను వల్లెవేస్తారు.

బండారు కళాకారులు

వీరు పెరిక కులంపై ఆధారపడి ఉంటారు. బండారు కళాకారులు పెరిక జాతి గొప్పతనం గురించి పురాణకథలు చెబుతారు. వీరు ఏ రకమైన వాయిద్యాలను ఉపయోగించరు. ప్రధాన కథకుడు కథ చెబుతూ ఉంటే మరో ఇద్దరు వంత పాడతారు.

డాఢీల ప్రదర్శన

వీరు లంబాడీ తండాలకు వెళ్లి అక్కడి పెద్దలను కలిసి ప్రదర్శనలు ఇస్తారు. వీరిని 'భట్టు' అనే పేరుతో కూడా పిలుస్తారు. వీరు తమ జాతిలో మూలపురుషుల కథలను పాడుతూ సంచారం చేస్తూ భిక్షాటన చేస్తారు. వీరు ఒక బృందంగా ఏర్పడి పాటలు పాడతారు. ఒక్కో బృందంలో అయిదు నుంచి 15 మంది సభ్యులు ఉంటారు.

అసాదులు

తెలంగాణా ప్రజలకు అనేక గ్రామ దేవతలను పూజించే ఆచారం ఉంది. వీరు ప్రకృతి దేవతలను కూడా పూజిస్తారు. ఎల్లమ్మ, పోచమ్మ, నల్లపోచమ్మ, పెద్దమ్మ పేర్లతో దేవతలను పూజిస్తారు. రాష్ట్రంలో అడుగడుగునా ఇలాంటి దేవాలయాలు కనిపిస్తాయి. ఈ దేవాలయాల్లో అన్ని రకాల శూద్ర కులాలకు చెందినవారు అర్చకులుగా ఉంటారు. వీరినే 'అసాదులు' అంటారు. ఈ అసాదులు అమ్మవార్లను 'తాంత్రిక' పద్ధతిలో పూజిస్తారు. మాల కులంలో మాలదాసరులు ఉన్నట్లుగానే.. మాదిగ కులంలో అసాదులనే తెగకు చెందినవారు ఉంటారు. అసాదులంటే మాల, మాదిగ కులాల్లో పూజారి వర్గానికి చెందినవారని 'ఆరుద్ర' పేర్కొన్నారు. వీరు ప్రధానంగా ఎల్లమ్మ కథను గానం చేస్తూ చిందులు వేస్తారు.

కప్పతల్లి

అత్యంత ప్రాచీనమైన జానపద కళ ఇది. నృత్యం, పాట, తప్పెట, లయతో ఈ జానపద కళ ఎంతో రమ్యంగా ఉంటుంది. తప్పెటను ఎదురు రొమ్ముపై పెట్టుకొని వాయిస్తారు. తెలంగాణలో ఈ కళను 'కప్పతల్లి'గా వ్యవహరిస్తారు.

కాటి కాపరులు

వీరు దహన కార్యక్రమాల్లో పాలు పంచుకొంటారు. శ్మశానంలో అన్ని ఏర్పాట్లు చేస్తారు. మరణించిన వారి గురించి కీర్తిస్తూ పాటలు పాడటం ద్వారా యాచిస్తారు. చనిపోయిన వ్యక్తి దుస్తులను కూడా వీరు స్వీకరిస్తారు.

మాయాజాల కళాకారులు

వీరిని 'విప్ర వినోదులు'గా పేర్కొంటారు. వీరు గారడి ద్వారా అనేక మాయలను ప్రదర్శించి, యాచిస్తారు.

మందెచ్చు కళాకారులు

వీరు యాదవ కులానికి చెందినవారు. ఈ జానపద కళాకారులు 'ఒల్లమాదేవి' కథను పాడుతూ యాచిస్తారు. వీరిలో ప్రధాన కళాకారుడు ఒక చేతిలో కత్తి, మరో చేతిలో చిరుతలు పట్టుకొని కథకు సంబంధించిన పాటలు పాడతాడు. మరో ఇద్దరు.. ఒకరు కత్తి, మరొకరు కర్ర పట్టుకొని ఇతడికి వంత పాడతారు.

తోటి కళాకారులు

గిరిజన, అడవి జాతులకు చెందిన కోయ, గోండు, నాయకపోడు కులాలకు ఆశ్రిత కులం తోటివారు. గిరిజన జాతులన్నీ లక్ష్మీదేవి జాతికి చెందినవి. తోటి కళాకారులు కురువంశానికి చెందినవారిగా, వారికి వారసులుగా భావిస్తారు. వీరు కురువంశ మూలపురుషుల కథలు చెబుతారు.

పెద్దమ్మ కళాకారులు

వీరు సంచార జాతికి చెందిన మహిళా కళాకారులు. సాధారణంగా ముగ్గురు లేదా నలుగురు కలిసి ప్రదర్శనలు ఇస్తారు. పెద్దమ్మ దేవత విగ్రహాన్ని ఒకరి చేతిలో ఉంచుతారు. మరో కళాకారిణి డోలు వాయిస్తుంది. చేతిలో పెట్టిన విగ్రహాన్ని కళాకారిణి తలపై పెట్టుకొని డోలు శబ్దానికి అనుగుణంగా లయబద్ధంగా నృత్యం చేస్తుంది. వీరు నిజాం ప్రభుత్వాన్ని ఎదిరించిన విప్లవ వీరుడు 'పండుగ శాయన్న' గాథను పాడుతూ ప్రదర్శన నిర్వహిస్తారు.

యానాది భాగవతం

యానాది కులానికి చెందినవారు చెప్పే భాగవతాన్ని 'యానాది భాగవతం' అంటారు. వీరు చెంచులక్ష్మీ కథను ఎంతో రమ్యంగా చెబుతారు. దీన్నే 'గరుడాచల భాగవతం'గా వ్యవహరిస్తారు. వీరు నృత్యం చేస్తూ, పాటలు పాడుతూ కథను వల్లె వేస్తారు.

పర్ధాన్ కళాకారులు

ఇది గోండు జాతి పుట్టు పుర్వోత్తరాలకు సంబంధించిన జానపద కళ. ఆదిమవాసీలైన పర్ధాన్‌లు 'దేవాల్ పులాక్' పురాణగాథను ఆలపిస్తూ ప్రదర్శనలు ఇస్తారు. వీరు డక్కి, తాళాలు అనే వాయిద్యాలను ఉపయోగిస్తారు.

జముకులవారు

పోచమ్మ, ఎల్లమ్మ, అక్కమ్మ, సారంగధర మొదలైన గ్రామ దేవతల కథలను వీరు ఎంతో మనోరంజకంగా చెబుతారు. వీరు ఉపయోగించే వాయిద్యాల్లో 'జమిడిక' లేదా 'బవనిక' ముఖ్యమైది.

వీరముష్టివారు

వీరు వైశ్యులకు అనుయాయులు. వైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీకన్యకాపరమేశ్వరి గురించి పాటలు పాడతారు. వీరు 'జంగాల' దగ్గర కూడా యాచిస్తారు.

సాతాను వైష్ణవులు

వీరు వైష్ణవ భక్తులు. విష్ణువును ఆరాధిస్తారు. విష్ణువు గురించి పాటలు పాడుతూ యాచిస్తారు.

పిట్టల దొర

తెలంగాణాలో ఆదరణ ఉన్న మరో ముఖ్యమైన జానపద కళాకారుడు 'పిట్టల దొర'. ఈ వేషాన్నే 'లత్కోర్ సాబ్', 'బుడ్డర్ ఖాన్', 'తుపాకి రాముడు'గా పేర్కొంటారు. ఇది పగటి వేషాల్లో ఒక రకానికి చెందింది. వీరు ప్రధానంగా గ్రామాల్లో ప్రదర్శనలు ఇస్తారు. పిట్టల దొర వేషగాళ్లు సమాజంలోని లోపాలు, కుతంత్రాలను హాస్యాత్మకంగా, వ్యంగ్య రూపంలో చెబుతారు. ఖాకీ ప్యాంటు లేదా నిక్కరు, చిరిగిన ఖాకీ షర్టు, తలపై దొర టోపి, కాళ్లకు బూట్లు ధరిస్తారు. టోపిపై ఒక పక్కన తెల్లటి ఈక, చేతిలో కట్టె తుపాకీ, మెడలో రుమాలు ఉంటుంది. వీరు ముఖానికంతా తెల్ల రంగు పూసుకుని, ఫ్రెంచ్‌కట్ మీసంతో దొరలా హంగామా చేస్తూ విరామం లేని వాగ్ధోరణితో ప్రజలను అలరిస్తారు.

మాదిరి ప్రశ్నలు

1. తెలంగాణలో మాయాజాల కళాకారులుగా ఎవరిని పిలుస్తారు?
   1) మందెచ్చు కళాకారులు
   2) విప్ర వినోదులు
   3) ఒగ్గుకథ కళాకారులు
   4) శారదకాండ్రు
2. మిద్దె రాములు, చుక్క సత్తయ్య ఏ కళలో ప్రసిద్ధి చెందిన వ్యక్తులు?
   1) ఒగ్గుకథ 2) బుర్రకథ
   3) హరికథ 4) గుస్సాడి నృత్యం
3. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో గిరిజనులు చేసే నృత్యం పేరు?
   1) సిద్దీ నృత్యం 2) గుస్సాడి నృత్యం
   3) గరగల నృత్యం
   4) పేరిణీ తాండవం
4. కాకతీయ ప్రభువుల కాలంలో ప్రసిద్ధిగాంచిన నృత్యం ఏది?
   1) సిద్దీ నృత్యం
   2) రేల నృత్యం
   3) కోలాటం
   4) పేరిణీ తాండవం
5. తెలంగాణ రాష్ట్రంలో గ్రామ దేవతలను పూజించే శూద్ర కుల అర్చకులను ఏమంటారు?
   1) శారదకాండ్రు 2) వీరముష్టివారు
   3) అసాదులు
   4) బండారు కళాకారులు

సమాధానాలు

1) 2; 2) 1; 3) 2; 4) 4; 5) 3.

She buys milk and butter from the...

Practice Test

1. The girl in the pink frock is my daughter. (**Use:** wearing)
   1) Wearing pink frock is my daughter.
   2) The girl wearing in the pink frock is my daughter.
   3) My daughter is wearing pink frock.
   4) The girl wearing the pink frock is my daughter.
2. She said that she had gone there the night before.
   1) She said, "I went there the night before."
   2) She said "she went there the previous night."
   3) She told that 'she had gone there last night.'
   4) She said, "I went there last night."
3. Join the following simple sentences into a single sentence. He was tired of work. He lay down to rest.
   1) He was tired of work; he was lay down to rest.
   2) Being tired of work, he lay down to rest.
   3) So tired of work, to lay down to rest.
   4) Too tired of work he was laid down to rest.
4. She buys milk and butter from the ____
   1) Dairy
   2) diary
   3) daily
   4) dairies
5. ____ being fined he was sent to prison.
   1) beside 2) in
   3) besides 4) always
6. I have been in this office ____ six years.
   1) since
   2) from
   3) for
   4) last
7. All laughed at her. (Change into Passive)
   1) Everyone laughed at her
   2) Everybody laughed at her
   3) She was laughed at by all
   4) All were laughed at by her
8. You will never be hurt by him. (Change into Active)
   1) Nobody hurts you
   2) He will never hurt you
   3) He may not hurt you
   4) He may be hurting you
9. I cannot lift this box, I need ____ help.
   1) few
   2) a few
   3) a little
   4) little
10. Which sentence is correct?
    1) Bread and butter are a wholesome food.
    2) The captain, with all his men, were drowned.
    3) Either Ramu or Anil were absent.
    4) The jury were divided in their opinion.
11. In which sentence the verb is used in past continuous and simple past?
    1) We were playing when you came.
    2) The boys are doing their homework when the bell rang.
    3) She was dancing and playing.
    4) She was singing when I meet her.
12. There is ____ hotel in ____ centre of ____ town.
    1) the, the, the
    2) the, a, the
    3) a, the, the
    4) a, a, the
13. I met him ____ hour ago.
    1) a 2) an
    3) the 4) no article
14. They have gone to a movie. (Use an appropriate question tag)
    1) Have they?2) Had they?
    3) Hadn't they?
    4) Haven't they?
15. Raju rides a bicycle. ____?
    1) is he
    2) does he
    3) was he riding 4) doesn't he
16. He flatters her whenever he meets her. The meaning of flatter is ____.
    1) prays 2) preys
    3) prize 4) praise
17. Keep him at arm's length, means
    1) keep him close
    2) keep him in front
    3) keep him near
    4) keep him away
18. Which of the sentence is correct?
    1) "I have seen a tiger", Ravi said.
    2) Ravi said "I seen tiger?"
    3) "I am seeing a tiger" Ravi said
    4) Ravi said, "I have saw a tiger?"
19. Identify the sentence with correct use of punctuation.
    1) "try and try again," said the teacher.
    2) "Try and Try again," said the Teacher.
    3) "Try and try again," said the teacher.
    4) The teacher said, "try and try again".
20. The police found him guilty. The structure of the sentence is
    1) S+V+ pronoun + complement
    2) S + V + O1 + O2
    3) S + V + IO + DO
    4) S + V + O + complement
21. Identify the silent letters in 'phlegm'
    1) P, I 2) P, h, g
    3) H, g, m 4) G, m, I
22. 'My Dear' is an expression used in ____
    1) formal letters
    2) semi formal letters
    3) personal letters
    4) official letters
23. Usually informal letters will be written to ____.
    1) Colleagues
    2) Boss
    3) Editor
    4) Near & dear
24. You have been <u>summoned</u>. The opposite of the underlined word is ____.
    1) Call for
    2) Said for
    3) Dismiss
    4) Call upon
25. He has ____ a lot of weight.
    1) Put in
    2) Put on
    3) Put through
    4) Put off

BANK EXAMS

ENGLISH

PASSAGE

We are living in the midst of a great chemical experiment, and some serious consequences are becoming apparent to scientists. More than two billion pounds of chemicals are spewed into the air each year which are brewing a disastrous stew. The greatest consequences of the atmosphere crisis may be global warming and the ozone depletion. The Earth appears to be warming due to greenhouse effect. Scientists estimate that average temperature could climb about 2 degrees Celsius in 20 years. Global warming is the predict result of the greenhouse effect, created by the greenhouse gases, such as carbon dioxide and methane, in the atmosphere. This change in the global climate would have disastrous results, including drought, coastal flooding and increased species extinction. Also, the scientists have discovered a hole in the ozone layer. The ozone layer is the only protection for life on Earth against deadly ultraviolet radiation from the sun. Once the ozone layer is completely destroyed, all life on Earth will cease exist, killed by the deadly radiation. The planet will become a barren rock devoid of all life. And when this happens the process of industrialization would have to take the blame which has resulted in increased use of fossil fuels such as coal, petroleum and diesel.

26. Which of the following can be inferred from the given passage?
    1) The use of all chemical products should be immediately stopped.
    2) Scientists will have a hard time to estimate the rate of change of temperature in the years to come due to enormous changes in environment.
    3) The environmental disaster in the future will happen as a result of increased usage of fossil fuels.
    4) All of the above
27. Greenhouse effect envisages____.
    1) Carbon dioxide and methane
    2) Harmful gases
    3) Global warming
    4) Chemicals
28. The scientists have discovered a hole in the ozone layer. Hole means ____.
    1) complete
    2) partial
    3) fissure
    4) comprehensive
29. This is really helping us from the ultraviolet radiation____.
    1) global warming
    2) green house gases
    3) ozone layer
    4) industrialization
30. This pen is yours, isn't it?
    1) this is a statement
    2) request
    3) interrogation
    4) asking for information

Key

1) 4	2) 4	3) 2	4) 1	5) 3
6) 3	7) 3	8) 2	9) 3	10) 4
11) 1	12) 3	13) 2	14) 4	15) 4
16) 4	17) 4	18) 1	19) 3	20) 4
21) 2	22) 3	23) 4	24) 3	25) 2
26) 4	27) 3	28) 3	29) 3	30) 4